జగన్‌పై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు




మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కాల్చి చంపాలంటూ బహిరంగ సభలో వ్యాఖ్యలు చేసిన జగన్‌పై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. వైసీపీ ఎన్నికల గుర్తింపును రద్దు చేయాలని, జగన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎన్నికల కమిషన్‌ను కోరుతున్నామన్నారు.

19 లో

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
★★★★★★
20
అమరావతి కృష్ణా
శనివారం 5 ఆగస్టు 2017







వరలక్ష్మీ వందనం

శ్రావణమాసం పురస్కరించుకుని శుక్రవారం దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో వరలక్ష్మీ వ్రతం అత్యంత వైభవంగా జరిగింది. కనకదుర్గమ్మ వరలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి కనకదుర్గమ్మను దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు.

- వివరాలు 18లో

సమన్వయంతో పని చేయాలి

- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి
- జిల్లా ప్రగతి సాధనే లక్ష్యం
- నాలుగు రోజుల పాటు నర్సరీ ఎక్స్‌పో
- మీకోసం అర్జీలను పరిష్కరించాలి

-కలెక్టర్ లక్ష్మీకాంతం

8 లో

మా పాప ఎక్కడ?

డాక్టర్ సూర్యకుమారి తల్లిదండ్రులు

నూజివీడులో కుర్చీలాట

- ఒప్పందం ప్రకారం చైర్మన్ మార్పిడిలో తొలి అంకం ప్రారంభం
- వైసీపీ కౌన్సిలర్లను బుజ్జగించిన ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు
- వైస్ చైర్మన్ రాజీనామాకు అన్నే వర్గం ససేమి - తర్వాత అంగీకారం?



నూజివీడు పురపాలక సంఘంలో కుర్చీలాట మొదలైంది. ఒప్పంద ప్రకారం చైర్మన్ కుర్చీ నుంచి బసవా రేవతి దిగాల్సి ఉంది. అయితే, అధికార మార్పిడికి ఎక్కువ మంది వైసీపీ కౌన్సిలర్లు అంతగా సుముఖంగా లేకపోవడంతో ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు కౌన్సిలర్లతో చర్చలు జరిపారు. ముందుగా వైస్‌చైర్మన్ రాజీనామా విషయమై అన్నే మమత భర్త నానితో మాట్లాడగా, ఆయన ముందు అంగీకరించలేదు. తర్వాత రెండు రోజుల్లో ఆలోచించి చెపుతానని అన్నట్లు సమాచారం. ఇక్కడి తతంగాన్ని ప్రతిపక్ష టీడీపీ ఒక కంట కనిపెడుతోంది. వైసీపీలో ఈ హైడ్రామా చివరికి ఏ మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి.

19 లో



తీరు మారేనా?!

- ప్లీజ్.. పట్టించుకోండి
- ప్రాధాన్యతను కాపాడండి.
- సమస్యలు పరిష్కారానికి నోచుకోవాలి.
- ప్రభుత్వ పథకాలు అమలులో అడ్డంకులు తొలగాలి.
- జడ్పీ సమావేశాలు అందుకు దోహదం కావాలి

12

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాలు ప్రాధాన్యతను కోల్పోతున్నాయి. అరకొర సమీక్షలకు పరిమితమౌతున్నాయి. ప్రజా సమస్యలు పెద్దగా పరిష్కారానికి నోచుకోవటం లేదు. ప్రభుత్వ పథకాల అమలులో అడ్డంకులు తొలగి, తద్వారా అభివృద్ధికి దోహదపడాల్సిన సమావేశాలు అందుకు భిన్నంగా జరుగుతున్నాయి. సభ్యుల హాజరు నామమాత్రం, అనవసరపు వాదనలు, అధికారుల ప్రేక్షక పాత్ర వెరసి, సమయం వృథా అవుతోంది. శనివారం జరగనున్న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశమైనా ఇందుకు భిన్నంగా జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు.

కొల్లేరుకు జలసిరి

- ఎగువ నుంచి వచ్చి చేరుతున్న నీరు
- వర్షాభావంతో ఐదేళ్లుగా ఎడారిని తలపించిన సరస్సు
- నీరు చేరికతో మత్స్యకారులకు జీవనోపాధి, వలస పక్షులకు ఆహారం

14

పనులు ఇక్కడ శంకుస్థాపన అక్కడా?

8 లో

- చర్చనీయాంశమైన సీఎం శంకుస్థాపన

- దుస్తులు ఏవైనా ఆకర్షణ ఆదుర్స్
- అందరూ మెచ్చే ఫ్యాషన్ యాక్సెసరీ పాపిటబిళ్ల
- మోము సోయగానికి నయా మెరుపులు
- పాపిట సింగారంలో నవీన మార్పులు

పాపిట అలంకారం





చెవులకు జుంకీలు, చేతికి గాజులు, మెడలో హారం, ముక్కుకి పుడక, ఆభరణాల అలంకారం పూర్తయిందనుకుంటే పొరపాటే. పాపిటబిళ్ల తీసుకుని నుదిటిన వేలాడేలా అలంకరిస్తే అపరంజి తన అందానికి తానే మురిసిపోతుంది. అందుకే అంటారు పాపిట సింగారం మగువకే అలంకారం అని...! చీర, లంగా, ఓణి, చుడీదార్... డ్రెస్ ఏదైనా పాపిట సింగారం ఉంటే చాలు అమ్మాయి సంప్రదాయసిద్ధమైన అందంతో వెలిగిపోతుంటుంది. అందుకే ఈతరం అమ్మాయిలు సైతం ఆభరణాల లిస్ట్‌లో పాపిట బిళ్ల ఉండాల్సిందే అంటున్నారు.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్



పాపిట బిళ్లకు నయా నగిషీలు

జుట్టు విరబోసినా, జడ వేసినా.. పాపిట్లో మాత్రం అందమైన బిళ్లల్ని అలంకరిస్తున్నారు. ముఖ్యంగా పెళ్లి, సంప్రదాయ వేడుకల్లో అయితే అన్ని ప్రాంతాల అమ్మాయిలకీ ఇది తప్పనిసరిగా ఉండాల్సిందే. అందుకే ఒకనాటి సాదా పాపిటబిళ్ల ఇప్పుడు సరికొత్త డిజైన్లతో ఆకర్షణీయంగా మెరుస్తోంది. నగరంలోని ఆభరణాల దుకాణాల్లో పాపిటబిళ్ల నయా రూపాలు అమ్మాయిలను ఆకట్టుకుంటున్నాయి.



వెడల్పుగా... కురచగా మారాయి

నవరత్నాలు, తక్కువ ఖరీదు పలికే రంగురాళ్లు, క్రిస్టల్స్... ఇలా అన్నింటినీ ఈ పాపిట బిళ్లలో చొప్పించి విభిన్న డిజైన్లు రూపొందిస్తున్నారు. ఒకప్పుడు పాపిట్లో సన్నని గొలుసుతో ముందు చిన్న బిళ్ల మాత్రమే వేలాడుతున్నట్లుండే పాపిట బిళ్లలు ఇప్పుడు వెడల్పుగా సాగాయి. కొన్ని కురచగా మారాయి. చిన్న హుక్‌తో బొట్టుపై పడుతున్నట్లుగానూ చేస్తున్నారు. రాళ్లు, ముత్యాలతో విక్టోరియన్ స్టైల్‌లో చేసే ఈ బిళ్లలు నుదుట అందంగా మెరుస్తూ అందరి చూపులు ఆకట్టుకుంటున్నాయి. మోము సోయగాన్ని మరింత పెంచి అమ్మాయిల అందాన్ని ద్విగుణీకృతం చేస్తున్నాయి.

సిసలైన రాజస్థానీ సంప్రదాయం


పెళ్లి చీర లేదా గాగ్రాను అనుసరించి ఆ రంగుకు ఆపోజిట్ కలర్ రాళ్లతో మెరిసే బిళ్లల్ని పెట్టడం లేటెస్ట్ ఫ్యాషన్‌గా డిజైనర్లు పేర్కొంటున్నారు. నిజానికి పాపిటబిళ్ల అనేది రాజస్థానీ మహిళలకు తప్పనిసరి అలంకారం. సంప్రదాయ రాజస్థాని మాంగ్ టిక్కా(పాపిటబిళ్ల) వెడల్పు బిళ్లలా కాకుండా గుండ్రని గంటలా ఉంటుంది. ముస్లింలు సైతం పెళ్లిళ్లలో పాపిట సింగారాన్ని తప్పనిసరిగా అలంకరించుకుంటారు. ఆయుర్వేద శాస్త్ర రీత్యా నుదుట మీద దీన్ని పెట్టడం వల్ల అక్కడ కేంద్రీకృతమైన నాడులు ఉత్తేజితమవుతాయట.

ఫ్యాషన్‌షోల్లోనూ మెరుస్తున్న పాపిటబిళ్ల

ఏ సంగతి ఎలా ఉన్నా పాపిట బిళ్ల మాత్రం ప్రస్తుతం అందరూ మెచ్చే ఫ్యాషన్ యాక్సెసరీగా మారిపోయింది. రాళ్లతో చేసిన టిక్కా టిక్లీలను బిందీల మాదిరగానే నుదుట అంటించేయవచ్చు. డిజైనింగ్‌లో భాగంగా డ్రెస్‌తో పనిలేకుండా మోడ్రన్ డ్రెస్‌ల మీదకు సైతం వీటిని అలంకరించి ఫ్యాషన్ వేదికలపై నడిపిస్తున్నారు. దాంతో మన సంప్రదాయ అలంకారం విదేశీయుల్ని సైతం ఆకట్టుకుంటోంది. మన అమ్మాయిలు సైతం మోడ్రన్ డ్రస్‌ల మీదకు సైతం అందంగా మెరిసే బిళ్లలను నుదట అలంకరిస్తున్నారు. అందుకే మరి పాపిట బిళ్ల మగువల మనసైన అలంకారం..!!



శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 20 నుంచి నుంచి సెప్టెంబర్ 21 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : సెప్టెంబర్ 12 నుంచి అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

అక్టోబర్ 4వ తేదీకి కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను శనివారం జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

- రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

భవానీపురం-ఉల్లిపాలెం వంతెనతో

బందరుకు రవాణా సులువు

కోడూరు/మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం, కోడూరు, నాగాయలంక మండలాల్లోని సముద్రతీర ప్రాంతాల ప్రజల కోరిక త్వరలో నెరవేరనుందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. జాతీయ విపత్తుల నివారణ సంస్థ ద్వారా రూ.77.50 కోట్ల నిధులతో నిర్మించనున్న ఉల్లిపాలెం - భవానిపురం బ్రిడ్జి నిర్మాణ పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. అనంతరం రవీంద్ర మాట్లాడుతూ ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల సముద్రతీర ప్రాంత గ్రామాలే కాకుండా మచిలీపట్నంలోని పోర్టు నిర్మాణంతో ఈ మండలాల్లోని అన్ని గ్రామాలు ఎంతగానో అభివృద్ధి చెందుతాయని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణ పనులను నవయుగ కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్ కందన్‌ను అడిగి తెలుసుకున్నారు. అక్టోబర్ మొదటి వారంలో బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి కానున్నాయని మంత్రికి కందన్ వివరించారు. ఈ బ్రిడ్జి ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రానున్నట్లుగా మంత్రి తెలిపారు. పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి నవయుగ కన్‌స్ట్రక్షన్ సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఆర్ అండ్ బీ ఈఈ మురళీకృష్ణ ఉన్నారు.

అదే విధంగా మండల పరిధిలోని చిన్నాపురం పరిధిలోని గుండేరు డ్రెయిన్‌పై రూ.27 కోట్లతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను పరిశీలించారు. చిన్నాపురం-శారదానగర్ వరకు గల 10.50 కోట్లతో నిర్మాణం జరుగుతున్న డబుల్ లైన్ రోడ్డు పనులను పరిశీలించారు. రోడ్డు మార్గంలో నిరిస్తున్న కల్వర్టులను పరిశీలించారు. నిర్మాణ పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



గుండేరు డ్రెయిన్‌పై వంతెన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

తిరువూరు: ప్రజా జీవనానికి భంగం కలుగకుండా ఉత్సవాలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మండలం పరిధిలోని ప్రజల అవసరాలకు కాకుండా ఇతర సరిహద్దులో ఉన్న తెలంగాణ ప్రాంతానికి ఇసుక తోలకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేస్తామని అక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠిన సెక్షన్లు అమలు చేస్తామని తెలిపారు.

రాష్ట్ర సరిహద్దుల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేస్తామని, ప్రతి వాహనం క్షుణ్ణంగా తనిఖీ చేస్తామన్నారు. స్వాతంత్ర్య దిన వేడుకల్లో ప్లాస్టిక్ జెండాలు వినియోగించరాదని సూచించారు.

వినాయకచవితి సందర్భంగా రంగురంగుల భారీ విగ్రహాలు కాకుండా మట్టి విగ్రహాలు వినియోగించాలని, ఊరేగింపులు పట్టణంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా నిర్వహించాలని, బుక్కాయి వినియోగించడం వల్ల ఆ రంగులోని విషపదార్థం కళ్ళకు హాని కల్గిస్తుందని అటువంటి వాటికి భక్తులు, ఉత్సవాల నిర్వాహకులు దూరంగా ఉండాలని సూచించారు.

సమావేశంలో నూజివీడు డీఎస్పీ శ్రీనివాసరావు, తిరువూరు సీఐ సత్యనారాయణ, ఎస్సై సురేష్ తదితరులు పాల్గొన్నారు.



స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతున్న ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి

వ్యవసాయ పనులకు

ఉపాధి కూలీలను కేటాయించండి



పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ రామాంజనేయులుకు వినతిపత్రం అందిస్తున్న గురుమూర్తి, వినోద్‌రాజు

తోట్లవల్లూరు: వ్యవసాయంలో విపరీతమైన ఖర్చులు పెరిగిపోయి రైతులకు ఆర్థిక భారం ఎక్కువయిందని, అందుచేత వ్యవసాయ పనులకు ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలను సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, కమిషనర్ రామాంజనేయులుకి గురువారం అమరావతిలో వినతిపత్రం అందజేసినట్లు రాష్ట్ర ఉపాధి హామీ మండలి డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తి శుక్రవారం తెలిపారు. ఇంకా చెరువు గట్లపైన, పంచాయతీల అంతర్గత రోడ్ల ప్రక్కన, కాలువ కట్టలపైన మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల్లో సర్కారు తుమ్మ తొలగించేందుకు, ఎన్‌టిఆర్ జలసిరి పథకం కింద ప్రభుత్వ భూములు, సామాజిక భూముల్లో బోర్లు నిర్మించేందుకు అవకాశం కల్పించాలని, ఉపాధి హామి పథకంలో మెరక చేసేందుకు ట్రాక్టర్ కిరాయి రేటుని పెంచాలని, పాఠశాలల్లో మరుగుదొడ్లు, పాఠశాల ఆవరణలను శుభ్రపరిచేందుకు అటెండర్‌ను ఉపాధి హామీ నిధులతో ఏర్పాటు చేయాలని, గ్రానైట్, మెటీరియల్ చిప్స్, కంకరను తరలించే లారీలకు కిరాయి చెల్లించే విధానాన్ని 50 కి.మీ.లకు పరిధిని పెంచాలని తదితర సమస్యలపై వినతిపత్రం అందించినట్టు గురుమూర్తి తెలియజేశారు. తనతో పాటు విశాఖ జిల్లాకు చెందిన ఉపాధి హామీ డైరెక్టర్ వినోద్‌రాజు కూడా ఉన్నారని తెలిపారు.

చంద్రబాబుపై జగన్ వ్యాఖ్యలు అభ్యంతరకరం

పెడన శాసనసభ్యులు కాగిత వెంకట్రావు

మచిలీపట్నం-రూరల్: వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి నేర చరిత్రతో రాజకీయాలు చేయలేరని పెడన శాసనసభ్యులు కాగిత వెంకట్రావు అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడుతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా, దేశంలోని రాజకీయ నాయకులకు ఆదర్శంగా క్రమశిక్షణ కల్గిన వ్యక్తిత్వంతో మసులుకొనే చంద్రబాబుపై జగన్ చేసిన వ్యాఖ్యలపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేస్తూ తండ్రి చాటున అవినీతికి పాల్పడి, 16 నెలలు జైలు జీవితం గడిపిన పార్టీ అధినేత దేశంలో జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే అన్నారు. మసిపూసి మారేడుకాయ చేసే విధంగా జగన్ చేష్టలు ఉన్నాయని, ఆయనకు చిత్తశుద్ధి ఉంటే శిల్ప చక్రపాణితో రాజీనామా స్వీకరకు ఇప్పించాలని కాగిత సవాల్ విసిరారు.

నంద్యాల ఉప ఎన్నికల సందర్భంగా జగన్ దుర్మార్గపు మాటలను ఖండిస్తున్నామన్నారు. జగన్‌కు తనపై తనకు నమ్మకం లేక పిచ్చిప్రేలాపనలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులు, డ్వాక్రా మహిళలకు చేసిన రుణమాఫీ కనబడలేదా అని ప్రశ్నించారు. లోటు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నిర్వహిస్తూ, చంద్రబాబు పాలన, దక్షతమీద నమ్మకం ఉన్న రైతులు 33 వేల ఎకరాలు రాజధాని నిర్మాణానికి ఇచ్చిన సంగతి మరిచిపోయారన్నారు.

రాష్ట్ర రైతు సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి కుర్రా నరేంద్ర మాట్లాడుతూ నేర ప్రవృత్తి గల వారితో స్నేహం చేసే జగన్‌కు మంచి మాటలు రావని, చంద్రబాబు ముందు జగన్ పిల్లచేష్టలు కుదరవన్నారు.



మల్లాయిపాలెం రైస్‌మిల్లులో తనిఖీలు నిర్వహిస్తున్న జిల్లా పీడీఎస్ అధికారి జి. నాగేశ్వరరావు

రూ. 13 లక్షల విలువైన బియ్యం, ధాన్యం సీజ్

గుడివాడ రూరల్: మండలంలోని మల్లాయిపాలెంలో నాగలక్ష్మి రైస్‌మిల్లులో జిల్లా పీడీఎస్ అధికారి జి.నాగేశ్వరరావు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం రైస్‌మిల్లుల్లో తనిఖీలు నిర్వహించామన్నారు. రైస్ మిల్లులో 13 లక్షల విలువకల రైస్, ధాన్యాన్ని సీజ్‌చేసి దగ్గరలో ఉన్న మిల్లువారికి అప్పగించామన్నారు. రేషన్ బియ్యం ఉన్నాయని సమాచారం అందడంతో దాడులు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో గుడ్లవల్లేరు సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ వెంకట్రావు, ఎంఆర్‌ఐ కృష్ణ సౌజన్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



ఉప్పుటేరు వద్ద ప్రమాదాల నియంత్రణకు రహదారిపై రేడియం స్టిక్కర్ల డ్రమ్ములను ఏర్పాటు చేస్తున్న పోలీసులు

ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

కైకలూరు: జిల్లా సరిహద్దు గ్రామాల్లో ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నట్లు కైకలూరు రూరల్ ఎస్సై సీహెచ్. రంజిత్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కైకలూరు మండలం ఉప్పుటేరు సమీపాన, ఆలపాడులో కొల్లేటికోట వెళ్ళే రహదారి వద్ద ఆదర్శ స్కూల్ ప్రాంతంలో, గోనెపాడు గ్రామంలో జాతీయ రహదారిపై వేగాన్ని, ప్రమాదాల నియంత్రణకు రహదారిపై డ్రమ్ములను ఏర్పాటు చేశారు. 20 డ్రమ్ములపై రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేశారు. ఆ ప్రాంతాలను సీఐ వి. రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అతివేగం ప్రమాదాలకు కారణమవుతుందని, వాటి నియంత్రణ కోసం డ్రమ్ములను ఏర్పాటు చేశామని, స్కూల్ విద్యార్థుల బస్సుల్లో ఓవర్‌లోడ్ తీసుకువెళతున్నారని, వారిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

సినిమాలు

చల్లపల్లి: సాగర్:ఫిదా, కోమల: నక్షత్రం, **కమల్:** ఏజెంట్ భైరవ, **అవనిగడ్డ:** వెంకటేశ్వర: ఫిదా, **రామకృష్ణ:** గౌతమ్‌నంద

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: ఆగస్టు 8 లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: ఆగస్టు6న

(ఆగస్టు 5వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

ఊరచెరువు కలుషితం

● రోగాల బారిన ప్రజలు ● పట్టించుకోని అధికారులు

(టేకుపల్లి - మోపిదేవి): మండలంలోని మెరకనపల్లి పంచాయతీ శివారు టేకుపల్లిలో పంచాయతీకి చెందిన ఊరచెరువు నీరు నల్లగా మారి పసర్లతో దుర్వాసన వెదజల్లుతుండటంతో గ్రామస్థులు రోగాల బారిన పడుతున్నామంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గడిచిన నాలుగు సంవత్సరాలుగా చెరువులోకి నీరు రాకపోకలు లేక పసర్లతో కలుషితంగా మారాయని గ్రామస్థులు చెబుతున్నారు. నీరు కలు షితమవ్వటంతోపాటు చెరువు నిండా గుర్రపుడెక్క, పిచ్చిమొక్కలు పెరిగి ప్రమాదకరంగా మారింది. చెరువులో ఏవిధమైన పూడికతీతలు లేక పోవటంతో చెరువు పూడుకుపోయి ప్రమాదవశాత్తు పశువులు గాని, మనుషులు గాని లోపలికి దిగినా ఊబిలోకి కూరుకుపోయినట్లేనని గ్రామస్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం చెరువు దుస్థితిపై జిల్లా పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వేసవికాలంలో నీరు - చెట్టు, ఉపాధిహామీ పథకం ద్వారా పూడికతీయించి అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. చెరువులో నీటిని తోడించి శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పినా ఇప్పటివరకు ఏ విధమైన చర్యలు చేపట్టలేదన్నారు. గత సంవత్సరం చెరువు కలుషితమై, దుర్వాసనతో 15 మంది గ్రామస్థులు డెంగ్యూ జ్వరాలకు గురవ్వటంతో ప్రస్తుతం ఏ విధమైన అంటు రోగాలకు గురికావాల్సి వస్తుందోనని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.



టేకుపల్లిలో పసర్లు కట్టిన ఊర చెరువు

చెరువు బాగు చేయండి

నల్లూరి శ్రీనివాసరావు, స్థానికుడు



గ్రామం మధ్యలో ఉన్న ఊరచెరువును శుభ్రం చేయని పక్షంలో గ్రామస్థులతో కలసి మండల కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని, అధికారులకు ఎన్ని పర్యాయాలు చెరువు దుస్థితిపై తెలియ జేసినా పట్టించుకోవటం లేదు. ఈ ఏడాదైనా చెరువు నీటిని తోడి శుభ్రం చేయాలి.

అధికారులు దృష్టి సారించాలి

కంభాల నాంచారయ్య, స్థానికుడు



కలుషితమైన నీటితో దుర్వాసన వెదజల్లుతున్న చెరువు మూలంగా గ్రామంలో ఏ విధమైన అంటువ్యాధులు ప్రబలక ముందే చెరువును శుభ్రం చేసే దిశగా అధికారులు దృష్టి సారించాలి.

వారం రోజుల్లో చర్యలు తీసుకుంటాం

జె.సత్యనారాయణ, డీఎల్‌పీవో

మెరకనపల్లి పంచాయతీ శివారు టేకుపల్లిలో ఉన్న ఊరచెరువును వారం రోజుల్లో బాగు చేసేలా చర్యలు తీసుకుంటామని మచిలీపట్నం డీఎల్‌పీవో జె.సత్యనారాయణ చెప్పారు.



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న రామ్మోహనరావు

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

పులిగడ్డ (అవనిగడ్డ రూరల్): పులిగడ్డ పంచాయతీ పరిధిలోని పాతకోట సీబీసీఎన్‌సీ విద్యార్థులకు, అంగన్‌వాడీ చిన్నారులకు టీడీపీ సీనియర్ నాయకులు మండలి వెంకట రామ్మోహనరావు (బాబ్జీ) ఆధ్వర్యంలో శుక్రవారం పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఒక్కో విద్యార్థికి మూడు పుస్తకాల చొప్పున 35 మంది విద్యార్థులకు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.జగదీష్‌కుమార్‌కు పాఠశాలలో వినియోగం నిమిత్తం గోడ గడియారంను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఎన్.శివశంకరరావు, టీడీపీ నాయకులు మండలి వెంకటశేషగిరిరావు, అంగన్‌వాడీ కార్యకర్త విజయకుమారి, రాణి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

పక్కాగృహాలు మంజూరుపై అవగాహన

మోదుమూడి (అవనిగడ్డ రూరల్): మండల పరిధిలోని మోదుమూడి పంచాయతీ కార్యాలయం వద్ద మోదుమూడికి కేటాయించిన పక్కాగృహాలపై అవగాహన సదస్సు ఎంపీడీవో సునీతా శర్మ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిఒక్కరికీ గృహవసతిని కల్పించాలనే ఉద్దేశ్యంతో గృహాలు మంజూరు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ అయ్యప్పనాయుడు మాట్లాడుతూ మోదుమూడికి 21 ఎన్టీఆర్ గృహాలు, పీఎంఈవై కింద మరో 18 గృహాలు మంజూరైనట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాలేశ్వరరావు, నీటిసంఘం అధ్యక్షుడు తోట రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



వెంకట కృష్ణారావు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

మండలి వెంకట కృష్ణారావుకి ఘన నివాళి

నాగాయలంక : రాష్ట్రంలో సేవా రాజకీయాలకు సరికొత్త భాష్యం చెప్పిన గొప్ప గాంధేయవాది దివంగత మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు అని పలువురు వక్తలు శ్లాఘించారు. తొలి ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించి తెలుగు భాషకు, సంస్కృతికి జీవం పోశారన్నారు. మండలి వెంకట కృష్ణారావు 92వ జయంతి కార్యక్రమం శుక్రవారం సాయిబాబా గుడి సెంటర్‌లోని మండలి విగ్రహం వద్ద జరిగింది. మండల టీడీపీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు తుంగల కోటేశ్వరరావు, ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణ, మండలి ఉదయభాస్కర్, మండలి విగ్రహానికి పూలమాలలు వేసి దివిసీమకు ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వర్రే రాంబాబు, తలశిల శివరామకృష్ణ, మెండు లక్ష్మణరావు, దాసి జీవరత్నం, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై అర్జీల స్వీకరణ

నాగాయలంక : గ్రామసభల ద్వారా భూ సమస్యలను పరిష్క రించుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు కన్నా నాగరాజు, తహసీల్దార్ ఎస్.నరసింహారావు రైతులు, ప్రజలకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని ఎదురుమొండిలోని పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన గ్రామసభలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. వివిధ భూ సమస్యలపై రైతుల నుంచి 25 అర్జీలను వీఆర్వో కె.వెంకటేశ్వరరావు స్వీకరించారు. ఎమ్మార్వై బి.మంజూష, హౌసింగ్ ఏఈ జిలాని తదితరులు పాల్గొన్నారు.

సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలి

కోడూరు: వంతులవారీగా ఈస్ట్, సౌత్‌చానల్స్ ద్వారా సరఫరా చేస్తున్న నీటిని రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని ఈస్ట్ చానల్ ఏఈ జనార్ధనరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని 9,13,16 కాల్వల ద్వారా సరఫరా అయ్యే నీటిని ఆయన పరిశీలించారు. వంతులవారీగా సరఫరా అయ్యే నీటిని చేపలు, రొయ్యల చెరువులకు వినియోగించుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కాల్వల చివరి భూముల వరకు సాగునీరు సరఫరా అయ్యే విధంగా తనవంతు కృషి చేస్తానని రైతులకు తెలిపారు. ఆయన వెంట డీసీ ఛైర్మన్ పాలేటి జగన్మోహనరావు, నీటి సంఘాల డైరెక్టర్లు అప్పికట్ల పాండురంగారావు, పిల్లి మల్లిఖార్జునరావు, రైతులు ఉన్నారు.

మిగిలిన రైతులకు పరిహారమివ్వాలి

నాగాయలంక : గుల్లలమోదలో డీఆర్‌డీవో ప్రాజెక్టుకు తీసుకున్న భూముల్లో గుర్తించిన 112 మందితోపాటు మిగిలిన 45 మంది పేర్లను జాబితాలో చేర్చి 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని తూర్పుకృష్ణా సీపీఎం కార్యదర్శి ఆర్.రఘు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుల్లలమోదలోని మిగిలిన రైతుల పేర్లను నమోదు చేసి వారికి పరిహారం ఇవ్వాలంటూ మత్స్యకారులు, మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో గుల్లల మోద రైతులు చేపట్టిన దీక్షలు శుక్రవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో రఘు, దివి డివిజన్ సీపీఎం కార్యదర్శి శీలం నారాయణరావు, మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం అధ్యక్షుడు కొల్లాటి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

ఎవరిని అడిగి కాల్వలకు సాగునీరిస్తున్నారు?

నాగాయలంక : వారాబందీ పద్ధతి ద్వారా కాల్వలకు ఎవరిని అడిగి సాగునీరును ఇస్తున్నారని మండల వైసీపీ నేతలు అధికారులను ప్రశ్నించారు? వారాబందీ ద్వారా ఇరిగేషన్ అధికారులు మండలంలోని సౌత్, సెంట్రల్ కాల్వలకు నీరు ఇవ్వగా, శుక్రవారం సౌత్‌ఛానల్‌లో నీటి మట్టం తగ్గటంతో మండలానికి చెందిన పలువురు వైసీపీ నేతలు మర్రిపాలెం కాల్వ వద్ద నిరసన వ్యక్తం చేశారు. నారు మళ్లు పోసుకునే తరుణంలో కాల్వలకు వారాబందీ ద్వారా సాగునీరు విడుదల చేస్తే రైతులు ఎలా వ్యవసాయం చేయాలని భోగాది శేషగిరి, బీసాబత్తిన ప్రసాద్, భీమా బాబురావు, తోట సాయిబాబు, రేపల్లె రామ్మోహనరావు, మద్ది కొండలు తదితరులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



మర్రిపాలెం కాల్వ వద్ద వైసీపీ నేతల నిరసన

తెనాలిలో చుండూరు దళితుల సంస్మరణ సభ రేపు

నాగాయలంక : చుండూరు దళితుల సంస్మరణ సభ ఈ నెల 6వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు గుంటూరు జిల్లా తెనాలిలోని కవిరాజు పార్కులో జరుగుతున్నట్లు కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా కార్యదర్శి తండు సూరిబాబు కోరారు. ఈకార్యక్రమానికి కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బి.విజయభాస్కరరావు అధ్యక్షత వహిస్తారు. ముఖ్య అతిథిగా దుడ్డు ప్రభాకర్ పాల్గొంటారు. కావున దళిత శ్రేణులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఫ్యాక్షన్ రాజకీయాలు వదులుకోని జగన్

రామచంద్రపురం (అవనిగడ్డ రూరల్): ప్రజాజీవితంలో ఉన్నప్పటికీ జగన్ తన ఫ్యాక్షన్ జీవితాన్ని మార్చుకోకపోవటం దారుణమని, నంద్యాలలో జరిగిన సభలో ముఖ్యమంత్రిపై జగన్ వ్యాఖ్యలు చేయటం దారుణమని ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు అద్దంకి నారాయణ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి కారణంగా ఎందరో ఉన్నత పదవుల్లో ఉన్నవారు సైతం జైళ్లపాలయ్యారన్నారు. ముఖ్యంగా ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మీ వంటి అధికారులు సైతం జైలు పాలైన విషయాన్ని గుర్తు చేశారు. నంద్యాల ఎన్నికల్లో గెలవలేమన్న భయంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్మోహన్‌రెడ్డి ఆరోపణలు చేయటం దారుణమన్నారు. ఇప్పటికైనా ఆయన తన వైఖరిని మార్చుకుని ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

కోడూరు : శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని మండలంలోని పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు తమ తమ గృహాల్లో లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కనకదుర్గ అమ్మవారు, గంగాభవాని, అంకాలమ్మ, విశ్వనాథపల్లిలోని అద్దంకి నాంచారమ్మ, మాచవరం గ్రామంలోని తుంగపల్లెమ్మ అమ్మవారు, షిర్డీసాయిబాబా ఆలయంలో స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు.

అనంతరం స్వామి, అమ్మవార్లకు పూజలు చేసి భక్తులకు అందించారు.

ఘనంగా మండలి కృష్ణారావు జయంతి



మండలి కృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు

కోడూరు : మాజీ మంత్రి, దివంగత మండలి వెంకట కృష్ణారావు 92వ జయంతిని టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా స్థానిక ప్రధాన సెంటర్‌లోని మండలి వెంకటకృష్ణారావు విగ్రహానికి గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షుడు మండలి వెంకట్రామ్ (రాజా)తోపాటు పలువురు నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ దివిసీమ అభివృద్ధికి మండలి వెంకట కృష్ణారావు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పశువైద్యశాలలో 300 పశువులకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని మండలి వెంకట్రామ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ముద్దినేని చంద్రరావు, ఎంపీపీ మాచర్ల భీమయ్య, వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పూతబోయిన సీతారత్న సాయిబాబు, డీసీ ఛైర్మన్ పాలేటి జగన్మోహనరావు తదితరులుపాల్గొన్నారు.

● **చల్లపల్లి :** దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు జయంతిని చల్లపల్లిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, జడ్పీటీసీ సభ్యురాలు పైడిపాముల కృష్ణకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, డీసీ ఛైర్మన్ నిడమానూరి దిలీప్‌కుమార్, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, పార్టీ నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, మోర్ల ప్రసాద్, మెండు ఏడుకొండలు, లంక కొండలు, మోర్ల శివ, తాతా ప్రదీప్, షేక్ నబీఘోరి, మాలెంపాటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



హెడ్‌కానిస్టేబుల్‌కు ఫిర్యాదు అందజేస్తున్న టీడీపీ నేతలు

జగన్‌పై చర్యలు తీసుకోవాలి : పోలీసులకు ఫిర్యాదు

చల్లపల్లి : నంద్యాల బహిరంగ సభలో ప్రతిపక్ష నేత వైఎస్.జగన్ ముఖ్యమంత్రి చంద్రబాబును కాల్చిచంపినా తప్పులేదని ప్రసంగించటంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, టీడీపీ నేతలు పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈమేరకు శుక్రవారం చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ గణేష్‌కు ఫిర్యాదు అందజేశారు. జగన్ ప్రసంగంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. వినతిపత్రం అందించిన వారిలో మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, డీసీ చైనర్మన్ నిడమానూరి దిలీప్‌కుమార్, మోర్ల ప్రసాద్, తొట్టెంపూడి పెదబాబు పాల్గొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ నిర్వహిస్తున్న సర్పంచ్ దంపతులు

దాలిపర్రు (ఘంటసాల): దాలిపర్రు గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. నూతన భవన నిర్మాణానికి గ్రామ పంచాయతీ రూ.1.50 లక్షలు కాంట్రిబ్యూషన్ కట్టగా, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.13.50 లక్షలు మంజూరయ్యాయి. దీంతో నిర్మాణ పనులను ప్రారంభించారు. సర్పంచ్ గడ్డేటి రేవతి - శ్రీనివాస్ దంపతులచే దేవుని చిత్రపటాలకు ప్రత్యేక పూజలు చేయించి శంకుస్థాపన కార్యక్రమాన్ని పూర్తిచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అందె సూర్యభవాని, జడ్పీటీసీ సభ్యురాలు తుమ్మల వరలక్ష్మి, ఏఎంసీ ఛైర్మన్ తుమ్మల చౌదరిబాబు, అందె జగదీష్, బోయపాటి వెంకటేశ్వరరావు, గోగినేని కిషోర్, వీరమాచినేని భవానిప్రసాద్, ఎంపీడీవో వి.టి .రామ్‌కుమార్, ఈవోపీఆర్‌డీ దాసి సీతారామారావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సాగునీరు అందించండి

● **ఇరిగేషన్ అధికారులకు రైతుల వినతి**

శ్రీకాకుళం (ఘంటసాల): సాగునీరు అందించాలంటూ ఇరిగేషన్ ఈఈ రవికుమార్‌ను రైతులు వేడుకొన్నారు. శుక్రవారం శ్రీకాకుళం విచ్చేసిన ఆయనను శ్రీకాకుళం, పాపవినాశనం, తెలుగురావుపాలెం రైతులు కలసి ఈ ప్రాంతంలో సాగునీటి పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం డీసీ ఛైర్మన్ సూపరనేని శివరామప్రసాద్, పాపవినాశనం మాజీ సర్పంచ్ కొల్లి బుచ్చికోటేశ్వరరావులు 2,3,4 చానల్స్‌కు సాగునీరు సరఫరా కాని విషయాన్ని ఈఈకి వివరించారు. నిమ్మగడ్డ లాకులను లెవల్ మెయింటెన్ చేస్తేనే ఈ చానల్స్‌కు నీరు లభిస్తుందని వారు వివరించారు. చానల్ చివరి భూములకు సంబంధించిన నారుమడులు మాడిపోతున్నాయని, వాటిని కాపాడుకునేందుకు నీటిని సరఫరా చేయాలని ఆయనకు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘ అధ్యక్షుడు గణపనేని వెంకటేశ్వరరావు, కనిగంటి లక్ష్మీనారాయణ, దాసరి సతీష్, డీఈ వేణుగోపాల్, జేఈ రామ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.



ముత్యాలమ్మ ఆలయ అభివృద్ధికి ఎన్‌ఆర్‌ఐ విరాళం

దేవరకోట (ఘంటసాల): కోటముత్యాలమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐలు స్పందించి విరాళాన్ని ప్రకటించారు. గొర్రెపాటి సుబ్రమణ్యం - ప్రసూనాంబ దంపతుల జ్ఞాపకార్థం వారి సోదరుని కుమార్తె, కుమారులు ఎన్‌ఆర్‌ఐలు కనకమేడల వెంకట స్వరాజ్య లక్ష్మి, గొర్రెపాటి వెంకట శ్రీనివాసు, గొర్రెపాటి శరత్‌బాబు రూ.25 వేల విరాళాన్ని ట్రస్టీలు వేమూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, వేమూరి ప్రసాద్‌లకు శుక్రవారం అందజేశారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ లక్ష్మణస్వామి

అవనిగడ్డ : దివంగత మండలి వెంకట కృష్ణారావు జయంతిని పుర స్కరించుకుని శుక్రవారం గాంధీక్షేత్రంలో సంజీవని హాస్పటల్ గుంటూరు సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఎముకలు, కీళ్లనొప్పులకు సంబంధించి డాక్టర్ వై.లక్ష్మణస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను పం పిణీ చేశారు. తొలుత ఈ శిబిరాన్ని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్ ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ వై.లక్ష్మణస్వామి మాట్లాడుతూ ఆధునిక పరిజ్ఞానంతో కీళ్లనొప్పులకు చేయు చికిత్సకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అవకాశం లేనందున పేదవారికి తాము చేయు ఆపరేషన్లకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి సహాయం అందించేందుకు సహకరించాలని ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్‌ను కోరారు. దీనిపై స్పందించిన మండలి తమ నియోజకవర్గానికి చెందిన పేదవారికి జాయింట్ రిప్లేస్‌మెంట్ చేసిన వారికి సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా సహాయమందించేందుకు కృషి చేస్తామన్నారు. 750 మందికి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ శ్రీధర్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత దంత వైద్యశిబిరంలో 90 మంది పరీక్షలు నిర్వహించారు.

పంట కాల్వల వద్ద నిరసన

చల్లపల్లి : చల్లపల్లి మండలంలో సాగునీరు లేక బోసిపోతున్న పంట కాల్వలను శుక్రవారం పలువురు నేతలు సందర్శించి రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. నీరులేని పంట కాల్వల వద్ద నిరసన వ్యక్తం చేశారు. ముందస్తుగా నారుమడులు పోసుకోవాలని ప్రచారం చేసి నేడు నీరు ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు. చల్లపల్లి మండలంలోని 5,6,7, పంట కాల్వలను సందర్శించారు. జనసేన నాయకుడు, న్యాయవాది రాయపూడి వేణుగోపాల్, వైసీపీ కన్వీనర్ సింహాద్రి రమేష్‌బాబులు వేర్వేరుగా కాల్వలను సందర్శించి నిరసన వ్యక్తం చేశారు. సాగునీటిని అందించి నారుమడులు కాపాడాలని వారు డిమాండ్ చేశారు.

ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయండి

చల్లపల్లి : చల్లపల్లి పంచాయతీ ఉపసర్పంచ్ ఎం.హెచ్.పి.ఆర్.రాజ్‌కుమార్‌పై పాలకవర్గ సభ్యులకు విశ్వాసం లేనందున అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు తీర్మానించుకున్నామని, ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని పలువురు వార్డు సభ్యులు శుక్రవారం చల్లపల్లి ఎమ్డీవోకు వినతిపత్రం అందించారు. 11 మంది సభ్యుల సంతకాలతో కూడిన వినతిపత్ర నకళ్లను వార్డు సభ్యులు ఎ.హరికృష్ణ, పి.రాఘవరావులు విలేకరులకు అందించారు.



మొక్కలు నాటుతున్న మండలి వెంకట్రామ్ తదితరులు

మొక్కల సంరక్షణ ప్రతిఒక్కరిది

మెరకనపల్లి (మోపిదేవి): పర్యావరణ పరిరక్షణలో భాగంగా నాటిన ప్రతిమొక్కను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని దివి గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షుడు మండలి వెంకట్రామ్ (రాజా) చెప్పారు. వనం - మనం కార్యక్రమంలో భాగంగా ఇందిరాక్రాంతి పథకం రహదారి వనంలో భాగంగా మెరకనపల్లిలో రహదారి వెంబడి 800 మొక్కలు 2 కిలోమీటర్ల నాటే కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా రాజా మాట్లాడుతూ స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని మెరకనపల్లిలో మొక్కలు నాటే కార్యక్రమం చురుగ్గా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ అధ్యక్షుడు యర్రంశెట్టి సుబ్బారావు, ఐకేపీ ఏపీఎం కె.రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

మనసు దోచే 'మైస్'


హైదరాబాద్ హైటెక్స్

- వెంకటపాలెం వద్ద 42 ఎకరాల్లో, రూ.1220 కోట్లతో నిర్మాణం
- 6,000- 10,000 సీటింగ్‌తో భారీ కన్వెన్షన్ సెంటర్, మల్టీప్లెక్స్, దుకాణాలు
- ఏసీ ఎగ్జిబిషన్ హాల్స్, వీఐపీ, వీవీఐపీ లాంజ్‌లు, కమర్షియల్ ప్లేసెస్
- కల్చరల్ ఎరీనా, 24-7 హైస్ట్రీట్, జెట్టీలతో రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్
- స్మార్ట్‌గా, కాలుష్యరహితంగా నిర్మాణానికి ఏపీసీఆర్డీయే చర్యలు

(ఆంధ్రజ్యోతి, అమరావతి)

ఆర్థిక, సాంస్కృతిక, వాణిజ్యరంగాల త్రివేణిసంగమంగా రాజధానిని మార్చి, ప్రపంచంలోని అత్యుత్తమ నగరాల్లో దానిని ఒకటిగా తీర్చిదిద్దే లక్ష్యంతో అమరావతిలో ప్రతిపాదించిన 'మైస్ హబ్' పలు ప్రత్యేకతల సమాహారంగా రూపుదిద్దుకోనుంది. మరొక మాటలో చెప్పాలంటే.. దేశ, విదేశాలకు చెందిన వారిని సూదంటురాయిలా ఆకర్షించే ప్రముఖ సందర్శనీయస్థలంగా, నిరంతరం జీవచైతన్యంతో తొణికిసలాడే ప్రదేశంగా వెలుగొందనుంది. తద్వారా అటు అమరావతిని నిజమైన 'ప్రజా రాజధాని నగరం'గా చేస్తూనే ఇటు దాని అభివృద్ధికి ఎంతో అవసరమైన ఆర్థిక కార్యకలాపాలు పెద్దఎత్తున సాగేందుకు తోడ్పడి, భారీ ఆదాయవనరుగా నిలవబోతోంది.

న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్, గుజరాత్‌లోని మహాత్మా మందిర్, హైదరాబాద్‌లోని హైటెక్స్ వంటి ఇలాంటి నిర్మాణాలు పెక్కింటిని పరిశీలించిన అనంతరం ఏపీసీఆర్డీయే అమరావతికి ఉన్న ప్రత్యేకతలను జతకలిపి, మన 'మైస్'ను మరింత ఆకర్షణీయంగా మలిచేందుకు చర్యలు తీసుకుంటోంది.

రాజధాని ప్రాంతంలోని వెంకటపాలెం వద్ద కృష్ణానది కరకట్టకు, సీడ్‌యాక్సెస్ రోడ్డుకు మధ్యన 42 ఎకరాల్లో ఈ 'మైస్ (మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్సెస్, ఎగ్జిబిషన్స్ అనే ఆంగ్లపదాల్లోని తొలి అక్షరాల కూడిక)' ఏర్పాటు కానుంది. దీని నిర్మాణానికి రూ.1220 కోట్లు అవసరమని ఏపీసీఆర్డీయే అంచనా వేసింది. 2 దశలుగా రూపొందనున్న మైస్‌లో ముందుగా ఫేజ్-1 (రూ.535 కోట్లు), అది పూర్తయిన తర్వాత ఫేజ్-2 (రూ.685 కోట్లు)కు సంబంధించిన పనులను పీపీపీ (పబ్లిక్, ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానంలో చేపట్టనున్నారు.

కొన్ని నెలల్లోనే ఫేజ్-1 పనులను ప్రారంభించాలనుకుంటున్న సీఆర్డీయే ఈ రంగంలో అనుభవం, నైపుణ్యమున్న ప్రఖ్యాత సంస్థలను గుర్తించేందుకు ఇప్పటికే 'ఆర్.ఎఫ్.క్యు. (రిక్వెస్ట్ ఫర్ క్వాలిఫికేషన్)'లను కూడా ఆహ్వానించింది. డిజైన్ రూపకల్పన, నిధుల సమీకరణ, నిర్మాణం, నిర్వహణ, అనంతరం బదిలీ (డి.ఎఫ్.బి.ఒ.టి.) ప్రాతిపదికన ఆ రంగంలో పేరొందిన సంస్థలు లేదా కన్సార్షియానికి అప్పగించేందుకు ప్రి- క్వాలిఫికేషన్ బిడ్లను పిలిచింది.


న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్

ఐకానిక్ డిజైన్లు.. అన్నింటా స్మార్ట్..!

మైస్‌లో భాగంగా రూపొందబోయే కన్వెన్షన్ సెంటర్, ఎగ్జిబిషన్ హాల్ భవనాల డిజైన్లు అత్యంత ఆకర్షణీయంగా ఉండాలని సీఆర్డీయే భావిస్తోంది. పైగా ఈ ప్రాంగణం మొత్తాన్ని పూర్తిగా 'స్మార్ట్'గా (పూర్తిగా వ్యర్థరహితం, స్మార్ట్ భవనాలు, విద్యుత్తుకాంతులు తదితర) రూపొందించడం ద్వారా దీనిని ప్రపంచంలోనే అతి మేలైన స్మార్ట్ ప్రదేశంగా తీర్చిదిద్దాలనుకుంటోంది. 'నో ట్రాఫిక్ జోన్'గా ఉండబోయే ఇందులో మోటారు వాహనాలను అనుమతించకుండా బ్యాటరీ కార్లను వినియోగిస్తారు.

'మైస్'లో ఏమేం ఉంటాయంటే..

మెగా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (ఎన్.ఐ.సి.సి.).. ఎగ్జిబిషన్ హాల్స్..

- భారీ సమావేశాలు, సమ్మేళనాలు, ఇతర కార్యక్రమాలను జరుపుకునేందుకు వీలుగా ఇందులో 6,000 సీటింగ్ సామర్థ్యంతో ఒక ప్రధాన ప్లీనరీ కన్వెన్షన్ హాలును నిర్మిస్తారు. అవసరమైతే దీనిని చిన్న చిన్న హాళ్లుగా విడగొట్టుకునే వీలు కల్పిస్తారు. ఈ హాలును పక్కనే రాబోయే ఏసీ ఎగ్జిబిషన్ హాల్స్‌కు అనుసంధానించడం ద్వారా ఒకే చోట 10,000 మంది ఆసీనులయ్యేలా చూస్తారు.
- కళలు, వ్యాపారాలకు సంబంధించిన ప్రదర్శనలకు నెలవుగా ఉండే ఎగ్జిబిషన్ హాల్స్ (2) తొలిదశలో ఒక్కొక్కటి 4,500 చదరపు మీటర్లలో వస్తాయి. అవసరమైతే మరో 4,500 చ.మీ.ల చొప్పున వీటిని విస్తరించుకునే వీలుంటుంది. తాత్కాలిక, ఓపెన్ ఎయిర్ ఎగ్జిబిషన్లు నిర్వహించుకునేందుకు వీలుగా వీటికి చేరువలోనే అదనపు స్థలాలనూ కేటాయిస్తారు.
- అత్యాధునిక సౌకర్యాలతో మీటింగ్ హాల్స్ ఉంటాయి. కావాలనుకుంటే వాటిని విడగొట్టుకుని, చిన్నపాటి సమావేశగదులుగా మార్చుకునే వీలు కల్పిస్తారు. వీటికి అనుసంధానించి బిజినెస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తారు.
- సువిశాల వీఐపీ, వీవీఐపీ లాంజ్‌లను నిర్మిస్తారు. వీవీఐపీలకు ప్రత్యేక ప్రవేశమార్గాలను కల్పిస్తారు.
- సుమారు 5,000 చ.అ.లలో భారీ ఫుడ్ కోర్టును ఏర్పాటు చేస్తారు.

5 లక్షల చదరపుటడుగుల్లో వినోదకేంద్రం..

మనోల్లాసానికి ఉద్దేశించిన మల్టీ ఎంటర్‌టైన్‌మెంట్ కాంప్లెక్స్‌ను 5 లక్షల చదరపుటడుగుల్లో నిర్మిస్తారు. ఇందులో మల్టీప్లెక్స్, వివిధ వాణిజ్య దుకాణాలు, ఫుడ్ కోర్టులు ఉంటాయి. అంటే ఇక్కడికి వచ్చిన వారు ఒకే ప్రాంగణంలో అటు వినోదాన్ని, ఇటు చవులూరించే పలు ప్రదేశాల ఆహారాన్ని పొందుతారన్న మాట.

పర్యాటకాభివృద్ధికి నదీతీర ఆకర్షణలు..

అమరావతికి అభిముఖంగా ఉన్న కృష్ణానదీ తీరాన్ని ప్రఖ్యాత రివర్‌ఫ్రంట్ టూరిస్ట్ స్పాట్‌గా అభివృద్ధి పరచడంలోనూ ఈ మైస్ కీలక పాత్ర పోషించనుంది. ఇందులో భాగంగా దీనిలో కళా, సాంస్కృతికరంగాలకు అద్దం పట్టే కల్చరల్ ఎరీనాను నిర్మించి, ఎక్కడెక్కడి కళాభిమానులనూ ఆకర్షిస్తారు. రేయింబవళ్లూ కళకళలాడే 'హై- స్ట్రీట్'ను, నదీవిహారానికి, సాహస జలక్రీడలకు అవకాశం కల్పించే జెట్టీని నిర్మిస్తారు.

- ఇతర ప్రాంతాల నుంచి వచ్చి, అమరావతిలో కొన్ని రోజులు ఉండాలనుకునే సందర్శకుల కోసం స్టార్ హోటళ్లను నిర్మిస్తారు. 250 గదుల 5 స్టార్, 300 గదులతో 3 స్టార్ హోటళ్లను నిర్మించాలని భావిస్తున్నారు.
- ఇవి కాకుండా.. నేత్రపర్వం గొలిపే జలవనరులు, పచ్చదనం అడుగడుగునా సాక్షాత్కరించేలా చూడడం ద్వారా అమరావతిని నిర్మించనున్న 'బ్లూ- గ్రీన్ కాన్సెప్ట్'నకు ఇందులో పెద్దపీట వేస్తారు.
- ప్రతి భవనానికి అనుబంధంగా మల్టీలెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్‌లను నిర్మించి, పార్కింగ్ ఇక్కట్లకు ఏమాత్రం ఆస్కారం లేకుండా చూడనున్నారు.

దుర్గమ్మకు వస్త్ర ప్రసాద సమర్పణ

ఆరు రకాల చీరలను ఎంపిక చేసిన దేవస్థానం

ఆంధ్రజ్యోతి, విజయవాడ: దుర్గమ్మకు ప్రతినిత్యం వేకువ జామున వస్త్రప్రసాద సమర్పణ కార్యక్రమం చేపట్టారు. అమ్మవారికి విశేష అలంకారంలో భాగంగా విశేషమైన కంచి పట్టుచీరలనే సమర్పించాలి. అమ్మవారి ఇష్టానుసారంగానే భక్తులు సమర్పించేందుకు దేవస్థానం ఆరురకాల కంచి పట్టుచీరలను ఎంపిక చేసి తన వైబ్‌సైట్‌లో పేర్కొంది. ఆరు రకాలుకు కోడ్ నెంబర్లు కూడా ఇచ్చారు. వెబ్‌సైట్ ద్వారా కూడా వీటిని బుక్ చేసుకోవచ్చు. 0209 కోడ్ గల చీర ధర రూ.17,260, 0203 కోడ్ చీర ధర రూ.15,710, 0205 కోడ్ చీర ధర రూ.15,260, 0199 కోడ్ చీర ధర రూ.9970, 0207 కోడ్ చీర ధర రూ.8930, 0200 కోడ్ చీర ధర రూ.8790గా పేర్కొన్నారు.

16న ఏపీ పోలీసు హెడ్‌క్వార్టర్స్ ప్రారంభం

- అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణం
- డీజీపీ సాంబశివరావు వెల్లడి
- నిర్మాణ పనుల పరిశీలన



పోలీసు హెడ్‌క్వార్టర్స్‌ను పరిశీలిస్తున్న డీజీపీ సాంబశివరావు

మంగళగిరి టౌన్: మంగళగిరి ఏపీఎస్పీ ఆరవ పటాలం ఆవరణలో నూతనంగా నిర్మితమైన ఆంధ్రప్రదేశ్ పోలీసు హెడ్‌క్వార్టర్స్‌ను ఈ నెల 16వ తేదీన ప్రారంభించనున్నట్టు డీపీజీ నండూరి సాంబశివరావు ప్రకటించారు. హెడ్‌క్వార్టర్స్ నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. డీజీపీ సాంబశివరావు శుక్రవారం సాయంకాలం రాష్ట్ర పోలీసు కార్యాలయాన్ని సందర్శించి భవన నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 16న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలీసు హెడ్‌క్వార్టర్స్ భవనాలను ప్రారంభిస్తారని చెప్పారు. అతి తక్కువ కాలంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మంగళగిరిలో డీజీపీ కార్యాలయం, పోలీసు హెడ్‌క్వార్టర్స్‌ను నిర్మించడం జరిగిందన్నారు. రాష్ట్ర విభజన తరువాత ఏపీకి రావలసిన 2,700 మంది పోలీసు సిబ్బంది ఏపీకి తరలివచ్చేందుకు సిద్ధంగా వున్నారని చెప్పారు. కొత్తగా రాష్ట్రానికి తరలివస్తున్న పోలీసు సిబ్బందికి వసతి సౌకర్యాలు కల్పించేందుకు మంగళగిరి, పరిసర ప్రాంతాల్లోని ప్రైవేటు అపార్టుమెంట్లలో ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో జాతీయ రహదారి వెంట మద్యం షాపులను తొలగించడం సత్ఫలితాలను ఇస్తోందన్నారు. ఈ చర్యలతో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గిందని డీజీపీ సాంబశివరావు తెలిపారు.

రాజధాని నిర్మాణానికి వ్యతిరేకం కాదు

- నదీ పరివాహక ప్రాంతం దెబ్బ తినకుండా నిర్మించాలి
- జల వనరులను సంరక్షించాలి
- 'వాటర్ మ్యాన్' డాక్టర్ రాజేంద్రసింగ్
- కమిటీ పర్యటనను అడ్డుకున్న రాజధాని రైతు పరిరక్షణ సమితి నేతలు

తాడేపల్లి/మంగళగిరి రూరల్/తుళ్లూరు: తాము రాజధాని నిర్మాణానికి వ్యతిరేకం కాదని రామన్ మెగసెసె అవార్డు గ్రహీత, కృష్ణానది పరిశీలన పరిరక్షణ, యాత్ర కమిటీ సభ్యుడు డాక్టర్ రాంజేంద్రసింగ్ అన్నారు. నదీ పరివాహక ప్రాంతం దెబ్బ తినకుండా ఎలా నిర్మించాలలో తెలిపేలా ఓ పుస్తకాన్ని కూడా ముద్రించి అందించామని, అయితే తాము ఈ పుస్తకం ప్రభుత్వానికి ఇచ్చేసరికే రాజధాని నిర్మాణ మ్యాప్ సిద్ధమైందని అధికారులు చెప్పారన్నారు. శుక్రవారం కమిటీ సభ్యులతో కలిసి కొండవీటివాగు పరిశీలనకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఫ్లడ్ బ్యాంకుల వద్ద నిర్మాణాలు చేపట్టరాదన్నారు. రాజధాని రైతు, రైతు కూలీల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యుడు అనుమోలు గాంధీ మాట్లాడుతూ సీఆర్‌డీఏ క్యాపిటల్ రీజియన్ డిస్ట్రక్షన్ అథారిటీగా మారిందన్నారు. ఈ సందర్భగా నిర్వాసితులు డాక్టర్ కన్నారావ ుునాయుడు, నిర్మలత, వీరాస్వామి, బోసురెడ్డి బాలాజీరెడ్డి, సంజీవరెడ్డి తదితరులు కమిటీకు రాజధాని వల్ల రైతులు ఇబ్బందులను వివరించారు. మూడు పంటలు పండే భూములు ప్రభుత్వానికి ఇవ్వమని చెప్పారు.




కమిటీ ప్రతినిధులతో మాట్లాడుతున్న రాజధాని రైతు పరిరక్షణ సమితి నేతలు. రైతు పరిరక్షణ సమితి, ఉండవల్లి స్థానికుల తోపులాట

తీవ్ర వాగ్వాదం

కొండవీటివాగు ప్రాంతానికి వచ్చి స్థానికులతో మాట్లాడుతున్న సమయంలో రాజధాని రైతు పరిరక్షణ సమితి నేతలు బెల్లంకొండ నరసింహారావు, పద్మలత, కళ్ళం పానకాలరెడ్డి, దామినేని శ్రీనివాస్, రామారావు తదితరులు అక్కడకు వచ్చి రాజధాని వల్ల రైతులకు మేలేనని, కొండవీటివాగు ముంపు నివారణకు ప్రభుత్వం లిఫ్ట్ పనులు చేపడుతుందని రైతులు వేలాది భూములు కూడా ఇచ్చారని చెప్పారు. ఈ సమయంలో భూములివ్వని స్థానికులు, భూములిచ్చిన రైతుల మధ్య తీవ్ర వాగ్వాదం జరగడంతో పోలీసులు కలుగజేసుకుని ఇరు వర్గాలను పంపించి వేశారు. నీరుకొండలో కమిటీ సభ్యులతో రాజధాని రైతు పరిరక్షణ సమితి ప్రతినిధులు మాట్లాడేందుకు ప్రయత్నించారు. మాట్లాడకుండా కమిటీ సభ్యులు వెళ్లిపోబోతుండగా రైతులు అడ్డుకున్నారు. భూములిచ్చిన రైతుల వివరణ కూడా వినాలంటూ పట్టుబట్టారు. తుళ్లూరులో మాట్లాడదామని కమిటీ ప్రతినిధులు వెళ్లిపోయారు. తుళ్లూరులో రాజేంద్రసింగ్ బృందాన్ని రైతులు అడ్డుకున్నారు. ఒక సమయంలో సహనం కోల్పోయిన రైతులు దాడికి దిగబోయారు. వాహనాలకు తగిలించిన ఫ్లెక్సీలను చించేశారు. పోలీసులు కలుగజేసుకొని రైతులను శాంతిపజేయటంతో పరిస్థితి సద్దుమణిగింది. అనంతరం తుళ్లూరు సాయిబాబా కల్యాణ మండంలో చర్చాగోష్టి నిర్వహించారు. రాజధానికి స్వచ్ఛందంగా 98 శాతం మంది రైతులు భూములు ఇచ్చినట్టు కొందరు రైతులు వివరించారు. మిగిలిన 2 శాతం మంది భూములు ఇవ్వకపోగా గ్రీన్ ట్రిబ్యునల్ , కోర్టులలో కేసులు వేసి రాజధానిని అడ్డుకునే యత్నాలు చేస్తున్నారని తెలిపారు. అటువంటి వారి తరఫున మీరు రావటం ఆగ్రహం కలిగించిందని చెప్పారు. చర్చా గోష్టిలో రాజేంద్రసింగ్ మాట్లాడుతూ నీటి సంరక్షణ, నదుల పరిరక్షణ కోసం జాతీయస్థాయిలో 101 యాత్రలు చేశామని వివరించారు. రాజధాని రైతులు అపార్థం చేసుకోవద్దని విన్నవించారు. నది లోపల నిర్మాణాలు చేయరాదని చెపుతున్నామన్నారు. విక్రమ్‌సోనీ మాట్లాడుతూ ఢిల్లీ నగరాన్ని యమున ఒడ్డున నిర్మించటంతో ప్రజలు నీటిని కలుషితం చేశారన్నారు. భూగర్భ నీటి నిల్వలకు ఇసుక కారణం కనుక దానిని తొలగించటం మంచిది కాదన్నారు. రాజధాని అమరావతికి ఎటువంటి వరద ముప్పు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సీఆర్‌డీఏ అధికారి ప్రసాద్ బాబు రాజేంద్రసింగ్, విక్రం సోనీలకు వివరించారు. అనంతరం రాజేంద్రసింగ్, విక్రం సోనికి రైతులు శాలువా కప్పి సన్మానించారు.

భవిష్యత్‌లో లక్షల మందికి ఉపాధి అవకాశాలు

స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

నరసరావుపేట టౌన్ : రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు వస్తున్నాయి... క్షేత్రస్థాయిలో పనిచేసే వారు లక్షల మంది కావాలని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. శుక్రవారం కోటప్పకొండ టీటీడీసీలో నెహ్రూ యువ కేంద్ర నేషనల్ యూత్ వాలంటీర్ ఇండక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడెల మాట్లాడుతూ మూడు సంవత్సరాలు వయస్సు వున్న కొత్త రాష్ట్రం అభివృద్ధి, సమస్యలు, సంక్షేమం, సమస్యలతో అడుగులు వేస్తుందన్నారు. అన్నింటినీ తట్టుకొని అనేక సంక్షేమ పథకాలు వస్తున్నాయని, క్షేత్రస్థాయిలో వాటి గురించి చెప్పటానికి శిక్షణ పొందిన వాలంటీర్లు సమాధానం కావాలన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. వర్షపు నీటిని వడిసి పట్టాలని సూచించారు. అనంతరం శిక్షణ పొందిన గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల వాలంటీర్లకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో నెహ్రూ యువ కేంద్ర సూపరింటెండెంట్ సీతారామ్, కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, డీఆర్‌డీఏ ట్రైనర్లు ఎస్ శ్రీనివాస్, పద్మ, వంశీ, కే క్రాంతి, జేడీఎం జీ నాగ మల్లేశ్వరి, సంజీవిని ప్రకృతి చికిత్సాలయంకు చెందిన డాక్టర్ రాకేష్, డీఆర్‌డీఏ పీడీ హబీబ్ బాషా, వివిధ జిల్లాల శిక్షణ పొందిన వాలంటీర్లు పాల్గొన్నారు.



వాలంటీర్లకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

క్లస్టర్ల ద్వారా చేనేత సంక్షేమం

- చేనేత జౌళిశాఖ ఎండీ బాషా



ఆంధ్రజ్యోతి, గుంటూరు: రాష్ట్రంలో క్లస్టర్ల ద్వారా చేనేత కార్మికులకు వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఆ శాఖ ఎండీ జవహర్ బాషా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఐదు జిల్లాలో 34 క్లస్టర్లను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ క్లస్టర్ల ద్వారా వివిధ రకాల కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 7న విజయవాడలో జాతీయస్థాయిలో చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూ.70 కోట్లతో క్లస్టర్లుగా ఏర్పాటు చేసి చేనేత కార్మికుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుతున్నట్లు చెప్పారు. వివింగ్, డైయింగ్, డిజైనింగ్‌లో శిక్షణ ఇచ్చామన్నారు. ప్రకాశం జిల్లాలో 16, గుంటూరులో 15, శ్రీకాకుళం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఒక్కో కస్టర్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ క్లస్టర్ల లో శిక్షణ పొందిన చేనేత కార్మికులకు 90 శాతం సబ్సిడీపై ఆదునిక పరికరాలు ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 7,360 మందికి వీటిని పంపిణీ చేస్తామన్నారు. ఒక్కొక్క పరికరం రూ.3,250గా నిర్ణయించారు. దీనిలో లబ్ధిదారులు రూ.325 చెల్లించాలి. ప్రభుత్వం రూ.2,925 సబ్సిడీ ఇస్తుందన్నారు. క్లస్టర్లలో సొంత భవనాలు నిర్మించుకోవడానికి రూ.50 లక్షలు మంజూరు చేశామన్నారు. 3వేల చదరపు గజాల స్థలాన్ని ఉచితంగా ఇస్తే వెంటనే భవనాన్ని నిర్మిస్తామన్నారు. కార్మికులకు వృత్తి నైపుణ్యాన్ని పెంచడానికి క్లస్టర్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, డిజైనర్, మార్కెటింగ్‌లకు 45 మంది ఉద్యోగులను నియమించామని తెలిపారు.

వేట మొదలు..!

- ఆయేషా మీరా హత్య కేసు పునర్విచారణకు ప్రభుత్వం నిర్ణయం
- పర్యవేక్షకుడిగా విజయవాడ సీపీ గౌతమ్ సవాంగ్
- అసలు దోషులను పట్టుకోవాలి: తల్లితండ్రులు

తెనాలి : అనేక అనుమానాలు ఊహించని ఎన్నో మలుపులు తిరుగుతూ వచ్చిన.. అతి కిరాతకంగా హత్యకు గురైన తెనాలి విద్యార్థిని ఆయేషామీరా హత్య కేసు వెనక అసలు నిందితుల కోసం మళ్లీ వేట మొదలైంది. పదేళ్ల సుదీర్ఘ విచారణ తర్వాత పోలీసులకు మాయని మచ్చని మిగిల్చిన కేసు మిస్టరీ ఇప్పుడు వాళ్లకే సవాలుగా నిలిచింది. ప్రత్యేక దర్యాప్తు బృందంతో ఈ కేసును తిరిగి విచారణ జరిపించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమౌతోంది. తెనాలికి చెందిన షంషాద్‌బేగం, సయ్యద్ ఇక్బాల్ బాషా దంపతుల కుమార్తె ఆయేషా మీరా విజయవాడ దగ్గర లోని ఇబ్రహీంపట్నంలో బీ ఫార్మసీ చదువుతూ తాను ఉంటున్న దుర్గా ఉమెన్ హాస్టల్‌లో 2007 డిసెంబర్ 27న హత్యకు గురైంది. ఈ హత్య కేసు దేశవ్యాప్తంగా అప్పట్లో సంచలనం రేకెత్తించింది. ఈ హత్య వెనుక రాజకీయ హస్తం ఉందన్న ఆరోపణలతో మరింత ప్రాముఖ్యత సంతరించికుంది. కేసుకు సంబంధించి ఆమె తల్లితండ్రుల ఆరోపణలు ఒక విధంగా ఉంటే పోలీసుల విచారణ మాత్రం వీటికి పూర్తి విరుద్ధంగా సాగిపోయింది. ఈ కేసుకు సంబంధించి మొదటి లడ్డూ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించిన పోలీసులు ఆ తర్వాత జగ్గయ్యపేట మండలం అనాసాగరానికి చెందిన సత్యంబాబును అసలు దోషి అంటూ తేల్చారు. ఈ మధ్యలోనే ఆయేషా బంధువుల్లో మరికొందరిని అదుపులోకి తీసుకోవడం విచారణ పేరుతో బెదిరించి పంపారంటూ ఆయేషా తల్లితండ్రులు ఆరోపించారు. వీరి వాదనలు ఏ మాత్రం పరిగణలోకి తీసుకోని పోలీసులు తమ పద్ధతిలోనే విచారించి సత్యంబాబును ఎనిమిదేళ్లపాటు కటకటాల వెనక ఉంచారు. అప్పటినుంచి జరుగుతున్న విచారణ తుది తీర్పు తాజాగా వెలువడటం, ఈ కేసులో పోలీసుల విచారణను సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టడం వారిపై శాఖాపరమైన చర్యలకు సిఫార్సు చేయడంతో ఆయేషా హత్య కేసు విచారణ మళ్ళీ మొదటికి వచ్చింది. అప్పట్లో పోలీసు ఉన్నతాధికారులు ఈ కేసుపై సుప్రీంకోర్టుకు వెళతామని చెప్పినా ప్రభుత్వం మాత్రం నిశితంగా పరిశీలించి ఎట్టకేలకు ప్రత్యేక బృందంతో దర్యాప్తు చేపట్టాలన్న నిర్ణయాన్ని వెలువరించింది. ఈ బృందానికి విజయవాడ నగర పోలీసు కమిషనర్ గౌతంమ్ సవాంగ్‌ను పర్యవేక్షకుడిగా నియమిస్తున్నట్లు ప్రకటించింది.



ఆయేషా మీరా తల్లిదండ్రులు

అసలు నిందితులు ఎవరు..?

ఆయేషా హత్య కేసులో అసలు నేరస్తులు ఎవరనే ప్రశ్న మరో సారి తెరపైకి వచ్చింది. ఈ హత్య జరిగినప్పటి నుంచి ఆయేషా తల్లితండ్రులు మాత్రం ప్రముఖ రాజకీయవేత్త కోనేరు రంగారావు బంధువుల హస్తం ఉందని ఆరోపిస్తూ వచ్చారు. ఇటీవల హైకోర్టు తీర్పు తర్వాత కూడా వార్డెన్ కోనేరు పద్మ, అయినంపూడి శివరామకృష్ణ, కోనేరు సతీష్, అబ్బూరి గణేష్, చింతా పవన్‌కుమార్, హాస్టల్ విద్యార్థినులు కవిత, సౌమ్య, మరికొందరి పాత్ర ఉందంటూ బహిరంగంగానే పేర్లు వెల్లడించారు. నిందితుల ఆచూకీ దొరకకుండా ఉండేందుకు అక్కడ ఆధారాలను మాయంచేశారని వారు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఈ కేసు విచారణ చేపడుతున్న సిట్ అసలు నేరస్తులను పట్టుకునేందుకు విచారణ ఏ దిశగా కొనసాగిస్తారనే అంశాలపై ఆసక్తి నెలకొంది. పోలీసు పాత్రపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ప్రస్తుత బృందానికి విచారణ కత్తిమీద సామే..!

ఓపెన్ ఫోరంలో 19 దరఖాస్తులకు అనుమతి

ఆంధ్రజ్యోతి, అమరావతి: విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఓపెన్ ఫోరంలో నిబంధనలకు అనుగుణంగా ఉన్న 19 దరఖాస్తులను అధికారులు అప్పటికప్పుడే ఆమోదించి, ప్రాథమిక అనుమతి పత్రాలను అందజేశారు. మొత్తం 23 దరఖాస్తులు అందాయి. మిగిలిన వాటిల్లో 3 అప్లికేషన్లకు సంబంధించి అదనపు సమాచారం కోరిన అధికారులు మరొకదానిని తిరస్కరించారు. ఈ కార్యక్రమంలో సీఆర్డీయే డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగం జాయింట్ డైరెక్టర్లు కె.నాగసుందరి, కె.ధనుంజయరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఆర్డీవో రంగయ్య

మీ ఇంటికి మీ భూమిలో

భూ సమస్యల పరిష్కారం

గన్నవరం : రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నూజివీడు ఆర్డీవో చెరుకూరి రంగయ్య తెలిపారు. శుక్రవారం గన్నవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డీవో మాట్లాడుతూ రికార్డులలోని తప్పులను సరి చేసేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని చెప్పారు. భూముల వివరాలను ఆన్‌లైన్ చేసేందుకు ఈ ప్రక్రియ దోహదం చేస్తుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని చెప్పారు. ఎంపీపీ పట్రా కవిత, జడ్పీటీసీ సభ్యురాలు మరీదు లక్ష్మీదుర్గ, సర్పంచ్ నీలం ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో ఇందిరా ప్రియదర్శిని, తహసీల్దార్ ముత్యాల శ్రీనివాస్, వీఆర్వోలు మురళీ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



ఫైలాన్ ఆవిష్కరణ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

సీఎం బహిరంగ సభాస్థలి పరిశీలన

రెడ్డిగూడెం: మండల పరిధిలోని మద్దులపర్వలో చింతలపూడి ఎత్తిపోతల పథక ఫైలాన్ ఆవిష్కరణ నిర్మాణ ప్రదేశాన్ని శుక్రవారం జిల్లా ఎస్పీ త్రిపాఠి సందర్శించారు. అనంతరం సీఎం చంద్రబాబు నిర్వహించే బహిరంగ సభ స్థలాన్ని కూడా పరిశీలించి అధికారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి నిఘా విభాగ సిబ్బంది కూడా సభాస్థలాన్ని, ఫైలాన్ ఆవిష్కరణ ప్రదేశాన్ని పరిశీ లించారు. ఈకార్యక్రమాల్లో నూజివీడు డీఎస్పీ శ్రీనివాస్, విస్సన్నపేట 25 డీసీ ఛైర్మన్ నాదెళ్ళ చెన్నకేశవరావు, ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ పుల్లయ్యచౌదరి, ఎఫెక్స్ కమిటీ ఛైర్మన్ ఆళ్ళ గోపాలకృష్ణ, పోలవరం ఎస్‌ఈ శ్రీనివాస్‌యాదవ్, ఎన్ఎస్‌పీ ఈఈ అర్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

పనులు ఇక్కడ - శంకుస్థాపన అక్కడా?

- చింతలపూడి ఎత్తిపోతల పథకం పొడిగింపుపై వింత పరిస్థితి
- చర్చనీయాంశమైన సీఎం శంకుస్థాపన

చాట్రాయి: నాగార్జున సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు అనుసంధానం చేయాలనే లక్ష్యంతో టీడీపీ ప్రభుత్వం రూ.3,208 కోట్లు ఖర్చుతో చేపట్టిన చింతలపూడి ఎత్తిపోతల పొడిగింపు పథకం పనులు 95శాతం చాట్రాయి మండలంలో జరగనుండగా, ముఖ్యమంత్రి శంకుస్థాపన కార్యక్రమం విస్సన్నపేట మండలంలో ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుండటం పట్ల రైతులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాట్రాయి మండలం సరిహద్దున ఉన్న పాతచింతలపూడి నుంచి చాట్రాయి వద్ద వేంపాడు మేజర్ హెడ్‌రీచ్ 10.5 కిలోమీటర్ల వరకు 14.5 కిలోమీటర్ల దూరం 2,900 క్యూసెక్కుల సామర్థ్యం కలిగిన భారీ కాలువ తవ్వకం పనులు మొత్తం ఈ మండలంలోనే జరగనున్నాయి. చాట్రాయి వద్ద నుంచి విస్సన్నపేట మండలం రామచంద్రాపురం 117 హెడ్‌రెగ్యులేటర్ వరకు వేంపాడు మేజర్‌ను 10.5 కిలోమీటర్ల దూరం తొమ్మిది మీటర్ల నుంచి 18 మీటర్లకు వెడల్పు చేయనున్నారు. వెడల్పు చేయనున్న వేంపాడు మేజర్ కాలువలో సుమారు 5.5 కిలోమీటర్లు చాట్రాయి మండలపరిధిలోనే ఉంది. కాలువ తవ్వకం కోసం చీపురుగూడెం, కోటపాడు, పోతనపల్లి, బూరగ్గూడెం గ్రామాల్లో 572 ఎకరాల భూమి సేకరించవలసి ఉంది. వేంపాడు మేజర్‌వెడల్పుకు 130 ఎకరాలు భూమి అవసరం కాగా ఇందులో 70 ఎకరాలు, చాట్రాయి మండలంలోనే సేకరిస్తారు. కాని విస్సన్నపేట మండలంలో శంకుస్థాపనపై ఆవేదన వ్యక్తం అవుతోంది.

సమన్వయంతో పని చేయాలి

- స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలి
- జిల్లా ప్రగతి సాధనే లక్ష్యం
- నాలుగు రోజుల పాటు నర్సరీ ఎక్స్‌పో
- మీకోం అర్జీలను పరిష్కరించాలి

కలెక్టర్ లక్ష్మీకాంతం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

విజయవాడ: అధికారులు సమన్వయంతో పని చేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన అధికారుల సమావేశంలో మాట్లాడుతూ మచిలీపట్నం పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జాతీయ జెండా ఆవిష్కరించే వేదిక ఏర్పాటు, ఆహ్వానంలో ప్రోటోకాల్ పాటించాలన్నారు. సమావేశంలో జేసీ గంధం చంద్రుడు, ఇన్‌చార్జ్ డీఆర్‌వో వెణుగోపాల రెడ్డి, ఆర్డీవో సాయిబాబు,ఎస్.హరీష్,ఎం.చక్రపాణి, చెరుకూరి రంగయ్య పాల్గొన్నారు.

జిల్లా ప్రగతి సాధనే లక్ష్యంగా పనిచేయాలి

ఈ నెలాఖరులో కలెక్టర్ల సదస్సు జరగనున్న నేపథ్యంలో జిల్లాలోని ఆయా శాఖల అధికారులు ప్రగతి సాధనే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం సూచించారు. క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖ, పనితీరు బాగుందన్నారు. వ్యవసాయ, ఉద్యనవన, డ్వామా శాఖలు మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. అటవీ శాఖ నేతృత్వంలో చేపట్టిన వనం-మనం ఆశించిన స్థాయిలో మొక్కలు నాటడం జరిగిందని సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న చంద్రన్న సంచార చికిత్స పని తీరు మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. గృహ నిర్మాణ శాఖ పనులు వేగవంతంగా జరగలన్నారు. జిల్లాలో నిర్వహించే జాబ్ మేళాను సక్రమంగా నిర్వహించేందుకు తాను స్వయంగా హాజరవుతున్నట్లు తెలిపారు.

నాలుగు రోజుల పాటు నర్సరీ ఎక్స్‌పో

ఈ నెల 15వ తేదీ నుంచి 18 వరకు నాలుగు రోజుల పాటు విజయవాడ సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మెనేజ్‌మెంట్ క్యాటరింగ్ కళాశాలలో ఫస్ట్ ఆర్గానిక్ కం నర్సరీ రాష్ట్రా స్థాయి ఎక్స్‌పో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో ఔత్సాహికులైన ఉద్యానవన రైతులు, వివిధ సంస్థలు పాల్గొంటాయని తెలిపారు.

మీ కోసం అర్జీలను త్వరగా పరిష్కరించాలి

జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న మీ కోసం కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులు, అర్జీలను త్వరగతిన పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన అధికారుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాసాధికారిక కాల్ సెంటర్ 1100 అలర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టంతో మీ కోసం ఫిర్యాదులు నమోదవుతున్నట్లు చెప్పారు. మండలలా వారిగా ఆయా శాఖల్లో నమోదయ్యే ఫిర్యాదులను తక్షణం పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై శాఖ పరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో జేసీ గంధం చంద్రుడు పాల్గొన్నారు.

జక్కంపూడికి పరిశ్రమలు రాక

విజయవాడ: జక్కంపూడి ఎకనామిక్ సిటీ పరిధిలోని 265 ఎకరాల్లో మూడు వేల కోట్లతో హౌసింగ్, ఆర్థిక పరమైన పరిశ్రమల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించినట్లు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. జిల్లాలోని ఎనిమిది మున్సిపాలిటీల్లో నిర్మించతలపెట్టిన అర్బన్ హౌసింగ్‌పై టెట్‌కో వైస్ ఛైర్మెన్ రామనాథం, ఆ సంస్థ ఇంజనీర్లతో శుక్రవారం క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో టెట్‌కో సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ జక్కంపూడి ఎక నామిక్ సిటీలో 15వేల యూనిట్ల గృహాలు, వెయ్యి యూనిట్ల ఆర్థిక పరిశ్రమ కేంద్రాలు రానున్నట్లు చెప్పారు. పరిశ్రమల రాకతో సుమారు 22 వేల మందికి ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో కాలువగట్లు వెంట నివసిస్తున్న వారికి మూడు



టెట్‌కో ప్రతినిధులతో కలెక్టర్

కేటగిరీల్లో గృహాల నిర్మాణం జరగుతుందన్నారు. గృహ నిర్మాణానికి ఐదు లక్షల 85 వేలు ఖర్చు అవుతుందని లబ్ధిదారుడికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూడులక్షల సబ్సిడి ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలో నిర్మించే గృహసముదాయాలకు కావలిసిన భూమిని టెట్‌కో సంస్థకు బదలాయించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రెండు లక్షల 25వేల గృహాలు మంజూరు అయినట్లు తెలిపారు.

మా పాప ఎక్కడ?

- నాలుగు రోజులుగా క్షణం ఒక యుగంలా గడుస్తోంది
- ఏటీఎం కార్డు, బట్టలు, బుక్స్ అన్నీ ఇంట్లోనే ఉన్నాయి
- ఇవన్నీ లేకుండా ఎక్కడికి వెళ్లగలదు
- మేం నీరసించి పోతున్నాం..
- ఎక్కడ ఉంది ? అసలు బతికి ఉందా ?
- ఏబీఎన్ - ఆంధ్రజ్యోతితో డాక్టర్ సూర్యకుమారి తల్లిదండ్రులు



ఏబీఎన్‌తో మాట్లాడుతున్న సూర్యకుమారి తల్లిదండ్రులు

విజయవాడ, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): నాలుగు రోజులుగా మా పాప ఆచూకీ తెలియక జీవచ్ఛవాల్లా బతుకుతున్నామని, పోలీసులు తమ పాప అదృశ్యంపై మరింత దృష్టి సారించాలని డాక్టర్ సూర్యకుమారి తల్లిదండ్రులు విజయకుమార్, మేరీలు శుక్రవారం ఏబీఎన్ - ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ అభ్యర్థించారు. అవసరమైన విషయాల కంటే కొన్ని మీడియాలలో అనవసర విషయాలను చర్చనీయాంశం చేయటం వల్ల అదృశ్యం ఘటన తెరమరుగైపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సూర్యకుమారి తల్లి మేరీ మాట్లాడుతూ, నిన్నటి వరకు సీసీ కెమెరాలలో గంట సమయం సూర్యకుమారి అక్కడే ఉందని చెప్పిన వారు ఇప్పుడు పక్కదారి పట్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ వెళుతున్నట్టు తనకు చెప్పిందని చెబుతున్న వారు ఫోన్ ఆమెకే ఇవ్వకుండా తమకే ఇవ్వటంలోని ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. తమ కుమార్తెను ఏం చేశారని మేం అడుగుతున్న దానికి ఇప్పటి వరకు వాస్తవాలు వివరించటం లేదని చెప్పారు. తండ్రి విజయకుమార్ మాట్లాడుతూ, పాప ఆచూకీ తెలియక ఇప్పటికి నాలుగు రోజులు అయ్యిందని .. ఆమె ఎక్కడ ఉంది ? ఏమైనా చేశారా ? సజీవంగా ఉందా ? అసలేం జరిగిందన్న ఆందోళనతో తాము నిద్రాహారాలకు దూరమయ్యామన్నారు. తాము పూర్తిగా నీరసించిపోతున్నామని, మాతోపాటు బంధువులు కూడా ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఒకరిమీద అనుమానాలు అన్నది అప్రస్తుతమని, ముందు అదృశ్యమైన మా పాప ఆచూకీ ఎక్కడ ఉందో తెలియటం తమకు ప్రధానమని తెలిపారు. విద్యాసాగర్ చెబుతున్న వాటిలో ఒక్కటి కూడా నిజం లేదన్నారు. పాప ఏటీఎం, బ్యాగ్, పుసకాలు, బట్టలు అన్నీ ఇంటి దగ్గరే ఉన్నాయని చెప్పారు. వచ్చే ఆదివారం ఢిల్లీ వెళదామనుకు న్నామని, కానీ ఈ లోపే ఏమీ తీసుకోకుండానే మా కు తెలియకుండానే ఢిల్లీ ఎలా వెళుతుందని ప్రశ్నిం చారు. మా పాపను మేమే దాచేసి డ్రామాలు ఆడుతున్నామన్న విమర్శలు చేస్తున్నారని, అదే నిజమైతే తమను శిలువ వేయండని ఆందోళనతో అన్నారు.

సూర్యకుమారి అదృశ్యంతో నాకెలాంటి సంబంధం లేదు - విద్యాసాగర్

గుణదల: డాక్టర్ సూర్యకుమారి అదృశ్యం కావడానికి గల కారణాలేంటో తనకు తెలియదని... ఆ కేసుతో తనకెలాంటి సంబంధం లేదని కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బొబ్బిలి విద్యాసాగర్ తెలిపారు. సూర్యారావుపేటలోని సీనియర్ న్యాయవాది తానికొండ చిరంజీవి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విద్యాసాగర్ మాట్లాడుతూ సూర్యకుమారి తనకు 8 సంవత్సరాల క్రితం స్వరాజ్యమైదానం వద్దగల చర్చిలో పరిచయమైందని తెలిపారు. మా కుటుంబ సభ్యులంతా అదే చర్చికి వెళుతున్నందున పరిచయమైందే తప్ప మరేమీకాదని చెప్పారు. మా ఇరువురి మధ్య స్నేహపూరిత పరిచయమే తప్ప మరే ఇతర లావాదేవీలు లేవని చెప్పారు.

జగన్‌పై సుమోటోగా కేసు నమోదు చేయాలి

● ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్

ఉయ్యూరు : ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చి చంపినా తప్పులేదన్న వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలను సుమోటోగా భావించి ఆయనపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ పోలీసులను డిమాండ్ చేశారు. ఉయ్యూరులో ఆయన నివాస గృహంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. నంద్యాల సభలో జగన్ ప్రతిపక్ష నాయకుడినన్న హోదా మరచి, మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయమని, వైసీపీకి డిపాజిట్టు కూడా దక్కదని ధీమా వ్యక్తం చేశారు.



ఎన్టీఆర్ సర్కిల్ వద్ద వైఎస్ జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న యువ నేత దేవినేని అవినాష్, కడియాల బుచ్చిబాబు తదితరులు

సీఎంను విమర్శించే తీరు ఇదేనా?

● ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



కృష్ణలంక : ముఖ్యమంత్రి చంద్రబాబును, ప్రతిపక్ష నాయకుడు జగన్మోహనరెడ్డి 'నడిరోడ్డుపై కాల్చిచంపినా తప్పులేద'ని వాఖ్యానించడాన్ని చూస్తుంటే ఆయనలో ఇంకా 'ఫ్యాక్షన్'ఇజం పోయినట్లు కనిపించడంలేదని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పేర్కొన్నారు. కృష్ణలంక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయ భాస్కరరెడ్డి, ఎన్టీఆర్, వైఎస్ వంటి వారు ముఖ్యమంత్రులుగా, ప్రతిపక్ష నేతలుగా వ్యవహరించినప్పటికీ హుందాగా వ్యవహరించారన్నారు. సమావేశంలో కార్పొరేటర్ జి.నర్సింహారావు, పార్టీ నేతలు వల్లూరు మధు, పలిశెట్టి అన్నారావు, వాకర్స్ అసోసియేషన్ నేతలు దమ్మాలపాటి రంగారావు, నిమ్మల దుర్గారావు పాల్గొన్నారు.

రాజద్రోహం కేసు పెట్టాలి

రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ అనురాధ



విజయవాడ : జగన్మోహన్ రెడ్డిపై రాజద్రోహం కేసు పెట్టాలని రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ పి.అనురాధ డిమండ్ చేశారు. జగన్ వాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జగన్ కుటుంబ నేరచరిత్రకు ఎందరో అమాయకులు బలయ్యారని ఆరోపించారు. అధికార దాహం కోసం ఆమాయకులను బలి చేసేందుకు కూడా వెనుకాడని జగన్ ప్రజలకు సేవ ఏలా చేస్తారని ప్రశ్నించారు. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని తక్షణమే రాష్ట్ర ప్రజలకు, ముఖ్య మంత్రికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

వైసీపీ గుర్తింపు రద్దు చేయాలి

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొట్టిపాటి



విజయవాడ : నంద్యాల బహిరంగ సభలో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి చేసిన అనుచిత వాఖ్యలను పరిగణంలోకి తీసుకొని ఆ పార్టీ గుర్తింపు రద్దు చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొట్టి రామకృష్ణ వర ప్రసాద్ ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో జగన్ వాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డారు. తక్షణమే అతనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జగన్ వ్యాఖ్యలు గర్హనీయం

● టీడీపీ రాష్ట్ర నేత శంకర్‌బాబు

కంకిపాడు : నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటమి భయంతో ప్రతిపక్షనేత జగన్ మతిభ్రమించి మాట్లాడుతున్నాడని టీడీపీ రాష్ట్ర నాయకుడు, దుర్గామల్లేశ్వర దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యుడు వెలగపూడి శంకర్ బాబు అన్నారు. కంకిపాడు పార్టీ కార్యాలయంలో, పోరంకి ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిని కంత్రి మంత్రి అంటూ అప్రజాస్వామిక భాషలో విమర్శించడమే కాక నడిరోడ్డుపై కాల్చి వేయాలంటూ చేసిన వ్యాఖ్యలతో ఆయన నిజ స్వరూపం బయట పడిందన్నారు.

జగన్ ది ఫ్యాక్షన్ సంస్కృతి

● పటమట స్టేషన్‌లో కేసు పెట్టిన అవినాష్

పటమట : జగన్‌ది ఫ్యాక్షన్ సంస్కృతి అని యువ నాయకుడు దేవినేని అవినాష్ అన్నారు. సీఎంపై ఆయనచేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా శుక్రవారం ఎన్టీఆర్‌సర్కిల్‌లో జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడుతున్న చంద్రబాబును చంపాలంటు చేసిన విమర్శలు సిగ్గుచేటన్నారు. మానసికరోగిగా మారి వ్యక్తిగత విమర్శలకు పోతే ప్రజలు సహించరని హెచ్చరించారు. ఆయన వాఖ్యలపై కేసులు నమోదు చేసి అదుపులోకి తీసుకోవాలని పటమట ఇన్‌చార్జ్ సీఐ దామోదర్‌కు ఫిర్యాదు అందజేశారు. కార్యక్రమంలో కడియాల బుచ్చిబాబు, కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, నేతలు ఆళ్ల చెల్లారావు, కలపాల అంబేద్కర్, రామాయణపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో ప్రసంగిస్తున్న వీఎస్ఎస్‌సీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీధర్, శాస్త్రవేత్తలకు జ్ఞాపికలు అందజేస్తున్న ఐఎస్ఎస్ఈ అమరావతి చాప్టర్ చైర్మన్ దాసరి రామకృష్ణ, ప్రిన్సిపాల్ శివాజీబాబు

నూతన ఆవిష్కరణలకు ఊతం

● విక్రమ్ సారాభాయి స్పేస్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీధర్

● ముగిసిన ఫీస్ట్ సాఫ్ట్‌వేర్ రెండు రోజుల కార్యశాల

ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్ : నూతన ఆవిష్కరణ, డిజైన్, నిర్మాణాల్లో వచ్చే లోపాలను సవరించడానికి ఫీస్ట్ సాఫ్ట్‌వేర్ ఉపకరిస్తుందని తిరువనంతపురం విక్రమ్ సారాభాయి స్పేస్ రీసెర్చి సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.శ్రీధర్ పేర్కొన్నారు. నగరంలోని పీవీపీ సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇండియన్ సొసైటీ ఆఫ్ సిస్టమ్స్ ఫర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్(ఐఎస్ఎస్ఈ) అమరావతి చాప్టర్, పీవీఎస్ఐటీల సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజులుగా ఫైనైట్ ఎలిమెంట్ అనాలసిస్ (పరిమిత మూలకణ విశ్లేషణ) ఆఫ్ స్ట్రక్చర్స్ (ఎఫ్ఈఏఎస్‌టి, ఫీస్ట్) సాఫ్ట్‌వేర్‌పై నిర్వహిస్తున్న కార్యశాల శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ ఆబ్జెక్ట్ ఓరియెంటెడ్ సూత్రాల ఆధారంగా సీ ప్లస్, ప్లస్ ప్రోగ్రామింగ్‌లో పొందుపర్చినట్లు వివరించారు. పాత సాఫ్ట్‌వేర్‌లో లాభాలను కొనసాగిస్తూనే అత్యాధునిక ఆవిష్కరణగా ఫీస్ట్ సాఫ్ట్‌వేర్‌ను అభివర్ణించారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ సిస్టమ్స్ ఫర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ అమరావతి చాప్టర్ అధ్యక్షుడు, ఎఫ్‌ట్రానిక్స్ అధినేత దాసరి రామకృష్ణ మాట్లాడుతూ పరిశ్రమలకు కొత్తసాఫ్ట్‌వేర్ వరంగా మారనుందని చెప్పారు. షార్, వీఎస్ఎస్‌సీ శాస్త్రవేత్తలు డాక్టర్ రమేష్, డాక్టర్ సుందరరాజన్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సెల్వం సాఫ్ట్‌వేర్ ఉపయోగించే విధానాలను వివరించారు. విశ్లేషాత్మక పరిశోధనలకు ఇస్రో ఊతమిస్తోందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శివాజీబాబు షార్, వీఎస్ఎస్‌సీలకు చెందిన ఇస్రో శాస్త్రవేత్తలను సత్కరించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ కె.జయకుమార్, టి.జె.రాజ్‌తిలక్, ఐఎస్ఎస్ఈ అమరావతి చాప్టర్ కార్యదర్శి సిహెచ్.పద్మనాభరాజు, ఏపీఎస్ఎస్‌డీ చైర్మన్ డాక్టర్ జి.సుబ్బారావు, వీఎస్ఎస్‌సీ డిప్యూటీ డైరెక్టర్ సెల్వరాజ్, ఇతర కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

కంచుకంఠం మూగపోయి 13 ఏళ్లు

● కళావాచస్పతి జగ్గయ్య వర్ధంతి నేడు **జ్ఞాపకాలు**



ఆంధ్రజ్యోతి, విజయవాడ : ఒకప్పుడు ఆయన ఆకాశవాణి లో చదివే వార్తలను వినేందుకు లక్షలాది మంది శ్రోతలు ఎదురు చూశారు. తరువాత సినిమా రంగంలోకి ప్రవేశించాక ఆయన తన కంచుకంఠం ద్వారా వినిపించిన డైలాగులు, అరుదైన నటన ప్రేక్షకులను ఎంతె అకట్టుకుంది. కళావాచస్పతిగా బిరుదు పొందిన జగ్గయ్య 2004 ఆగస్టు 5న కన్నుమూశారు. 1926 డిసెంబర్ 31న గుంటూరు జిల్లా తెనాలిలో జన్మించారు. తెనాలిలో పుట్టినా, పెద్దయ్యాక ఆయనకు విజయవాడతో ఎంతో అవినాభావ సంబంధం ఏర్పడింది. సినిమా నటుడుగా మద్రాసులో ఉన్నప్పటికీ విజయవాడకు చాలాసార్లు వచ్చేవారు. ఆయన 80 సినిమాల్లో నటించారు. 1954లో బంగారుపాప, 1955లో అర్ధాంగి, 1956లో ఏదీనిజం, 1957లో తోడికోడళ్లు, 1964లో డాక్టర్ చక్రవర్తి, 1965లో ఆంతస్తులు, 1981లో సీతాకోకచిలుక, 1983లో మేఘ సందేశం సినిమాల్లో నటించారు.

ఆయన నటనకు జాతీయ అవార్డులు లభించాయి. దొంగరాముడు సినిమా ఫిల్మ్, టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రముఖంగా ప్రదర్శితమైంది. 1962లో ఆయన నటించిన మొదటి సినిమా పదండిముందుకు సోవియట్ రష్యాలో జరిగిన అంతర్జాతీయ సినిమా ఉత్సవంలో ప్రదర్శితమైంది. కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మభూషణ్ అవార్డు ఇచ్చి సత్కరించింది.

తన 11వ ఏటే ఒక హిందీ సినిమాలో నటించారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ఆయన జాతీయ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఎంపీగా ఒంగోలు పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు. ఎన్టీఆర్, ఏఎన్ఆర్‌లతో కలిసి పలు సినిమాల్లో నటించారు. ఆయన దాదాపు వంద సినిమాలకు డబ్బింగ్ చెప్పారు. ఆ రోజుల్లో శివాజీ గణేషణ్ తమిళ డైలాగులను తెలుగులో డబ్బింగ్ చెప్పి చిరకాలం గుర్తుండిపోయారు. కళావాచస్పతి, కళాప్రపూర్ణ వంటి బిరుదులు ఎన్నో ఆయనను వరించాయి.



రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ శామ్యూల్‌కు అభినందనలు తెలుపుతున్న ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ సభ్యులు

మార్కెటింగ్ కమిషనర్‌కు అభినందనలు

● ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర అసోసియేషన్ సభ్యులు

గొల్లపూడి : రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సంచాలకుడు ఐ.శామ్యూల్ ఆనంద్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపినట్లు ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు, జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జాయింట్ డైరెక్టర్ గౌరవ సలహాదారు పి.సుధాకర్ తెలిపారు. గుంటూరులోని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కార్యాలయంలో శుక్రవారం ఆయనను కలిసినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులందరూ ఆయనను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించినట్లు తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో అధ్యక్షుడు మల్లాది దాసు, ఉపాధ్యక్షురాలు జి.మంజుల, సంయుక్త కార్యదర్శి వి.భాస్కరరావు, సాధారణ కార్యదర్శులు గోవింద్, సుబ్బారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు పి.ప్రసాద్, కె.సుమన్, ట్రెజరర్ కోటయ్య, జాయింట్ సెక్రటరీ ఝాన్సీరాణి, సౌజన్య ఉన్నారు.

పన్ను రిటర్న్ దాఖలుకు నేటితో ముగిసిన గడువు

ఆంధ్రజ్యోతి, విజయవాడ : ఆదాయపు పన్ను రిటర్న్‌లు దాఖలు చేయడానికి తుది గడువు శనివారంతో ముగుస్తోంది. కిందటి నెల 31వ తేదీ వరకు మాత్రమే పన్ను రిటర్న్‌లు దాఖలు చేయడానికి మొదట గడువు ఇచ్చిన సంగతి తెలిసిందే. చివరి క్షణంలో అత్యధికులు ఈ-ఫైలింగ్‌కు లాగిన్ చేయడంతో సర్వర్లు మొరాయించాయి. దీంతో ఉన్నతాధికారులు ఆగస్టు 5వ తేదీ వరకు గడువు ఇచ్చారు.

ఇప్పటికే ఆదాయపు పన్ను శాఖ అధికారులు బ్యాంకుల నుంచి, ఇతరత్రా సోర్స్‌ల నుంచి వివరాలు తీసుకుని, రిటర్న్‌లు దాఖలు చేసిన వారి వివరాలకు మ్యాచింగ్ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

- ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలు భేష్
- మందులు ఎక్కువగా అందించాలని పేషెంట్ల కోరిక
- గ్రామీణ ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయాలంటున్న వైద్యులు


వైద్య పరీక్ష కోసం వచ్చిన రోగులు

ఆరోగ్యం... ఆనందం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

అద్భుత రీతిలో వైద్య సౌకర్యాలు. అదరహో అనిపించేలా 26 రకాల వైద్య పరీక్షలు. అందుబాటులో అధునాతన లేబొరేటరీ. మునుపెన్నడూ చూడని రీతిలో అందుబాటులోకి వచ్చిన ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు(అర్బన్ హెల్త్ సెంటర్లు) పేదలకు ఉచిత వైద్యాన్ని అందిస్తున్నాయి.

గతంతో పోలిస్తే వైద్య సౌకర్యాలు, వైద్యులు, చికిత్సలు మెరుగుపడినా.. ఏఎన్ఎమ్‌ల ఫీల్డు వర్కుల లోపం నేటికీ కనిపిస్తూనే ఉంది. బాలింతలు, గర్భవతులకు నేరుగా ఇళ్లకు వెళ్లి మందులు అందించే సౌకర్యం లేకపోవడంతో గర్భవతులు కాసింత ఇబ్బందులకు లోనవుతున్నారు. కానీ గతంలోని అర్బన్ హెల్త్ సెంటర్ల సౌకర్యాలతో పోలుస్తూ ప్రస్తుత సౌకర్యాలకు స్థానికులు ఫిదా అవుతున్నారు. దాదాపు అన్ని సౌకర్యాలు ఒకేచోట అందుబాటులో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

హాస్పిటల్స్‌లో

ఎన్ని ఇబ్బందులున్నా.. తమకు అందించే వైద్యం విషయంలో స్థానికులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాకపోతే మందుల విషయంలో కాస్త అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒకసారి హాస్పిటల్‌కు వెళితే కనీసం వారానికి సరిపడా మందులను తీసుకోవాలని భావించే పేషెంట్లకు ఇబ్బందికరంగా మారుతోంది. అవసరమైన డ్రగ్స్ నిల్వలు ఉంచలేకపోతున్నామని, మందుల నిల్వ పెరిగితే మరింత ఉపయోగకరంగా ఉంటుందని వైద్యులు భావిస్తున్నారు.

కావాల్సిన సౌకర్యాలు

ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పూర్తి స్థాయి వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నా.. మరిన్ని పరీక్షల అవసరం ఉందని అక్కడి వైద్యులు భావిస్తున్నారు. టైఫాయిడ్, థైరాయిడ్ పరీక్షలు కూడా ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాటుచేయాలని, స్థానికులు ఎక్కువగా ఆ పరీక్షలను చేయించుకునేందుకు ఆసక్తి చూపుతున్నారని వైద్యులు చెబుతున్నారు. అలాగే స్కానింగ్ పరీక్షల సౌకర్యాలు కలగజేస్తే బాగుంటుందంటున్నారు. స్కానింగ్ వంటి పరీక్షలు ప్రభుత్వ వైద్యశాలలో ఉన్నా.. దూరాభారం కారణంగా మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కిడ్నీ, లివర్ సమస్యలతో బాధపడేవారికి ఈ స్కానింగ్ పరీక్షలు బాగా ఉపయోగపడతాయని వైద్యులు సూచిస్తున్నారు.

ఆధార్ తప్పనిసరి

ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలకు వైద్యం నిమిత్తం వచ్చే ప్రతీ వారు ఆధార్ తప్పనిసరిగా తీసుకురావాలని నిబంధన విధించారు. దీనివల్ల ఒకసారి ఒకచోట వైద్యం చేయించుకున్న వారం తర్వాత రాష్ట్రంలోని ఏ ముఖ్యమంత్రిఆరోగ్య కేంద్రంలో వైద్యం తీసుకున్నా.. ఆ పేషెంట్ వివరాలను తెలుసుకునేందుకు వీలుగా ఉండేందుకు అధికార యంత్రాంగం ఈ ఏర్పాటుచేసింది. దీనిపై స్థానికులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రూరల్‌లో కూడా ఏర్పాటుచేయాలి

(డా. పృథ్వీరాజ్, వైద్యుడు)



నగరంలో ఇన్ని సౌకర్యాలు ఉన్న హాస్పిటల్స్ చాలా ఉంటాయి. వీటితోపాటు రూరల్ ప్రాంతాల్లో కూడా ఇలాంటి హాస్పిటళ్లు ఏర్పాటుచేస్తే ఉపయోగకరంగా ఉంటుంది. ఇక్కడ స్కానింగ్ సౌకర్యాలను కూడా కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. అన్ని రకాల మందులతోపాటు ఎమ్ఆర్(తట్టు, రుబెల్లా) మందులు కూడా అందుబాటులో ఉంచుతున్నాం.

సౌకర్యాలు బాగున్నాయి


(పి.కుమారి, కస్తూరిబాయిపేట)



మా అమ్మాయికి జ్వరమొస్తే చూపించడానికి వచ్చాం. ఇంటి దగ్గర వాళ్లు కూడా ఎక్కువగా ఇక్కడికే వస్తుంటారు. అయితే మందులను కేవలం రెండు రోజులకే ఇస్తున్నారు. కనీసం వారానికయినా ఇస్తే మళ్లీ మళ్లీ రావాల్సిన పని తగ్గుతుంది.

హాజరు ఉఫ్..

అన్నీ బాగున్న సిబ్బంది నిర్లక్ష్యంతో ఇక్కడ అధికంగా కనిపిస్తోంది. బందరురోడ్డులోని ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరులో అనేక అవకతవకలు కనిపిస్తున్నాయి. 12.15 గంటలకు ఏఎన్ఎమ్, హెల్పర్ తప్ప ఏ ఒక్కరూ హాస్పిటల్లో అందుబాటులో లేరు. పైగా ఏ రోజు ఎవరు విధుల్లో కొనసాగుతున్నారనే దానిపై స్పష్టత లేదు. హాజరుపట్టీలో నెలవారీ సంతకాలన్నీ ఒకేసారి చేస్తున్నారనే విమర్శలు కూడా ఎదురవుతున్నాయి. దీనిపై ఏ అధికారి నోరుమెదపడంలేదు. దీనికి తోడు జూలైకు సంబంధించి అన్ని రోజుల్లోనూ సంతకాలు చేయలేదు. ఉన్న ఆరుగురు సిబ్బందిలో ఐదుగురు సిబ్బంది సంతకాలు పెట్టకపోవడం గమనార్హం. ఆగస్టు నెల ప్రారంభమై నాలుగు రోజులు గడుస్తున్నా.. ఇంతవరకు హాజరు విధానాన్ని మొదలుపెట్టలేదు. అయితే సిబ్బంది హాజరు విధానాన్ని ఎలా పరిగణిస్తారు అంటే మాత్రం సిబ్బంది నీళ్లు నములుతున్నారు.


సంతకం పెట్టకుండా వదిలేసిన రిజిస్టర్

కల్తీ కనిపెట్టేద్దాం...

శ్రావణం మొదలుకావడంతో వరుసగా పండుగలు వస్తున్నాయి. ఇక సందడే సందడి. ప్రతి ఇంట్లో ఏదో ఒక సందర్భంలో పిండి వంటలతో దేవుడికి నైవేద్యం పెడుతుంటారు. మిఠాయిలు చేస్తుంటారు. దీనికోసం నిత్యావసరాలు కొనుగోలు చేస్తుంటారు. ఇవి చేయలేని వారు దుకాణాల్లో కొనుగోలు చేస్తుంటారు. ఇప్పటికే నగరంలో చాలా చోట్ల కల్తీ గుట్టు బయట పడుతోంది. అది ఇది ఏమని అన్నిచోట్ల, అన్నివస్తువుల్లో కల్తీ ఘీంకరిస్తోంది. మరి మనం కోనుగోలు చేసే నిత్యావసరాలు కానీ, పదార్థాల నాణ్యత ఏంటనే అనుమానం రాకమానదు. అవగాహన పెంచుకుంటే కల్తీని కనిపెట్టేయొచ్చు. ఉదయాన్నే దిన చర్య పాలతో ప్రారంభమవుతుంది. తర్వాత పప్పులు, కారం, నూనె, ఇతర నిత్యావసరాలతో పని ఉంటుంది. ఉదయం నుంచి రాత్రి వరకు వంటింట్లో వాడే నిత్యావసరాల్లో కల్తీ కలిస్తే మన ఆరోగ్యం ఏమవుతుంది. అందుకే కల్తీని కనుక్కోవడానికి మీకోసం చిన్న చిట్కాలు. అవేంటో తెలుసుకుందాం. - మధురానగర్



చిక్కని పాలు.. కానీ



పాలల్లో చాలా మంది చిక్కదనం కోసం పిండి కలుపుతారు. వెన్నశాతం రావడానికి వనస్పతి, యూరియా వంటివి కలుపుతారు. దీంతో పాలు కంటికి ఇంపుగా తెల్లగా చిక్కగా కనబడతాయి.

గుర్తించడం ఎలా...

ముంజేతిని పిడికిలి బిగించి వాలుగా పెట్టి వాలు మీద చెంచాడు పాలు పోయండి. తెల్లటి మచ్చతో కిందకు జారితే పరవాలేదు. అదే మచ్చలేకుండా జారితే నీళ్లు కలిపినట్లే. పాలకు టింక్చర్ అయోడిన్ చుక్కలు కలిపితే నీలిరంగులోకి మారితే పిండికలిపినట్లే. పరీక్షనాళికలో 3 మి.లీ. పాలు తీసుకుని అందులో 10 చుక్కల హైడ్రోక్లోరిక్ యాసిడ్, ఒక స్పూన్ పంచదార వేసి బాగా కలపాలి. ఐదు నిమిషాల తర్వాత నాళికలో పాలు ఎర్ర వర్ణంలోకి మారితే అందులో వనస్పతి కలిపినట్లే.

● వెన్న, నెయ్యి



వెన్న, నెయ్యిలో వనస్పతిని కానీ, ఉడకపెట్టిన బంగాళా దుంపల గుజ్జును కలుపుతారు.

ఇలా గుర్తించవచ్చు

పరీక్ష నాళికలో ఒక టేబుల్ స్పూన్ వెన్న/నెయ్యి తీసుకోండి. దానికి 10చుక్కలు హైడ్రోక్లోరిక్ యాసిడ్ వేసి బాగా కలపండి ఎర్ర రంగులోకి మారితే కల్తీ అయినట్లే.

● తేనె



తేనెలో పంచదార పాకంగానీ, బెల్లం పాకంగానీ కలుపుతారు

చక్కగా వెలిగితే..

స్వచ్ఛమైన తేనేలో దూదిని ముంచి వత్తిని చేసి వెలిగిస్తే అది చక్కగా వెలుగుతుంది. అదే పాకం కలిపిన తేనే అయితే అందులో నీరు ఉంటుంది కాబట్టి చిట పట శబ్దంతో వత్తి వెలుగుతుంది.

● వంటనూనెలు/ కొబ్బరి నూనె

వంట్లో వాడే నూనెలు పసుపు వర్ణంలో కనిపించడానికి, కొబ్బరినూనె స్వచ్ఛంగా కనిపించడాకి నిషేధిత రంగులు కలుపుతారు.

ఇలా కనిపెడదాం

వంటనూనె/ కొబ్బరి నూనెను పరీక్ష నాళికలో 5 మి.లీ. తీసుకుని దానికి 5 మిల్లీలీటర్ల గాఢ హైడ్రోక్లోరిక్ అమ్లం వేసి బాగా కలపాలి. కాసేపటికి నూనెలో రంగు విడిపోయి పైకి తేలుతుంది.



● టీ పొడి



టీ పొడిలో రంపపు పొట్టు, వాడేసిన టీ పోడి

ఎర్ర, ఆరంజ్ రంగు వస్తే కల్తీనే

టీపోడిలో వాడేసిన టీ పొడిని కోల్‌తార్ అనే రంగులో ముంచి ఎండపెట్టి కలుపుతారు. అలాగే చెక్కరంపం పొట్టును ఇలాగే కలుపుతారు. తడిని పీల్చే తెల్లని పేపరును తీసుకుని దానిపై టీపోడి వేసి నీళ్లు చల్లితే ఆ కాగితానికి రంగు అంటుతుంది. లేకపోతే సాసర్‌లో కాస్తంత టీపోడి వేసి నిమ్మరసం చుక్కలు వేస్తే ఎర్ర, ఆరెంజ్ రంగు వస్తే కోల్‌తార్ రంగు కలిపినట్లే. లేత పసుపు, ఆకుపచ్చ రంగు వస్తే అది స్వచ్ఛమైన టీ పోడి అని అర్థం.



● పప్పులు వగైరా

కంది పప్పులో కేసరి పప్పును కలుపుతారు. రంగుకోసం మెటానికల్ ఎల్లోను కలుపుతారు.

పరిమాణంలో తేడా ఉంటే.

కాస్తంత కందిపప్పును తీసుకుని వేడి చేయండి. దానికి కొద్ది చుక్కలు హైడ్రోక్లోరిక్ ఆమ్లం కలపండి. గులాబీ లేకపోతే వంకాయ రంగులోకి మారితే అందులో మెటానికల్ ఎల్లోను కలిపినట్లే. పప్పులను పేపరుపై వేసి పరిమాణాన్ని పరిశీలించండి. తేడా ఉంటే కేసరి పప్పును కలిపినట్లే.

● ఉప్పు



కళ్లుప్పు లేదా సాల్ట్ తెల్లగా కనిపించడానికి చాక్ పీస్ పొడి కలుపుతారు.

నీళ్లు తెల్లగా మారితే.

స్పూను ఉప్పును తీసుకుని గ్లాస్ నీళ్లలో బాగా కలపండి. కాసేపటికి చాక్ పీస్ పొడి నీళ్లను తెల్లగా మార్చుతుంది. దానిలో కరగని పదార్థం ఉంటే అది గ్లాసుకిందకు చేరుతుంది.

● కారం



కారంలో ఇటుకపోడి, సాల్ట్, టాల్కం పౌడర్ కలుపుతారు.

గుర్తించేది ఇలా.

స్పూన్ కారాన్ని గ్లాస్ నీళ్లలో వేయండి. ఇటుకపొడి ఉంటే అది నీళ్ల అడుగుకు చేరుతుంది. నీళ్ల అడుగున చేరిన దానిని వేలితో పట్టుకుంటే గరుకుగా ఉంటుంది. మెత్తగా ఉంటే సోపు లేదా టాల్కం పౌడర్ ఉన్నట్లే.

● పసుపు



పసుపులో మెటానికల్ ఎల్లో రంగును కలిపిన బియ్యం పిండిని కలుపుతారు

గులాబి రంగు మాయమైతే.. కల్తీనే

టీ స్పూను పసుపును పరీక్ష నాళికలోకి తీసుకుని దానికి కొద్దిగా గాఢ సల్ఫ్యూరిక్ ఆమ్లం కలపాలి. గులాబీ రంగులోకి మారుతుంది. కాస్త నీరు కలపగానే గులాబీ రంగు మాయం అవుతుంది అంటే దీనిలో మెటానిక్ ఎల్లో రంగు కలిపినట్లే. టేబుల్ స్పూన్ పసుపును నీళ్లలో వేసి బాగా కలిపి నీరు తేరుకునే వరకు ఆగాలి. కాసేపటికి నీటి అడుగున కరగకుండా చేరుకున్న పదార్థాన్ని వేలితో పట్టుకుంటే మెత్తగా ఉంటే అందులో బియ్యం పిండి ఉన్నట్లే.



● కూరగాయలు/ ఆకుకూరలు



కూరగాయలు అంటే చిక్కులు, బీర, పొట్లకాయ, పచ్చి మిర్చి వంటి ఆకుపచ్చని కూరగాయలు, ఆకు కూరలు పచ్చగా నిగనిగలాడుతూ కనిపించడానికి మాలాఛైట్ గ్రీన్ అనే రసాయన పదార్థాం కలిసిన ద్రావణంలో ముంచి తీస్తారు.

గుర్తించడం ఎలా..

లిక్విడ్ పారాఫిన్‌తో తడిపిన వస్త్రంతో అనుమానం ఉన్న కూరగాయలను గట్టిగా రుద్దాలి. ఆ వస్త్రం ఆకుపచ్చ రంగులోకి మారితే దానిలో మలాఛైట్ గ్రీన్ ఉన్నట్లే.

మిఠాయిల తయారీలో



ఇక మిఠాయిల తయారీలో కల్తీ జరుగుతోంది. కొన్ని రకాల మిఠాయిలపై వేసే వెండి పొర, చల్లే కుంకుమ పువ్వు కూడా కల్తీనే. ఎలాగంటే కుంకుమ పువ్వు స్థానంలో మొక్కజొన్న పొత్తుపై ఉండే తీగలను సేకరించి ఎండ పెట్టి వాటికి రంగు వేస్తారు. వీటిని మిఠాయిలపై చల్లుతారు.

పొర కరిగినా, రంగు మారినా..

స్వీట్లపై వేసే వెండి పొరను తీసుకుని చిన్న గిన్నెలో హైడ్రోక్లోరికామ్లం వేసి అందులో వేయాలి. పొర దానిలో కరిగితే అది అల్యూమినియం పొరని అర్థం. మిఠాయిలపై ఉన్న కుంకుమ పువ్వు రేకులను తీసుకుని నీళ్లలో వేసి కొంతసేపటి తర్వాత చూస్తే రంగుమారుతుంది. అంటే అది కల్తీనే. అసలైన కుంకుమ పువ్వు వేస్తే నీరు రంగుమారదు



బొల్డంత కల్తీ

ఇంకా మిరియాల్లో బొప్పాయి గింజలు, మినపగుళ్లలో తెల్ల జొన్నలు, గసగసాల్లో బొంబాయి రవ్వ, అల్లం వెల్లుల్లి పేస్టులో కుళ్లిన బంగాళాదుంప పేస్టు, మటన్‌లో పందిమాసం, బ్రాయిలర్ కోడి మాంసంలో ఫారం కోడి మాంసం, ఐస్క్రీంలో డిటర్జెంట్ ఫౌడర్ ఇలా ఎక్కడ చూసినా ఏది చూసినా కల్తీనే.

● కల్తీ పదార్థాలు తింటే ముందుగా సమస్య పొట్టకే. రసాయనాలు, రంగుల వల్ల జీర్ణ వ్యవస్థ దెబ్బతింటుంది. తరువాత లివర్, జీర్ణాశయం, పేగు క్యాన్సర్ వస్తుంది. కొన్ని సార్లు చర్మ వ్యాధులు వస్తాయి. చిన్నపిల్లల్లో వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశం ఉంటుంది.



GOLD FINANCE



☞ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : **81421 30517**
AJB-385927

☞ **బంగారం బ్యాంకులలో ఇతర ప్రైవేట్** సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి మార్కెట్ ధర ప్రకారం కొనబడును స్పాట్ క్యాష్. సెల్ : **93999 82777**
AJB-392165

REAL ESTATE



⊷ **CRDA పరిధిలో** గుంటూరు జిల్లాలో సీడ్ క్యాపిటల్‌కు అతి చేరువలో L.P.No తో మీ పెట్టుబడి త్వరగా రెట్టింపు అయ్యే ఇళ్ళ స్థలాలు కొరకు సంప్ర॥ 9848110359, 9160604648
AJG-400460

PLOT FOR SALE

☞ **విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సెల్ : **95051 83218**
AJB-391

☞ **శ్రావణమాసం ఆఫర్ : 10 గ్రా.గోల్డ్ ఫ్రీ,** బందరురోడ్డు పామర్రుకు దగ్గర ఉరుటూరులో ఇళ్ళకు దగ్గర ఇల్లు కట్టు కొనుటకు ప్లాట్స్. మంటాడ రోడ్ ఫేస్‌లో CRDA ఫ్లాట్స్ సెల్ : **88018 03689**
AJB-385929

FLAT FOR SALE

☞ **విజయవాడ, బెంజిసర్కిల్‌కి అతిదగ్గరలో** 2B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, బ్యాంక్ లోను, అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర. సెల్ : **96403 08635**
AJB-282

జ్యోతిష్యాలయం



☞ **శ్రీసాయి జ్యోతిష్యాలయం. జ్యోతిష్యం అంటే** కంప్యూటర్, పుస్తకాలు చూసి చెప్పేది కాదు. పుట్టుకతో వచ్చిన హస్త, నుదిటిరేఖలు (తలరాతలు) బట్టి చెప్పేది. జ్యోతిష్యం స్త్రీ, పురుష. సెల్: **70939 40441**
AJB-392228

WANTED



☞ **వారాహీ స్టీల్స్, ఐరన్‌యార్డ్స్,** భవానీపురంలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ Male 40సం.,లోపు ఉన్నవారు కావలెను. ఆఫీసులో ఉండి మార్కెటింగ్ ఫోన్‌కాల్స్ చేయుటకు(F) కావలెను. సంప్ర : స్టీల్ ప్యాలీస్, సామారంగచౌక్, విజయవాడ-1 లో ది.6/8/2017న ఉ.10.గం. సా.6.గం. లోపు హాజరు కాగలరు. **92472 30343**
AJB-73

⊷ **మైలవరంలోని** ప్రముఖ సినిమా థియేటర్ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్సు, House Keeper(s), Operator(s), Box Office నందు చేయుటకు అనుభవం ఉన్న స్త్రీ, పురుషులు కావలెను. ఆసక్తి గలవారు సంప్ర॥ 9676708879
AJG-387964

BUSINESS OFFER

☞ **BKMN Aqua Group కు వ్యవసాయం,** రొయ్యల చెరువుల ఉత్పత్తులు అమ్మకాలు చేయుటకు కమీషన్ ఏజెంటులుగా పనిచేయుటకు చురుకైన యువతీయువకులు కావలెను. సంప్రదించండి. **90105 88555**
AJB-375881

LOANS

★ DHILLON HERE PURCHASE PVT. LTD. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (R.O.C. & RBI అప్రూవ్డ్) ద్వారా అన్ని రకముల లోన్స్ తక్కువ వడ్డీతో పొందగలరు. బ్యాంక్ రిజక్ట్ చేసిన / సివిల్ ప్రాబ్లమ్స్ వారికి కూడా లోన్స్ ఇవ్వబడును. **Ph: 8054189600** AJH-278

● అపరిమిత రుణాలు!!! ఆస్తిపై విద్యార్థులకు, రైతులకు, కొత్తవ్యాపారులకు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులకు 1 లక్ష నుండి 10 కోట్ల వరకు రుణం ఇవ్వబడును. ఏజెంట్లు అవసరం. గమనిక: CIBIL బ్యాంక్ తిరస్కరించబడిన దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవచ్చు. UNLIMITED FINANCIAL LTD. ఫోన్: 8054949494, 8054959595.
AJH-277

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

తీరు మారేనా?

- **ప్రజా సమస్యలు సమీక్షించేనా..**
- **జడ్పీ సమావేశం నేడు**

(ఆంధ్రజ్యోతి - మచిలీపట్నం)
ప్రతి మూడు నెలల కొకసారి జరిగే జిల్లా పరిషత్ సమావేశాలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకోవాల్సి ఉంది. జిల్లా అభివృద్ధికి ఈసమావేశాలు దోహదం కావాల్సి ఉంది. కాని సమావేశాల తీరు అందుకు భిన్నంగా కన్పిస్తుంది. రథసారథి చైర్‌పర్సన్ గద్దె అనురాధ పక్కా ప్రణాళికతో సమావేశం నిర్వాహణకు చర్యలు తీసుకుంటున్నా సభ్యుల సహకారం సన్నగిల్లటంతో ప్రాధాన్యతను కొల్పోతున్నాయి. సమావేశంలో వివిధ శాఖలపై చర్చ కంటే సభ్యుల మధ్య చోటుచేసుకొనే వివాదాలతో రచ్చకే అధిక సమయం సరిపోతుంది. ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం అదిగో ఇదిగో అంటూ 11 గంటల తర్వాత ప్రారంభానికి నోచుకుంటుంది. సమీక్షలో భాగంగా చిన్న విషయంపై, సభ్యుల మధ్య వివాదం చోటు చేసుకోవటం దాన్ని రాద్దాంతం చేయటంతో కాలం కరిగిపోతుంది. ఏదో ఒకవిధంగా ఉదయం పూట మూడు నాలుగు శాఖలపై కొంత సమీక్ష జరుగుతుండగా, సాయంత్రం సమీక్షలు అంతంత మాత్రానికే పరిమితమవుతున్నాయి. భోజన విరామం అనంతరం మూడొంతల హాజరు తగ్గిపోతుంది. ఇక్కడ విశేషం ఏమిటంటే ప్రతిపక్ష సభ్యులు సైతం సాయంత్రం జరిగే సమీక్షలో అరకొరగానే కన్పి స్తారు. జడ్పీ సమావేశాల్లో ప్రతిపక్ష సభ్యుల పరిస్థితి దయనీయంగా మారుతుంది. ప్రతిపక్ష ఎమ్మెల్యేల సంఖ్య మూడుకు చేరింది. ఆపార్టీకి మొత్తం ఐదుగురు ఎమ్మెల్యేలు ఉండగా, వారిలో ఇరువురు ఎమ్మెల్యేలు ఉప్పులేటి కల్పన, జలీల్‌ఖాన్‌లు అధికార పార్టీలో చేరిన విషయం తెలిసిందే. మిగిలిన ముగ్గురులో గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని సమావేశాల ముఖమే చూడరు. మిగిలిన ఇద్దరు నూజివీడు, తిరువూరు ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గలకే పరిమితమవుతున్నారు. ఆపార్టీ ఫ్లోర్‌లీడర్ తోట్లవల్లూరు జడ్పీటీసీ సభ్యురాలు తాతినేని పద్మావతి, సమస్యలపై ప్రశ్నలు లెవనెత్తినా సాగదీత ధోరణితో స్పందన కానరావటం లేదు. మిగిలిన జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీల్లో ఒకరో ఇద్దరో మాట్లాడినా ఆయా అంశాలను బట్టి, వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఉదాహరణకు జన్మభూమి కమిటీలపై ప్రతిపక్ష సభ్యులు ఆరోపణలు చేస్తే, అధికారపక్ష సభ్యులు వెంటనే కలుగజేసుకొని, ఖండించే ధోరణితో వివాదానికి దిగుతున్నారు. మీ హయాంలో ఇంత కంటే ఎక్కువే చేశారంటూ, వారిని అడ్డుకుంటున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాడి వేడి మాటలు, తీవ్ర వాదోపవాదాలు విమర్శలు, ప్రతి విమర్శలు ఘర్షణ వాతావరణం, పోడియం వద్ద బైఠాయింపులు వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.

ఇంతకు ముందు మే నెలలో జరిగిన జడ్పీ సమావేశంలో ఇదే విధంగా రభస జరిగితే చైర్ పర్సన్ సీరియస్‌గా వార్నింగ్ ఇచ్చారు. అనుమతి లేకుండా మాట్లాడితే సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. అధికార, ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి, చైర్ పర్సన్ అనురాధ అప్పట్లో ఈహెచ్చరిక చేయాల్సి వచ్చింది. ఈతతంగమంతా ముగిసే వరకు సమావేశంలో నున్న అధికారులు ప్రేక్షక పాత్రకు పరిమిత మయ్యారు.

నిర్లక్ష్య ధోరణి వీడాలి

జడ్పీ సమావేశాల పట్ల సభ్యుల్లో నిర్లక్ష ధోరణి కన్పిస్తుంది. అరకొర హాజరు, వచ్చిన వారిలో ఎక్కువ మంది మధ్యాహ్నం నుంచి ఉడాయించటం ఇందుకు నిదర్శనంగా ఉంది. ఇరుపక్షాలు ఇందుకు అతీతం కాదన్నట్లు ఉన్నాయి. ప్రతిపక్షమే కాకుండా అధికార పక్షం నుంచి అంతంత మాత్రంగానే హాజరు ఉంటుంది. విజయవాడ నియోజకవర్గాలు మినహా, మిగిలిన జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకావాల్సి ఉండగా, వారిలో సగం మంది హాజరు కావటం గగనమౌతుంది. వీరిలో మధ్యాహ్నం నుంచి కనబడే వారి సంఖ్య మరీ తక్కువుగా ఉంటుంది. సదరు మంత్రులు, కలెక్టర్ సైతం ఇలాగే వ్యవహరిస్తున్నారు. పని ఒత్తిళ్ళు, ఇతరత్రా ఎక్కువ సమయం సమావేశానికి కేటాయించలేకపోతున్నారు. దీంతో ఉదయం పూట కొంత మేర ఫర్వాలేదన్నట్టు సమావేశం జరిగినా సాయంత్రం పేలవంగా జరుగుతుంది. ఈవిధానంలో మార్పు రావాల్సి ఉంది. సభ్యుల హాజరు పెరగాల్సి ఉంది. శాఖలపై జరిగే సమీక్షలు పటిష్టంగా జరగాల్సి ఉంది. గతంలో జడ్పీ సమావేశాలతో పాటు డీఆర్‌సీ (జిల్లా సమీక్షా సమావేశం) తదితర సమావేశాలు జరిగేవి. ఇప్పుడు డీఆర్‌సీ కూడా లేకపోవటంతో జడ్పీ సమావేశమే జిల్లాలో కీలకంగా మారింది. ఈసమావేశాన్ని అర్ధవంతంగా నిర్వహించి, ప్రజా సమస్యలను పరిష్కరించాల్సి ఉంది. జడ్పీ సమావేశాలు అందుకు దోహదపడే విధంగా సమష్టి కృషి జరగాల్సి ఉంది. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, అవి ప్రజలకు అందుతున్న తీరుపై వాస్తవ చర్చ నిర్వహించాల్సి ఉంది. అవినీతికి అస్కారం లేకుండా అలసత్వానికి తావు లేకుండా పాలన సాగాల్సి ఉంది. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అపకుండా ప్రభుత్వం పనిచేస్తున్న విషయం తెలిసిందే. ఆఫలాలు ప్రజలకు సక్రమంగా అందాలంటే జడ్పీ సమావేశాల్లో సమీక్ష ఎంతో అవసరం. ఆవిషయాన్ని పక్కన పెట్టి అధికార, ప్రతిపక్షాలు వాదనలకు పరిమితమైతే ప్రజలకు న్యాయం జరగదు. ఈవిషయాన్ని సభ్యులందరూ గుర్తించాల్సి ఉంది.

ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ఆశా జనకంగానే ఉంది. వర్షాలతో పాటు జూన్‌లోనే పట్టిసీమ నుంచి నీరు విడుదల కావటంతో సాగు ముందంజలో ఉంది. ఖరీఫ్‌లో మొత్తం పంటల సాగు విస్తీర్ణం 3.44 లక్షల హెక్టార్లు లక్ష్యం కాగ, ఇప్పటికి 2 లక్షల హెక్టార్లలో దాదాపుగా సాగు పూర్తి అయ్యింది. గత ఏడాదితో పోల్చితే పరిస్థితి చాల మెరుగుగా ఉంది. అయితే చివరి భూములు సాగు నీటి ఎద్దడికి గురౌతున్నాయి. ఆభూములకు నీరందించటానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది. దీనిపై సమావేశంలో చర్చించాల్సి ఉంది. అలాగే ఎన్టీఆర్ ఇళ్ళ నిర్మాణాల తీరు, బిల్లుల చెల్లింపుపై సమీక్ష జరగాల్సి ఉంది. పంట రుణాలు వేగవంతం కావాల్సి ఉంది. ముఖ్యంగా కౌలు రైతుల పరిస్థితిని సమీక్షించాలి. వీటితో పాటు ఎరువుల సరఫరా, వ్యవసాయానికి సంబంధించిన తదితర అంశాలను చర్చించాల్సి ఉంది. అలాగే ప్రాధాన్యత అంశాలుగానున్న విద్య, వైద్యం, గ్రామీణా భివృద్ధిపై సమగ్ర చర్చకు ఆస్కారం కల్పించాల్సి ఉంది.

అదుపుతప్పి బావిలో పడిన ట్రాక్టర్

యువకుడి మృతి

జగ్గయ్యపేటరూరల్: ట్రాక్టర్ అదుపుతప్పి బావిలో పడిన సంఘటనలో యువకుడు మృతి చెందిన సంఘటన తిరుమలగిరి గ్రామం వద్ద జరిగింది. వత్సవాయి మండలం మంగొల్లు గ్రామానికి చెందిన కె.వెంకయ్య (27) తిరుమలగిరి గ్రామ సమీపంలో గజ్జల సీతారాములుకు చెందిన పొలంను ట్రాక్టర్‌తో దున్నుతుండగా వ్యవసాయ బావిలో ట్రాక్టర్ పడిపోయింది. ఈప్రమాదంలో వెంకయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న చిల్లకల్లు ఎస్సై షణ్ముఖసాయి, సంఘటన ప్రాంతానికి వెళ్లి ట్రాక్టర్‌ను, మృతదేహాన్ని బావిలోంచి తీశారు. పోస్టుమార్టం కోసం జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



ప్రమాదానికి కారణమైన బావి (ఇన్‌సెట్లో) మృతుడు వెంకయ్య

రొయ్యల చెరువుల తవ్వకానికి బ్రేక్




రొయ్యల చెరువుల తవ్వకాన్ని అడ్డుకున్న రైతులు

ముదినేపల్లి : ముదినేపల్లిలో అంబేద్కర్‌నగర్ సమీపంలో తవ్వుతున్న రొయ్యల చెరువుల తవ్వకం పనులను శుక్రవారం పలువురు రైతులు అడ్డుకున్నారు. రొయ్యల చెరువు తవ్వితే సరిహద్దులో ఉన్న తమ భూముల్లో వరి సాగు చేయడం సాధ్యపడదని రైతులు ఆందోళన చేస్తూ ప్రొక్లెయినర్‌ను అడ్డుకున్నారు. రైతులు చింతపల్లి అశోక్ చౌదరి, చినకోటేశ్వరరావు, తలారి సుబ్బారావు తదితరుల ఆధ్వర్యంలో పలువురు రైతులు రొయ్యల చెరువుల తవ్వకం పనులను ఆపివేశారు. మురుగు కాల్వను పంట కాల్వగా చూపించి చెరువు తవ్వడం అన్యాయమన్నారు. దీనివల్ల తమ పొలాల నుంచి మురుగుపోయే సౌకర్యం కూడా ఉండదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ రైతులకు ఫిర్యాదు చేశారు.

సమస్యలను అర్జీ రూపంలో అందించండి

నాగాయితిప్ప (మోపిదేవి): రెవెన్యూ భూములకు సంబంధించిన సమస్యలను అర్జీ రూపంలో అందజేసి సత్వరమే పరిష్కరించుకోవాలని తహసీల్దార్ జె.విమలకుమారి కోరారు. మీ ఇంటికి మీభూమి కార్యక్రమం శుక్రవారం మండలంలోని నాగాయితిప్పలో జరిగింది. ఆమె మాట్లాడుతూ గ్రామంలోని భూములకు సంబంధించి రైతుల పేర్లు మార్చటం, అడంగల్‌లో మార్పులు చేర్పులు ఎక్కువగా ఉన్నాయన్నారు. సరైన ధ్రువ పత్రాలతో అర్జీలు సమర్పించాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు.

దారి కనుక్కోండి



సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు.. కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall





'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే.. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!

ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు

పోలార్ పార్క్. దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగుబంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహుకున్ బోర్రి నేషనల్ పార్కు' ఉంది.

సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్ల మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరగొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



మొబైల్ రైడ్..

ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు వీనుల విందే. పార్కులో ఎటూ చూసినా అందాలే. మంచు దుప్పటి కప్పుకున్న పర్వతాలను,రకరకాల జంతువులను చూస్తూ... ఏదుపెక్కిన సూరీడు అందాల మాటున స్నో మొబైల్ వ్యానులో షికారు భలేగా ఉంటుంది.

ఎన్నో అరుదైన జంతువుల మధ్యలో హాయిగా గడపడం..ఓ అనిర్వచనీయమైన అనుభూతి. ఈ పార్కుకు వెళ్లాలంటే ఒకే ఒక్క కండీషన్. అదేంటంటే 15 సంవత్సరాల వయసు దాటిన వారినే ఇందులోకి అనుమతిస్తారు.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్



తండ్రి : ఏరా! ఎన్నిసార్లు ఫోన్ మోగుతున్నా ఎత్తడం లేదు ఎందుకని?
బన్ను : నాన్నా! నన్ను డాక్టర్ బరువులు ఎత్తొద్దని చెప్పారు. అందుకనే!
తండ్రి : !!!!!!!

=======

టీచర్ : టీవీ వల్ల హింసలు పెరుగుతున్నాయట నిజమేనా?
చిన్ను : అవును టీచర్ నిజమే! నేను ఎప్పుడు టీవీ ఆన్ చేసినా మా నాన్న నన్ను కొట్టినంత పని చేస్తున్నారు.

చెప్పగలరా?

కూడులో ఉన్నా కానీ గూడులో లేను
తుదిలో ఉన్నా కానీ ఆదిలో లేను
రుచిలో ఉన్నా కానీ శుచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. హాఆరం ▸ ....
2. ధుమరం ▸ ....
3. చాతిమం ▸ ....


జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. DSIE ▸ ....
2. FODO ▸ ....
3. RPEO ▸ ....



బొమ్మ గీయండి



మీకు తెలుసా?



సిగరెట్ లైటర్‌ని అగ్గిపుల్ల కంటే ముందే కనిపెట్టారు.

ఔనా!

స్టార్ ఫిష్‌కు మెదడు ఉండదు.

జవాబులు

చెప్పగలరా? :
కుతురు
జంతర్‌మంతర్ :
1. ఆహారం
2. మధురం
3. చామంతి
జంబ్లింగ్ వర్డ్స్ :
1.SIDE
2.FOOD
3.ROPE

చుక్కలు కలపండి



కొల్లేరుకు జలసిరి

- ఎగువ ప్రాంతాల నుంచి వచ్చి చేరుతున్న నీరు
- వర్షాభావంతో ఐదేళ్లుగా ఎడారిని తలపించిన సరస్సు
- నీరు చేరికతో మత్స్యకారులకు జీవనోపాధి, వలస పక్షులకు ఆహారం



నీటితో కళకళలాడుతున్న కొల్లేరు సరస్సు

కైకలూరు: ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కొల్లేరు సరస్సు జలసిరిని సంతరించుకుంటోంది. వర్షాభావంతో సంవత్సరాల తరబడి కొల్లేరులోకి నీరు రావడం లేదు. గతంలో ఆగస్టు నెల వచ్చే సరికి గ్రామాలను తాకుతూ కొల్లేరులో ఎటుచూసినా జలకళ ఉట్టిపడేది.

వివిధ డ్రెయిన్ల నుంచి నీరు చేరేది. సరస్సును చూసేందుకు అనేక ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు తరలి వచ్చే వారు. గత ఐదు సంవత్సరాలుగా పూర్తి స్థాయిలో నీరు చేరుకోకపోవడంతో కొల్లేరు ఏడారిని తలపించింది.

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎగువ ప్రాంతాల నుంచి క్రమేపీ నీరు చేరుతోంది. రానున్న రోజుల్లో మరింత వర్షాలు కురిస్తే కొల్లేరు పూర్వపు జలసిరి సంతరించుకుంటుందని పరిసర గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. కైకలూరు, మండవల్లి మండలంలో విస్తరించి ఉన్న కొల్లేరు సరస్సు అనేక జీవచరాలకు ఆవాసం. నీరు లేక అనేక రకాల నల్లజాతి చేపలు సైతం కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి తరుణంలో నీరు రావడంతో మత్స్యకారులు ఉపాధి దొరుకుతుందని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

వేటకు చేపలు, పశువులకు పశుగ్రాసం సంవృద్ధిగా లభించనుంది. విదేశాల నుంచి వచ్చే వలస పక్షులకు, స్వదేశీ పక్షులకు ఆహారం లభించనుంది. ఆటపాక పక్షుల అవాసం కొరకు ఏర్పాటు చేసిన 300 ఎకరాల చెరువుల్లోకి నీరు చేరింది. భారీ వర్షాలు కురిసి కొల్లేరుల్లోకి మరింత వరద నీరు చేరాలని ప్రజలు, మత్స్యకారులు కోరుకుంటున్నారు.

చెల్లని చెక్కు కేసులో నిందితుడికి ఆరు నెలల జైలు

మచిలీపట్నం - లీగల్: చెల్లని చెక్కు కేసులో నిందితుడు మింద్రాణ రాము (35)కు 6 నెలల జైలు శిక్ష, రూ.2 లక్షలు జరిమానా విధిస్తూ, జరిమానా సొమ్మును ఫిర్యాది ముగిడి రమణకు చెల్లించాలని ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి డి.సోని శుక్రవారం తీర్పు చెప్పారు. ఫిర్యాదుదారుడు రమణ కథనం ప్రకారం, స్థానిక బలరాముని పేటకు చెందిన రాము 2013 జనవరి 13న రూ.3 లక్షలు అప్పుగా తీసుకొని, ప్రామిసరీ నోటు రాసి ఇచ్చాడు. 2014 ఏప్రిల్ 29న రాము రూ.2 లక్షలకు చెక్కును ఇచ్చాడు. రమణ ఆ చెక్కును తన ఖాతాలో జమ చేయగా, నిధులు లేవని తిరిగిరావటంతో సెక్షన్ 138 ఎన్ఐ యాక్టు కింద కోర్టులో ప్రైవేటు ఫిర్యాదు దాఖలు చేశాడు. రాముపై నేరం రుజువు కావటంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి



పొలంలో మృతిచెందిన గేదె

నూజివీడు రూరల్: నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో విద్యుదాఘాతంతో గేదె మృతిచెందింది. గ్రామానికి చెందిన ఎర్రంశెట్టి రాము తన గేదెలను దోనేపూడి సూర్యనారాయణకు చెందిన పొలంలో మేపుతుండగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే ఉన్న ఇనుప స్తంభానికి వేసిన ఎర్త్‌వైరుకు గేదె తగలడంతో విద్యుదాఘాతంతో మృతిచెందింది. గేదెను కాపాడేందుకు పొలాన్ని కౌలుకు తీసుకున్న నాయుడు జయ ప్రయత్నించగా షాక్‌కు గురై స్వల్పంగా గాయపడ్డాడు. గేదె విలువ సుమారు రూ.60 వేలు ఉంటుంది. విద్యుత్ శాఖ అధికారులకు, నూజివీడు రూరల్ పోలీసులకు రాము ఫిర్యాదు చేశాడు.

ఐదుగురు గొర్రెల దొంగల అరెస్టు

నూజివీడు రూరల్: రాత్రి సమయాల్లో గొర్రెలను దొంగిలించి ఆటోల్లో తరలించుకుపోతున్న ఐదుగురిని శుక్రవారం అరెస్టు చేసినట్లు నూజివీడు రూరల్ ఎస్సై వి.సతీష్ తెలిపారు. తుక్కులూరు గ్రామానికి చెందిన బుడ్డి పండు, వేముల రాంబాబు, గురజాల గోపి, తొమ్మండ్రు రఘు, వినోద్‌బాబును అరెస్టు చేసినట్టు ఆయన చెప్పారు. గొర్రెలను దొంగిలించినట్టు వీరిపై రెండు కేసులు పోలీసుస్టేషన్‌లో నమోదు అయ్యాయన్నారు.



ఇరిగేషన్ ఈఈ రవిబాబుతో మాట్లాడుతున్న సింహాద్రి రమేష్‌బాబు

సాగునీటి సరఫరాపై స్పష్టత ఇవ్వండి

నిమ్మగడ్డ(చల్లపల్లి): దివిసీమ రైతాంగానికి సాగునీటి సరఫరాపై స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని అవనిగడ్డ నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ సింహాద్రి రమేష్‌బాబు కేసీ డివిజన్ ఈఈ రవిబాబును కోరారు. శుక్రవారం మధ్యాహ్నం నిమ్మగడ్డ లాకులను ఈఈ ఎం.ఎస్.ఎస్.రవిబాబు సందర్శించారు. ఆయన వస్తున్నారనే సమాచారం తెలుసుకున్న రమేష్‌బాబు ఘంటసాల, చల్లపల్లి మండలాల రైతు నాయకులతో కలిసి అక్కడకు చేరుకుని ఈఈతో మాట్లాడారు. నీరిస్తాం నారుమడులు వేసుకోమని ప్రచారం చేయించి నేడు సాగునీరు ఇవ్వలేకపోతున్నారని వాపోయారు. ప్రకాశం బ్యారేజీ దిగువన 13 లక్షల ఎకరాలకు 18 వేల క్యూసెక్కుల సాగునీరు అవరసమైతే కేవలం 4,500 క్యూసెక్కుల నీటితో రైతులను మభ్యపెట్టాలని చూడటం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎంత ఆయకట్టుకు సాగునీరు ఇవ్వగలదు, ఏయే కాలువల పరిధిలోని రైతులు నాట్లకు సిద్ధం కావాలో స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని డిమాండ్ చేశారు. నారుమడులు పోసిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వంతులవారీగా నీరిస్తాం

నీటిని అన్ని పంట కాలువలకు వంతులవారీగా అందిస్తామనీ, నీరు అందని కాలువల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామనీ, ఇంజన్లతో తోడిపోయిస్తామని ఈఈ రవిబాబు తెలిపారు. అవసరాన్ని బట్టి నిమ్మగడ్డ లాకులు పట్టి ఎగువ, దిగువ పంటకాలువలకు నీరు చేర్చేందుకు చర్యలు తీసుకుని నారుమడులు కాపాడతామని చెప్పారు. ప్రభుత్వ సలహాదారు సుబ్బారావు, ఇరిగేషన్ డీఈఈ ఎం.ఎస్.వి.వేణుగోపాల్, ఏఈ రామ్‌కుమార్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు నరసింహారావు, సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డివామికి నిప్పుపెట్టిన ఇద్దరికి జైలు

అవనిగడ్డ: ఘంటసాల పోలీసుస్టేషన్ పరిధిలోని క్రిస్టియన్‌పేటకు చెందిన కొడాలి వెంకటేశ్వరరావు గడ్డివామిని 2015 మే 24న దహనం చేసిన కేసులో ఇద్దరికి జైలు శిక్ష విధిస్తూ ఏజేఎఫ్‌సీఎం హెచ్.అమర రంగేశ్వరరావు తీర్పుచెప్పారు. అదే గ్రామానికి చెందిన దిరిశం సుదర్శన్, దిరిశం కమలాకర్ నేరానికి పాల్పడినట్లు అప్పటి ఇన్‌చార్జ్ హెడ్ కానిస్టేబుల్ ఆర్.లక్ష్మణరాజు కేసు నమోదు చేశారు. నిందితులపై నేరం రుజువు కావటంతో దిరిశం సుదర్శనానికి ఏడాది జైలు, రూ.1,000 జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో మరో మూడు నెలల సాధారణ జైలు శిక్ష, దిరిశం కమలాకరరావుకు మూడు నెలల జైలు శిక్ష, రూ.500 జరిమానా, జరిమానా చెల్లించనిచో మరో నెల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

నకిలీ బంగారం అమ్మజూపిన ముఠా అరెస్టు



నిందితులతో ఎస్సై చంద్రశేఖర్, సిబ్బంది

చల్లపల్లి: పిచ్చి బంగారాన్ని ప్రజలకు అమ్మి మోసగిస్తున్న ముఠాను చల్లపల్లి పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం చల్లపల్లి పోలీసుస్టేషన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఎస్సై దాడి చంద్రశేఖర్ ఈ వివరాలు తెలిపారు. ప్రకాశం జిల్లాకు చెందిన బాగి జయరామ్, అతని భార్య మల్లేశ్వరి, బంధువులు బాగి పద్మ, యల్లమ్మ పది రోజుల క్రితం స్టేషన్ పరిధిలోని పెదప్రోలులో బాచు శ్రీనివాసరావు హోటల్‌కు వెళ్లి పప్పుధాన్యాలు అమ్ముకునే కుటుంబంగా పరిచయం చేసుకున్నారు. రోజూ హోటల్‌కు వెళ్లివస్తూ తాము మరో ఊరికి వెళ్లినపుడు బంగారం దొరికిందనీ, బయట విక్రయిద్దామంటే ఆధారాలు అడుగుతున్నారంటూ నమ్మించారు. పిచ్చిబంగారంతో తయారుచేసిన కాసుల పేరులో ఒక కాసును చూపి నిజమైన బంగారంగా నమ్మించి రూ.10 వేలకు అమ్ముతామని బేరం పెట్టారు. శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చి చల్లపల్లి పోలీసులకు సమాచారం అందించారు. అక్కడకు చేరుకున్న పోలీసులు అది పిచ్చిబంగారం అని గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. పిచ్చి బంగారపు రెండు కాసుల పేర్లు, ఓ వడ్డాణం స్వాధీం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను అవనిగడ్డ కోర్టుకు తరలించారు.



నిందితులు రామకృష్ణ, నవీన్

ఉద్యోగాలు ఇప్పిస్తామని తండ్రీ కొడుకుల మోసం

నిరుద్యోగుల నుంచి రూ.29 లక్షల వసూలు

జగ్గయ్యపేట: ఇరిగేషన్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి నిరుద్యోగుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసిన తెలంగాణా రాష్ట్ర ఇరిగేషన్ ఉద్యోగి, అతని తండ్రిని శుక్రవారం పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. పట్టణానికి చెందిన సుబ్బారావు ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేయగా సూర్యాపేట సర్కిల్ పరిధి ఇరిగేషన్ శాఖలో పనిచేస్తున్న ఆవుల మంద రామకృష్ణ, కుమారుడు నవీన్ ఆరుగురి నుంచి రూ.29 లక్షలు వసూలు చేసినట్టు తేలింది. నిందితులు పరారయ్యేందుకు యత్నించటంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు.

వ్యాన్ ఢీకొని వృద్ధుడి మృతి



మృతి చెందిన పరసా రాములు

కైకలూరు: పామర్రు - దిగమర్రు జాతీయ రహదారిపై కైకలూరు మండలం ఆలపాడులో గురువారం రాత్రి వ్యాన్ ఢీకొని ఓవ్యక్తి దుర్మరణం చెందాడు. గ్రామానికి చెందిన పరసా రాములు (62) బహిర్భూమికి వెళ్లి తిరిగి వస్తూ జాతీయ రహదారిని దాటుతుండగా ఆకివీడు నుంచి కైకలూరు వస్తున్న వ్యాన్ ఢీకొట్టింది. రాములుకు తీవ్ర గాయాలు కావడంతో 108లో కైకలూరులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఢీకొట్టిన వ్యాన్ ఆగకుండా వెళ్లిపోయింది. కైకలూరు రూరల్ ఎస్సై రంజిత్‌కుమార్, సిబ్బంది గాలించి వ్యాన్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కల్తీ నెయ్యి స్వాధీనం



దుకాణంలో సోదా చేస్తున్న రెవెన్యూ అధికారులు

నందిగామ: నందిగామ పట్టణంలోని రథం బజార్‌లో గల ఒక దుకాణంపై శుక్రవారం రెవెన్యూ అధికారులు దాడులు చేసి 90 కిలోల కల్తీ, కాలం చెల్లిన నెయ్యి ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. రథం బజార్‌లోని విజయలక్ష్మి ట్రేడర్స్‌లో కల్తీ నెయ్యి ఉన్నట్లు సమాచారం రావడంతో తహసీల్దారు రామకృష్ణ, పీడీఎస్ డీటీ దరియ సిబ్బందితో వెళ్లి దాడులు చేశారు. వివిధ కంపెనీలకు చెందిన నెయ్యి, నువ్వుల నూనె పట్టుబడింది. వీటిలో కొన్ని కల్తీవి కాగా, మరి కొంత కాలం చెల్లిన సరుకు లభించింది. అధికారులు షాపు యజమానిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దారు రామకృష్ణ మాట్లాడుతూ, ఎవరైనా కల్తీ లేక కాలం చెల్లిన సరుకు విక్రయిస్తే సహించేది లేదన్నారు. ప్రతి సరుకు విధిగా బిల్లులు ఉండాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కోడ్ భాషలో TROUBLEను ఎలా రాస్తారు?

మెంటల్ ఎబిలిటి

1. ఒక కోడ్ భాషలో LAWYER ను ZHWNEC గా రాశారు. అదే కోడ్‌లో WONDER ను ఎలా రాస్తారు?
ఎ) EHWYST బి) WEYHTS
సి) TUSEWJ డి) ఏదీకాదు

2. ఒక కోడ్ భాషలో NUMBER ను ELXMHU గా రాశారు. అదే కోడ్ భాషలో UNINOR ను ఎలా రాస్తారు?
ఎ) LHLEQK బి) LQLKHE
సి) LELQHK డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో MASTERను IVGHZNగా రాశారు. అదే కోడ్‌లో TALENTను ఎలా రాస్తారు?
ఎ) GZOGMV బి) GMVOZG
సి) GVOZMG డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో EXCELను GBIMVగా రాశారు. అదే కోడ్‌లో SMILEను ఎలా రాస్తారు?
ఎ) IPPQT బి) IPTQP
సి) UQOTO డి) ఏదీకాదు

5. ఒక కోడ్‌లో STARను 170 గా రాశారు. అదే కోడ్‌లో UNITను ఎలా రాస్తారు?
ఎ) 92 బి) 108 సి) 126 డి) ఏదీకాదు

6. ఒక కోడ్ భాషలో PRIVATE ను BVHVOPF గా రాశారు. అదే కోడ్ భాషలో TROUBLE ను ఎలా రాస్తారు?
ఎ) CHUSPNL బి) HNCPLHU
సి) CNHUSPL డి) ఏదీకాదు

7 - 10
ఒక కోడ్ ప్రకారం HANDSOME ను 89431052 గాను, NICE ను 4672 గాను రాశారు. పై కోడ్ ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

7. NOSE కు సరైన కోడ్?
ఎ) 4012 బి) 2041 సి) 1024 డి) ఏదీకాదు

8. AIM కు సరైన కోడ్?
ఎ) 569 బి) 695 సి) 965 డి) ఏదీకాదు

9. MIND కు సరైన కోడ్?
ఎ) 5643 బి) 3456 సి) 5436 డి) ఏదీకాదు

10. HOME కు సరైన కోడ్?
ఎ) 8520 బి) 8052 సి) 5082 డి) ఏదీకాదు

11. 6, 7, 16, 51, ---------
ఎ) 208 బి) 504 సి) 416 డి) ఏదీకాదు

12. 8, 4.5, 5.5, 12.5, 52, ----------
ఎ) 416.5 బి) 418.5 సి) 420.5 డి) ఏదీకాదు

13. 8, 3, 2, 3, 10, --------
ఎ) 49 బి) 64 సి) 86 డి) ఏదీకాదు

14. 5, 4, 6, 15, 56, -------
ఎ) 285 బి) 275 సి) 280 డి) ఏదీకాదు

15. 9, 15, 43, 83, 247, -----------
ఎ) 192 బి) 921 సి) 291 డి) ఏదీకాదు

16. a - bc - ab - cdabc - da - cd - ----
ఎ) abbcdd బి) adbcbd
సి) abcdbd డి) ఏదీకాదు

17. ab - b - cacc - b - a - cb
ఎ) cbaab బి) aabbc
సి) adcab డి) ఏదీకాదు

18. d - dba - a - db - - a - ac
ఎ) bcdbcc బి) bbcccd
సి) bccdbc డి) ఏదీకాదు

19. **ప్రకటనలు:** అన్ని జిల్లాలు రాష్ట్రాలు
అన్ని రాష్ట్రాలు దేశాలు
సారాంశాలు: 1. కొన్ని దేశాలు జిల్లాలు
2. ఏ జిల్లా రాష్ట్రం కాదు
3. కొన్ని దేశాలు రాష్ట్రాలు కాదు
4. కొన్ని రాష్ట్రాలు జిల్లాలు
ఎ) 1, 4 సరైనవి బి) 1, 2, 4 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) ఏవీ సరైనవి కావు


20. **ప్రకటనలు:** ఏ సెకను నిమిషం కాదు
కొన్ని నిమిషాలు గంటలు
సారాంశాలు: 1. కొన్ని గంటలు సెకన్లు కాదు
2. కొన్ని సెకన్లు నిమిషాలు కాదు
3. కొన్ని గంటలు నిమిషాలు
4. అన్ని సెకన్లు గంటలు
ఎ) 1, 3, 4 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 1, 2, 3 సరైనవి డి) ఏదీకాదు



Panditi Meenakshi Pavan
Senior Faculty


Competitive Exams Special

21. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 20 బి) 22 సి) 18 డి) 14

22. కింది రేఖాచిత్రంలో ఎన్ని దీర్ఘచతురస్రాలు ఉన్నాయి?



ఎ) 8 బి) 9 సి) 10 డి) 11

23 - 25
భిన్నమైనదాన్ని తెలపండి

23. ఎ) షిల్లాంగ్ బి) ఇంఫాల్ సి) అగర్తల డి) భోపాల్
24. ఎ) 4541 బి) 3973 సి) 8167 డి) 6345
25. ఎ) RN బి)SJ సి) FV డి) PH

26 - 30
A + B అంటే A కుమారుడు B
A ÷ B అంటే A భార్య B
A - B అంటే A కుమార్తె B
A X B అంటే A భర్త B
A @ B అంటే A తల్లి B
A $B అంటే A సోదరుడు B
పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

26. A@B$C÷D సమీకరణం ప్రకారం కిందివానిలో ఏది సత్యం?
ఎ) A మేనమామ C బి) C మేనల్లుడు A
సి) D మేనకోడలు A డి) ఏదీకాదు

27. A÷B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A మామగారు C బి) D భర్త C
సి)D కుమార్తె B డి) A తండ్రి D

28. A+÷C$D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A కోడలు C బి) C భార్య B
సి) B భర్త C డి) C మామగారుA

29. A$B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కుమారుడు A బి) D కుమార్తె B
సి) A తండ్రి D డి) D భర్త C

30. A-BXC@D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కోడలు B బి) C అత్తగారు A
సి) C తండ్రి D డి) D తండ్రి C

31. SKOHRILC పదంలోని అక్షరాల స్థానాలను మారిస్తే ఒక పానీయం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి, చివరి అక్షరాలను సమాధానంగా తెలపండి
ఎ) R, I బి) H, S సి) C, R డి) ఏదీకాదు

32. కింది పదాలను నిఘంటువు ప్రకారం రాసిన తరవాత నాలుగో స్థానంలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Honey 2. Heart 3. Home
4. Health 5. Help
ఎ) Help బి) Home
సి) Heart డి) Honey


33. ENVIRONMENT పదంలో వర్ణమాల ప్రకారం ఎన్ని జతలు ఉన్నాయి?
ఎ) నాలుగు బి) మూడు సి) ఆరు డి) ఐదు

34. వర్ణమాలలోని బేసి సంఖ్య అక్షరాలను చిన్న అక్షరాలుగాను, సరి సంఖ్య అక్షరాలను పెద్ద అక్షరాలుగాను రాస్తే జనవరి నెల అక్షరాలు ఎలా ఉంటాయి?
ఎ) JaNuaRy బి)JANuary
సి) JAnuARy డి) ఏదీకాదు

35. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను అపసవ్యదిశలో రాసి రెండో సగం అక్షరాలను సవ్యదిశలో రాశారు. దీని ప్రకారం కుడి నుంచి పదో అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరాన్ని తెలపండి?
ఎ)A బి) B సి) O డి) N

36. అచ్చులు తొలగించిన వర్ణమాల ప్రకారం కచ్చితంగా మధ్యలో గల అక్షరం?
ఎ) L బి) M సి) N డి) P


(37-40)



పై డయాగ్రమ్‌లకు కింది పదాల ప్రకారం సరైన దానిని సూచించండి

37. పురుషులు, తండ్రులు, ఉపాధ్యాయులు
38. వైద్యులు, మహిళలు, ఇంజనీర్లు
39. మానవుడు, న్యాయవాది, కుర్చీ
40. గంట, నిమిషం, సెకను

41. కింది డయాగ్రమ్‌ల ఆధారంగా 2 అంకె గల ముఖానికి ఎదురుగా ఉండే ముఖంలోని అంకె?



ఎ) 5 బి) 6 సి) 3 డి) 1

42. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదేవారం వచ్చే తదుపరి నెల?
ఎ) నవంబరు బి) అక్టోబరు
సి) జనవరి డి) డిసెంబరు

సమాధానాలు

1) ఎ	7) ఎ	13) ఎ	19) ఎ	27) సి	35) బి
2) సి	8) సి	14) బి	20) సి	28) ఎ	36) సి
3) బి	9) ఎ	15) సి	21) బి	29) సి	37) బి
4) సి	10) బి	16) బి	22) బి	30) ఎ	38) డి
5) ఎ	11) ఎ	17) ఎ	23) డి	31) బి	39) సి
6) సి	12) బి	18) సి	24) సి	32) బి	40) ఎ
			25) బి	33) సి	41) బి
			26) ఎ	34) ఎ	42) డి

ఉద్యోగాలు

ఐజిఐఎంఎస్

పట్నాలోని ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఐజిఐఎంఎస్)- **సీనియర్ రెసిడెంట్/ ట్యూటర్** పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు : 57
విభాగాలవారీ ఖాళీలు: అనెస్థీషియా 2, చెస్ట్ & టిబి 1, డెంటిస్ట్రీ 2, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, జనరల్ మెడిసిన్ - ఎమర్జెన్సీ 5, జనరల్ సర్జరీ 1, జనరల్ సర్జరీ - ఎమర్జెన్సీ 1, మైక్రో బయాలజీ 1, ఆప్తల్మాలజీ 1, ఆర్థోపెడిక్స్ 1, ఫార్మకాలజీ 1, పీడియాట్రిక్స్ 3, ఫిజికల్ మెడిసిన్ 1, సైకియాట్రీ 1, రేడియాలజీ 6, కార్డియాలజీ 8, కార్డియో థోరాసిస్ వాస్క్యులర్ సర్జరీ 2, నెఫ్రాలజీ 11, న్యూరో మెడిసిన్ 1, న్యూరో సర్జరీ 3, మెడికల్ అంకాలజీ 1, పీడియాట్రిక్ సర్జరీ 2, యూరాలజీ 1
వయసు: ఆగస్టు 31 నాటికి 35 ఏళ్లు మించరాదు
అర్హత: ఎంసిఐ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి. సెంట్రల్/ స్టేట్ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
వేదిక: Office Chamber of the Director, IGIMS, Patna - 14
వెబ్‌సైట్: www.igims.org

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ముంబైలోని షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా- **'గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన జిఎంఇ కోర్స్‌కు దరఖాస్తులు కోరుతోంది. ఇందులో భాగంగా ఎనిమిది నెలల జిఎంఇ షోర్ ట్రైనింగ్, పది నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది. కోర్సు పూర్తిచేసుకొన్న అభ్యర్థులకు **'ఎంఇఒ క్లాస్ 4 పార్ట్ బి'** సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.
సీట్లు: 40(జనరల్ వర్గానికి 20, ఒబిసిలకు 11, ఎస్సీలకు 6, ఎస్టీలకు 3 సీట్లు కేటాయించారు)
క్యాంపస్: SCI' Maritime Training Institute, Powai, Mumbai
కోర్సు ఫీజు: రూ.4,50,000
స్టయిపెండ్: నెలకు రూ.15,000 ఇస్తారు
అర్హత: 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ (మెకానికల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులు/ ఆఖరు ఏడాది పరీక్షలు రాసి ఆగస్టు 31 నాటికి ఫలితాలు వెలవడే అవకాశం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పదోతరగతి & పన్నెండో తరగతి లెవెల్ ఇంగ్లీషు సబ్జెక్టుల్లో 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆల్ ఇండియా ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
ఆన్‌లైన్ టెస్ట్ వివరాలు: పరీక్ష సమయం రెండు గంటలు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ప్రొఫెషనల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్, రీజనింగ్ ఎబిలిటీకి సంబంధించిన మల్టిపుల్ చాయిస్ క్వశ్చన్స్ అడుగుతారు. అభ్యర్థులు ప్రతి విభాగంలో అర్హత సాధించాలి. అర్హులైనవారిని ఇంటర్వ్యూకి షార్ట్‌లిస్ట్ చేస్తారు.
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000
అభ్యర్థులు ఆన్‌లైన్‌లో పూర్తిచేసిన దరఖాస్తు ఫారాన్ని ఆర్డినరీ పోస్ట్/ కొరియర్/ స్పీడ్ పోస్ట్/ రిజిస్టర్డ్ పోస్ట్ / బై హ్యాండ్ ద్వారా కింది చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
చిరునామా: Vice President I/C, Flee Personnel Dept, Third Floor, The shipping Corporation of India, Shipping House 245, Madame Cama Road, Nariman Point, Mumbai- 400021
వెబ్‌సైట్: www.shipindia.com/careers

గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?

జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు

1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హాల్లీ సి) హాక్‌బెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా
సి) హివియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హివియా
7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం



8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ల తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం
సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిలాలిస్
సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు
సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ....
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్
సి) జిబ్బరెల్లిన్ డి) ఆబ్‌సైసికామ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం
సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ....
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క
బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క
సి) బీటా కెరోటిన్‌ను కలిగిన జన్యుపరివర్తన మొక్క
డి) పైవన్నీ



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతి నామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మొతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు
సి) 200 - 300 సంవత్సరాలు
డి) 100 - 150 సంవత్సరాలు
26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 35.9°C
బి) 25°C
సి) 42.9°C డి) 51°C



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 125°F బి) 84 - 92°F
సి) 100 - 102.5°F డి) 110 - 114°F
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 99.5° - 101,5°F బి) 82° - 85°F
సి) 74.3° - 76.5°F డి) 105° - 107°F
29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా.
సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా.
సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా
35. 'గుడ్లగూబ' ఒక ....
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) అకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపొడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం
సి) ఉభయచరం డి) అకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330
సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296
సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువులో రధనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్
సి) డేవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుడాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.
1. ఉల్లి ఎ. కొమ్ము
2. బంగాళదుంప బి. లశునం
3. అల్లం సి. దుంపకాండం
డి. కందం
ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?
మొక్క - క్రోమోజోముల సంఖ్య
1. ఉల్లి - 16
2. వరి - 24
3. యాపిల్ - 34
ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

సమాధానాలు

1) ఎ	9) సి	17) డి	27) సి	37) ఎ	47) సి
2) డి	10) ఎ	18) ఎ	28) ఎ	38) డి	48) డి
3) సి	11) బి	19) సి	29) సి	39) బి	49) డి
4) డి	12) బి	20) సి	30) ఎ	40) ఎ	50) ఎ
5) బి	13) బి	21) బి	31) బి	41) బి	51) డి
6) బి	14) బి	22) ఎ	32) డి	42) ఎ	52) బి
7) ఎ	15) ఎ	23) డి	33) బి	43) సి	53) డి
8) బి	16) సి	24) సి	34) సి	44) ఎ	54) ఎ
		25) సి	35) ఎ	45) ఎ	55) సి
		26) ఎ	36) సి	46) సి	



అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.
ఆఫర్ చేస్తున్న కోర్సులు: ఎంబిఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
ఎంబిఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)
ప్రవేశం: టిఎస్‌ఐసెట్-2017 ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 11, 2017
రాత పరీక్ష తేదీ: ఆగస్టు 13, 2017
వెబ్‌సైట్: http://www.ouadmissions.com/

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
వయసు: 17-25 సంవత్సరాలు
దరఖాస్తు: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
పిన్: 500028.

బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
సీట్ల సంఖ్య: 30
అర్హత: 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
వయసు: 26 సంవత్సరాలు
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 3, 2017
వెబ్‌సైట్: http://www.barc.gov.in/

జెఎన్‌టియు

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
సీట్ల సంఖ్య: 20
అర్హత: 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1,000
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
వెబ్‌సైట్: http://jntuh.ac.in/admissions
చిరునామా: డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

స్కాలర్‌షిప్

రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్

న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన **'మెరిట్ స్కాలర్‌షిప్స్'**నకు ప్రకటన విడుల చేసింది. ఇందుకు ఎంహెచ్‌ఆర్‌డి సహకారాన్ని అందిస్తోంది.
శాన్‌స్క్రిట్/ పాళి/ ప్రాకృత్‌లను మెయిన్/ ఆప్షనల్ సబ్జె క్టులుగా శాన్‌స్క్రిట్ పాఠశాల/ శాన్‌స్క్రిట్ మహా విద్యా లయ/ శాన్‌స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నవారు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(మొదటి సంవ త్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బిఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారధి/ పిహెచ్‌డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 30
అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10
వెబ్‌సైట్: www.sanskrit.nic.in, www.scholarship.rsks.in

సినిమాలు

నటరాజ్	: వైశాఖం
రేవతి	: దువ్వాడ జగన్నాథం
మినీ రేవతి	: అంధగాడు
వినాయక్	: మాయామాల్
సిరికృష్ణ	: గౌతమ్‌నంద
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: నిన్నుకోరి
రామ్‌శాంతి	: బాహుబలి -2
బృందావన్	: పటేల్‌సర్
రామరాజు	: వాసుకి

లైబ్రరీ నెట్ సెంటర్‌కు ఆదరణ



జిల్లా గ్రంథాలయంలోని నెట్ సెంటర్

- ప్రాజెక్టు వర్క్ కోసం వస్తున్న విద్యార్థులు
- ఉద్యోగ సమాచారం కోసం యువత

మచిలీపట్నం టౌన్: జిల్లా గ్రంథాలయ సంస్థలోని నెట్ సెంటర్‌ను విద్యార్థులు, యువత ఎక్కువగా ఉపయోగించుకుంటున్నారు. ప్రాజెక్టు పనుల కోసం పలు కళాశాలల విద్యార్థులు ఈ నెట్ సెంటర్‌కు వస్తున్నారు. ఇతర ప్రైవేట్ నెట్ సెంటర్ల కన్నా తక్కువ ధరకు ఈ నెట్‌సెంటర్‌లో అవకాశం కల్పిస్తున్నారు. నామమాత్రంగా గంటకు రూ.5 వసూలు చేస్తున్నారు. కోనేరు సెంటర్‌కు దగ్గరలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఉండటంతో బందరు విద్యార్థులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులు, యువతీ యువకులు ఇక్కడకు వస్తున్నారు. నిరుద్యోగులు ఉద్యోగావకాశాల సమాచారం కోసం లైబ్రరీకి వచ్చి నెట్‌సెంటర్‌లో సమాచారం కోసం వెతుకులాడుతున్నారు. కరెంట్ అఫైర్స్‌పై దృష్టిసారిస్తున్నారు. యువత బిజినెస్ సమాచారం సమాచారం తెలుసుకుంటున్నారు. నెట్‌సెంటర్ ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు పని చేస్తుంది. సెంటర్‌కు వచ్చేటప్పుడు ఆధార్ కార్డు, ఫొటోస్టాట్ కాపీ విధిగా తీసుకురావాల్సి ఉంది.

వినియోగదారులు పెరుగుతున్నారు



రోజురోజుకీ మా లైబ్రరీలో నెట్‌సెంటర్ వినియోగించుకునే వారు పెరుగుతున్నారు. విద్యార్థులు గతంలో ఫేస్‌బుక్‌లు చూసేందుకు వచ్చేవారు. ఇప్పుడు ప్రాజెక్టు పనుల కోసం వస్తున్నారు. తాగునీటి వసతిని ఏర్పాటు చేశాం - నెట్‌సెంటర్ ఇన్‌చార్జ్ బాలాజీ

ఏసీ సౌకర్యం కల్పించాలి



నెట్ సెంటర్‌లో ఏసీ సౌకర్యం కల్పించమని లైబ్రరీ అధికారులను కోరాం. రిఫరెన్సు విభాగాన్ని ఏసీ చేశారు. అదేవిధంగా నెట్ కేంద్రాన్ని ఏసీ చేస్తే బాగుంటుంది. ప్రాజెక్టు పనులు, ఇన్నోవేటివ్ క్రియేటివ్ వర్క్సు కోసం ఇక్కడకు వస్తున్నాం

- మంచూర్, బీ.టెక్ విద్యార్థి, పోతేపల్లి



బంద్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

10న విద్యాసంస్థల బంద్‌కు పిలుపు

మచిలీపట్నం టౌన్: ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తోందని, దీనిని నిరసిస్తూ ఆగస్టు 10న అన్ని విద్యార్థి సంఘాలతో కలసి విద్యాసంస్థల బంద్ నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.మహేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక శ్రామిక భవన్‌లో బంద్ పోస్టరును మహేష్ ఆవిష్కరించారు. ప్రభుత్వ విద్యా సంస్థలను పరిరక్షించాలని, విద్యాహక్కు చట్టాన్ని ఖచ్చితంగా అమలుపర్చాలన్నారు. మునిసిపల్ పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలన్నారు. ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, పీడీఎస్‌వోలతో కలసి ఈ బంద్ నిర్వహిస్తున్నామన్నారు.

ఆలయంలో కాపునాడు నేతల పూజలు

మచిలీపట్నం - టౌన్: ముద్రగడ పద్మనాభం పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ స్థానిక విజయ గణపతి ఆలయంలో శుక్రవారం కాపునాడు నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాపునాడు జేఏసీ నాయకులు లంకిశెట్టి బాలాజీ, గంటా సురేష్, కె.నాయుడు, కౌన్సిలర్ లంక సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



సాగునీరు అందించాలని డీఈ మోహన్‌కు వినతిపత్రం ఇస్తున్న అరిశేపల్లి రైతులు

సాగునీరు ఇచ్చి పంటలు కాపాడండి

రామరాజు కాలువ రైతుల వినతి

మచిలీపట్నం-రూరల్: మండల పరిధిలోని రామరాజు కాలువకు సాగునీరు విడుదల చేసి పంటలు కాపాడాలని అరిశేపల్లి పంచాయతీ పరిధిలోని శివారు గ్రామాల రైతులు శుక్రవారం నీటి పారుదలశాఖ డీఈ మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపెద్ద నరిశెట్టి రత్తయ్య మాట్లాడుతూ, నారుమడులు, వెదజల్లిన చేలు, నాట్లు వేసిన పొలాలు కాలువల్లో నీరు లేక ఎండిపోతున్నాయన్నారు. రామరాజుపాలెం కాలువకు పట్టిసీమ నీరు పుష్కలంగా ఇస్తామని అధికారులు, ప్రజా ప్రతినిధులు చెప్పిన మాటలు నమ్మి రైతులు నాట్లు వేశారన్నారు. కాలువకు సాగునీరు ఇచ్చి రైతులను కాపాడాలని ఆయన డీఈని కోరారు. వంతుల వారీ విధానంతో కాలువలకు నీరు విడుదల చేయడంతో చివరి కాలువలకు సమస్యగా ఉందని, ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి రామరాజుకాలువకు సరిపడే సాగునీరు రెండు రోజుల్లో అందిస్తామని డీఈ అన్నారు. నీటి సంఘ మాజీ అధ్యక్షుడు వీర్లలంక విజయ రామరావు, కందిమల్ల సాంబశివరావు, చండిక సత్యనారాయణ, చండిక గంగరాజు, దిడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో విజయాలు సాధిద్దాం

ఎస్సీ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌కుమార్

మచిలీపట్నం - టౌన్: సమష్టి కృషితో విజయాలు సాధిద్దామని ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్.వై.శ్యామ్‌కుమార్ అన్నారు. అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం సంఘ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎస్సీ కార్పొరేషన్ నిధులు పేదలకు అందేందుకు సహకరించాలన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రాండక వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందేందుకు కృషి చేద్దామన్నారు. జిల్లా ట్రెజరర్ కృష్ణకుమార్, సంయుక్త కార్యదర్శి మేడపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీల సమస్యల పరిష్కారానికి కృషి

మచిలీపట్నం-రూరల్: పట్టణంలో ఎస్టీల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కూనపురెడ్డి శ్రీనివాసరావు పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నికైన కె.వేణుగోపాల్, కార్యదర్శి మద్దల ప్రసాద్‌ను ఆయన అభినందించారు. పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ పంతం గజేంద్ర, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కరెడ్ల సుశీల, తోట రంగనాథ్, నల్లారి మురళీకృష్ణ, పాండురంగారావు, శేషయ్యనాయుడు, బాలాజీ, బుర్రా రాధ, కాగిత విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ గిడ్డంగుల మరమ్మతుకు నిధులు ఇవ్వండి

మచిలీపట్నం-రూరల్: మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ గిడ్డంగుల మరమ్మతులకు, క్యాటిల్ మార్కెట్‌కు రూ.20 లక్షలు మంజూరు చేయాలని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ ఐ.శామ్యూల్ ఆనందరావును ఏఎంసీ చైర్మన్ గోపు సత్యనారాయణ కోరారు. చైర్మన్ శుక్రవారం కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మార్కెట్ యార్డులోని మూడు గిడ్డంగులకు, భూసార పరీక్ష కేంద్రానికి రూ.15 లక్షలు, క్యాటిల్ మార్కెట్‌కు రూ.5 లక్షలు మంజూరు చేయాలని చైర్మన్ కోరారు.



వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ శ్యామూల్ ఆనందరావును శాలువతో సత్కరిస్తున్న ఏఎంసీ చైర్మన్ గోపు సత్యనారాయణ

వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు

మచిలీపట్నం కల్చరల్: వరాలు ఇచ్చే లక్ష్మీదేవికి శుక్రవారం ముత్తైదువులు వైభవంగా అర్చనలు నిర్వహించారు. సంప్రదాయ సిద్ధంగా మహిళలు వరలక్ష్మీ నోములు నోచి ముత్తైదువులకు వాయనాలు ఇచ్చారు. ఆలయాలలో వేదపండితులు లక్ష్మీసహస్ర నామ పారాయణ చేశారు. భాస్కరపురం త్రిశక్తిపీఠంలో అమ్మవారికి అర్చనలు నిర్వహించారు. ఈడేపల్లి శక్తిగుడి, కోనేరు సెంటర్‌లోని కన్యకాపరమేశ్వరీ ఆలయం, కూరగాయల మార్కెట్ వద్ద మహాలక్ష్మీ అమ్మవారి ఆలయం, ఖొజ్జిలిపేట భ్రమరాంబ ఆలయం, ఈడేపల్లి జోడుగుళ్ళు, రాబర్టుసన్‌పేట రామలింగేశ్వర స్వామి ఆలయం, రంగనాయక స్వామివారి ఆలయం, భద్రాద్రి రామాలయం, సర్కిల్‌పేట భ్రమరాంబాదేవి ఆలయాల్లో అమ్మవారికి షోడశోపచారాలతో అర్చనలు నిర్వహించారు. శంకరమఠంలో మహిళలు భజనలు నిర్వహించారు. కన్యకా పరమేశ్వరీ ఆలయం వద్ద జరిగిన అమ్మవారి అర్చనల్లో పాలకవర్గ మండలి చైర్మన్ మామిడి మురళీకృష్ణ, మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ పాల్గొన్నారు.



వరలక్ష్మీ వ్రతానికి సిద్ధం చేసిన పిండి వంటలు, విజయదుర్గ ఆలయంలో అమ్మవారు, మార్కెట్ వద్ద మహాలక్ష్మి ఆలయం వద్ద భక్తుల సందడి

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాలపై దృష్టి సారిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పిల్లల విజయం ఆనందం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. చర్చలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. విద్యార్థులకు శుభప్రదం. ఇంట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. మ్యూచువల్ ఫండ్స్, బీమా వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థిక విషయాల్లో సోదరీ, సోదరుల సహకారం లభిస్తుంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం అందుకుంటారు. జన సంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): వ్యవసాయ, పరిశ్రమల రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం. కొత్తగా ఆలోచించి వృత్తి, వ్యాపారాల్లో వికాసం సాధిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలోఉన్న ప్రియతముల నుంచి సంతోషకరమైన సమాచారం అందుకుంటారు. ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూరుతాయి. రాజకీయ, సినీ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ప్రియతముల ప్రవర్తనలో మార్పు గమనిస్తారు. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు లక్ష్య సాధనలో పెద్దల సహకారం లభిస్తుంది. స్టేషనరీ, ఏజెన్సీ, రవాణా రంగాల వారికి శుభప్రదం. సోదరీ, సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆదాయం పెంపొందించుకునేందుకు కొత్త వ్యూహాలు ఆలోచిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల గురించి సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం.

మకరరాశి: (డిసెంబర్22-జనవరి21): పెట్టుబడుల గురించి ఆరా తీస్తారు. బీమా, పింఛన్, మ్యూచ్యువల్ ఫండ్స్ వ్యవహారాలకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు. ఇన్‌స్టాల్ మెంట్స్‌పై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. బంధుమిత్రులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. జన సంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి అంతరంగం తెలుసుకుని మసలుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుకుంటారు. బంధుమిత్రులతో విందు, వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, సహకార సంఘాల వారు లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	77, 84, 94
చికెన్ విత్ స్కిన్	150
చికెన్ స్కిన్‌లెస్	160

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్ (రూ.లలో)

ఫారం ధర	73
రిటైల్ ధర	87
చికెన్ విత్ స్కిన్	122
చికెన్ స్కిన్‌లెస్	144

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.2,95,400
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.27,400
వెండి (కిలో)	రూ39,400
వెండి (10 గ్రా)	రూ.394

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.11



దుర్గగుడిలో వరలక్ష్మీ వ్రత పూజల్లో పాల్గొన్న ఈవో సూర్యకుమారి, భక్తులు

వరలక్ష్మీ వందనం

వన్‌టౌన్: శ్రావణమాసం పురస్కరించుకుని శుక్రవారం దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో వరలక్ష్మివ్రతం అత్యంత వైభవంగా జరిగింది. కనకదుర్గమ్మ వరలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చి వరలక్ష్మి అలంకారంలో వున్న కనకదుర్గమ్మను దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు. ఆలయ అధికారులు మహామండపంలో ఉత్సవ మూర్తికి వరలక్ష్మి అలంకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఏ.సూర్యకుమారి, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు సిహెచ్ సాంబసుశీలాదేవి, విపాప కె.సూర్యలత పాల్గొన్నారు.

ఘనంగా మహాసరస్వతీ యాగం

మూలా నక్షత్రం సందర్భంగా దుర్గగుడిలో అమ్మవారి సన్నిధిలో మహాసరస్వతీ యాగము ఘనంగా జరిగింది. అనేక మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ఆలయ అధికారులు పుస్తకం, పెన్ను, శక్తికంకణం అందజేశారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఏ.సూర్యకుమారి సంబంధిత అధికారులు, అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.



శతకుండాత్మక మహాలక్ష్మి సుదర్శన యాగం నేడు

లోక కళ్యాణార్థం, ప్రజలందరూ సుభీక్షంగా సుఖ, శాంతులతో వర్థిల్లాలని, పాడిపంటలతో కళకళలాడాలని రాష్ట్రంలో పలు ఆధ్యాత్మిక సంస్థలు, దేవాలయాల్లో కళా ఆర్షవిజ్ఞాన ట్రస్ట్ నగరశాఖ, దుర్గగుడి సంయుక్త ఆధ్వర్యంలో శతకుండాత్మక మహాలక్ష్మి సుదర్శన యాగంను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 7.30 గంటలకు కొండపై నటరాజ స్వామి ఆలయం వద్ద యాగశాలలో ఈ యాగం జరుగుతుందని, భక్తులు విచ్చేసి యాగంను సందర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఈవో కోరారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

కలిదిండి : వరలక్ష్మీ వత్రాన్ని పురస్కరించుకొని శ్రావణ శుక్రవారం సందర్భంగా మండలంలో ఆలయాలు భక్తుతో కిట కిటలాడాయి. కలిదిండిలో సిరి వరలక్ష్మి ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. అలాగే పాతాళ భోగేశ్వరస్వామి ఆలయ ఆవరణలోని పంచిబుగ్గల కోనేరులో భక్తులు పుణ్యస్నానం ఆచరించి పార్వతిదేవికి ప్రత్యేక పూజలు చేవారు. కోరుకొల్లు, పోతుమూరు, తాడినాడ, మూలలంక, పెదలంక గ్రామాల్లో అమ్మవారి ఆలయంలో ప్రజలు పూజలు నిర్వహించారు.

279 జీవోను రద్దు చేయాలి

విజయవాడ : టీడీపీ ప్రభుత్వం సొంత పార్టీ కాంట్రాక్టర్లకు టెండర్లు ఇచ్చేందుకు మున్సిపల్ కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో పనిచేసే పారిశుధ్య కాంట్రాక్ట్ కార్మికులను తొలగించటానికి 279 జీవోను తీసుకొచ్చిందని విజయవాడ నగరపాలక సంస్థ కార్మికుల సీఐటీయూ, ఎఐటీ యూసీ నాయకులు ఎం.డేవిడ్, జె.జేమ్స్ అన్నారు. శనివారం సీఐటీయూ, ఎఐటీ యూసీ సంఘాల ఆధ్వర్యంలో 279 జీ వోను రద్దుచేసి, జీవో 151 ప్రకారం కార్మికులకు జీతాలు చెల్లించాలని కోరుతూ తుమ్మలపల్లి కళాక్షేత్రంలోని కార్పొరేషన్ కార్యాలయంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు ఎం.డేవిడ్, జే.జేమ్స్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘ జేఏసీ నాయకులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని ఇచ్చిన హామిని అమలు పరచాలని డిమాండ్ చేశారు.

పోలీసు శిక్షణకు ఎంపికైన అభ్యర్థులు 6న హాజరు కావాలి

మచిలీపట్నం-రూరల్ : పోలీసు, కానిస్టేబుల్స్‌కు ఎంపికైన అభ్యర్థులందరూ ఆదివారం ఉదయం 7 గంటలకు మచిలీపట్నం పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌కు హాజరు కావాలని జిల్లా ఎస్పీ త్రిపాఠి పేర్కొన్నారు. శిక్షణకు 261మంది పోలీసులు ప్రాథమికంగా ఎంపికయ్యారన్నారు. వీరిలో సివిల్స్ 121 మంది పురుషులు, 55మంది మహిళలు ఉన్నారన్నారు. సాయుధ బలగాలకు 72 మంది పురుషులు, 13మంది మహిళలు ఎంపికైయారన్నారు. తొమ్మిది నెలలు పాటు వీరికి శిక్షణ తరగతులు నిర్వహిస్తారన్నారు.

దత్తత గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

విజయవాడ : రాష్ట్ర పంచాయతిరాజ్, ఐటీ శాఖామంత్రి నారా లోకేష్ ఈ నెల 10న నిమ్మకూరు గ్రామంలో పర్యటించనున్న నేపథ్యంలో గ్రామంలో చేపట్టిన రహదారుల విస్తరణ, పల్లెవనం, ఫైబర్ కనిక్టవిటి, వాటర్‌ట్యాంక్ నిర్మాణపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ లక్ష్మీకాంతం అధికారులను ఆదేశించారు. నగరంలోని క్యాంప్ కార్యాలయంలో దత్తత గ్రామాల అభివృద్ధిపై శుక్రవారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు నూరుశాతం ఇళ్లు, రేషన్‌కార్డుల పంపిణీ పూర్తికావాలన్నారు. గ్రామంలో ప్రతీ ఒక్కరికి వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలన్నారు. శ్మశానాల అభివృద్ధి ఆట స్థలాల మెరక పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జేసీ గంధం చంద్రుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జగన్‌పై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు

● పాత్రికేయుల సమావేశంలో మంత్రి రవీంద్ర వెల్లడి

మచిలీపట్నం- టౌన్ : తండ్రి లాంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కాల్చి చంపాలంటూ బహిరంగ సభలో వ్యాఖ్యలు చేసిన జగన్‌పై ఎనికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని రాష్ట్రమంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. బందరులోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో శుక్రవారం మంత్రి రవీంద్ర విలేకరులతో మాట్లాడారు. నేరపూరితుడైన జగన్ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. జగన్ వ్యాఖ్యలు అతని ఓర్వలేని తనానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర బడ్జెట్ ఎంతో తెలిసి కూడ 3.5 లక్షల కోట్లు చంద్రబాబు కాజేసారని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ ఎన్నికల గుర్తింపును రద్దు చేయాలని, జగన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎన్నికల కమిషన్‌ను కోరుతున్నామన్నారు. వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కోట్లాది రూపాయలు దండుకొని, 16 నెలలు జైలు శిక్ష అనుభవించిన జగన్ నేర చరిత్ర అందరికీ తెలిసిందేనన్నారు. పులివెందులలో ఎందరినో పొట్టన పెట్టుకున్న జగన్‌కు సీఎం చంద్రబాబును విమర్శించే అర్హత లేదన్నారు. ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు జగన్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. నంద్యాలలో ఓటమికి గురౌతారనే భయంతోనే జగన్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడన్నారు. మున్సిపల్ చైర్మన్ మాటుమర్రి బాబాప్రసాద్ మాట్లాడుతూ, మరో వారం రోజుల్లో బందరు పోర్టు నిర్మాణంపై రైతులకు నచ్చ చెప్పేందుకు గ్రామాల్లో పర్యటిస్తామన్నారు. జగన్ చేసిన వాఖ్యలను తెలుగుదేశం నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. జడ్పీటీసీ సభ్యుడు లంకె నారాయణ, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఎండీ ఇలియాస్ బాషా, తలారి సోమశేఖర్, నాని, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయిలో జాబ్‌మేళా 19న



బుద్ధప్రసాద్‌తో చర్చిస్తున్న అజేష్‌చౌదరి

అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నియోజకవర్గ స్థాయి లో ఈ నెల 19వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్‌ఎస్‌డీ) కృష్ణా, గుంటూరు జిల్లాల మేనేజర్ చౌదరి తెలిపారు. జాబ్‌మేళా నిర్వహించే విషయమై ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌తో శుక్రవారం ఆర్ అండ్ బీ అతిథి గృహంలో చర్చించారు. అనంతరం అజేష్ చౌదరి మాట్లాడుతూ 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాలలోపు వారికి ఉపాధి కల్పించటం జరుగుతుందన్నారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, పీజీ ఉత్తీర్ణులు జాబ్‌మేళాలో పాల్గొనవచ్చన్నారు. ఈ నెల 16,17,18 తేదీల్లో డిగ్రీ కళాశాల, ఎస్‌వీఎల్.క్రాంతి డిగ్రీ కళాశాలల్లో అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ బి.కనకదుర్గ, జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, డిగ్రీ కళాశాల ఇన్ చార్జ్ ప్రిన్సిపాల్ భోగాది సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎంపీడీవో సునీతాశర్మ, జాబ్‌మేళా ప్రతినిధి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నైతిక విలువలకు దర్పణం మండలి

వెంకట కృష్ణారావు జయంతి ఉత్సవంలో వక్తల నివాళి



ఫాదర్ అమల్‌రాజ్‌కు జ్ఞాపిక, మండలి సేవా పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న పరకాల, బుద్ధప్రసాద్ తదితరులు

అవనిగడ్డ : విలక్షణ స్వభావంతో రాజకీయ వేత్తగా ప్రజాసేవకే అంకితమై తుదిశ్వాస వరకు నైతిక విలువల కోసం శ్రమించిన వ్యక్తి దివంగత మండలి వెంకటకృష్ణారావు అని పలువురు వక్తలు నివాళులర్పించారు. మానవతావాది, సంఘ సేవకుడు మండలి వెంకట కృష్ణారావు 92వ జయంతి కార్యక్రమం స్థానిక గాంధీక్షేత్రంలో మండలి బుద్ధ ప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది.

నాటి- నేటి రాజకీయాలకు ఎంతో వ్యత్యాసం

డాక్టర్ పరకాల ప్రభాకర్

నాటి రాజకీయాలకు, నేటి రాజకీయాలకు ఎంతో వ్యత్యాసముందని, నాటి రాజకీయాల్లో నిరాడం బరత, అణకువ, ప్రజా సంక్షేమం కోసమే తాపత్ర యపడేవారని, నేడది కొరవడిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్ పేర్కొన్నారు. మండలి జయంత్యుత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసగించారు. నేటితరం నాయకులకు మండలి ఆదర్శనీయంగా నిలిచారన్నారు.

తెలుగు పాఠ్యాంశంగా చేర్చాలి

తెలుగుభాష, సంస్కృతితోపాటు నిరాడంబర రాజకీయవేత్తగా వెలుగొందిన దివంగత మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు చరిత్రను పాఠ్యాంశంగా రూపొందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి రామకృష్ణారావు అభిప్రాయపడ్డారు. అంచెలం చెలుగా ఎదిగిన మండలి జీవితం ఆదర్శనీయమని, ఆయన జీవితం తెలుగు మాధ్యమంలో పాఠ్యాంశంగా తీసుకురావాలని, అందుకు కృషి చేస్తాన న్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ తన తండ్రి పేరిట స్మారక సేవా పురస్కారాన్ని అందించేందుకు ఉన్న వ్యక్తులు ఎవరా? అని తాను ఆలోచించిన నేపథ్యంలో 1977 ఉప్పెన అనంతరం దివిసీమ ప్రజలకు విశేష సేవలందించిన ఫాదర్ అమల్‌రాజ్ గుర్తుకొచ్చారన్నారు. శివకాశీలో జన్మించిన అమల్ రాజ్ లయోలా కళాశాలలో అధ్యాపకునిగా జీవితం ప్రారంభించి ఉప్పెన అనంతరం నాగాయలంక కేం ద్రంగా దివిసీమ సోషల్ సర్వీస్ సొసైటీ నేపథ్యంలో చేసిన సేవలు అజరామరమన్నారు. ఫాదర్ అమల్ రాజ్‌తోపాటు బండారు దత్తాత్రేయ, ప్రభాకర్‌జీ దివ్యసీమగా మార్చటంలో ఎంతో శ్రమించారని చెప్పారు. డాక్టర్ వై.లక్ష్మణస్వామి, ఆర్డీవో పి.సాయి బాబు, డీఎస్పీ ఎస్.ఖాదర్‌బాషా, రేపల్లె మాజీ ఎమ్మెల్యే మల్లిఖార్జునరావు, గాంధీ విజ్ఞాన పరిషత్ కార్యదర్శి గోపాలకృష్ణ, సమితి మాజీ అధ్యక్షుడు అన్నపరెడ్డి సత్యనారాయణ, జడ్పీ మాజీ ఉపాధ్య క్షుడు రామకృష్ణ, దివి రోటరీక్లబ్ అధ్యక్షుడు రావి ప్రభుదాసు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షుడు మండలి వెంకట్రామ్ (రాజా), ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మత్తి శ్రీనివాసరావు, టీడీపీ స్థానిక నేతలు పాల్గొన్నారు.

ఫాదర్ అమల్‌రాజ్‌కు ఎంవీకే స్మారక సేవా పురస్కారం

మండలి వెంకటకృష్ణారావు స్మారక సేవా పురస్కారాన్ని తొలిసారిగా ఆయన తనయుడు మండలి బుద్ధప్రసాద్ ప్రకటించారు. ఈ పురస్కారానికి 1977 ఉప్పెన అనంతరం దివిసీమలో విశేష సేవలందించిన ఫాదర్ అమల్‌రాజ్‌కి ప్రకటిస్తూ ఆయనకు డాక్టర్ పరకాల ప్రభాకర్ చేతులమీదుగా జ్ఞాపికను, సేవా పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఫాదర్ అమల్‌రాజ్ మాట్లాడుతూ తనకు ఇది తీర్థయాత్ర అని, దివంగత మండలి స్ఫూర్తితోనే సేవా కార్యక్రమాలకు 1977లో శ్రీకారం చుట్టానని పేర్కొన్నారు. మండలి ఇచ్చిన ప్రోత్సాహంతో తనవంతుగా చేసిన కృషి తన జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పిందన్నారు. దివిసీమను దివ్యసీమగా మార్చిన ఘనత దివంగత మండలికే దక్కుతుందన్నారు. నాటి నుంచి ఎంతో అభివృద్ధి చెందినా...మరింత అభివృద్ధి చేసే విషయంలో వారసుడిగా బుద్ధప్రసాద్‌ను మనకందించి వెళ్లారని అన్నారు. తనకందించిన పురస్కారంతో ఎంతో రుణపడి ఉన్నానని, ఆయన స్ఫూర్తిని ప్రతీవారు స్వీకరించాలని పేర్కొన్నారు.

ఎయిర్‌ఫోర్స్ ఎంపికలు నేటి నుంచి

మచిలీపట్నం-రూరల్ : ఎయిర్ ఫోర్స్ ఉద్యోగాలకు ముందస్తు ఎంపికలు ఆంధ్ర జాతీయ కళాశాలలో జరుగుతాయని యువజన సర్వీసుల శాఖ, క్రిషి, విజయవాడ ఫీల్డ్ అధికారి డి.సుబ్బారావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మచిలీపట్నం డివిజన్ పరిధిలోని యువకులకు శనివారం స్థానిక ఆంధ్రజాతీయ కళాశాల(నేషనల్ కాలేజీ)లో ఎంపిక నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు దరఖాస్తులు అందజేయని అభ్యర్థులు సైతం 1998-2001 మధ్య జన్మించి ఇంటర్ పాసై కనీసం 50 శాతం మార్కులు ఉంటే నేరు సెలక్షన్‌లో పాల్గొన వచ్చన్నారు. ఉదయం 7 గంటల నుంచి నేషన్ కాలేజిలో ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు.

నూజివీడు మున్సిపాల్టీలో కుర్చీలాట

● ఒప్పందం ప్రకారం చైర్మన్ మార్పిడిలో తొలి అంకం ప్రారంభం

● వైసీపీ కౌనిలర్లను బుజ్జగించిన ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు

● వైస్‌చైర్మన్ రాజీనామాకు అన్నే వర్గం ససేమి - తర్వాత అంగీకారం?

(నూజివీడు)

నూజివీడు పురపాలక సంఘంలో అధికార మార్పిడికి తొలి అంకం ప్రారంభమైంది. అధికార మార్పిడికి ఎక్కువ మంది వైసీపీ కౌన్సిలర్లు అంతగా సుముఖంగా లేకపోవడంతో ఈ ప్రక్రియ ఆలస్యమైంది. చైర్మన్ అధికార మార్పిడికి ముందు వైస్ చైర్మన్ పదవిని మార్పుచేయాల్సి ఉంది. వైస్ చైర్మన్‌గా ఇప్పటి దాకా అన్నే మమత వ్యవహరిస్తున్నారు. చైర్మన్ పదవిని మొదటి మూడేళ్ళు బసవా భాస్కర్‌రావు వర్గానికి, చివరి రెండేళ్ళు రామిశెట్టి మురళీవర్గానికి ఇవ్వడానికి గత ఎన్నికల సమయంలో నాటి వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి తోట చంద్రశేఖరరావు, స్థానిక ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు సమక్షంలో ఒప్పందం జరిగింది. నాడు చైర్మన్‌గా బసవా భాస్కర్‌రావు వర్గానికి చెందిన ఆయన సతీమణి బసవా రేవతి చైర్మన్‌గా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌గా రామిశెటి మురళీ భార్య త్రివేణి దుర్గను నాడే ఎన్నుకుని ఉంటే ప్రస్తుతం ఆ పార్టీకి కొంత ఇబ్బంది తప్పి ఉండేది. అయితే ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు చైర్మన్, వైస్ చైర్మన్‌గా ఉండటం సరికాదని నాడు వైస్ చైర్మన్‌గా అన్నే మమతను ఎన్నుకున్నారు. త్రివేణి దుర్గ కౌన్సిలర్‌గా కొనసాగుతున్నారు. ఇప్పుడు ఒప్పందం ప్రకారం చైర్మన్ పదవిని మార్చాలంటే, ఆ పదవిలోకి రావాల్సిన వారు వైస్ చైర్మన్‌గా ఉండాలి. తరువాత చైర్మన్ రాజీనామా చేస్తే తాత్కాలిక చైర్మన్‌గా వైస్ చైర్మన్ వ్యవహరిస్తారు. రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతితో చైర్మన్ ఎన్నికను నిర్వహించాలి. ఈ తతంగం అంతా అనుకున్న విధంగా సజావుగా సాగితే చైర్మన్ పదవి మార్పు వివాదాల్లేకుండా సాగుతుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే పలు మార్లు ఎమ్మెల్యే ప్రతాప్, వైసీపీ కౌన్సిలర్స్‌తో సమావేశాలు నిర్వహించారు. అయినా ఏ నిర్ణయం జరగలేదు. శుక్రవారం మధ్యాహ్నం తిరిగి కౌన్సిలర్స్ అందరితో ఆయన సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ముందు చైర్మన్, వైస్ చైర్మన్‌లు రాజీనామా చేసి అధికార మార్పిడికి సహకరించాలని కొందరు కౌన్సిలర్స్ ఈ సమావేశంలో ప్రతిపాదించినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే ఇద్దరూ ఒకేసారి రాజీనామా చేస్తే రాష్ట్రం లోని అధికార టీడీపీ నూజివీడులో చైర్మన్ ఎన్నికకు సహకరించదని, స్పెషలాఫీసర్ పాలనలోకి ఈ పురపాలకం వెళుతుందని కొందరు వాదించారు. ముందు వైస్ చైర్మన్ అన్నే మమత రాజీనామా చేయాలని, ఆమె స్థానంలో త్రివేణి దుర్గను వైస్ చైర్మన్‌గా ఎన్ను కోవాలని కొందరు కౌన్సిలర్స్ కోరినట్లు సమాచారం. ఈ ప్రతి పాదనకు వైస్ చైర్మన్ అన్నే మమత (భర్త అన్నే నాని) అంగీకరించ లేదని సమాచారం. దీంతో ప్రతి కౌన్సి లర్‌తోనూ ఎమ్మెల్యే ప్రతాప్ ప్రత్యేకంగా సమావేశమై వారిని బుజ్జగించినట్లు తెలుస్తోంది. చివరకు ఆలోచించి రెండు రోజుల్లో తమ నిర్ణయం చెప్తామని వైస్ చైర్మన్ అన్నే మమత భర్త, మాజీ కౌన్సిలర్ అన్నే నాని సాను కూలంగా ఎమ్మెల్యేకి చెప్పి వెళ్లారట. ముఖ్యపదవుల అధికార మార్పిడికి తొందర పడవద్దని వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పార్టీ శ్రేణులకు స్పష్టం చేశారని వినికిడి. ఏడాదిన్నరలో ఎన్నికలు వస్తు న్నాయి. ఇప్పుడు ఎందుకు గందరగోళం. చైర్మన్ పదవి కాకుండా కింది పదవులు మార్పులు చేసుకోండని ఆయన సలహా ఇచ్చారు. ఎన్నికల ముందు ఉన్న అధికారాన్ని కోల్పోకుండా చూసుకోవాలని, వ్యూహాత్మకంగా వ్యవహరించకపోతే రాష్ట్రంలో అధికారంలోని తెలుగు దేశం పార్టీ ఇబ్బందుల పాల్జేస్తుందని, అనవసరంగా రిస్క్ వద్దని పార్టీ అగ్రనాయకత్వం వైసీపీ శ్రేణులకు చెప్పినట్లు సమాచారం. నూజివీడు పురపాలక సంఘంలో 30 వార్డులు ఉండగా, 22 వార్డుల్లో వైసీపీ అభ్యర్థులు, ఎనిమిది వార్డుల్లో టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. తెలుగు దేశం పార్టీ మున్సిపాల్టీలో అధికారంలో ఉన్న వైసీపీలో జరుగుతున్న ఈ పరిణామాలను ఉత్కంఠతగా గమనిస్తోంది. వీలైతే వైసీపీ నుంచి ఒక వర్గాన్ని చీల్చి పురపాలక అధికారాన్ని పంచుకోవడం, లేదా ఈ పురపాలకాన్ని స్పెషల్ అధికారి పాలనలోకి తీసుకెళ్లడానికి ఉన్న అవకాశాలను ఎంతమాత్రం వదలకూడదని టీడీపీ ఆలోచన. ఈ హైడ్రామా చివరికి ఏ మలుపులు తిరుగు తుందో వేచి చూడాలి.

శ్రీవరలక్ష్మీ దేవ్యైనమః

శ్రావణమాసం రెండో శుక్రవారాన్ని పురస్కరించుకుని వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. దేవాలయాల్లో సామూహిక కుంకుమార్చనలు, వ్రతాలు జరిగాయి.


జగ్గయ్యపేట అష్టలక్ష్మీ సహిత వైభవలక్ష్మీ దేవస్థానంలో కుంకుమార్చన


గొట్టుముక్కలలో ..


పల్లగిరి గట్టులో


జగ్గయ్యపేట వెండి మహాలక్ష్మీ ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం



జగ్గయ్యపేట మండలం బసులుపాడు గురుధామ్‌లో సామూహిక వరలక్ష్మీ వ్రతం


మచిలీపట్నంలోని నూతి వనమలమ్మ ఆలయంలో.


వరలక్ష్మీగా నందిగామ వాసవీ మాత


విస్సన్నపేటలో వరలక్ష్మిదేవిగా దుర్గాదేవి


తిరువూరు శాంతి నగర్‌లో


జగ్గయ్యపేట ఆనందసాయి నిలయంలో


నూజవీడు రూరల్ మండలం సీతారామాంజనేయస్వామి ఆలయంలో


అక్షర దీవెనలో భాగంగా చిన్నారులకు పలకలు అందిస్తున్న ఈవో శారదాకుమారి

దుర్గానాగేశ్వరస్వామి చెంత అక్షరదీవెన

పెదకళ్లేపల్లి (మోపిదేవి) : పెదకళ్లేపల్లి దుర్గానాగేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం చిన్నారులకు అక్షర దీవెన , సరస్వతీ హోమం వైభవంగా నిర్వహించారు. దేవాదాయ, ధర్మదాయశాఖ హిందూ ధర్మపరిరక్షణలో భాగంగా చేపట్టిన సామూహిక అక్షరాభ్యాసం, అక్షరదీవెన, సరస్వతీ హోమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఈవో ఎం.శారదాకుమారి స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేసి సరస్వతీ హోమాన్ని ప్రారంభించారు. ప్రధాన అర్చకులు బుద్ధ కుమారస్వామి ఆధ్వర్యంలో వేదపండితులు, రుత్వికుల బృందం హోమం జరిపారు. అనంతరం వేదమంత్రోచ్ఛరణ నడుమ పూర్ణాహుతి కార్యక్రమాన్ని పూర్తిగావించారు. అర్చక బృందం వేదమంత్రోచచ్ఛరణతో సంప్రదాయబద్ధంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం గావించారు. మోపిదేవి శ్రీభాషిత పాఠశాలకు చెందిన 120 మంది విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొనన్నారు.

అక్షరదీవెనలో భాగంగా పలకలు, బలపాలను ఈవో చిన్నారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు తోట చెన్నకేశవ, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.


శాకాంబరిగా మహాలక్ష్మీ అమ్మవారు

మహాలక్ష్మీ అమ్మ వారికి శాకాంబరీ ఉత్సవం

జగ్గయ్యపేట : పేటలో వేంచేసియున్న మహాలక్ష్మీ అమ్మవారి వెండి దేవాలయంలో రెండో శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మ వారికి శాకాంబరి ఉత్సవం నిర్వహించారు. అమ్మవారిని భక్తులు సమర్పించిన వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పుష్పమాలికలతో విశేషంగా అలంకరించారు. దేవస్థానం ప్రైవేట్ ఇంప్రూవ్‌మెంట్ కమిటీ చైర్మన్ అత్తులూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పై కార్యక్రమాలు జరిగాయి. మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

దుర్గాదేవికి వైభవంగా లక్ష కుంకుమార్చన

పెదకళ్లేపల్లి (మోపిదేవి): పెదకళ్లేపల్లి దుర్గానాగేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని లక్ష కుంకుమార్చన వైభవంగా జరిగింది. దుర్గాదేవికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం.శారదాకుమారి ప్రత్యేక పూజలు చేసి కుంకుమార్చనను ప్రారంభించారు. గణపతి పూజ, రుత్విక్‌గరణం, ముత్తైదువులకు లక్షకుంకుమార్చన భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. ప్రధాన అర్చకులు బుద్ధకుమారస్వామి ఆధ్వర్యంలో 11 మంది రుత్వికుల బృందం అమ్మ వారికి కుంకుమార్చనలు శాస్త్రోక్తంగా జరిపారు. భక్తులకు అవసరమైన ఏర్పాట్లను ఆలయ పర్యవేక్షకులు చెన్నకేశవ పరిశీలించారు.


జేసీ మార్కండేయులుకు అమ్మవారి ప్రసాదం అందజేస్తున్న అధికారులు

తిరుపతమ్మ సేవలో జేసీ మార్కండేయులు

పెనుగంచిప్రోలు : జిల్లా జాయింట్ కలెక్టర్ మార్కండేయులు శుక్రవారం తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనమనంతరం మార్కండేయులకు వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చారు.

చైర్మన్ కర్ల వెంకట నారాయణ జేసీ మార్కండేయులకు అమ్మవారి చిత్ర పటాన్ని ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న మీ ఇంటికి మీ భూమి గ్రామసభల ద్వారా రైతుల భూములకు సంబంధించిన పలు సమస్యలు తక్షణమే పరిష్కారం అవుతున్నాయన్నారు. ఏఈవో మేడా గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
మచిలీపట్నం
4
కృష్ణా । శనివారం 5 ఆగస్టు 2017
మచిలీపట్నం । మచిలీపట్నం రూరల్

సినిమాలు

నటరాజ్	: వైశాఖం
రేవతి	: దువ్వాడ జగన్నాధం
మినీ రేవతి	: అంధగాడు
వినాయక్	: మాయామాల్
సిరికృష్ణ	: గౌతమ్‌నంద
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: నిన్నుకోరి
రామ్‌శాంతి	: బాహుబలి -2
బృందావన్	: పటేల్‌సర్
రామరాజు	: వాసుకి

లైబ్రరీ నెట్ సెంటర్‌కు ఆదరణ


జిల్లా గ్రంథాలయంలోని నెట్ సెంటర్

- ప్రాజెక్టు వర్క్ కోసం వస్తున్న విద్యార్థులు
- ఉద్యోగ సమాచారం కోసం యువత

మచిలీపట్నం టౌన్: జిల్లా గ్రంథాలయ సంస్థలోని నెట్ సెంటర్‌ను విద్యార్థులు, యువత ఎక్కువగా ఉపయోగించుకుంటున్నారు. ప్రాజెక్టు పనుల కోసం పలు కళాశాలల విద్యార్థులు ఈ నెట్ సెంటర్‌కు వస్తున్నారు. ఇతర ప్రైవేట్ నెట్ సెంటర్ల కన్నా తక్కువ ధరకు ఈ నెట్‌సెంటర్‌లో అవకాశం కల్పిస్తున్నారు. నామమాత్రంగా గంటకు రూ.5 వసూలు చేస్తున్నారు. కోనేరు సెంటర్‌కు దగ్గరలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఉండటంతో బందరు విద్యార్థులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులు, యువతీ యువకులు ఇక్కడకు వస్తున్నారు. నిరుద్యోగులు ఉద్యోగావకాశాల సమాచారం కోసం లైబ్రరీకి వచ్చి నెట్‌సెంటర్‌లో సమాచారం కోసం వెతుకులాడుతున్నారు. కరెంట్ అఫైర్స్‌పై దృష్టిసారిస్తున్నారు. యువత బిజినెస్ సమాచారం సమాచారం తెలుసుకుంటున్నారు. నెట్‌సెంటర్ ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు పని చేస్తుంది. సెంటర్‌కు వచ్చేటప్పుడు ఆధార్ కార్డు, ఫొటోస్టాట్ కాపీ విధిగా తీసుకురావాల్సి ఉంది.

వినియోగదారులు పెరుగుతున్నారు

రోజురోజుకీ మా లైబ్రరీలో నెట్‌సెంటర్ వినియోగించుకునే వారు పెరుగుతున్నారు. విద్యార్థులు గతంలో ఫేస్‌బుక్‌లు చూసేందుకు వచ్చేవారు. ఇప్పుడు ప్రాజెక్టు పనుల కోసం వస్తున్నారు. తాగునీటి వసతిని ఏర్పాటు చేశాం - నెట్‌సెంటర్ ఇన్‌చార్జ్ బాలాజీ

ఏసీ సౌకర్యం కల్పించాలి

నెట్ సెంటర్‌లో ఏసీ సౌకర్యం కల్పించమని లైబ్రరీ అధికారులను కోరాం. రిఫరెన్సు విభాగాన్ని ఏసీ చేశారు. అదేవిధంగా నెట్ కేంద్రాన్ని ఏసీ చేస్తే బాగుంటుంది. ప్రాజెక్టు పనులు, ఇన్నోవేటివ్ క్రియేటివ్ వర్క్స్ కోసం ఇక్కడకు వస్తున్నాం

- మంచూర్, బీ.టెక్ విద్యార్థి, పోతేపల్లి


బంద్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

10న విద్యాసంస్థల బంద్‌కు పిలుపు

మచిలీపట్నం టౌన్: ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తోందని, దీనిని నిరసిస్తూ ఆగస్టు 10న అన్ని విద్యార్థి సంఘాలతో కలసి విద్యాసంస్థల బంద్ నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.మహేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక శ్రామిక భవన్‌లో బంద్ పోస్టరును మహేష్ ఆవిష్కరించారు. ప్రభుత్వ విద్యా సంస్థలను పరిరక్షించాలని, విద్యాహక్కు చట్టాన్ని ఖచ్చితంగా అమలుపర్చాలన్నారు. మునిసిపల్ పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలన్నారు. ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, పీడీఎస్‌వోలతో కలసి ఈ బంద్ నిర్వహిస్తున్నామన్నారు.

ఆలయంలో కాపునాడు నేతల పూజలు

మచిలీపట్నం - టౌన్: ముద్రగడ పద్మనాభం పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ స్థానిక విజయ గణపతి ఆలయంలో శుక్రవారం కాపునాడు నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాపునాడు జేఏసీ నాయకులు లంకిశెట్టి బాలాజీ, గంటా సురేష్, కె.నాయుడు, కౌన్సిలర్ లంక సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.


సాగునీరు అందించాలని డీఈ మోహన్‌కు వినతిపత్రం ఇస్తున్న అరిశేపల్లి రైతులు

సాగునీరు ఇచ్చి పంటలు కాపాడండి

రామరాజు కాలువ రైతుల వినతి

మచిలీపట్నం-రూరల్: మండల పరిధిలోని రామరాజు కాలువకు సాగునీరు విడుదల చేసి పంటలు కాపాడాలని అరిశేపల్లి పంచాయతీ పరిధిలోని శివారు గ్రామాల రైతులు శుక్రవారం నీటి పారుదలశాఖ డీఈ మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపెద్ద నరిశెట్టి రత్తయ్య మాట్లాడుతూ, నారుమడులు, వెదజల్లిన చేలు, నాట్లు వేసిన పొలాలు కాలువల్లో నీరు లేక ఎండిపోతున్నాయన్నారు. రామరాజు పాలెం కాలువకు పట్టిసీమ నీరు పుష్కలంగా ఇస్తామని అధికారులు, ప్రజా ప్రతినిధులు చెప్పిన మాటలు నమ్మి రైతులు నాట్లు వేశారన్నారు. కాలువకు సాగునీరు ఇచ్చి రైతులను కాపాడాలని ఆయన డీఈని కోరారు. వంతుల వారీ విధానంతో కాలువలకు నీరు విడుదల చేయడంతో చివరి కాలువలకు సమస్యగా ఉందని, ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి రామరాజుకాలువకు సరిపడే సాగునీరు రెండు రోజుల్లో అందిస్తామని డీఈ అన్నారు. నీటి సంఘ మాజీ అధ్యక్షుడు వీర్లలంక విజయ రామరావు, కందిమల్ల సాంబ శివరావు, చండిక సత్యనారాయణ, చండిక గంగరాజు, దిడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో విజయాలు సాధిద్దాం

ఎస్సీ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌కుమార్

మచిలీపట్నం - టౌన్: సమష్టి కృషితో విజయాలు సాధిద్దామని ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్.వై.శ్యామ్‌కుమార్ అన్నారు. అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం సంఘ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎస్సీ కార్పొరేషన్ నిధులు పేదలకు అందేందుకు సహకరించాలన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రాండక వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందేందుకు కృషి చేద్దామన్నారు. జిల్లా ట్రెజరర్ కృష్ణకుమార్, సంయుక్త కార్యదర్శి మేడపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీల సమస్యల పరిష్కారానికి కృషి

మచిలీపట్న-రూరల్: పట్టణంలో ఎస్టీల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కూనపురెడ్డి శ్రీనివాసరావు పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నికైన కె.వేణుగోపాల్, కార్యదర్శి మద్దల ప్రసాద్‌ను ఆయన అభినందించారు. పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ పంతం గజేంద్ర, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కరెడ్ల సుశీల, తోట రంగనాథ్, నల్లారి మురళీకృష్ణ, పాండురంగారావు, శేషయ్యనాయుడు, బాలాజీ, బుర్రా రాధ, కాగిత విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ గిడ్డంగుల మరమ్మతుకు నిధులు ఇవ్వండి

మచిలీపట్నం-రూరల్: మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ గిడ్డంగుల మరమ్మతులకు, క్యాటిల్ మార్కెట్‌కు రూ.20 లక్షలు మంజూరు చేయాలని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ ఐ.శామ్యూల్ ఆనందరావును ఏఎంసీ చైర్మన్ గోపు సత్యనారాయణ కోరారు. చైర్మన్ శుక్రవారం కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మార్కెట్ యార్డులోని మూడు గిడ్డంగులకు, భూసార పరీక్ష కేంద్రానికి రూ.15 లక్షలు, క్యాటిల్ మార్కెట్‌కు రూ.5 లక్షలు మంజూరు చేయాలని చైర్మన్ కోరారు.


వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ శ్యామూల్ ఆనందరావును శాలువతో సత్కరిస్తున్న ఏఎంసీ చైర్మన్ గోపు సత్యనారాయణ

వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు

మచిలీపట్నం కల్చరల్: వరాలు ఇచ్చే లక్ష్మీదేవికి శుక్రవారం ముత్తైదువులు వైభవంగా అర్చనలు నిర్వహించారు. సంప్రదాయ సిద్ధంగా మహిళలు వరలక్ష్మీ నోములు నోచి ముత్తైదువులకు వాయనాలు ఇచ్చారు. ఆలయాలలో వేదపండితులు లక్ష్మీసహస్ర నామ పారాయణ చేశారు. భాస్కరపురం త్రిశక్తిపీఠంలో అమ్మవారికి అర్చనలు నిర్వహించారు. ఈడేపల్లి శక్తిగుడి, కోనేరు సెంటర్‌లోని కన్యకాపరమేశ్వరీ ఆలయం, కూరగాయల మార్కెట్ వద్ద మహాలక్ష్మీ అమ్మవారి ఆలయం, ఖొజ్జిలిపేట భ్రమరాంబ ఆలయం, ఈడేపల్లి జోడుగుళ్ళు, రాబర్టుసన్‌పేట రామలింగేశ్వర స్వామి ఆలయం, రంగనాయక స్వామివారి ఆలయం, భద్రాద్రి రామాలయం, సర్కిల్‌పేట భ్రమరాంబాదేవి ఆలయాల్లో అమ్మవారికి షోడశోపచారాలతో అర్చనలు నిర్వహించారు. శంకరమఠంలో మహిళలు భజనలు నిర్వహించారు. కన్యకా పరమేశ్వరీ ఆలయం వద్ద జరిగిన అమ్మవారి అర్చనల్లో పాలకవర్గ మండలి చైర్మన్ మామిడి మురళీకృష్ణ, మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ పాల్గొన్నారు.


వరలక్ష్మీ వ్రతానికి సిద్ధం చేసిన పిండి వంటలు, విజయదుర్గ ఆలయంలో అమ్మవారు, మార్కెట్ వద్ద మహాలక్ష్మి ఆలయం వద్ద భక్తుల సందడి

చెస్‌లో శివరామకృష్ణకు బహుమతి

మచిలీపట్నం-రూరల్: ఏపీ స్టేట్ ఛాలెంజర్ ఛాంపియన్ షిప్ చెస్ పోటీల్లో బాష్యం విద్యార్థి జంపాన శివరామకృష్ణ అండర్-12 కేటగిరీలో తృతీయ బహుమతి పొందాడు. శనివారం పాఠశాలలో శివరామకృష్ణను కోచ్ నంబూరి శ్రీధర్, వైస్ ప్రిన్సిపాల్ సత్యప్రియ తదితరులు అభినందించారు. శివరామకృష్ణ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.



శివరామకృష్ణకు జ్ఞాపికను అందజేస్తున్న శ్రీధర్

చిన్నాపురంలో రిజర్వాయర్ నిర్మాణానికి కృషి

మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం-రూరల్: మండల పరిధిలోని చిన్నాపురంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి రిజర్వాయర్ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం గ్రామంలో జరిగిన మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. భూ సమస్యలు అడంగల్‌లో పేర్ల నమోదు కార్యక్రమాలను రెవెన్యూ గ్రామ సభలలో చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. తహసీల్దారు కార్యాలయాల చుట్టూ తిరగకుండా రైతుల వద్దకే అధికారులను తీసుకొచ్చి రైతుల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రెండో విడత రెవెన్యూ గ్రామ సభల్లో పాసు పుస్తకాలకు అర్జీ చేసుకున్న వారికి పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. 9వ నెంబర్ కాలువ పరిధిలో సాగునీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నాట్లు వేసిన పొలాలు ఎండిపోతున్నాయని పలు గ్రామాల రైతులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. మంత్రి వెంటనే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి పులిగడ్డ అక్విడక్ట్ వద్ద వంతుల వారీగా నీరు ఇవ్వడంలో సమస్యలున్నాయని, పూర్తి స్థాయిలో కాలువలకు నీర్చొచేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. సాగునీరు ముందు లకు నీరు రావడం లేదని, ఈ సమస్యను పరిష్కరించాలని ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు కోరారు. గ్రామసభలో 36 మంది రైతులు తహసీల్దారు నారదమునికి అర్జీలు అందజేశారు. జడ్పీటీసీ లంకే నారాయణప్రసాద్,



చిన్నాపురంలో మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి రవీంద్ర

చివరి ప్రాంతాల కాలువలకు సరఫరా అయ్యేలా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతానన్నారు. ఎగువ రైతులు ఇంజన్లతో కాలువల నీరు మళ్లించడంతో చివరి భూము సర్పంచ్ తాడికొండ ధనమణి, చిలంకుర్తి తాతయ్య, కుంచే నాని, కృష్ణమూర్తి, నరహరిశెట్టి అచ్యుతరావు, తలారి సోమశేఖరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

ఉన్నతాధికారులకు ఎన్టీఆర్ ఇళ్ల లబ్ధిదారుల జాబితా

హౌసింగ్ డీఈ ఎ.వి.రమణబాబు



ప్ర: బందరు పట్టణంలో 630 మంది లబ్ధిదారులు ఇళ్లు రద్దు చేసుకుంటున్నట్టు తెలుస్తోంది, నిజమేనా

జ: పట్టణంలో 1,850 ఇళ్లకు గాను 630 మంది నిర్మించుకోలేమని రాసిచ్చారు. మిగిలిన 1,220 మంది నిర్మించేందుకు ముందుకు వచ్చారు

ప్ర: వీరిలో ఎంతమంది ఇళ్ల నిర్మాణం ప్రారంభించారు, శ్లాబ్‌లు వేసుకున్న వారు ఎంతమంది

జ: 960 మంది ప్రారంభించగా 310 మంది శ్లాబ్‌లు వేసుకున్నారు

ప్ర: వీరు కాకుండా 2017-18లో కొత్తగా 929 మందికి ఇళ్లు మంజూరు చేస్తామంటున్నారు

జ: అవును. పురపాలక సంఘం అధికారులు నూతన లబ్ధిదారుల జాబితాలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపారు

ప్ర: బిల్లుల చెల్లింపులో మార్పులు వచ్చాయా

జ: గతంలో బేస్‌మెంట్‌కు బిల్లులు ఇచ్చేవారు కాదు. ఇప్పుడు కొత్తగా బేస్‌మెంట్ నిర్మిస్తే రూ.25 వేలు ఇస్తున్నారు. ఆ తర్వాత దశలవారీగా మిగిలిన సొమ్ము ఇస్తున్నాం

- మచిలీపట్నం టౌన్

అర్హులందరికీ ఎన్టీఆర్ ఇళ్లు మంజూరు

మచిలీపట్నం-రూరల్: ప్రభుత్వం సాధికార సర్వే ద్వారా గుర్తించిన అర్హులందరికీ ఎన్టీఆర్ ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మీవో జి.వి.సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మంగినపూడి, తపశిపూడి, పొట్లపాలెం, బుద్దాలపాలెం, బోర్రబోతుపాలెంలో జరిగిన గ్రామ సభల్లో ఆయన మాట్లాడుతూ, ప్రజా సాధికార సర్వే ప్రకారం ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించామన్నారు. ఆయా గ్రామాలలో అర్హత కలిగిన వారందరికీ గృహ నిర్మాణాలకు ప్రభుత్వం అవకాశం ఇస్తుందన్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం, కేంద్ర ప్రభుత్వ గ్రామీణ గృహ నిర్మాణ పథకాలలో ఏది వర్తించినా ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. సర్వే జాబితాలో ఉన్న ప్రకారం గృహాల మంజూరుకు నాలుగు గ్రామాలతో 482 మందిని గుర్తించారు. ఏఈ వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


మంగినపూడిలో గ్రామ సభ నిర్వహిస్తున్న ఎమ్మీవో సూర్యనారాయణ, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు

మునిసిపల్ కార్మికుల ధర్నా

మచిలీపట్నం-రూరల్: కనీస వేతనాలు చెల్లించాలంటూ శుక్రవారం సాయంత్రం మునిసిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా చేశారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు నోటికి నల్లరిబ్బన్‌లు కట్టుకుని నిరసన తెలిపారు. నాయకులు సుబ్రమణ్యం, సత్యనారాయణ నాయకత్వం వహించారు.



మునిసిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న రోడ్డుపై శుక్రవారం మురుగునీరు పొంగి పొర్లింది. దీంతో పాదచారులు ఇబ్బందులు పడ్డారు - మచిలీపట్నం - టౌన్

గ్యాస్ సమాచారం

- నవ్య భారత్ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్ సరఫరా తేదీ 4 వరకు, ఫోన్:254399, 254377, ఆన్‌లైన్ బుకింగ్ నెం.9440156789
- శ్రావ్య ఇండేన్ గ్యాస్ (బెల్ ఎదురు) 4 వరకు, ఫోన్: 224559, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- సోమేశ్వర ఎంటర్‌ప్రైజెస్ (ఇండేన్, సుకర్లాబాద్) 4 వరకు, ఫోన్:222828, 223536, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- వరదరాజులు అండ్ సన్స్(రాజా సెంటర్) హెచ్‌పి గ్యాస్,ఏ రోజుకారోజు ఫోన్: 222726, 223131, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- విజేత ఎంటర్ ప్రైజెస్ చెమ్మనగిరిపేట (హెచ్‌పి), 4 వరకు, ఫోన్:222277, 223377, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- లలిత భారత్‌గ్యాస్ ఏజన్సీస్, టౌన్‌హాలు ఎదురుగా, ఏ రోజుకా రోజు సరఫరా, ఫోన్: 222345, ఆన్‌లైన్ బుకింగ్ 9440156789

ఏవైనా సమస్యలు ఉంటే పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు 9642036773కు ఫోన్ చేయాలి

వికలాంగుల హక్కులను పరిరక్షించాలి

మచిలీపట్నం టౌన్: వికలాంగులకు చట్టరీత్యా కల్పించిన హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రభుత్వ మాజీ న్యాయవాది అజ్మతున్నీసా అన్నారు. స్థానిక జ్యోతిరావు పూలే విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం వికలాంగుల చట్టాలపై అనువదించిన గ్రంథాన్ని అజ్మతున్నీసా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ, మానవతా దృష్టితో దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి వి.హేమలత, ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి జి.కిశోర్ కుమార్, ఎన్.ఎస్.నారాయణ, జమలయ్య, వి.నాగరాజు, ఎం.హరిబాబు, తదితరులు మాట్లాడారు. దివ్యాంగులకిచ్చే పింఛను రూ.2,500కు పెంచాలని డిమాండ్ చేశారు.

కాలువ చివరి భూములకు సాగునీరు అందించండి

అధికారులకు మంత్రి రవీంద్ర ఆదేశాలు

మచిలీపట్నం - టౌన్: కాలువ చివర ఉన్న పొలాలకు సాగునీరు అందించాలని మంత్రి రవీంద్ర అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఆర్ అండ్ బీ అతిథిగృహంలో వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్షించారు. అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా చేయాలని, పట్టణంలో, గ్రామాల్లో ఎన్టీఆర్ ఇళ్లు వేగంగా నిర్వహించేలా చూడాలని రవీంద్ర అన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ లంకే నారాయణప్రసాద్, టీడీపీ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, తలారి సోమశేఖర్, కుంచే నాని, ఎమ్మీవో జి.వి.సూర్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

ఫ్యాక్షన్ రాజకీయాలు వదులుకోని జగన్

రామచంద్రపురం (అవనిగడ్డ రూరల్): ప్రజాజీవితంలో ఉన్నప్పటికీ జగన్ తన ఫ్యాక్షన్ జీవితాన్ని మార్చుకోకపోవటం దారుణమని, నంద్యాలలో జరిగిన సభలో ముఖ్యమంత్రిపై జగన్ వ్యాఖ్యలు చేయటం దారుణమని ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు అద్దంకి నారాయణ అన్నారు. నంద్యాల ఎన్నికల్లో గెలవలేమన్న భయంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్మోహన్‌రెడ్డి ఆరోపణలు చేయటం దారుణమన్నారు.

గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు

1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హాల్లీ సి) హాక్‌బెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా
సి) హివియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హివియా
7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం



8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ల తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం
సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిలాలిస్
సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు
సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ....
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్
సి) జిబ్బరెల్లిన్ డి) ఆబ్‌సైసికామ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం
సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ....
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క
బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క
సి) బీటా కెరోటిన్‌ను కలిగిన జన్యుపరివర్తన మొక్క
డి) పైవన్నీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతి నామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మొతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు
సి) 200 - 300 సంవత్సరాలు
డి) 100 - 150 సంవత్సరాలు
26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 35.9°C
బి) 25°C
సి) 42.9°C డి) 51°C



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 125°F బి) 84 - 92°F
సి) 100 - 102.5°F డి) 110 - 114°F
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 99.5° - 101,5°F బి) 82° - 85°F
సి) 74.3° - 76.5°F డి) 105° - 107°F
29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా.
సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా.
సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా
35. 'గుడ్లగూబ' ఒక ....
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) అకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపొడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం
సి) ఉభయచరం డి) అకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330
సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296
సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువులో రథనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్
సి) డేవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుడాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.
1. ఉల్లి ఎ. కొమ్ము
2. బంగాళదుంప బి. లశునం
3. అల్లం సి. దుంపకాండం
డి. కందం
ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?
మొక్క - క్రోమోజోముల సంఖ్య
1. ఉల్లి - 16
2. వరి - 24
3. యాపిల్ - 34
ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

సమాధానాలు

		17) డి	27) సి	37) ఎ	47) సి
		18) ఎ	28) ఎ	38) డి	48) డి
1) ఎ	9) సి	19) సి	29) సి	39) బి	49) డి
2) డి	10) ఎ	20) సి	30) ఎ	40) ఎ	50) ఎ
3) సి	11) బి	21) బి	31) బి	41) బి	51) డి
4) డి	12) బి	22) ఎ	32) డి	42) ఎ	52) బి
5) బి	13) బి	23) డి	33) బి	43) సి	53) డి
6) బి	14) బి	24) సి	34) సి	44) ఎ	54) ఎ
7) ఎ	15) ఎ	25) సి	35) ఎ	45) ఎ	55) సి
8) బి	16) సి	26) ఎ	36) సి	46) సి	

అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.
ఆఫర్ చేస్తున్న కోర్సులు: ఎంబిఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
ఎంబిఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)
ప్రవేశం: టిఎస్‌ఐసెట్-2017 ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 11, 2017
రాత పరీక్ష తేదీ: ఆగస్టు 13, 2017
వెబ్‌సైట్: http://www.ouadmissions.com/

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
వయసు: 17-25 సంవత్సరాలు
దరఖాస్తు: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
పిన్: 500028.

బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
సీట్ల సంఖ్య: 30
అర్హత: 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
వయసు: 26 సంవత్సరాలు
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 3, 2017
వెబ్‌సైట్: http://www.barc.gov.in/

జెఎన్‌టియు

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
సీట్ల సంఖ్య: 20
అర్హత: 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1,000
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
వెబ్‌సైట్: http://jntuh.ac.in/admissions
చిరునామా: డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

స్కాలర్‌షిప్

రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్

న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన **'మెరిట్ స్కాలర్‌షిప్స్'**నకు ప్రకటన విడుల చేసింది. ఇందుకు ఎంహెచ్ఆర్‌డి సహకారాన్ని అందిస్తోంది.
శాన్‌స్క్రిట్/ పాళి/ ప్రాకృత్‌లను మెయిన్/ ఆప్షనల్ సబ్జెక్టులుగా శాన్‌స్క్రిట్ పాఠశాల/ శాన్‌స్క్రిట్ మహా విద్యా లయ/ శాన్‌స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నవారు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(మొదటి సంవ త్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బిఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారధి/ పిహెచ్‌డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 30
అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10
వెబ్‌సైట్: www.sanskrit.nic.in, www.scholarship.rsks.in

ఆంధ్రజ్యోతి 17
పెడన
కృష్ణా ● శనివారం 5 ఆగస్టు, 2017
పెడన । బంటుమిల్లి । కృత్తివెన్ను । గూడూరు

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సినేషన్

బంటుమిల్లి : ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా మండల వైద్యాధికారిణి యార్లగడ్డ అనిత ఆధ్వర్యంలో శుక్రవారం పలుచోట్ల వ్యాక్సినేషన్ ఇవ్వటం జరిగింది. కేవలం బడిబయట ఉండే పిల్లలను గుర్తించిన లక్ష్మీపురం, బంటుమిల్లి, రాజీవ్ కాలనీల్లో వ్యాక్సిన్లు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు



చెన్నూరులో వరలక్ష్మీ వత్రంలో అలంకరింపబడ్డ లక్ష్మీదేవి అమ్మవారు



అడ్డపర్ర కనకదుర్గ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



గూడూరు మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మహిళలు

కృత్తివెన్ను: వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శుక్రవారం మండలంలోని పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయాల వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇళ్ల వద్ద వరలక్ష్మీ వ్రతాలను భక్తి శ్రద్ధలతో చేపట్టారు. అడ్డపర్ర కనకదుర్గ ఆలయం లోని అమ్మవారు మహాలక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

● **గూడూరు:** మండల పరిధిలోని పలు గ్రామాల్లో శ్రావణ శుక్రవారం, వరలక్ష్మి వ్రతాలను మహిళలు సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఉదయాన్నే నివాస గృహాల్లో వరలక్ష్మీ దేవి చిత్రపటాలను ప్రత్యేకంగా అలంకరించి, పసుపు, కుంకుమ, గాజులు, బంగారు రూపులతో వ్రతాలను నిర్వహించారు. ఉదయం, సాయంత్రం ఆయా గ్రామాల్లోని అమ్మవార్ల ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలను పంచారు.

● **పెడన రూరల్:** వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శుక్రవారం గ్రామాల్లో పండుగ వాతావరణం నెల కొంది. గ్రామాల్లోని అన్ని దేవాలయాల్లో అమ్మ వార్లకు ప్రత్యేక అలంకరణ చేసి, పూజ కార్య క్రమాలు నిర్వహించారు. మహిళలు భక్తి శ్రద్ధలతో ఇళ్ల వద్ద మంగళగౌరీ వ్రతం చేసేందుకు లక్ష్మీదేవి రూపంలో అలంకరణ చేసి పూజించారు. బంగారు రూపులతో, తోరణాలతో మహిళలు పూజించి, ధరించారు.

● **బంటుమిల్లి :** మండలంలోని పలు దేవాల యాల్లో శ్రావణమాస శుక్రవారాన్ని పురస్కరించు కుని ప్రత్యేక సామూహిక సత్యవ్రతాలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. స్థానిక దుర్గాదేవి ఆలయంలో శుక్రవారం సాయంత్రం సామూహిక వరలక్ష్మీ వ్రతాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. మండలంలోని పెదతుమ్మిడి, అర్తమూరు, ముంజులూరు తదితర దేవాలయాల్లో ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమ్మవారికి కుంకుమపూజ వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించగా, మహిళలు విరివిగా పాల్గొన్నారు.



బంటుమిల్లి కనకదుర్గ దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

ప్రజాప్రతినిధులను పట్టించుకున్న పాపానలేదు

- తహసీల్దార్ ఒంటెద్దు పోకడలు
- వైసీపీ ఎంపీటీసీ సభ్యుల ధ్వజం



సమావేశంలో తహసీల్దార్ వైఖరిపై మండిపడుతున్న వైసీపీ ఎంపీటీసీ సభ్యులు

గూడూరు : ప్రజా సమస్యలను తెలియజేసేందుకు వెళ్తున్న ప్రజాప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వకుండా గూడూరు తహసీల్దార్ పి.రోజా చులకన చేస్తున్నారని గూడూరు ఎంపీటీసీ సభ్యులు గొర్రిపర్తి రవికుమార్ విమర్శించారు. శుక్రవారం గూడూరులోని రవి స్వగృహంలో వైసీపీ ఎంపీటీసీ సభ్యులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు ఎదుర్కొనే భూ సమస్యల పరిష్కారం కోసం మీ ఇంటికి మీభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీటీసీ సభ్యులకు ముందస్తు సమాచారం ఇవ్వటం లేదన్నారు. అలాగే కార్యాలయంలో అడంగల్, పొజిషన్ సర్టిఫికెట్లు, ఇన్‌కం సర్టిఫికెట్ల జారీలో రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్య ధోరణితో ఆలస్యం చేస్తున్నారని, వీటి గురించి అడిగేందుకు వెళ్లిన ఎంపీటీసీ సభ్యులకు తహసీల్దార్ కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వకుండా అవమానాలకు గురిచేస్తున్నారన్నారు. ఒకవేళ అపాయింట్‌మెంట్ ఇచ్చినా తూతూ మంత్రంగా చూద్దాం....చేద్దాంలే అంటూ అర్జీలను పక్కన పడవేస్తున్నారన్నారు. తహసీల్దార్ ప్రజలందరికీ మండల అధికారి అని, కేవలం పలుకుబడి ఉన్న వ్యక్తులకో, లేదా కొందరికో వత్తాసు పలుకకుండా అందరికీ సమన్యాయం చేయటమే తహసీల్దార్ విధులన్నారు. తహసీల్దార్ వైఖరిలో మార్పు రాకపోతే జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పెరిశెట్టి వెంకటేశ్వరమ్మ, ముజుబుల్ రెహమాన్ (మున్నా), సమ్మెట లక్ష్మీతులసీ, కొండా సునీతతోపాటు వైసీపీ నాయకులు సమ్మెట కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి సరైన మార్గం

పెడన రూరల్: అనేక పథకాల వివరాలను ప్రజలకు తెలియజేసే భాగంలో మీ ఇంటికి-మీ భూమి ఒకటని తహసీల్దార్ ఎమ్.వి.సత్యనారాయణ అన్నారు. కొంకేపూడి, కొంగంచర్ల గ్రామాల్లో శుక్రవారం మీ ఇంటికి-మీ భూమి గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ, రైతులు హక్కు కలిగిన తమ పంటపొలాలకు చట్టబద్ధత కల్పించేందుకే ఈ గ్రామసభలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సలపాటి వీరప్రసాద్, పుట్టి నాగమల్లేశ్వరి, ఆర్ఐ అనీల్‌కుమార్, పుట్టి మంటరావు, కార్యదర్శి ప్రసాద్, మీరా, వీఆర్వో రహీమ్, తదితరులు పాల్గొన్నారు.

● **గూడూరు:** రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మీ ఇంటికి మీ భూమికి రైతుల ఆదారణ కరువౌతోంది. గత రెండుమార్లు నిర్వహించిన మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమంలో ఇచ్చిన అర్జీలకు పరిష్కారం దొరక్కపోవటంతో ఈ పరిస్థితికి కారణమని తెలుస్తోంది. గ్రామసభలకు రైతులకన్న అధికారులు, సిబ్బందే అధికంగా హాజరుకావటం విశేషం. గూడూరు, తుమ్మలపాలెం, చిట్టి గూడూరు, గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలకు కేవలం 20 అర్జీలు లోపు అధికారులకు అందేయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కార్యక్రమంలో జడ్‌పీటీసీ సభ్యుడు చిలుకూటి గోపాలకృష్ణగోఖలే, సర్పంచ్‌లు పెదపూడి ఈశ్వరరావు, వీర్ల కృష్ణ, తోట అరవింద, డీసీ పోతన స్వామి, ఆర్ఐ సత్యనారాయణ, వీఆర్వో శ్రీనివాసరావు, కాకులేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

● **కృత్తివెన్ను:** రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకొనేందుకు ప్రభుత్వం కల్పించిన మీఇంటికి మీభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ భరత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తాడివెన్ను, చందాల గ్రామాల్లో మీ ఇంటి-మీ భూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ భరత్‌రెడ్డి మాట్లాడుతూ, రైతులు కార్యాలయాల చుట్టూ తిరగకుండానే తమ భూసమస్యలను పరిష్కరించుకొనేందుకు ఈ కార్యక్రమం గొప్ప అవకాశమని తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వాటాల మంగమ్మ, ఎంపీటీసీ నాగిడి నాగర్జున, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కొంకేపూడి మీఇంటికి మీభూమిలో ప్రసంగిస్తున్న తహసీల్దార్ సత్యనారాయణ



గూడూరు సభలో అర్జీలను పరిశీలిస్తున్న తహసీల్దార్ రోజా

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుదాం

గూడూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ స్ఫూర్తితో గ్రామాలన్నింటిని పరిశుభ్రంగా ఉంచుదామని ఇన్‌చార్జ్ డీపీవో ఆనంద్ అన్నారు. మండల కేంద్రమైన గూడూరు పంచాయతీ కార్యాలయాన్ని, సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్ (సంపద తయారీ కేంద్రం) శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకర సమాజం ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామాల్లోని చెత్తను సేకరించి వాటిని ఎరువుగా మార్చుచేసి రైతులకు అమ్మడం ద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూర్చుకునే ఉద్దేశ్యంతోనే జిల్లాలో ప్రయోగాత్మకంగా సంపద కేంద్రాలను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. పంచాయతీ సిబ్బందికి గ్రామస్థులు తమ తోడ్పాటునందించి చెత్తను ఆరుబయట పడవేయకుండా తడి చెత్త, పొడిచెత్తగా డస్ట్‌బిన్‌లోనే వేర్వేరుగా వేయాలన్నారు. పంచాయతీ అధికారులు కూడా గ్రామాల్లో స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయటంతోపాటు వీధుల్లో మురుగునీరు, చెత్త లేకుండా పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో జే.సత్యనారాయణ, సర్పంచ్ పెద పూడి ఈశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యేశ్వరరావు, గుమస్తా వెంకన్నలు పాల్గొన్నారు.

బూత్ లెవల్ కమిటీల ప్రక్రియను వేగవంతం చేయాలి

కృత్తివెన్ను: తెలుగుదేశం పార్టీ బూత్ లెవల్ కమిటీల ప్రక్రియను వేగవంతం చేయాలని టీడీపీ మండల నాయకులు గ్రామ కమిటీలను కోరారు. ఇంతేరు, చినపాండ్రక, చెరుకుమిల్లి గ్రామాల్లో శుక్రవారం వార్డు స్థాయి బూత్ కమిటీ ఎంపికను పూర్తి చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ మండల అధ్యక్షులు గుడిశేవ కనకయ్య, జిల్లా నాయకులు కూనసాని చిన్నలు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై జగన్ చేసిన వాఖ్యలను ఖండించారు. జగన్‌కు ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. కార్యక్రమంలో పెద్దిరాజు, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

గుడివాడ టౌన్: పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరమని ఐసీడీఎస్ అధికారి సముద్రవేణి అన్నారు. స్థానిక పెద ఎరుకపాడులో శుక్రవారం ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ముబారక్ సెంటర్‌లో 10, 12 వార్డుల్లోని 205, 206, 207, 208 అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. బాలింతలు, గర్భిణులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గంగా భవాని, అంగన్‌వాడీ కార్యకర్తలు పద్మకుమారి, ఎం.సుశీల, ఎల్. రాజేశ్వరి, ఏసీడీపీవో ఎం. అంకమాంబ, సూపర్‌వైజర్ ఎం. శివనాగకుమారి పాల్గొన్నారు.

జగన్ వ్యాఖ్యలు దారుణం

టీడీపీ నాయకుల ధ్వజం

గుడివాడ టౌన్: ముఖ్యమంత్రి చంద్రబాబు నడిరోడ్డుమీద కాల్చినా తప్పులేదని వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించడం దారుణమని, ఆయన నీచ సంస్కృతిని ప్రజలు గమనిస్తున్నారని పలువురు టీడీపీ నాయకులు విమర్శించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ జగన్నాథరావు (బుల్లయ్య)మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జగన్ వల్ల ఐపీఎస్‌లు, ఐఏఎస్‌లు జైలుపాలయ్యారన్నారు. విడిపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధిని చూసి ఓర్వలేక నంద్యాల ఉప ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో జగన్ నీచపదజాలాన్ని ఉపయోగించి ప్రజలను రెచ్చగొడుతున్నారని బుల్లయ్య అన్నారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రిపై జగన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మాటాడుతూ పోలవరం ప్రాజెక్ట్ శరవేగంతో జరగడాన్ని లోక్‌సత్తా నేత జయప్రకాష్‌నారాయణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చూసి సంతృప్తి వ్యక్తం చేసి పలు సూచనలు చేశారన్నారు. కానీ ప్రతిపక్ష నేత జగన్ పోలవరం ప్రాజెక్ట్‌పై ఇష్టానుసారంగా మాట్లాడడం దారుణమన్నారు. ఆయన తండ్రి వై.ఎస్. హయాంలో మతకల్లోలాలు సృష్టించారని, ఆయన తాత రాజారెడ్డి ఎంతోమంది ప్రాణాలు బలిగొన్నారని, అలాంటి కుటుంబం నుంచి వచ్చిన జగన్ చరిత్ర ఎలాంటిదో రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు.

మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ నేత జగన్ వీధిరౌడీలా, గూండాలా మాట్లాడడం, దోచుకోవడం, దాచుకోవడమే పేటెంట్ హక్కుగా ఎంచుకున్నారన్నారు. వారు అధికారం చేపడితే సామాన్యుడు సుఖంగా నిద్రపోయే పరిస్థితి ఉండదని, ప్రతిపక్ష నేతగా ప్రజలు ఇచ్చే గౌరవాన్ని కాపాడుకోవాలని హితవు పలికారు.

ఈ సమావేశంలో తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ, పొట్లూరి కృష్ణబాబు, తంగిరాల మోహన్‌దాస్, పెద్ది వీరభద్రరావు, ముళ్ళపూడి రమేష్‌చౌదరి, అంగడాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు సర్దార్ గౌతు లచ్చన్న

గుడివాడ టౌన్: రైతుల శ్రేయస్సు కోసం తుదిదాకా కృషి చేసిన రైతు బాంధవుడు సర్దార్ గౌతు లచ్చన్న అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ జగన్నాథరావు(బుల్లయ్య) అన్నారు. స్థానిక పాత గుడివాడ సంత బజారులోని మరీదువారి వీధిలో ఏర్పాటు చేయనున్న గౌతు లచ్చన్న విగ్రహ స్థలాన్ని శుక్రవారం టీడీపీ నేతలు రావి వెంకటేశ్వరరావు, యలవర్తి శ్రీనివాసరావు, గుత్తా శివరామకృష్ణ(చంటి), కొనకళ్ళ బుల్లయ్య పరిశీలించారు. రైతుల శ్రేయస్సు కోసం శ్రీకాకుళం నుంచి రాజధానికి వెళ్ళి రైతు సమస్యలపై ప్రభుత్వానికి తన గళాన్ని వినిపించిన రైతు బాంధవుడు సర్దార్ గౌతు లచ్చన్న అన్నారు. గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు. కౌన్సిలర్ వసంతవాడ దుర్గారావు, టి.మోహన్‌దాస్, డి.కోటి, వెంకటేశ్వరరావు, యార్లగడ్డష్ పాల్గొన్నారు.



వృద్ధురాలికి స్మార్ట్ ఫోన్ అందజేస్తున్న మండల ప్రత్యేకాధికారి శ్రీమన్నారాయణ

రెవెన్యూ సేవలు అందించేందుకు కృషి

నందివాడ: ప్రజలకు రెవెన్యూ సేవలు సులభంగా అందేందుకు ప్రభుత్వం చక్కటి కార్యక్రమాలను ప్రవేశపెడుతోందని మండల ప్రత్యేకాధికారి శ్రీమన్నారాయణ తెలిపారు. మండలంలోని జనార్దనపురం గ్రామంలో శుక్రవారం జరిగిన మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు పట్టాదారు పాస్‌పుస్తకాలు, రెవెన్యూ సేవలు పొందేందుకు కార్యాలయం చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. అనంతరం నగదు రహిత రేషన్ తీసుకున్న గ్రామంలోని వృద్ధురాలికి లక్కీ లాటరీల ద్వారా లభించిన స్మార్ట్‌ఫోన్‌ను స్పెషల్ ఆఫీసర్ అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌నాయక్, డీటీ కిషోర్, ఆర్.ఐ. ప్రసాద్, సర్పంచ్ కొలారెడ్డి రామతులశమ్మ పాల్గొన్నారు.

అర్హులందరికీ గృహాలు



కుదరవల్లి సభలో మాట్లాడుతున్న ఎంపీడీవో సువర్ణరాజు

నందివాడ: అర్హులైన వారందరికి ప్రభుత్వం గృహాలు మంజూరు చేస్తోందని ఎంపీడీవో సువర్ణరాజు అన్నారు. మండలంలోని కుదరవల్లి, పెదవిరివాడ, తుమ్మలపల్లి గ్రామంలో గృహనిర్మాణ లబ్ధిదారుల ఎంపిక సదస్సులను శుక్రవారం నిర్వహించారు. సాధికారిక సర్వే ద్వారా తుమ్మలపల్లికి 289, కుదరవల్లికి 253, పెదవిరివాడకు 140 గృహాలు అవసరంగా సర్వేలో గుర్తించారన్నారు. సదస్సులో ఇళ్ళు అవసరమైన వారి పేర్లను గుర్తించామన్నారు. సర్పంచ్‌లు మసిముక్కు దుర్గ, ఎరికిపాటి రత్నప్రసాద్, సట్టుమాల రంగమ్మ, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మసిముక్కు వేణుగోపాల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

గాజుల మేళా ప్రారంభం



గాజుల మేళాను ప్రారంభిస్తున్న ఛైర్మన్ యలవర్తి

గుడివాడ టౌన్: మన్నిక, అతి తక్కువ ధరలకు విక్రయించే గాజులను మహిళలు ఉపయోగించుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మందిరంలో రక్షాబంధన్, రాఖీలు, బ్యాంగిల్స్ మేళాను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అందరికీ అందుబాటు ధరల్లో ఉన్న గాజులు కొనుగోలు చేసి నిర్వాహకులకు సహకరించాలన్నారు. ఆర్యవైశ్య కళ్యాణమందిరం సభ్యులు, బాంగిల్స్ మేళా నిర్వాహకులు గండికోట శ్రీను, కె శివ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చేందుకు కృషి

గుడివాడ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు పట్టాదారు పాస్‌పుస్తకాలు, గుర్తింపు కార్డులు అందించడానికి కృషి చేస్తోందని తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన అన్నారు. శుక్రవారం సిద్ధాంతం, శెరీవేల్పూరు గ్రామాల్లో మీ ఇంటికే మీ భూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు ప్రయోజనం చేకూర్చాలనే ఉద్దేశ్యంతో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి రైతు టెక్నాలజిని ఉపయోగించుకొని భూమి యాజమాన్య హక్కులు ఏ విధంగా పొందాలి తదితర అంశాలు తెలుసుకోవాలని, కౌలురైతులుకు రుణ అర్హత గుర్తింపుకార్డులను మంజూరు చేస్తామన్నారు.

కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

గుడివాడ టౌన్: కార్యకర్తల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ సంక్షేమ నిధి ఏర్పాటు చేసిందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. నందివాడ మండలం దండిగానపూడిలో ఇటీవల హత్యకు గురైన జన్మభూమి కమిటీ సభ్యుడు కొండా నాగరాజు కుటుంబానికి నిధి కన్వీనర్ నారా లోకేశ్ రూ. 50 వేలు మంజూరు చేశారన్నారు. నాగరాజు సోదరుడు మాజీ సర్పంచ్ కొండా కృష్ణంరాజుకు చెక్కును అందచేస్తున్నట్లు ఆయన చెప్పారు. మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ నాగరాజు కుటుంబానికి పార్టీ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ(చంటి), నందివాడ మండల పార్టీ అధ్యక్షుడు ఆరేకపూడి రామశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



పేరం శ్రీనివాసరావును అభినందిస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీ బలోపేతానికి

బూత్ కమిటీ నియామకాలు

గుడివాడ టౌన్ : పట్టణంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి బూత్ లెవల్ కమిటీలు నియామకాలు జరిగాయని కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ హితేంద్ర(నాని) తెలిపారు. స్థానిక జగన్నాథపురంలోని బీజేపీ కార్యాలయంలో గిరిజనమోర్చ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిన పేరం శ్రీనివాసరావును పలువురు బీజేపీ నేతలు శుక్రవారం అభినందించారు. 2019 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు బూత్‌లెవల్ కమిటీ సభ్యులు ఎస్సీమోర్చ, బీసీ మోర్చ, మైనారిటిమోర్చ నేతలు కృషి చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు వలపర్ల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ ఉపాధ్యక్షుడు పల్లపోతు మురళి, మైనారిటీ మోర్చ నేత ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

టమోట	54
వంకాయ	14
బీర	18
బెండ	18
దొండ	20
కాకర	20
మిర్చి	26
క్యారెట్	58
బంగాళాదుంప	13
ఉల్లిపాయలు	13
గోరుచిక్కుడు	26
దోస	14
చిక్కుళ్ళు	32
చేమదుంప	24
కంద	28
బీట్‌రూట్	30
కీరదోస	28
బీన్స్	56
కాప్సికం	48

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

భాస్కర్ 70ఎంఎం :	మరకతమణి
భాస్కర్ 35 ఎంఎం :	వైశాఖం
శ్రీరామ్ :	మాయా మహల్
శ్రీలక్ష్మి :	శమంతకమణి
శ్రీ బ్రహ్మ :	దండుపాళ్యం-2
శ్రీ బాలాజీ :	టీమ్-5
ఆనంద్ (ఏసీ) :	డిజె
సింధూర(జి3) :	ఫిదా
బొమ్మరిల్లు 70 ఎంఎం :	నిన్ను కోరి
మినీ బొమ్మరిల్లు :	పటేల్ సార్

జిల్లా క్రికెట్ జట్టుకు స్టేడియం క్రీడాకారుడు



కృష్ణా జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపికైన సుభాష్‌ను అభినందిస్తున్న స్టేడియం కమిటీ నేతలు

గుడివాడ (రాజేంద్రనగర్): కృష్ణా జిల్లా క్రికెట్ అసోసియేషన్ విజయవాడ వారు అండర్ -16 జిల్లా జట్ల ఎంపికలో గుడివాడ ఎన్‌టిఆర్ స్టేడియం క్రీడాకారుడు ఎం. కృష్ణసుభాష్ ఎంపిక కావడం గుడివాడకే గర్వకారణమని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు పిన్నమనేని సాంబశివరావులు అన్నారు. స్థానిక స్టేడియం కమిటీ రూమ్‌లో సుభాష్‌ను శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడ వన్‌టౌన్ సీఐ దుర్గారావు కుమారుడైన కృష్ణ సుభాష్ నిత్యం ఎన్‌టిఆర్ స్టేడియంలో ప్రాక్టీస్‌చేస్తూ డిస్ట్రిక్ట్ సెలక్షన్స్‌లో ఎంపిక కావడం అభినందనీయమన్నారు. డిస్ట్రిక్ట్‌మీట్‌లో ఎంపికైన సుభాష్ ఆగస్టు 11 నుంచి 29 వరకు కడపలో జరిగే అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌లో కృష్ణా జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి నర్రా రత్నశేఖరరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కిలారు రంగప్రసాద్, సీఐ దుర్గారావులు సుభాష్‌ను, కోచ్ బాజిఖాన్‌ను అభినందించారు.

రాయితీలను అందిపుచ్చుకోవాలి



చిరిచింతలలో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీడీవో కె జ్యోతి

గుడివాడ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక రకాల సబ్సిడీలు, రాయితీలను గ్రామాలలోని ప్రజలు అంది పుచ్చుకోవాలని ఎంపీడీవో కె జ్యోతి అన్నారు. శుక్రవారం హౌసింగ్ లబ్ధిదారుల ఎంపికపై ఎంపీడీవో అధ్యక్షతన చిరిచింతల, నూజెళ్ళ గ్రామాల్లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరిచింతల, నూజెళ్ళ గ్రామాల్లో అర్హత ఉన్న లబ్ధిదారులందరూ పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. ప్రతి పేదవాడికి గృహాలు ఉండేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నాద్నారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పిల్లలకు తల్లిపాలే బలం



కార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడీ వర్కర్లు, బాలింతలు

గుడ్లవల్లేరు: బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలు శ్రేయస్కరమని పిల్లలకు పోతపాలకంటే తల్లిపాలనే అలవాటు చేయాలని అంగన్‌వాడీ వర్కర్లు సూచించారు. పోతపాలు తాగితే వచ్చే ఆరోగ్యం కంటే తల్లిపాలతో వచ్చే ఆరోగ్యమే ఎంతో బాగుంటుందని అంగన్‌వాడీ వర్కర్లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో తల్లిపాల ఆవశ్యకతను గర్భిణులకు, బాలింతలకు, అంగన్‌వాడీ కార్యకర్తలు వివరించారు.

ర్యాగింగ్ వికృత క్రీడ



ర్యాగింగ్ వ్యతిరేక ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, విద్యార్థులు

గుడివాడ (రాజేంద్రనగర్): మానవత్వం లేకుండా వ్యక్తిని మానసికంగా, శారీరకంగా కృంగిపోయేలా చేసే ర్యాగింగ్ నీచమైన వికృత క్రీడ అని, దాని జోలికి పోతే జైలు తప్పదని గుడివాడ వన్‌టౌన్ సీఐ ఎం.వి. దుర్గారావు అన్నారు. స్థానిక శ్రీవిద్య కళాశాలలో ర్యాగింగ్ వ్యతిరేక సదస్సు నిర్వహించి అనంతరం శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సరదా కోసం జూనియర్‌లను ర్యాగింగ్ పేరుతో ఆటపట్టిస్తే జైలు తప్పదన్నారు. జూనియర్లు, సీనియర్ల మధ్య పరస్పర సహకారం, స్నేహభావం ఉండాలే తప్ప వికృతమైన వేధింపులు ఉండకూడదన్నారు. జూనియర్లకు సీనియర్లు అన్ని విషయాల్లో అండగా ఉండాలే తప్ప ఆట పట్టించి వాళ్ళు ఏడిస్తే వీళ్ళు నవ్వుకోవడం మానసిక రోగమన్నారు. ర్యాగింగ్ చేసిన వారిని క్షమించే పరిస్థితి లేదని, అందువల్ల కళాశాలను ర్యాగింగ్ లేని కళాశాలగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలన్నారు. ఎస్సై ఎస్.ఎల్.ఆర్. సోమేశ్వరరావు, శ్రీవిద్య ప్రిన్సిపాల్ ఎస్. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

చేలల్లోనే విత్తనం తయారుకావాలి



వెణుతురుమిల్లిలో రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయాధికారులు

గుడ్లవల్లేరు: రైతులు తాము సాగు చేసే విత్తనాన్ని తామే తయారు చేసుకునే స్థితికి రావాలని రైతు శిక్షణా కార్యక్రమ పీడీ కె. జ్యోతిరమణి అన్నారు. శుక్రవారం వెణుతురుమిల్లి గ్రామంలో గ్రామీణ రైతు విత్తన తయారీ శిక్షణా తరగతుల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు విత్తనాల కోసం దుకాణాలను, ప్రభుత్వ సంస్థలపైనో ఆధారపడకుండా వారికి వారే విత్తనాలను తమచేలలోనే తయారు చేసుకోవాలని సూచించారు. ఫౌండేషన్ విత్తనం నుండి వచ్చిన విత్తనంతో మూడు సంవత్సరాల వరకు విత్తనాలను ఉత్పత్తి చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రైతు శిక్షణా కేంద్ర ఏడి ఉషారాణి, గుడ్లవల్లేరు మండల వ్యవసాయాధికారి రమాదేవి, వెణుతుర్రుమిల్లి సర్పంచ్ చందన లక్ష్మీకామేశ్వరి, గ్రామ మాజీ ఎంపిటిసి, సిద్దేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యం



సమావేశంలో మాట్లాడుతున్న గుడివాడ టీడీపీ ఇన్‌చార్జి రావి, గుత్తా

నందివాడ: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు టీడీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని గుడివాడ టీడీపీ ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రావి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ పథకమైన ఎన్‌ఆర్‌జిఎస్ ద్వారా పంచాయతీ, దాతలు ఇచ్చిన నిధులతో గ్రామాల్లో అధిక మొత్తంలో సిమెంట్ రోడ్లు నిర్మించిందన్నారు. దేశంలోనే ఎన్‌ఆర్‌జిఎస్ నిధులను సద్వినియోగం చేసుకున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థానంలో నిలవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరే కారణమన్నారు.

ఇటీవల నూతన పంచాయతీగా ఆవిర్భవించిన వెంకటరాఘవాపురానికి ప్రముఖ సినీ నటులు, దివంగత అక్కినేని నాగేశ్వరరావు ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ద్వారా అక్కినేని కుటుంబ సభ్యులు రూ. 2.25 లక్షలు, గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ కాకరాల ప్రసాద్ చౌదరి రూ. 2.25 లక్షలు ఉదారంగా ఇచ్చారన్నారు. పంచాయతీ నిధులు, దాతలు ఇచ్చిన నిధులతో గ్రామంలోని రోడ్లన్నీ సిమెంట్ రోడ్లుగా మార్చి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి) మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే మాదిరిగా ఉండిపోయాయన్నారు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాయన్నారు.

అనంతరం దాతలు ఇచ్చిన చెక్కులను రావి గ్రామస్థులకు అందజేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు ఆరేకపూడి రామశాస్త్రి, మండల డీసీ ఉపాధ్యక్షుడు యలమంచిలి సతీష్, కుదరవల్లి కోఆపరేటివ్ బ్యాంక్ ఇన్‌చార్జి అధ్యక్షులు వరి రంగారావు, మేరుగుమాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

జగన్ వ్యాఖ్యలు గర్హనీయం

గుడ్లవల్లేరు: జగన్‌మోహన్‌రెడ్డి రోడ్లపైకి వస్తే ప్రజలు రాళ్ళు రువ్వే పరిస్థితి తెచ్చుకుంటున్నారని, అధికార దాహంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని ఏఎంసీ మాజీ చైర్మన్ కొసరాజు వెంకటాద్రిచౌదరి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్‌చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం కోసం వెంపర్లాడుతున్న జగన్ అది కనుచూపు మేరలో సాధ్యంకాదని తేటతెల్లమవుతుండడంతో ఏం చేయాలో తెలియక పిచ్చి మాటలు మాట్లాడుతున్నారన్నారు. తాతల నుంచి వచ్చిన హత్యా రాజకీయ వారసత్వాలే తప్ప రాజ్యాధికారం చేజిక్కించుకోవడం జగన్‌కు కలలో కూడా సాధ్యం కాదని వెంకటాద్రి చౌదరి ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు జంగం మోహన్‌రావు, గుడ్లవల్లేరు పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ చైర్మన్ చాపరాల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో రూ. 3.96 లక్షల విలువైన బియ్యం స్వాధీనం

గుడివాడ టౌన్ : సిఎంఆర్ నిబంధనలకు విరుద్ధంగా రైస్‌మిల్లు నడుపుడుతున్నారని ఫిర్యాదులు అందడంతో డిఎస్‌లో జిఎన్‌రావు ఆధ్వర్యంలో పౌరసరఫరాల శాఖ అధికారులు పట్టణంలోని బి.వి. సుబ్బారావు, సత్యనారాయణ మోడ్రన్ రైస్‌మిల్లులో శుక్రవారం దాడులు నిర్వహించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా పౌరఫరాల శాఖ ఏఎస్‌వో ఎ. ఉదయభాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరించి మిల్లులకు పంపుతుందన్నారు. 67 శాతం బియ్యం ప్రభుత్వానికి చెల్లించి మిగిలిన చిట్టు, తౌడు, నూకలు మిల్లు యాజమాన్యం తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ క్రమంలో రికార్డుల్లో 203 క్వింటాల్ ధాన్యం ఉండవలసి ఉండగా 131 క్వింటాల్ ధాన్యం మాత్రమే రికార్డుల్లో నమోదై ఉందన్నారు. 72 క్వింటాళ్ల వ్యత్యాసం కనబడిందన్నారు. దీని విలువ రూ. 3.96 లక్షలు ఉంటుందన్నారు.

మిల్లులో తడిసి, ముక్కిపోయి, పురుగులుపట్టి ఉన్న బియ్యాన్ని పరిశీలించగా పిడిఎస్ బియ్యంగా తేలిందన్నారు. ఆ బియ్యంను స్వాధీనం చేసుకొని నిత్యావసర వస్తువుల చట్టం క్రింద సెక్షన్ 6ఎ ప్రకారం కేసు నమోదుచేసి జాయింట్ కలెక్టర్ కోర్టుకు పంపామని ఏఎస్‌వో ఉదయ భాస్కర్ తెలిపారు. దాడుల్లో సిఎస్‌ఆర్‌ఐ భగీరధ, విఆర్‌వో శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?

జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హాల్లీ సి) హాక్‌బెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా
సి) హీవియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హీవియా
7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం



8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ల తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం
సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిలాలిస్
సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు
సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ....
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్
సి) జిబ్బరెల్లిన్ డి) ఆబ్‌సైసికామ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం
సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ....
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క
బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క
సి) బీటా కెరోటిన్‌ను కలిగిన జన్యుపరివర్తన మొక్క
డి) పైవన్నీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతి నామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మొతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు
సి) 200 - 300 సంవత్సరాలు
డి) 100 - 150 సంవత్సరాలు
26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $35.9^\circ C$
బి) $25^\circ C$
సి) $42.9^\circ C$ డి) $51^\circ C$



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $125^\circ F$ బి) $84 - 92^\circ F$
సి) $100 - 102.5^\circ F$ డి) $110 - 114^\circ F$
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) $99.5^\circ - 101,5^\circ F$ బి) $82^\circ - 85^\circ F$
సి) $74.3^\circ - 76.5^\circ F$ డి) $105^\circ - 107^\circ F$
29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా.
సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా.
సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా
35. 'గుడ్లగూబ' ఒక ....
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) అకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపొడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం
సి) ఉభయచరం డి) అకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330
సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296
సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువులో రధనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్
సి) డేవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుడాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.
1. ఉల్లి ఎ. కొమ్ము
2. బంగాళదుంప బి. లశునం
3. అల్లం సి. దుంపకాండం
డి. కందం
ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?
మొక్క - క్రోమోజోముల సంఖ్య
1. ఉల్లి - 16
2. వరి - 24
3. యాపిల్ - 34
ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

సమాధానాలు

1) ఎ	9) సి	17) డి	27) సి	37) ఎ	47) సి
2) డి	10) ఎ	18) ఎ	28) ఎ	38) డి	48) డి
3) సి	11) బి	19) సి	29) సి	39) బి	49) డి
4) డి	12) బి	20) సి	30) ఎ	40) ఎ	50) ఎ
5) బి	13) బి	21) బి	31) బి	41) బి	51) డి
6) బి	14) బి	22) ఎ	32) డి	42) ఎ	52) బి
7) ఎ	15) ఎ	23) డి	33) బి	43) సి	53) డి
8) బి	16) సి	24) సి	34) సి	44) ఎ	54) ఎ
		25) సి	35) ఎ	45) ఎ	55) సి
		26) ఎ	36) సి	46) సి	

అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.
ఆఫర్ చేస్తున్న కోర్సులు: ఎంబిఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
ఎంబిఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)
ప్రవేశం: టిఎస్ఐసెట్-2017 ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 11, 2017
రాత పరీక్ష తేదీ: ఆగస్టు 13, 2017
వెబ్‌సైట్: http://www.ouadmissions.com/

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
వయసు: 17-25 సంవత్సరాలు
దరఖాస్తు: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
పిన్: 500028.

బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
సీట్ల సంఖ్య: 30
అర్హత: 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
వయసు: 26 సంవత్సరాలు
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 3, 2017
వెబ్‌సైట్: http://www.barc.gov.in/

జెఎన్‌టియు

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
సీట్ల సంఖ్య: 20
అర్హత: 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1,000
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
వెబ్‌సైట్: http://jntuh.ac.in/admissions
చిరునామా: డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

స్కాలర్‌షిప్

రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్

న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన **'మెరిట్ స్కాలర్‌షిప్స్'**నకు ప్రకటన విడుల చేసింది. ఇందుకు ఎంహెచ్ఆర్‌డి సహకారాన్ని అందిస్తోంది.
శాన్‌స్క్రిట్/ పాళి/ ప్రాకృత్‌లను మెయిన్/ ఆప్షనల్ సబ్జెక్టులుగా శాన్‌స్క్రిట్ పాఠశాల/ శాన్‌స్క్రిట్ మహావిద్యాలయ/ శాన్‌స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతున్నవారు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(మొదటి సంవ త్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బిఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారధి/ పిహెచ్‌డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 30
అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10
వెబ్‌సైట్: www.sanskrit.nic.in, www.scholarship.rsks.in

సినిమాలు
కైకలూరు
వెంకటరమణ : ఫిదా
విజయలక్ష్మి : నక్షత్రం
మాగంటి : గౌతమ్‌నంద
ముదినేపల్లి
పూర్ణిమ : గౌతమ్‌నంద

గ్రామసభలో సమస్యలకు పరిష్కారం

కైకలూరు: వెబ్‌ల్యాండ్‌ను పూర్తిస్థాయిలో సవరణ చేసి తప్పులు లేని భూములు రికార్డులను తయారుచేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఇన్‌చార్జి తహసీల్దార్ సూర్యారావు అన్నారు. శుక్రవారం కైకలూరు మండలం రామవరం, దొడ్డిపట్ల గ్రామాల్లో మీ ఇంటికి మీ భూమి రెవెన్యూ గ్రామ సభలను నిర్వహించారు. ఈ గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి త్వరలో పరిష్కారం చేస్తా మన్నారు.



ఎమ్మెల్యే దివాకర్‌ను సన్మానిస్తున్న ఆలయ అధికారి ఆకుల కొండలరావు

పెద్దింటి అమ్మవారి ఆలయంలో కుంకుమ పూజలు

కైకలూరు: కొల్లేటికోట శ్రీ పెద్దింటి అమ్మవారి ఆలయంలో శ్రావణమాస మహోత్సవాల సందర్భంగా భక్తులు కుంకుమ పూజలు నిర్వహించారు. కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పేటేటి పరమేశ్వరశర్మ, నాగేశ్వరశర్మ తదితరుల ఆధ్వర్యంలో చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఆకివీడు గ్రామానికి చెందిన మాటూరి మధుసూదనరావు, అనూరాధ దంపతులు పసుపు, కుంకుమ, గాజులు, జాకె ట్లను ఉచితంగా పంపిణీ చేశారు. కైకలూరు ఎమ్మెల్యే ఆర్.దివాకర్ అమ్మవారిని దర్శించుకుని విశేష పూజలను చేశారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ఆకుల కొండలరావు వారిని శేష వస్త్రాలతో సత్కరించారు.

రెవెన్యూ సేవలను సద్వినియోగం చేసుకోండి

మండవల్లి: రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్న యోచనతో ప్రభుత్వం రూపొందించిన మీఇంటికి - మీభూమి ద్వారా రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని మండవల్లి తహసీల్దార్ మధుసూదనరావు కోరారు. మండవల్లి మండలం యేళ్ళపూడి, చింతపాడులో జరిగిన మీ ఇంటికి మీ భూమి రెవెన్యూ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవకాశం లేకుండా అధికారులే మీ గ్రామానికి వచ్చారని రెవెన్యూ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మధుసూదనరావు తెలిపారు. యేళ్ళపాడు, చింతపాడులో వచ్చిన సమస్యలను రెవెన్యూ శాఖ స్వీకరించింది. పరిష్కారానికి రెవెన్యూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, రెవెన్యూ కార్యదర్శులు, ఆయా గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు.



రైతుకు పట్టాదారు పాస్‌పుస్తకం అందజేస్తున్న తహసీల్దార్



ఆంధ్రా బ్యాంక్ మేనేజర్‌కు సత్కారం

ప్రమోషన్‌పై ఆగిరిపల్లి ఆంధ్రా బ్యాంక్ బ్రాంచ్‌కు బదిలీ అయిన ముదినేపల్లి మండలం శ్రీహరిపురం బ్రాంచ్ మేనేజర్ సనకా ఉదయభాస్కర్‌ను ఖాతాదారులతోపాటు తహసీల్దార్ ఎం.సూర్యారావు శుక్రవారం సత్కరించారు. బ్రాంచ్ అభివృద్ధికి కృషి చేసిన మేనేజర్ ఉదయభాస్కర్‌ను పలువురు అభినందించారు. - ముదినేపల్లి

జగన్ దిష్టిబొమ్మ దహనం

పలుచోట్ల ఆందోళనలు

ముదినేపల్లి : అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడి హోదాను కూడా తనకు తానుగా తక్కువ చేసుకుంటూ వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ప్రవరిస్తున్నారని కైకలూరు మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ విమర్శించారు. జగన్ తనలో దాగి ఉన్న ఫ్యాక్షనిజాన్ని బయట పెట్టుకుంటున్నారని జయమంగళ ధ్వజమెత్తారు. శుక్రవారం సాయంత్రం ముదినేపల్లిలో నెం-165 పామర్రు-దిగమర్రు జాతీయ రహదారిపై జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ చేసిన వ్యాఖ్యలపట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. జగన్ దిష్టిబొమ్మను కొద్దిసేపు ప్రదర్శించి కర్రలు, చెప్పులతో కొట్టి దహన కార్యక్రమాన్ని మండల టీడీపీ అధ్యక్షుడు చల్లగుళ్ళ శోభనాద్రిచౌదరి ఆధ్వర్యంలో జరిగింది. అభివృద్ధిని చూసి ఓర్వలేక మతిభ్రమించి జగన్ తన ఫ్యాక్షనిజాన్ని బయటపెట్టుకున్నారంటూ జయమంగళ అన్నారు. జగన్ త్వరలో చేపట్టనున్న పాదయాత్రలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోల్‌రాజ్ కెనాల్ బీసీ చైర్మన్ యెర్నేని లక్ష్మణప్రసాద్, ఎంపీపీ పోసిన కుమారి, టీడీపీ నేతలు కొత్తూరి విఠల్ చలసాని జగన్ మోహన్‌రావు, వీరమల్లు నరసింహారావు, కోడూరు శేషుబాబు, దావు నాగరాజు, పరసా విశ్వేశ్వరరావు, రెడ్డి విఠల్, భూపతి రవీంద్ర, ధర్మారావు, పరసా ఏడుకొండలు, వందల సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న జయమంగళ, టీడీపీ నేతలు



ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఏఎంసీ చైర్మన్ సామర్ల శివకృష్ణ

చంద్రబాబును కలిసిన 'సామర్ల'

కైకలూరు: వ్యవసాయ మార్కెట్ యార్డులు రైతులకు ఉపయోగపడే విధంగా కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించినట్లు ఏఎంసీ చైర్మన్ సామర్ల శివకృష్ణ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో పదవిని కేటాయించినందుకు ముఖ్యమంత్రిని కలిసి సామర్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్వా, వ్యవసాయ రైతులకు అవసరమైన పనులను మార్కెట్ యార్డు ద్వారా చేపడుతామని, ప్రధానంగా ఉన్న డొంక రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

'మీ ఇంటికే మీ భూమి'లో 70 అర్జీలు

కలిదిండి : మండలంలో వెంకటాపురం గ్రామంలో శుక్రవారం మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెన్నెల శ్రీను మాట్లాడుతూ భూ సమస్యలపై 70 అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నంబూరి శ్రీదేవి, జిల్లా టిడిపి కార్యదర్శి చిట్టూరి రవీంద్ర, ఆర్ఐ రత్నకుమారి, వీఆర్‌వోలు, రైతులు పాల్గొన్నారు.

45 మంది ఉపాధ్యాయుల బదిలీ

కలిదిండి : మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న 45 మంది ఉపాధ్యాయులు బదిలీ అయ్యారని ఎంఈవో నరేష్‌కుమార్ తెలిపారు. వీరి స్థానంలో 61 మంది ఉపాధ్యాయులు మండలానికి వచ్చారన్నారు. వీరిలో 16 మంది కొత్త ఉపాధ్యాయులు వచ్చారన్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులన్నీ భర్తీ అయ్యాయని ఆయన వివరించారు.



మొక్కలు నాటిన సీఐ

సింగరాయపాలెం - చేవూరుపాలెం సెంటర్‌లోని శ్రీవల్లీదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో వనం - మనంలో భాగంగా మొక్కలు నాటుతున్న గుడివాడ రూరల్ సిఐ బి.శ్రీనివాస్, దేవస్థాన చైర్మన్ పరసా విశ్వేశ్వరరావు, టీడీపీ నేతలు. - ముదినేపల్లి

భక్తులతో శ్యామలాంబ ఆలయం కిటకిట

కైకలూరు: శ్రావణమాస మహోత్సవాల్లో కైకలూరు శ్యామలాంబ అమ్మవారు వరలక్ష్మిదేవీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం ఉదయం నుంచి కైకలూరు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకునేందుకు తరలిరావడంతో ఆలయ కిక్కిరిసిపోయింది. ఆలయ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో మేనేజర్ శింగనపల్లి శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఉచిత దర్శనాన్ని, క్యూలైన్‌లను ఏర్పాటు చేసి దాతల సహకారంతో ఉచిత ప్రసాదాన్ని అందజేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం భజనాకాలక్షేపం, రాత్రికి కూచిపూడి భరతనాట్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అలాగే శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు ధనలక్ష్మిదేవీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

అమ్మవారిని వివిధ రకాల నోట్ల కట్టలతో చేసిన అలంకరణ విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ కమిటీ సభ్యులు కొల్లిపాకుల వెంకటేశ్వరరావు, భాస్కర వెంకటేశ్వరరావు, జవ్వాజి కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించి భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు.

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

● మండవల్లి: వరలక్ష్మి వ్రతం సందర్భంగా శుక్రవారం మండవల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటా వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ప్రతి ఇంటిలోనూ వరలక్ష్మిదేవీ పూజలు, ప్రత్యేక వంటకాలు, పూల అలంకరణలతో అమ్మవారిని ముంచెత్తారు. ప్రధాన దేవాలయాల్లో అమ్మవారి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని ఇంగిలిపాకలంక గ్రామంలో శివ గుళ్ళకమ్మ తల్లి దేవస్థానంలో, పలు దేవాలయాల్లో పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

వైద్య శిబిరంలో రోగులకు పరీక్షలు

పెనమకూరు(తోట్లవల్లూరు): పెనమకూరు పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం విజయవాడ హెల్ప్ ఆస్పత్రి డాక్టర్లు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో ఈసీజీ పరీక్షలు చేశారు. అవసరమైన రోగులకు విజయవాడలో యాంజియోగ్రాం చేస్తామని, స్టంట్, శస్త్రచికిత్సలు ఉచితంగా చేస్తామని డాక్టర్లు తెలిపారు. సర్పంచ్ సూరపనేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


రోగిని పరీక్షిస్తున్న వైద్యులు

ప్రమాదాల నివారణకు సమష్టిగా కృషి చేద్దాం

ఆటో డ్రైవర్లకు ఎస్సై కౌన్సెలింగ్

పెదపారుపూడి : ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై డి.సందీప్ హెచ్చరించారు. పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం మండలంలోని ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. అతివేగం వల్లజరిగే ప్రమాదంపై డ్రైవర్లకు అవగాహన కల్పించామన్నారు. మద్యంతాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సమష్టిగా కృషి చేద్దామన్నారు.


పోలీస్‌స్టేషన్‌లో ఆటోడ్రైవర్‌లకు ఎస్సై కౌన్సెలింగ్

అధ్వానంగా శ్రీరంగపురం డొంకరోడ్డు


శ్రీరంగపురం రహదారి ఇలా..

శ్రీరంగపురం (పమిడిముక్కల)

డొంక రోడ్డు అధ్వానంగా తయారైంది. వర్షం కురిస్తే బురదకయ్యగా మారుతోంది. దమ్ము చక్రాల వలన రోడ్డుపై గోతులు పడుతున్నాయి. శ్రీరంగపురం నుంచి అలీనఖీపాలెం-నమ్మితాలగుంట రహదారిని కలిపే డొంక రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు గోతులు పడ్డాయి. వాహనాల రాకపోకలకు ఆటంకంగా మారింది. దమ్ము చక్రాల ట్రాక్టర్ల వలన రోడ్డు ధ్వంసమైందని వాహనచోదకులు ఆరోపిస్తున్నారు. రెండు కిలోమీటర్లున్న ఈ రహదారిని అభివృద్ధి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రహదారిపై నడవలేకపోతున్నాం..



పేరుసోముల శ్రీనివాసరావు

శ్రీరంగపురం డొంక రోడ్డుపై నడవాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వాహనాలతో అసలు ప్రయాణం చేయలేకపోతున్నాం. పొలాలకు వెళ్లాలన్నా, నమ్మితాలగుంట, అలీనఖీపాలెం వెళ్లాలంటే ఈ డొంక రహదారిపైనే ప్రయాణించాల్సి ఉంది.

అభివృద్ధి చేయాలి..



కూడేటి సుబ్బారావు

రహదారిని గతంలో రబ్బీసుతో అభివృద్ధి చేశారు. రాళ్లువేసి దానిపై రబ్బీసు వేస్తే చాలా కాలం వరకు రోడ్డు పటిష్టంగా ఉండేది. అలా కాకుండా పూర్తిగా రబ్బీస్ వేయటంతో వర్షం కురిస్తే బురదగా మారుతుంది. దీనికి తోడు దమ్ముచక్రాల ట్రాక్టర్లు నడవటంతో రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది.

సీపీఎస్ నుంచి మినహాయింపునివ్వాలి

వీఆర్‌వోల సంఘం డివిజన్ కన్వీనర్ అజయ్‌కుమార్

పెదపారుపూడి: గ్రామ రెవెన్యూ సహాయకుల నుంచి గ్రామ రెవెన్యూ అధికారులుగా పదోన్నతులు పొందిన వారికి సీపీఎస్ నుంచి మినహాయింపు ఇవ్వాలని వీఆర్‌వోల సంఘం డివిజన్ కన్వీనర్ చాట్ల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం మాట్లాడుతూ 1992 నుంచి 2008లో వీఆర్‌వోలుగా పదోన్నతులు పొందిన వారు రాష్ట్రంలో 4,500 మంది ఉన్నారన్నారు. జీవో నెంబరు 39ప్రకారం గ్రామ రెవెన్యూ సహాయకులుగా కనీసం ఐదు సంవత్సరాలు పనిచేసి, విద్యార్హతలు ఉన్న వారిని వీఆర్‌వోలుగా నియమించారన్నారు. గత సర్వీస్‌ను పరిగణనలోకి తీసుకుని వీఆర్‌ఏ నుంచి వీఆర్వోలుగా పదోన్నతుల పొందిన వారిని సీపీఎస్ నుంచి మినహాయించాలని కోరారు. దీనిపై నిరసన తెలిపేందుకు 6వ తేదీన ఉదయం 10 గంటలకు విజయవాడలోని రాఘవయ్య పార్క్ సమీపంలోని మాకినేని బసవ పున్నయ్య భవన్‌లో ప్రాంతీయ సమావేశాన్ని నిర్వహిస్తున్నామ న్నారు. కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన వీఆర్‌వోలు సమావేశానికి హాజరుకావాలన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత నేడు

పెదపారుపూడి: వెంట్రప్రగడ, దోసపాడు ఫీడర్ పరిధిలోని గ్రామాల్లో 11కేవీ మరమ్మతుల నిమ్మిత్తం శనివారం ఉదయం 10 నుంచి, సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాసమూర్తి శుక్రవారం తెలిపారు. గుడివాడ - విజయవాడ రహదారికి కుడివైపునున్న గ్రామాల్లో ఈ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

కూచిపూడి : జిల్లా యాదవ ఉపాధ్యాయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చినముత్తేవి, ఆవిరిపూడి, నిడుమోలు, మాకులవారిపాలెం తదితర గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులకు నోటుపుస్తకాలు, డిక్షనరీలు, పెన్నులు, పెన్సిళ్లు తదితరాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వి.ఆనందరావు, ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, కార్యదర్శి పరమాత్మ, సర్పంచ్ మునిపల్లి కోటయ్య, ప్రధానోపాధ్యాయులు మాధవరావు, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.


బల్లిపర్రులో మొక్కలు నాటుతున్న తహసీల్దార్ పద్మాకుమారి


పెదపూడిలో రైతులతో చర్చిస్తున్న తహసీల్దార్ రామానాయక్


తాడంకిలో అర్జీని పరిశీలిస్తున్న ఎంపీపీ దుర్గమ్మ

భూసమస్యల పరిష్కారానికే ‘మీ ఇంటికి మీ భూమి’

గ్రామసభల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు

పామర్రు : భూ సమస్యల పరిష్కారానికే మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖ నిర్వహిస్తోందని తహసీల్దార్ ఎం.పద్మాకుమారి అన్నారు. జమీగొల్వేపల్లి, బల్లిపర్రులలో శుక్రవారం జరిగిన గ్రామసభల్లో ఆమె మాట్లాడుతూ తమకున్న భూమి, సంక్రమించిన విధానం, సంబంధిత పత్రాలలో మార్పులు, చేర్పులు కావాలంటే తగు ఆధారాలు సమర్పించి సరిచేసుకోవాలన్నారు. బల్లిపర్రులో మొక్కలు నాటారు. నగదు రహిత వాడకాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందచేసిన స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. ఆర్ఐ ఆనంద్‌కుమార్, జమీగొల్వేపల్లి సర్పంచ్ వల్లభనేని వెంకటరత్నం, ఎంపీటీసీ సభ్యుడు వల్లభనేని మోహనరావు, వీఆర్వో కానుకొల్లు రామారావు, బేబిసరోజిని, శివ, రాంబాబు పాల్గొన్నారు. జమీగొల్వేపల్లిలో పేరు మార్పు కోరుతూ మూడు అర్జీలు అందజేశారు.

● **చాగంటిపాడు(తోట్లవల్లూరు) :** మీ ఇంటికి మీ భూమి గ్రామసభలను రైతులు సద్వినరియోగం చేసుకోవాలని ఎంపీపీ కళ్ళం వెంకటేశ్వరరెడ్డి కోరారు. చాగంటిపాడులో శుక్రవారం ఎంపీపీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతుల సమస్యలను ఆలస్యం చేయకుండా అధికారులు పరిష్కరించాలన్నారు. 22 మంది రైతులు భూ సమస్యలపై అర్జీలు అందజేశారు. సర్పంచ్ కొల్లిపర కృష్ణకుమారి, తహసీల్దార్ జి.భద్రు, పెనమకూరు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు కళ్ళం సాంబశివారెడ్డి, హౌసింగ్ డీఈ వి.రమేష్‌బాబు, ఏఈ శివప్రసాద్, వీఆర్వో కె.వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

● **పెదపూడి (కూచిపూడి):** రైతు సమస్యల పరిష్కారమే రెవెన్యూ గ్రామసభల ముఖ్య ఉద్దేశ్యమని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రామానాయక్ అన్నారు. పెదపూడి, యద్దనపూడి గ్రామాల్లో అధికారులు శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ పట్టాదారు పాస్‌పుస్తకాలు, అడంగల్ సవరణలు, భూమి వివరాలు, చేర్పులుమార్పులు తదితర అంశాలపై రైతులు గ్రామసభల ద్వారా అర్జీలు అందించవచ్చునని తెలిపారు. వెబ్‌ల్యాండ్ ఆధార్‌తో అనుసంధానం చేసి ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్‌లు తాతా రజనీ, యద్దనపూడి రాఘశేఖర్, సర్వేయర్ శ్రీనివాసరావు, వీఆర్వో శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

● **తాడంకి (పమిడిముక్కల):** భూమి సంబంధించిన లోపాలు రికార్డులలో ఉంటే సరిదిద్దుకొనే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మెరసనమెట్ల దుర్గమ్మ అన్నారు. తాడంకి పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం మీ ఇంటికి మీభూమి గ్రామసభ జరిగింది. 48 మంది రైతులు అధికారులకు అర్జీలు అందజేశారు. వీటిలో అడంగల్‌లో పేర్లు మార్పుకోసం 32, సర్వే కోసం 11, కొత్త పాసుపుస్తకాల కోసం 2, మిగిలినవి ఉన్న పాసుపుస్తకాల్లో మార్పుల కొసం అర్జీలు అందజేశారు. సర్పంచ్ రవీంద్రబాబు, తహసీల్దార్ జి.విక్టర్‌బాబు, వీఆర్వో ఝాన్సీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పామర్రులో సినిమాలు

శివరామ: నక్షత్రం
గగన్‌మహల్ : సముద్రంలో వేట

గ్యాస్ సమాచారం

శ్రీ ప్రియ ఇండేన్, పామర్రు
ఏరోజుకారోజు, ఫోన్:254333
సెల్ నెం. 98488 24365

పామర్రు రైతుబజారు ధరలు

టమాట 33.00, వంగ 32.00, బెండ 18.00, పచ్చిమిర్చి 25.00, కాకర 16.00, బీర 9.00, కాలిఫ్లవర్ 10/12.00, క్యాబేజి 15.00, క్యారెట్ 50.00, దొండ 15.00, బంగాళాదుంప 17.00, ఉల్లిపాయలు 19.00, గోరుచిక్కుళ్ళు 21.00, దోస 18.00, సొర 9/8.00, పొట్ల 12/10.00, అరటి 8/7.00, చిక్కుళ్లు హైబ్రిడ్ 25.00, చామదుంప 26.00, మునగ 5/4, కంద 25.00, బీట్‌రూట్ 25.00, కీర దోస 20.00, బీన్స్ 48.00, కాప్సికం 48.00, నిమ్మకాయలు (12)12/10.00, కొత్తి మీర 10/5, పొదీన 8/4, ముల్లంగి 6.00, చిలకడదుంప 17.00.



మంటాడలో శ్రీమహాలక్ష్మిదేవికి పూజలు



కూచిపూడి బాలాత్రిపుర సుందరిదేవికి..



తోట్లవల్లూరు వేణుగోపాలస్వామి ఆలయంలో..



వీరంకిలాకులో వేపచెట్టుకు పూజలు

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

మంటాడ (పమిడిముక్కల): మంటాడలో శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. అమ్మవారికి కుంకుమ పూజ చేశారు. ఆలయం కిటకిటలాడింది. దేవస్థానం ఈవో కె.శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వీరంకిలాకు సెంటర్‌లో ..

శ్రీమహాలక్ష్మి(వేపచెట్టు)కు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మండల కాంప్లెక్స్ వెళ్లే రహ దారిలోఉన్న వేపచెట్టుకు శ్రావణమాసంలో ప్రత్యేక పూజలు చేయటం దశాబ్దాలుగా అనవా యితీగా వస్తోంది. కొన్ని సంవత్సరాలుగా ఆరేపల్లి రాంబాబు దంపతులు పూజాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అమ్మవారికి నూతన వస్త్రాలు బహూక రించి, పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. శ్రావణ శుక్రవారాన్ని భక్తులు ఘనంగా జరుపుకొన్నారు. లక్ష్మీదేవి ప్రతిమను పూజా మందిరాల్లో ఉంచి ప్రత్యేక పూజలు చేశారు.

అంకమ్మతల్లి దేవస్థానంలో..

పామర్రు : శ్రావణ మాసం రెండో శుక్రవారం సందర్భంగా మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధ లతో చేసుకున్నారు. శ్రీఅంకమ్మతల్లి దేవస్థానంలో 200మంది సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వ హించారు. పంచామృతాభిషేకం, నవరస ఫలాభి షేకం, కుంకుమార్చన, భక్తులందరికి అన్న సమా రాధన నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు జన్యావుల వెంకటేశ్వ రరావు, వరదా అప్పారావు, ప్రధానఅర్చకులు బెల్లంకొండ రవి ప్రసాదశర్మ పాల్గొన్నారు. పెంజెంద్ర అయినం పూడిలో దత్తసమేత అభయ సాయినాథ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సోమేశ్వరస్వామి ఆలయంలో..

కూచిపూడి : శ్రావణమాసపు రెండో శుక్రవా రాన్ని పురస్కరించుకుని వరలక్ష్మి వ్రతాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సంద ర్భంగా కూచిపూడి శ్రీబాలాత్రిపుర సుందరిదేవి, చినముత్తేవి శ్రీఅన్నపూర్ణ సమేత సోమేశ్వరస్వామి, మొవ్వ భీమేశ్వరస్వామి ఆలయాలతోపాటు నిడు మోలు, భట్లపెనుమర్రు, పెడసనగల్లు, కాజ, కోసూరు తదితర ఆలయాల్లో అమ్మవార్లకు అలంక రణ, అభిషేకాలు, కుంకుమపూజ, గౌరి పూజ, వరలక్ష్మీ వ్రతాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నామేశ్వరస్వామి దేవస్థానంలో...

పెదపారుపూడి : మండలంలోని పలు దేవాలయాల్లో శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంట్రప్రగడలోని శ్రీ భ్రమరాంభ సమేత నామేశ్వరస్వామి దేవస్థానంలో మహిళలు ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు మామిళ్ళపల్లి రాంబాబు అమ్మవారికి అభిషేకాలు, సహస్ర నామార్చనలు నిర్వహించారు. యలమర్రు, పెదపారుపూడి, దోసపాడు, గురువిం దుగుంట, వానపాములల్లో మహిళలు ఆలయాల్లో పూజలు నిర్వహించారు.

కిటకిటలాడిన ఆలయాలు

తోట్లవలూరు : మండలంలో ఆలయాలు భక్తు లతో కిటకిటలాడాయి. శ్రీవేణుగోపాలస్వామి, శ్రీమ ద్భ్రమరాంభ చెన్నమల్లికార్జునస్వామి ఆలయాలకు శుక్రవారం ఉదయం, సాయంత్రం భక్తులు భారీగా తరలి వచ్చి పూజలు నిర్వహించారు. వేణుగోపాల స్వామి ఆలయానికి వచ్చి ఉత్సవ మూర్తులను దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు. కార్యనిర్వా హణాధికారి రాధాకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ అప్ప న్నకుమార్ పర్యవేక్షించారు.

బతికుండగానే.. చనిపోయినట్లు చూపి

రేషన్‌కార్డుల్లో పేర్లు తొలగింపు

రెవెన్యూ అధికారులపై కార్డుదారుల ఆగ్రహం

పెదపారుపూడి : బతికుండగానే తాము చనిపోయినట్లు చూపి రేషన్‌కార్డులో పేర్లు తొలగించడంపై వెంట్రప్రగడ గ్రామస్థులు మీ ఇంటికి మీభూమిలో రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. వెంట్రప్రగడ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం గ్రామసభ జరిగింది. 35 మంది రైతులు భూ సమ్యలపై అర్జీలు సమర్పిం చినట్లు తహసీల్దార్ ఎం.డి.ఎం.ఎ.ఆదిల్ తెలిపారు. అర్జీలను పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు.

వెంట్రప్రగడలో చాలా మంది పేర్లను రేషన్‌కార్డులో నుంచి తొలగించారని, దానికి కారణమేమిటని గ్రామస్థులు ప్రశ్నించారు. రెవెన్యూశాఖలో కొంతమంది సిబ్బంది కావాలనే తమ పేర్లు తొలగించారని ఆరోపిస్తున్నారు. రెవెన్యూ సిబ్బందిని ఇదే విషయంపై ప్రశ్నించగా రేషన్‌డీలర్లు పంపించిన లిస్టులో చనిపోయినట్లు చూపడం వలనే ఆ పేర్లు తొలగించామన్నారు. తొలగించిన పేర్లను డీపీవో కార్యాలయానికి పంపించి ఆ పేర్లు మరలా వచ్చేలా చూస్తామని తహసీల్దార్ కార్డుదారులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్‌ఐ రాజేశ్వరి, వీఆర్‌వోలు ప్రసాద్, అజయ్‌కుమార్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



పేర్లు తొలగించారని తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్థులు (ఇన్‌సెట్‌లో) రేషన్‌కార్డు



యాకమూరులో కోతకు గురైన మార్జిన్ (ఇన్‌సెట్‌లో) రోడ్డు మధ్యలో పగుళ్లు

ప్రమాదకరంగా సీసీరోడ్డు మార్జిన్

యాకమూరు(తోట్లవల్లూరు) : యాకమూరు వద్ద సిమెం టురోడ్డు మార్జిన్ ప్రమాదకరంగా తయయారయింది. యాక మూరు-తోట్లవల్లూరు మధ్య ఆర్‌అండ్‌బీ రోడ్డుకి సుమారు 35 సంవత్సరాల క్రితం సిమెంటురోడ్డు నిర్మించారు. చాలాచోట్ల మార్జిన్ కుంగిపోయింది. దాంతో వాహన చోదకులు ప్రమాదా లకు గురువుతున్నారు. ఎదురుగా లారీ, బస్సు వస్తే మార్జిన్ దిగుతుంటే మోటారు సైకిళ్లు అదుపు తప్పి పడిపోయి గాయపడుతున్నారు. రోడ్డు మధ్యలో పగుళ్ళ ఏర్పండడంతో ఇబ్బందింగా ఉందంటున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

తల్లిపాల విశిష్టతపై అవగాహన ర్యాలీ

కూచిపూడి : తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల విశిష్టతపై కూచిపూడి మూడో నెంబర్ కేంద్రంలో శుక్రవారం అవగాహన ర్యాలీని నిర్వహిం చారు. తల్లిపాల విశిష్టతపై తల్లులందరూ అవగాహ న కలిగి ఉండాలని సూపర్‌వైజర్ నిర్మల అన్నారు. ఉపయోగాలు, పాలు పట్టించే విధానం తదితర అంశాల గురించి తల్లులకు వివరించారు. తల్లులు అంగన్‌వాడీ చిన్నారులతో గ్రామంలో ర్యాలీని నిర్వ హించారు. కార్యక్రమంలో డి.వి.కుమారి, సుజ్ఞానం తదితరులు పాల్గొన్నారు.



కూచిపూడిలో ర్యాలీ నిర్వహిస్తున్న తల్లులు, చిన్నారులు

సాగునీరు అందించండి : ఇరిగేషన్ ఈఈకి రైతుల వినతి

శ్రీకాకుళం (ఘంటసాల): సాగునీరు అందించాలంటూ ఇరిగేషన్ ఈఈ రవికుమార్‌ను రైతులు విజ్ఞప్తి చేశారు. శ్రీకాకుళం శుక్రవారం విచ్చేసిన ఆయనను శ్రీకాకుళం, పాప వినాశనం, తెలుగురావుపాలెం రైతులు కలసి సాగునీటి పరి స్థితులను వివరించారు. శ్రీకాకుళం డీసీ ఛైర్మన్ సూపరనేని శివరామప్రసాద్, పాపవినాశనం మాజీ సర్పంచ్ కొల్లి బుచ్చి కోటేశ్వరరావులు 2,3,4 చానల్స్‌కు సాగునీరు సరఫరా కాని విషయాన్ని ఈఈ దృష్టికి తీసుకెళ్లారు. చానల్ చివరి భూము లకు సంబంధించిన నారుమడులు మాడిపోతున్నాయని, వాటిని కాపాడుకునేందుకు నీటిని సరఫరా చేయాలని ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. సాగునీటి సంఘ అధ్యక్షుడు గణపనేని వెంకటేశ్వరరావు, కనిగంటి లక్ష్మీనారా యణ, దాసరి సతీష్, డీఈ వేణుగోపాల్, జేఈ రామ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక అభివృద్ధికి విరాళం

పామర్రు : మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో హిందూ శ్మశానవాటిక సుందరీకరణకు దాతలు విరాళా లిచ్చినట్లు అభివృద్ధి కమిటీ ఛైర్మన్ దేవిరెడ్డి నాగిరెడ్డి శుక్రవారం తెలిపారు. బొమ్మారెడ్డి సుబ్బారెడ్డి కుమారులు పెదవెంకటరెడ్డి, చినవెంకటరెడ్డి, పెదపిచ్చిరెడ్డి, శివశంకరరెడ్డి రూ.25 వేలు విరాళమిచ్చారు. నిమ్మకూరులోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థాన ప్రధాన అర్చకులు సుదర్శనం యోగానంద లక్ష్మీనరసింహాచార్యులు రూ. 10 వేలు విరాళమిచ్చారు. కార్యక్రమంలో మాన వత ప్రధాన కార్యదర్శి నూతలపాటి త్రివిక్రమరావు (ఎన్టీఆర్), ఈవో బీరం మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?

జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హల్లీ సి) హాకోబెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా
సి) హివియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హివియా
7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం



8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం
సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిటాలిస్
సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు
సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ....
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్
సి) జిబ్బరెల్లిన్ డి) అబ్‌సైసికామ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం
సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ....
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క
బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క
సి) బీటా కెరోటిన్‌ను కలిగిన జన్యుపరివర్తన మొక్క
డి) పైవన్నీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతి నామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మొతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు
సి) 200 - 300 సంవత్సరాలు
డి) 100 - 150 సంవత్సరాలు
26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 35.9°C
బి) 25°C
సి) 42.9°C డి) 51°C



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 125°F బి) 84 - 92°F
సి) 100 - 102.5°F డి) 110 - 114°F
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 99.5° - 101.5°F బి) 82° - 85°F
సి) 74.3° - 76.5°F డి) 105° - 107°F
29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా.
సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా.
సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా
35. 'గుడ్లగూబ' ఒక ....
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) అకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపొడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం
సి) ఉభయచరం డి) అకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330
సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296
సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువులో రథనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్
సి) డెవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుడాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.

1. ఉల్లి	ఎ. కొమ్ము
2. బంగాళదుంప	బి. లశునం
3. అల్లం	సి. దుంపకాండం
	డి. కందం

ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?

మొక్క	- క్రోమోజోముల సంఖ్య
1. ఉల్లి	- 16
2. వరి	- 24
3. యాపిల్	- 34

ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

సమాధానాలు

1) ఎ	9) సి	17) డి	27) సి	37) ఎ	47) సి
2) డి	10) ఎ	18) ఎ	28) ఎ	38) డి	48) డి
3) సి	11) బి	19) సి	29) సి	39) బి	49) డి
4) డి	12) బి	20) సి	30) ఎ	40) ఎ	50) ఎ
5) బి	13) బి	21) బి	31) బి	41) బి	51) డి
6) బి	14) బి	22) ఎ	32) డి	42) ఎ	52) బి
7) ఎ	15) ఎ	23) డి	33) బి	43) సి	53) డి
8) బి	16) సి	24) సి	34) సి	44) ఎ	54) ఎ
		25) సి	35) ఎ	45) ఎ	55) సి
		26) ఎ	36) సి	46) సి	

అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబీఏ కోర్సులో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.
ఆఫర్ చేస్తున్న కోర్సులు: ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
ఎంబీఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)
ప్రవేశం: టీఎస్ఐసెట్-2017 ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 11, 2017
రాత పరీక్ష తేదీ: ఆగస్టు 13, 2017
వెబ్‌సైట్: http://www.ouadmissions.com/

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
వయసు: 17-25 సంవత్సరాలు
దరఖాస్తు: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
పిన్: 500028.

బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
సీట్ల సంఖ్య: 30
అర్హత: 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
వయసు: 26 సంవత్సరాలు
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 3, 2017
వెబ్‌సైట్: http://www.barc.gov.in/

జెఎన్‌టియు

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబీఏ కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
సీట్ల సంఖ్య: 20
అర్హత: 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1,000
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
వెబ్‌సైట్: http://jntuh.ac.in/admissions
చిరునామా: డైరెక్టరేట్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

స్కాలర్‌షిప్

రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్

న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన 'మెరిట్ స్కాలర్‌షిప్స్'‌నకు ప్రకటన విడుదల చేసింది. ఇందుకు ఎంహెచ్ఆర్‌డీ సహకారాన్ని అందిస్తోంది.
శాన్‌స్క్రిట్/ పాళి/ ప్రాకృతలను మెయిన్/ ఆప్షనల్ సబ్జెక్టులుగా శాన్‌స్క్రిట్ పాఠశాల/ శాన్‌స్క్రిట్ మహా విద్యాలయ/ శాన్‌స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతున్నవారు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్‌స్త్రీ(మొదటి సంవత్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్‌స్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బిఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారిధి/ పిహెచ్‌డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 30
అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10
వెబ్‌సైట్: www.sanskrit.nic.in, www.scholarship.rsks.in

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

గుడివాడ టౌన్: పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరమని ఐసీడీఎస్ అధికారి సముద్రవేణి అన్నారు. స్థానిక పెద ఎరుకపాడులో శుక్రవారం ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ముబారక్ సెంటర్‌లో 10, 12 వార్డుల్లోని 205, 206, 207, 208 అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. బాలింతలు, గర్భిణులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గంగా భవాని, అంగన్‌వాడీ కార్యకర్తలు పద్మకుమారి, ఎం.సుశీల, ఎల్. రాజేశ్వరి, ఏసీడీపీవో ఎం. అంకమాంబ, సూపర్‌వైజర్ ఎం. శివనాగకుమారి పాల్గొన్నారు.


వృద్ధురాలికి స్మార్ట్ ఫోన్ అందజేస్తున్న మండల ప్రత్యేకాధికారి శ్రీమన్నారాయణ

రెవెన్యూ సేవలు అందించేందుకు కృషి

నందివాడ: ప్రజలకు రెవెన్యూ సేవలు సులభంగా అందేందుకు ప్రభుత్వం చక్కటి కార్యక్రమాలను ప్రవేశపెడుతోందని మండల ప్రత్యేకాధికారి శ్రీమన్నారాయణ తెలిపారు. మండలంలోని జనార్దనపురం గ్రామంలో శుక్రవారం జరిగిన మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు పట్టాదారు పాస్‌పుస్తకాలు, రెవెన్యూ సేవలు పొందేందుకు కార్యాలయం చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. అనంతరం నగదు రహిత లేషన్ తీసుకున్న గ్రామంలోని వృద్ధురాలికి లక్కీ లాటరీల ద్వారా లభించిన స్మార్ట్‌ఫోన్‌ను స్పెషల్ ఆఫీసర్ అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌నాయక్, డీటీ కిషోర్, ఆర్.ఐ. ప్రసాద్, సర్పంచ్ కొల్లారెడ్డి రామతులశమ్మ పాల్గొన్నారు.

అర్హులందరికీ గృహాలు


కుదరవల్లి సభలో మాట్లాడుతున్న ఎంపీడీవో సువర్ణరాజు

నందివాడ: అర్హులైన వారందరికి ప్రభుత్వం గృహాలు మంజూరు చేస్తోందని ఎంపీడీవో సువర్ణరాజు అన్నారు. మండలంలోని కుదరవల్లి, పెదవిరివాడ, తుమ్మలపల్లి గ్రామంలో గృహనిర్మాణ లబ్ధిదారుల ఎంపిక సదస్సులను శుక్రవారం నిర్వహించారు. సాధికారిక సర్వే ద్వారా తుమ్మలపల్లికి 289, కుదరవల్లికి 253, పెదవిరివాడకు 140 గృహాలు అవసరంగా సర్వేలో గుర్తించారన్నారు. సదస్సులో ఇళ్ళు అవసరమైన వారి పేర్లను గుర్తించామన్నారు. సర్పంచ్‌లు మసిముక్కు దుర్గ, ఎరికిపాటి రత్నప్రసాద్, సట్టుమాల రంగమ్మ, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మసిముక్కు వేణుగోపాల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

గాజుల మేళా ప్రారంభం


గాజుల మేళాను ప్రారంభిస్తున్న చైర్మన్ యలవర్తి

గుడివాడ టౌన్: మన్నిక, అతి తక్కువ ధరలకు విక్రయించే గాజులను మహిళలు ఉపయోగించుకోవాలని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మందిరంలో రక్షాబంధన్, రాఖీలు, బ్యాంగిల్స్ మేళాను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అందరికీ అందుబాటు ధరల్లో ఉన్న గాజులు కొనుగోలు చేసి నిర్వాహకులకు సహకరించాలన్నారు. ఆర్యవైశ్య కళ్యాణమందిరం సభ్యులు, బాంగిల్స్ మేళా నిర్వాహకులు గండికోట శ్రీను, కె శివ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

జగన్ వ్యాఖ్యలు దారుణం

టీడీపీ నాయకుల ధ్వజం

గుడివాడ టౌన్: ముఖ్యమంత్రి చంద్రబాబు నడిరోడ్డుమీద కాల్చినా తప్పులేదని వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించడం దారుణమని, ఆయన నీచ సంస్కృతిని ప్రజలు గమనిస్తున్నారని పలువురు టీడీపీ నాయకులు విమర్శించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ జగన్నాథరావు (బుల్లయ్య)మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జగన్ వల్ల ఐపీఎస్‌లు, ఐఏఎస్‌లు జైలుపాలయ్యారన్నారు. విడిపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధిని చూసి ఓర్వలేక నంద్యాల ఉప ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో జగన్ నీచపదజాలాన్ని ఉపయోగించి ప్రజలను రెచ్చగొడుతున్నారని బుల్లయ్య అన్నారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రిపై జగన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మాటాడుతూ పోలవరం ప్రాజెక్ట్ శరవేగంతో జరగడాన్ని లోక్‌సత్తా నేత జయప్రకాష్‌నారాయణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చూసి సంతృప్తి వ్యక్తం చేసి పలు సూచనలు చేశారన్నారు. కానీ ప్రతిపక్ష నేత జగన్ పోలవరం ప్రాజెక్ట్‌పై ఇష్టానుసారంగా మాట్లాడడం దారుణ మన్నారు. ఆయన తండ్రి వై.ఎస్. హయాంలో మతకల్లోలాలు సృష్టించారని, ఆయన తాత రాజారెడ్డి ఎంతోమంది ప్రాణాలు బలిగొన్నారని, అలాంటి కుటుంబం నుంచి వచ్చిన జగన్ చరిత్ర ఎలాంటిదో రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు.

మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ నేత జగన్ వీధిరౌడీలా, గూండాలా మాట్లాడడం, దోచుకోవడం, దాచుకోవడమే పేటెంట్ హక్కుగా ఎంచుకున్నారన్నారు. వారు అధికారం చేపడితే సామాన్యుడు సుఖంగా నిద్రపోయే పరిస్థితి ఉండదని, ప్రతిపక్ష నేతగా ప్రజలు ఇచ్చే గౌరవాన్ని కాపాడుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ, పొట్లూరి కృష్ణబాబు, తంగిరాల మోహన్‌దాస్, పెద్ది వీరభద్రరావు, ముళ్ళపూడి రమేష్‌చౌదరి, అంగడాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు సర్దార్ గౌతు లచ్చన్న

గుడివాడ టౌన్: రైతుల శ్రేయస్సు కోసం తుదిదాకా కృషి చేసిన రైతు బాంధవుడు సర్దార్ గౌతు లచ్చన్న అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ జగన్నాథరావు(బుల్లయ్య) అన్నారు. స్థానిక పాత గుడివాడ సంత బజారులోని మరీదువారి వీధిలో ఏర్పాటు చేయనున్న గౌతు లచ్చన్న విగ్రహ స్థలాన్ని శుక్రవారం టీడీపీ నేతలు రావి వెంకటేశ్వరరావు, యలవర్తి శ్రీనివాసరావు, గుత్తా శివరామకృష్ణ(చంటి), కొనకళ్ళ బుల్లయ్య పరిశీలించారు. రైతుల శ్రేయస్సు కోసం శ్రీకాకుళం నుంచి రాజధానికి వెళ్ళి రైతు సమస్యలపై ప్రభుత్వానికి తన గళాన్ని వినిపించిన రైతు బాంధవుడు సర్దార్ గౌతు లచ్చన్న అన్నారు. గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు. కౌన్సిలర్ వసంతవాడ దుర్గారావు, టి.మోహన్‌దాస్, డి.కోటి, వెంకటేశ్వరరావు, యార్లగడ్డప్ పాల్గొన్నారు.

రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చేందుకు కృషి

గుడివాడ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు పట్టాదారు పాస్‌పుస్తకాలు, గుర్తింపు కార్డులు అందించడానికి కృషి చేస్తోందని తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన్ అన్నారు. శుక్రవారం సిద్ధాంతం, శెరీవెల్పూరు గ్రామాల్లో మీ ఇంటికే మీ భూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు ప్రయోజనం చేకూర్చాలనే ఉద్దేశ్యంతో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి రైతు టెక్నాలజీని ఉపయోగించుకొని భూమి యాజమాన్య హక్కులు ఏ విధంగా పొందాలి తదితర అంశాలు తెలుసుకోవాలని, కౌలురైతులకు రుణ అర్హత గుర్తింపుకార్డులను మంజూరు చేస్తామన్నారు.

కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

గుడివాడ టౌన్: కార్యకర్తల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ సంక్షేమ నిధి ఏర్పాటు చేసిందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. నందివాడ మండలం దండిగానపూడిలో ఇటీవల హత్యకు గురైన జన్మభూమి కమిటీ సభ్యుడు కొండా నాగరాజు కుటుంబానికి నిధి కన్వీనర్ నారా లోకేశ్ రూ. 50 వేలు మంజూరు చేశారన్నారు. నాగరాజు సోదరుడు మాజీ సర్పంచ్ కొండా కృష్ణంరాజుకు చెక్కును అందచేస్తున్నట్లు ఆయన చెప్పారు. మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ నాగరాజు కుటుంబానికి పార్టీ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ(చంటి), నందివాడ మండల పార్టీ అధ్యక్షుడు ఆరేకపూడి రామశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.


పేరం శ్రీనివాసరావును అభినందిస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీ బలోపేతానికి

బూత్ కమిటీ నియామకాలు

గుడివాడ టౌన్ : పట్టణంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి బూత్ లెవల్ కమిటీలు నియామకాలు జరిగాయని కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ హితేంద్ర(నాని) తెలిపారు. స్థానిక జగన్నాథపురంలోని బీజేపీ కార్యాలయంలో గిరిజనమోర్చ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిన పేరం శ్రీనివాసరావును పలువురు బీజేపీ నేతలు శుక్రవారం అభినందించారు. 2019 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు బూత్‌లెవల్ కమిటీ సభ్యులు ఎస్సీమోర్చ, బీసీ మోర్చ, మైనారిటీమోర్చ నేతలు కృషి చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు వలవర్ల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ ఉపాధ్యక్షుడు పల్లపోతు మురళి, మైనారిటీ మోర్చ నేత ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

టమోట	54	క్యారెట్	58	చేమదుంప	24
వంకాయ	14	బంగాళాదుంప	13	కంద	28
బీర	18	ఉల్లిపాయలు	13	బీట్‌రూట్	30
బెండ	18	గోరుచిక్కుడు	26	కీరదోస	28
దొండ	20	దోస	14	బీన్స్	56
కాకర	20	చిక్కుళ్ళు	32	క్యాప్సికం	48
మిర్చి	26				

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2రోజు 3రోజులకు	243558	9848824365

సినిమాలు

కమల	: నక్షత్రం
నటరాజ్ ఏసీ	: ఫిదా
సాయికృప	: నిన్నుకోరి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 29,385 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,030 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.38,650 (కేజీ)

రామచంద్రునిపేటలో గ్రామసభలు



గ్రామసభ నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ తదితరులు

జగ్గయ్యపేటరూరల్ : భూముల రికార్డులను పదిల పరుచుకోవాలని డీటీ కొండలరావు సూచించారు. మండలంలోని రామచంద్రునిపేటలో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. గ్రామసభ విధి విధానాలను రైతులకు వివరించారు. వారితోపాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి పలు పథకాలు

వత్సవాయి: రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలు ప్రవేశపెట్టిందని తహసీల్దార్ ప్రసాదరావు అన్నారు. శుక్రవారం మండలంలోని చిట్యాల, సింగవరం, మక్కపేట గ్రామాల్లో మీ ఇంటికి మీ భూమి సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు ఉన్న రైతులు తక్షణ పరిష్కారం కోసం ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేరుమార్పులు, భూమి కొలతలు, పట్టాదారు సమస్యల ఉంటే పూర్తి సమాచారంతో అందజేయాలన్నారు. అర్జీలు పరిశీలన అనంతరం సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పైమూడు గ్రామాల నుంచి 125 అర్జీలు అందాయని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బి. బోజరాజు, ఆర్ఐ నాగరాజు, హైసింగ్ ఏఈ అప్పారావు, అజ్మీరు సత్యవతి, కొదమల కుమారి, తదితరులు పాల్గొన్నారు.

'ఎత్తిపోతల'నుంచి నీరు విడుదల



వరినారుమడుల నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

జగ్గయ్యపేటరూరల్: జగ్గయ్యపేట, నందిగామ ప్రాంతాలలోని వరి నారుమడుల పరిరక్షణ కోసం వేదాద్రి, కంచెల ఎత్తిపోతల పథకం నుంచి శుక్రవారం నీటిని విడుదల చేశారు. రైతుల విజ్ఞప్తి మేరకు స్పందించిన ప్రజాప్రతినిధులు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పులిచింతల ప్రాజెక్టు నుంచి ఐదువేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో రైతులు అడుసుమల్లి కృష్ణమూర్తి, నరసింహారావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం: కర్లపాటి

జగ్గయ్యపేట: ఆరోగ్యానికి మించిన మహాభాగ్యం మరొకటి లేదని, సంఘ సభ్యులు ఆర్థికాంశాలతో పాటు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించాలని సామాజిక వేత్త కర్లపాటి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం తన కార్యాలయంలో వాణి ఎడ్యుకేషన్ ఆకాడమి ఆధ్వర్యంలో తల్లి పాల ప్రాముఖ్యత మహిళా సమాఖ్యల్లో ఆరోగ్య ఉప కమిటీ సభ్యులకు, హెల్త్ సీఆర్పీలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. పుట్టిన శిశువులకు అర్ధగంట లోపు తల్లి ముర్రుపాలు పట్టిస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు.



సదస్సులో మాట్లాడుతున్న కర్లపాటి

దేవీ ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతాలు

జగ్గయ్యపేట:పట్టణంలో పలు దేవీ ఆలయాల్లో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. అద్దాలబజార్‌లో వేంచేసియున్న మహాలక్ష్మీ అమ్మవారి వెండి దేవాలయ ప్రాంగణంలో సువాసినీ స్త్రీలచే సామూహిక వరలక్ష్మీ వ్రతాలు జరిగాయి. మహిళలతో అద్దాల బజార్ ప్రాంతం కిక్కిరిసిపోయింది. ధర్మశాస్త అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో వేంచేసియున్న అష్టలక్ష్మీ సహిత శ్రీవైభవలక్ష్మీ అమ్మవారి ఉపాలయంలోను భరద్వాజశర్మ ఆధ్వర్యంలో పీ.మురళీ, చిట్టా ప్రసాద్‌లు మహిళలతో సామూహిక కుంకుమార్చనలు జరిపించారు. విజయవాడ రోడ్డులో గల సంతాన వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో ప్రధాన అర్చకులు శ్రీరంగం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చనలు, వెండి పుష్పాలతో అమ్మ వారికి అష్టోత్తర శతనామార్చనలు నిర్వహించారు. ఆండాళ్ గోష్టి సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. రైల్వేకట్ట అవతల వేంచేసియున్న శ్రీనాగలక్ష్మీ అమ్మవారి దేవస్థానం, దుర్గాపురం శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వారి దేవస్థానం, నకాసిబజార్‌లో శ్రీకనకదుర్గ అమ్మవారి దేవస్థానం, చెరువుబజార్‌లో ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు విశేషంగా అలంకరించిన దేవీ రూపాలను దర్శించుకున్నారు.



శివాలయంలో పార్వతిదేవి అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహిస్తున్న అర్చకులు

పెనుగంచిప్రోలు: వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతమ్మ దేవస్థానంతోపాటు శివాలయం, పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.



పెనుగంచిప్రోలులోని నరసింహ స్వామి కోవెలలో ప్రత్యేక అలంకరణలో లక్ష్మీదేవి

శ్రావణమాసానికి విశిష్ట స్థానం


జగ్గయ్యపేటరూరల్: హిందు సాంస్కృతిక సంప్రదాయాలలో శ్రావణమాసానికి విశిష్టమైన స్థానం ఉందని, ఈ మాసంలో దైవాన్ని ప్రార్థిస్తే సకల సుఖాలు చేరుతాయని బలుసుపాడు గురుదామ్ వ్యవస్థాపకుడు, తాత్వీకులు గెంటేల వెంకటరమణ అన్నారు. శుక్రవారం వెంకట రమణ, వసంత లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో గురుదామ్‌లో వరలక్ష్మీ వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులకు అనుగ్రహ భాషణ చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో వరలక్ష్మీ అమ్మవారిని ప్రతిష్ఠించి సుహాసిని మహిళలచే శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



పూజలు నిర్వహిస్తున్న రమణ దంపతులు

బ్లాక్ బోర్డుపై వరలక్ష్మీ చిత్రం

పట్టణానికి చిత్రకారుడు, ఫోటో గ్రాఫర్ వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఓ ప్రైవేట్ స్కూల్‌లో బ్లాక్ బోర్డుపై చాక్ పీస్‌తో వరలక్ష్మీ చిత్రాన్ని గీశారు. స్కూల్ విద్యార్థులను ఎంతగానో ఆకర్షించింది. - **జగ్గయ్యపేట**



ర్యాగింగ్‌ను ఉపేక్షించేది లేదు

- ఎదిగే సమయంలో తప్పుటడుగులు వేస్తే అంతే
- తాత్కాలిక ఆకర్షణలకు లొంగిపోవద్దు
- ఫ్రెషర్స్‌డేలో విద్యార్థుల ఆటా పాటా
- విశ్వభారతి ఫ్రెషర్స్‌డేలో సీఐ నాయుడు



వేడుకల్లో ప్రసంగిస్తున్న సీఐ నాయుడు



గాల్లో తేలినట్టుందే.. పాటకు గాల్లోకి లేసి స్టెప్పులు వేస్తున్న విద్యార్థులు



చిందులేస్తున్న విద్యార్థినీలు

జగ్గయ్యపేట:జీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగే సమయంలో తప్పుటడుగులు వేస్తే జీవితాంతం బాధపడాల్సి వస్తోందని జగ్గయ్యపేట సీఐ వీవీవీఎల్ నాయుడు అన్నారు. విద్యార్థులు మొబైల్స్‌కు దూరంగా ఉండాలని, దినపత్రికలు ప్రతి రోజు చదవాలని కోరారు. స్థానిక జేఆర్సీ నిర్వహణలోని విశ్వభారతి డిగ్రీ కళాశాల విద్యార్థులు వెల్‌కం పార్టీ శుక్రవారం జేఆర్సీ కళాశాల ప్రాంగణంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ నాయుడు మాట్లాడుతూ ఏ రూపంలో ఉన్నా ర్యాగింగ్‌ను సహించేది లేదని చెప్పారు. ఇంట్లో తల్లిదండ్రులకు చెబితే బాధపడతారనో, అనుమానిస్తారోననో భయపడాల్సిన అవసరం లేదని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఫోన్ సమాచారం ఇచ్చిన పేర్లు గోప్యంగా ఉంచి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎదిగే వయస్సులో ప్రేమ పేరుతో ఆకర్షణకు లోనై దగాపడ్డ యువతులు ఎందరో ఉన్నారని, చట్ట ప్రకారం మేజర్‌లని చెప్పి తల్లిదండ్రులను ధిక్కరించిన వారు తర్వాత పశ్చాత్తాప పడిన ప్రయోజనం ఉండదన్నారు. తల్లిదండ్రులను మించిన శ్రేయోభిలాషులు ఉండరని గుర్తెరగాలని విద్యార్థులను కోరారు. కళాశాల ఛైర్మన్ రంగాపురం నరసింహారావు, సెక్రటరీ సీఏ బదరీనారాయణలు మాట్లాడుతూ కళాశాలను చక్కటి సుహృద్భావ వాతావరణంలో నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ జే.వెంకటేశ్వర్లు, జె.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక పోటీలు అలరించాయి. ఉల్లాసంగా, ఉత్సాహంగా సీనియర్లు జూనియర్ డిగ్రీ విద్యార్థులకు శుభస్వాగతం పలికారు.

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం
● జయసంతోషిమాత (ఇండేన్)	30.7.17వరకు	08654 - 222359 223492	9848824365
● అన్నపూర్ణ (హెచ్‌పీ)	31.7.17 వరకు	225500, 225400	9666023456
● శ్రీరామసత్య (ఇండేన్)	2.8.17 వరకు	08654 - 225666	9848824365

జగన్ నేర మనస్తత్వం బట్టబయలు

టీడీపీ నేతలు సుబ్బారావు, రాఘవ ధ్వజం



మాట్లాడుతున్న మాజీ చైర్మన్ సుబ్బారావు, టీడీపీ ఫ్లోర్ లీడర్ రాఘవ తదితరులు



జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న తెలుగుయువత నేతలు



గఫూర్, ఏఎంసీ వైస్‌చైర్మన్

జగ్గయ్యపేట:నంద్యాల వేదికగా జగన్ తన నేర మనస్తత్వాన్ని మరోసారి బయటపెట్టుకున్నాడని మాజీచైర్మన్ శ్రీరాం సుబ్బారావు, టీడీపీ ఫ్లోర్‌లీడర్ యలమంచిలి రాఘవాలు ధ్వజమెత్తారు. శుక్రవారం ఎమ్మెల్యే తాతయ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జగన్ అనుచిత వ్యాఖ్యలపై మండిపడ్డారు. పీకల్లోతు కష్టాల్లో ఉన్న రాష్ట్రంలో పోలవరం, పట్టిసీమల ద్వారా రాయలసీమ జిల్లాలకు నీరు అందిస్తున్నందుకా, పెన్షన్ మొత్తాన్ని పెంచి కోట్ల కుటుంబాల్లో చిరునవ్వులు తెచ్చినందుకా, డ్వాక్రా, రైతు రుణమాఫీలు చేసినందుకా, రాజధానికి రూపాయి ఖర్చు లేకుండా 33వేల ఎకరాలు భూమిని సమీకరించినందుకా ఎందుకు చంద్రబాబును రోడ్డుపై కాల్చాలని ప్రశ్నించారు. జగన్ శాడిజం పరాకాష్టకు చేరిందని ప్రశాంతమైన నంద్యాలలో చిచ్చు పెట్టాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి పదవీ కోసం తండ్రి మత కల్లోలాలు సృష్టిస్తే, కొడుకు ఏకంగా సీఎంగా ఉన్న వ్యక్తులను హతమార్చి పదవి పొందాలని దుర్మార్గపు ఆలోచన చేస్తున్నాడని దుయ్యబెట్టారు. ఆర్యవైశ్యుల పెద్ద దిక్కు రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దింపే వరకు నిద్రపోని జగన్ ఇప్పుడు ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానంటే ఆర్యవైశ్యులు నమ్మరని రాష్ట్ర ఆర్యవైశ్య వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు చారుగుండ్ల కొండా అన్నారు. సమావేశంలో కౌన్సిలర్ కొర్రకూటి సైదులు, మారేపల్లి శౌరి, ఇజాజ్, అక్బర్, కె.వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పైశాచిక జగన్‌ను ప్రజలు బహిష్కరించాలి

పైశాచిక మనస్తత్వం కలిగిన ప్రతిపక్ష నేత జగన్‌ను ప్రజలు బహిష్కరించాలని జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు వెల్ది శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కనపర్తి వంశీకృష్ణలు పిలుపు నిచ్చారు. జగ్గయ్యపేట మండలంలో షేర్‌మహ్మద్ పేట వద్ద శుక్రవారం టీడీపీ కార్యకర్తలతో కలిసి జగన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. జగన్ లాంటి వ్యక్తి రాజకీయాల్లో కొనసాగితే రాష్ట్రం సర్వనాశనం అవుతుందని అన్నారు. జగన్ మానసిక పరిస్థితి బాగాలేదని, పార్టీ నేతలు ఇప్పటికైనా అతనిని దింపేయాలని డిమాండ్ చేశారు.

హైకోర్టు సుమోటోగా కేసు నమోదు చేయాలి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కాల్చి చంపినా తప్పులేదని ప్రతిపక్ష నేత జగన్ చేసిన వ్యాఖ్యలను హైకోర్టు సుమోటోగా స్వీకరించి అతనిపై చర్యలు తీసుకోవాలని ఏఎంసీ వైస్‌చైర్మన్ గఫూర్ డిమాండ్ చేశారు. ముస్లిం రిజర్వేషన్లు పేరుతో ముస్లింలను చీల్చిన నాటి సీఎం వైఎస్, కోర్టుకు వెళ్లేలా రిజర్వేషన్లు పొందని ముస్లింను రెచ్చ గొట్టి రిజర్వేషన్లు రద్దు చేయించారని ఆరోపించారు. ఇవన్ని చూస్తుంటే జగన్ మానసికి పరిస్థితిపై అనుమానాలు వస్తున్నాయని వెంటనే రాజకీయాల నుంచి బహిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు.

బాధ్యతగల నేత మాట్లాడవలసిన మాటలుకావు

పెనుగంచిప్రోలు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి చేసి ఆరోపణలను ఎంపీపీ వెల్ది జ్యోతి, జడ్‌పీటీసీ గింజుపల్లి శ్రీదేవి, జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు వెల్ది శ్రీనివాస్‌లు తీవ్రంగా ఖండించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బాధ్యతగల ప్రతిపక్ష నేతగా ఉండి రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై అడ్డగోలుగా మాట్లాడటం ఎంతమాత్రం మంచిపద్ధతి కాదన్నారు. రాష్ట్రం విడిపోయి పీకలోతు అప్పుల్లో కూరుకుపోయి ఉన్నప్పటికీ తన తెలివి తేటలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో చంద్రబాబునాయుడు దూసుకుపోతున్నారన్నారు. నవ్యాంధ్ర నిర్మాణాన్ని ప్రపంచంలోని పలు దేశాల ప్రముఖులు హర్షిస్తున్నారని, ఆలాంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును నడిరోడ్డుపై కాల్చాలనడం జగన్మోహనరెడ్డికి ఎంతమాత్రం తగదని హితవు పలికారు. ఇప్పటికైన ముఖ్యమంత్రిపై చేసిన ఆరోపణలను జగన్మోహనరెడ్డి వెనక్కి తీసుకోవాలని లేకపోతే రాష్ట్ర ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని వెల్ది జ్యోతి, గింజుపల్లి శ్రీదేవి, వెల్ది శ్రీనివాస్‌లు హెచ్చరించారు.



మాట్లాడుతున్న ఎంపీపీ, జడ్‌పీటీసీ సభ్యులు

ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామాకు డిమాండ్

జగ్గయ్యపేట: టీడీపీలోకి ఫిరాయించిన 21 మంది వైసీపీ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను డిమాండ్ చేశారు. శుక్రవారం మాట్లాడుతూ చంద్రబాబు అడ్డదారిలో వైసీపీ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్నారని, కాని జగన్ ఎమ్మెల్సీ పదవికి శిల్పాను రాజీనామా చేయించి పార్టీలోకి తీసుకుని సత్సంప్రదాయాన్ని నెలకొల్పారని ప్రశంసించారు. ప్రజలను అలవికాని హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన చంద్రబాబుకు ఏ శిక్ష విధించినా తప్పులేదని జగన్ వ్యాఖ్యలను పరోక్షంగా సమర్థించారు.

రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 34, వంగ 32, వంగ (గుండ్రం)24, బెండ 18, పచ్చిమిర్చి 25, బజ్జీమిర్చి 20, కాకర 19, బీర 10, క్యాబేజి 16, క్యారెట్ 48 దొండ 14, బంగాళాదుంప 14, ఉల్లిపాయలు 20, గోరుచిక్కుళ్లు, 22, దోస 16, సొర 9/8, పొట --, అరటి (పెద్దది/చిన్నది)7/6, చిక్కుళ్లు 28, చామదుంప 26, మునగ 5/4, ఆకుకూరలు 2.50, కంద 25, బీట్‌రూట్ 24, కీర దోస 20 ఫ్రెంచ్ బీన్స్ 47, కాప్సికం 46, బఠాణి కాయలు--, ఆకాకర --, కూర గుమ్మడి 16, బూడిద గుమ్మడి 16, చిలకడదుంప 25, విడి గోంగూర 40, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి) 14/12, బొప్పాయి 22, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది) 10/5, పొదీన (పెద్దది/చిన్నది) 7/3, ముల్లంగిదుంప --, పచ్చిమామిడి (పెద్దది/చిన్నది) 10/8, కోడిగుడ్డు -1 రూ.3.35.

ఎమ్మెల్యే చొరవతో రైతులకు 9 గంటల విద్యుత్ సరఫరా

పెనుగంచిప్రోలు: ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ చొరవతో మండలంలోని రైతులకు 9గంటల పాటు విద్యుత్‌ను ట్రాన్స్‌కో అధికారులు అందిస్తున్నారు. బుధవారం పెనుగంచిప్రోలు మీ ఇంటికి మీ భూమి గ్రామసభకు హాజరైన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ దృష్టికి పలువురు రైతులు కలిసి వ్యవసాయానికి ఏడుగంటలపాటు విద్యుత్ సరఫరా జరుగుతుందని, బోర్ల కింద నాట్లు ముమ్మరంగా జరుగుతున్నందున రైతులు ఇబ్బందులు పడుతున్నారని, పలువురు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. రైతుల బాధను అర్థం చేసుకున్న శ్రీరాం రాజగోపాల్ పెనుగంచిప్రోలు మండలంలో వ్యవసాయ రంగానికి 9గంటలు విద్యుత్ సరఫరా చేయాలని ట్రాన్స్‌కో ఉన్నతాధికారులతో చర్చించి ఒప్పించారు. దీంతో రెండురోజుల నుంచి మండలంలో వ్యవసాయానికి 9గంటల పాటు విద్యుత్ సరఫరా జరగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేసి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

జగ్గయ్యపేట:పట్టణంలో బంగారుపేటలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో మహిళలకు ఇంట్లో జరిగేందుకు అవకాశం ఉన్న అగ్ని ప్రమాధాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇంట్లో సర్వసాధారణంగా గ్యాస్ లీక్ కావటం వల్ల ప్రమాధాలు జరుగుతాయని, పొయ్యి మీద వంట చేసేటప్పుడు దగ్గరఉండి చేయాలని అగ్నిమాపకశాఖాధికారి ఆంజనేయులు చెప్పారు. గ్యాస్ లీక్ అయినపుడు ఏ విధంగా నియంత్రించాలి, మంటలు అంటుకున్నప్పుడు పారిపోకుండా నేలపై పోర్లాలని సూచించారు. కరెంటు వైరింగ్ నాణ్యమైన వైర్లతో చేయించాలని, ఐఎస్ఐ మార్కు ఉన్న సామగ్రిని వాడాలని, లూజ్ కనెక్షన్లను సరిచేయించుకోవాలని సూచించారు. ప్రతి నెల తొలి శుక్రవారం గృహిణిలకు ప్రమాధాలపై అవగాహన కల్పిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

7న అమ్మవారి ఆలయం మూసివేత

పెనుగంచిప్రోలు: చంద్రగ్రహణాన్ని పురస్కరించుకుని ఈ నెల 7వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంటకు తిరుపతమ్మ దేవస్థానం మూసివేసి 8వ తేదీ ఉదయం ఐదుగంటల నుంచి భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించ నున్నట్లు ఈవో రఘునాథ్ చైర్మన్ కర్ల వెంకటనారాయణలు తెలిపారు. భక్తులు గమనించాలని ఈవో, చైర్మన్‌లు ఒక ప్రకటనలో తెలియజేశారు.

గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?

జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు

1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హల్లీ సి) హోక్‌బెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా
సి) హివియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హివియా

7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం



8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ల తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం
సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిలాలిస్
సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు
సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ....
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్
సి) జిబ్బరెల్లిన్ డి) అబ్‌సైసికామ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం
సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ....
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క
బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క
సి) బీటా కెరోటిన్‌ను కలిగిన జన్యుపరివర్తన మొక్క
డి) పైవన్నీ



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతి నామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మొతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు
సి) 200 - 300 సంవత్సరాలు
డి) 100 - 150 సంవత్సరాలు

26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 35.9°C
బి) 25°C
సి) 42.9°C డి) 51°C



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 125°F బి) 84 - 92°F
సి) 100 - 102.5°F డి) 110 - 114°F
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 99.5° - 101,5°F బి) 82° - 85°F
సి) 74.3° - 76.5°F డి) 105° - 107°F
29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా.
సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా.
సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా

35. 'గుడ్లగూబ' ఒక ....
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) అకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపోడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం
సి) ఉభయచరం డి) అకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330
సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296
సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువులో రథనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్
సి) డెవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుడాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.

1. ఉల్లి	ఎ. కొమ్ము
2. బంగాళదుంప	బి. లశునం
3. అల్లం	సి. దుంపకాండం
	డి. కందం

ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?

మొక్క	- క్రోమోజోముల సంఖ్య
1. ఉల్లి	- 16
2. వరి	- 24
3. యాపిల్	- 34

ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

సమాధానాలు

		17) డి	27) సి	37) ఎ	47) సి
1) ఎ	9) సి	18) ఎ	28) ఎ	38) డి	48) డి
2) డి	10) ఎ	19) సి	29) సి	39) బి	49) డి
3) సి	11) బి	20) సి	30) ఎ	40) ఎ	50) ఎ
4) డి	12) బి	21) బి	31) బి	41) బి	51) డి
5) బి	13) బి	22) ఎ	32) డి	42) ఎ	52) బి
6) బి	14) బి	23) డి	33) బి	43) సి	53) డి
7) ఎ	15) ఎ	24) సి	34) సి	44) ఎ	54) ఎ
8) బి	16) సి	25) సి	35) ఎ	45) ఎ	55) సి
		26) ఎ	36) సి	46) సి	

అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబిఏ కోర్సుల్లో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.
ఆఫర్ చేస్తున్న కోర్సులు: ఎంబిఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
ఎంబిఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)
ప్రవేశం: టిఎస్‌ఐసెట్-2017 ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 11, 2017
రాత పరీక్ష తేదీ: ఆగస్టు 13, 2017
వెబ్‌సైట్: http://www.ouadmissions.com/

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
వయసు: 17-25 సంవత్సరాలు
దరఖాస్తు: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
పిన్: 500028.

బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
సీట్ల సంఖ్య: 30
అర్హత: 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
వయసు: 26 సంవత్సరాలు
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 3, 2017
వెబ్‌సైట్: http://www.barc.gov.in/

జెఎన్‌టియు

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబిఏ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
సీట్ల సంఖ్య: 20
అర్హత: 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1,000
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
వెబ్‌సైట్: http://jntuh.ac.in/admissions
చిరునామా: డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

స్కాలర్‌షిప్

రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్

న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన **'మెరిట్ స్కాలర్‌షిప్స్'**నకు ప్రకటన విడుల చేసింది. ఇందుకు ఎంహెచ్ఆర్‌డి సహకారాన్ని అందిస్తోంది.
శాన్‌స్క్రిట్/ పాళీ/ ప్రాకృత్‌లను మెయిన్/ ఆప్షనల్ సబ్జె క్టులుగా శాన్‌స్క్రిట్ పాఠశాల/ శాన్‌స్క్రిట్ మహా విద్యా లయ/ శాన్‌స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నవా రు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(మొదటి సంవ త్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బిఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారధి/ పిహెచ్‌డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 30
అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10
వెబ్‌సైట్: www.sanskrit.nic.in, www.scholarship.rsks.in

'కర్షక మిత్ర' ద్వారా రైతులకు రుణాలు : రవిశంకర్

నందిగామ: కర్షక మిత్ర పథకం ద్వారా కేడీసీసీ బ్యాంక్ పెద్దయెత్తున రుణాలు అందజేస్తుందని కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ అన్నారు. బ్యాంక్‌లో శుక్రవారం ఐదుగురు రైతులకు నలభై లక్షల రూపాయల కర్షక మిత్ర రుణాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పది నెలల కాలంలో 96 మంది రైతులకు కర్షక మిత్ర ద్వారా 6.68 కోట్ల రూపాయలు రుణాలు అందజేసినట్లు తెలిపారు. భూముల కొనుగోలు చేసి 13 సంవత్సరాలు దాటిన రైతులకు కర్షక మిత్ర ద్వారా పెద్దయెత్తున రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంక్ మేనేజర్ వరప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జీవో 279ను తక్షణమే రద్దు చేయాలి

● కార్మికుల ఆందోళన

నందిగామ: మునిసిపల్ కార్మికులకు నష్టం కలిగించే 279 జీవోను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి కటారపు గోపాల్ డిమాండ్ చేశారు. కార్మికులు మునిసిపల్ కార్యాలయం శుక్రవారం ఎదుట ఆందోళన చేపట్టారు. గోపాల్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులను కాంట్రాక్టర్ చేతుల్లో పెట్టి వారి ప్రయోజనాలకు భంగం కలిగించడం మానుకోవాలన్నారు. ఈ విధానం వల్ల కార్మికులపై పాలకవర్గానికి నియంత్రణ ఉండదన్నారు. దీని వల్ల జవాబుదారీతనం లోపిస్తుందన్నారు. పెట్టుబడిదారులకు లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం జీవోను అమలు చేస్తుందన్నారు. తక్షణమే ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.


మునిసిపల్ కార్యాలయం ఎదుట పారిశుధ్య కార్మికుల ఆందోళన

పేకాట శిబిరాలపై పోలీసుల దాడులు

వీరులపాడు: పెద్దాపురంలో పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్టు చేసి వారి వద్దనుంచి వెయ్యి రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పరిమి కిషోర్ తెలిపారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ స్థానికుల సమాచారం మేరకు దాడి చేశామన్నారు.

పరిటాల పరిధిలో..

కంచికచర్లరూరల్: పరిటాల పరిధిలో పేకాట శిబిరంపై కంచికచర్ల పోలీసులు దాడులు చేసి 78,550 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కె.ఈశ్వరరావు శుక్రవారం తెలిపారు. జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో రాత్రి 8.30 గంటల ప్రాంతంలో సిబ్బందితో కలసి శిబిరంపై దాడిచేసి ఆరుగురు వ్యక్తులను, నాలుగు బైక్‌లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సమస్యలు పరిష్కరించేందుకే మీఇంటికి మీభూమి

నందిగామరూరల్: రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో మీఇంటికి, మీభూమి చేపట్టిందని మండల టీడీపీ అధ్యక్షుడు, జన్మభూమి కమిటీ సభ్యుడు చిరుమామిళ్ల శ్రీనివాసరావు అన్నారు. చందాపురంలో శుక్రవారం గ్రామసభ జరిగింది. చిరుమామిళ్ల మాట్లాడుతూ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 29 మంది రైతులు దరఖాస్తులు అందజేశారు. తహసీల్దార్ ఎస్.శ్రీరామకృష్ణ, సర్పంచ్ గుమ్మా సుశీల, ఉపసర్పంచ్ గద్దె విశ్వనాథం, ఈపూరి వినోద్, ఉన్నం అప్పారావు, ఆర్ఐ వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.


దరఖాస్తులు అందజేస్తున్న రైతులు


కంచికచర్లలో జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నాయకులు


నందిగామలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

జగన్ వ్యాఖ్యలపై టీడీపీ నిరసన జ్వాలలు

నందిగామ: అవినీతి కేసుల్లో పీకల్లోతు ఇరుక్కుపోయిన జగన్ తన బురదను ఇతరులపై చల్లే ప్రయత్నం చేయడం మానుకోవాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. స్థానిక విలేకర్లతో శుక్రవారం మాట్లాడుతూ నంద్యాల సభలో జగన్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాష్ట్రాన్ని దోచిన జగన్ నిజాయితీకి మారుపేరైన చంద్రబాబును విమర్శించడం తగదన్నారు. ప్రతిపక్ష హోదాకు తలవంపులు తీసుకువచ్చే జగన్‌ను ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రతిపక్ష నాయకుడు జగన్‌పై కేసు నమోదు చేయాలని టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు కొంగర నరేంద్ర డిమాండ్ చేశారు. చంద్రబాబును కాల్చి చంపాలన్న వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం జగన్ దిష్టిబొమ్మను గాంధీ సెంటర్‌లో దహనం చేశారు. నాయకులు ఈపూరి వినోద్, కొంగర శ్రీకాంత్ దారెల్లి కోటి, కోట సూర్యనారాయణ, అచ్చి చినబాబు, మాగల్లు శివ పాల్గొన్నారు.

జగన్‌ను తక్షణమే అరెస్టు చేయాలని మండల టీడీపీ అధ్యక్షుడు చిరుమామిళ్ల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. విలేకర్లతో మాట్లాడుతూ నంద్యాల ఎన్నికలో ప్రజలు బుద్ధి చెపుతారన్నారు.

ప్రజలు తగిన బుద్ధిచెబుతారు..

కంచికచర్లరూరల్: సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగన్ దిష్టిబొమ్మను కంచికచర్ల జాతీయ రహదారిపై శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు దహనం చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ అధికార దాహంతో జగన్ మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కోగంటి బాబు, ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు నన్నపనేని నరసింహారావు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేమా వెంకట్రావు, సర్పంచ్ సూర్యదేవర శ్రీనివాసరావు, వెలగా తిరుపతిరావు, నరసింహారావు, గోగినేని అమర్‌నాథ్, బత్తుల విజయలక్ష్మి, గుత్తా ఓంకార్, షేక్ జాని పాల్గొన్నారు.

క్షీరాభిషేకం..

చందర్లపాడు: జగన్‌కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు అన్నారు. చందర్లపాడులో శుక్రవారం గాంధీజీ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కోట వీరబాబు మాట్లాడుతూ జగన్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. మండల టీడీపీ అధ్యక్షుడు మేకల సుధాకర్, గుడిమెట్ల స్కీం అధ్యక్షుడు మన్నెం సాంబశివరావు, డీసీ వైస్ చైర్మన్ కట్టా అప్పారావు, వార్డు సభ్యులు మన్నెం శ్రీనివాసరావు, నెలకుర్తి వెంకట్రావు, మాజీ సర్పంచ్ గడుపూడి వీరప్రసాద్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కల్లూరి గోవిందరావు, మైనార్టీ నాయకులు షేక్ సైదా ఎంపీటీసీ బొందల రామకృష్ణ పాల్గొన్నారు.

జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ జగన్ తన వైఖరి మార్చుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి

కంచికచర్ల: జగన్ వ్యాఖ్యలపై కంచికచర్ల ఎంపీపీ వేల్పుల ప్రశాంతి ఆగ్రహం వ్యక్తంచేశారు. హుందాతనం మర్చిపోయి నోటికొచ్చినట్లు మాట్లాడటం తగదన్నారు. జగన్‌పై ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జగన్‌కు అర్హతలేదు..

వీరులపాడు : రాష్ట్రాన్ని నిలువునా దోచుకున్న వైఎస్సార్ తనయుడు జగన్మోహనరెడ్డికి ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించే అర్హత లేదని కడియాల నరసింహారావు, ఏఎంసీ డైరెక్టర్ కొండ్రగుంట శ్రీనివాస్‌కుమార్ అన్నారు. నలమల ఉమామహేశ్వరరావు, ఎంపీపీ జయపాల్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పసుపులేటి పుల్లారావు, గురజాల అజయ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు నాగవరపు రాజు, మండల తెలుగుయువత అధ్యక్షుడు మల్లిడి మధు పాల్గొన్నారు.


ఆనంద్‌ను సన్మానిస్తున్న మల్లాది దాసు

మార్కెటింగ్ కమిషనర్‌కు సత్కారం

నందిగామ: నూతనంగా బాధ్యతలు చేపట్టిన మార్కెటింగ్ కమిషనర్ శామ్యూల్ ఆనంద్‌ను ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మల్లాది దాస్ కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. గుంటూరులో శుక్రవారం ఆయన కార్యాలయానికి వెళ్లిన సంఘం నాయకులు ఆయన్ను సత్కరించారు. దాస్ మాట్లాడుతూ పదోన్నతులు, సీనియారిటీ లిస్ట్‌తో పాటు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సంఘం నాయకులు కె.శ్రీనివాసరావు, పి.సుధాకర్, మంజుల, వి.భాస్కరరావు, గోవింద్, సుబ్బారావు, ప్రసాద్, సుమన్, కోటయ్య, జాన్సిరాణి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

జగన్మాత నామస్మరణతో మార్మోగిన పట్లగిరిగట్టు

నందిగామరూరల్: పల్లగిరి గట్టు జగన్మాత నామస్మరణతో మార్మోగింది. శ్రావణ మాస మహోత్సవాల్లో భాగంగా రెండో శుక్రవారం పల్లగిరి గట్టుపై వెంచేసియున్న కనకదుర్గ, కనకమహాలక్ష్మి, జ్ఞానసరస్వతి త్రిమాతల ఆలయాలో భక్తులతో కిటకిటలాడింది. అర్చకులు రాజేష్ శర్మ ఆధ్వర్యంలో జగన్మాతలకు విశేష పూజలు, కుంకుమార్చన, మూలమంత్ర హోమాది క్రతువులు పూజలు జరిగాయి. కార్యక్రమంలో భక్తులు పెద్దయెత్తున పాల్గొన్నారు. ఆదివారం శ్రావణ పౌర్ణమి సందర్భంగా జరిగే అమ్మవారి బోనాల కార్యక్రమంలో మహిళలు పెద్దయెత్తున పాల్గొనాలని ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాసరావు, కమిటీ చైర్మన్ అనుమోలు జనార్ధనరావులు కోరారు.

దుస్తుల పంపిణీ

నందిగామ: పట్టణంలోని ఆంధ్రాసూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల రెండవ వార్షికోత్సవం పురస్కరించుకొని పేద మహిళలకు చీరెలు వితరణ చేశారు. శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ కార్యదర్శి డాక్టర్ లక్ష్మీకాంత్ దంపతులు మహిళలకు చీరెలు పంపిణీ చేశారు.

వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో..

మహిళలకు చీరెలు అందజేశారు. కార్యక్రమంలో లలితా విష్ణు జ్ఞానవాహిని మహిళా మండలి సభ్యులు, వనితా క్లబ్ అధ్యక్షురాలు మారం సత్యావతి, పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
4
నందిగామ
కృష్ణా ● శనివారం 5 ఆగస్టు 2017
నందిగామ । కంచికచర్ల । చందర్లపాడు । వీరులపాడు

'కర్షక మిత్ర' ద్వారా రైతులకు రుణాలు : రవిశంకర్

నందిగామ: కర్షక మిత్ర పథకం ద్వారా కేడీసీసీ బ్యాంక్ పెద్దయెత్తున రుణాలు అందజేస్తుందని కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశకంర్ అన్నారు. బ్యాంక్‌లో శుక్రవారం ఐదుగురు రైతులకు నలభై లక్షల రూపాయల కర్షక మిత్ర రుణాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పది నెలల కాలంలో 96 మంది రైతులకు కర్షక మిత్ర ద్వారా 6.68 కోట్ల రూపాయలు రుణాలు అందజేసినట్లు తెలిపారు. భూముల కొనుగోలు చేసి 13 సంవత్సరాలు దాటిన రైతులకు కర్షక మిత్ర ద్వారా పెద్దయెత్తున రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంక్ మేనేజర్ వరప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసరావు పాలొన్నారు.

జీవో 279ను తక్షణమే రద్దు చేయాలి

● కార్మికుల ఆందోళన

నందిగామ: మునిసిపల్ కార్మికులకు నష్టం కలిగించే 279 జీవోను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని సీసీఎం డివిజన్ కార్యదర్శి కటారపు గోపాల్ డిమాండ్ చేశారు. కార్మికులు మునిసిపల్ కార్యాలయం శుక్రవారం ఎదుట ఆందోళన చేపట్టారు. గోపాల్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులను కాంట్రాక్టర్ చేతుల్లో పెట్టి వారి ప్రయోజనాలకు భంగం కలిగించడం మానుకోవాలన్నారు. ఈ విధానం వల్ల కార్మికులపై పాలకవర్గానికి నియంత్రణ ఉండదన్నారు. దీని వల్ల జవాబుదారితనం లోపిస్తుందన్నారు. పెట్టుబడిదారులకు లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం జీవోను అమలు చేస్తుందన్నారు. తక్షణమే ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



మునిసిపల్ కార్యాలయం ఎదుట పారిశుధ్య కార్మికుల ఆందోళన

పేకాట శిబిరాలపై పోలీసుల దాడులు

వీరులపాడు: పెద్దాపురంలో పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్టు చేసి వారి వద్దనుంచి వెయ్యి రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పరిమి కిషోర్ తెలిపారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ స్థానికుల సమాచారం మేరకు దాడి చేశామన్నారు.

పరిటాల పరిధిలో..

కంచికచర్లరూరల్: పరిటాల పరిధిలో పేకాట శిబిరంపై కంచికచర్ల పోలీసులు దాడులు చేసి 78,550 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కె.ఈశ్వరరావు శుక్రవారం తెలిపారు. జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో రాత్రి 8.30 గంటల ప్రాంతంలో సిబ్బందితో కలసి శిబిరంపై దాడిచేసి ఆరుగురు వ్యక్తులను, నాలుగు బైక్‌లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సమస్యలు పరిష్కరించేందుకే మీఇంటికి మీభూమి

నందిగామరూరల్: రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో మీఇంటికి, మీభూమి చేపట్టిందని మండల టీడీపీ అధ్యక్షుడు, జన్మభూమి కమిటీ సభ్యుడు చిరుమామిళ్ల శ్రీనివాసరావు అన్నారు. చందాపురంలో శుక్రవారం గ్రామసభ జరిగింది. చిరుమామిళ్ల మాట్లాడుతూ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 29 మంది రైతులు దరఖాస్తులు అందజేశారు. తహసీల్దార్ ఎస్.శ్రీరామకృష్ణ, సర్పంచ్ గుమ్మా సుశీల, ఉపసర్పంచ్ గద్దే విశ్వనాథం, ఈవూరి వినోద్, ఉన్నం అప్పారావు, ఆర్ఐ వెంకటేశ్వరరావు, పాలొన్నారు.



దరఖాస్తులు అందజేస్తున్న రైతులు



కంచికచర్లలో జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నాయకులు



నందిగామలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

జగన్ వ్యాఖ్యలపై టీడీపీ నిరసన జ్వాలలు

నందిగామ: అవినీతి కేసుల్లో పీకల్లోతు ఇరుక్కుపోయిన జగన్ తన బురదను ఇతరులపై చల్లే ప్రయత్నం చేయడం మానుకోవాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. స్థానిక విలేకర్లతో శుక్రవారం మాట్లాడుతూ నంద్యాల సభలో జగన్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాష్ట్రాన్ని దోచిన జగన్ నిజాయితీకి మారుపేరైన చంద్రబాబును విమర్శించడం తగదన్నారు. ప్రతిపక్ష హోదాకు తలవంపులు తీసుకువచ్చే జగన్‌ను ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రతిపక్ష నాయకుడు జగన్‌పై కేసు నమోదు చేయాలని టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు కొంగర నరేంద్ర డిమాండ్ చేశారు. చంద్రబాబును కాల్చి చంపాలన్న వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం జగన్ దిష్టిబొమ్మను గాంధీ సెంటర్‌లో దహనం చేశారు. నాయకులు ఈవూరి వినోద్, కొంగర శ్రీకాంత్ దారెల్లి కోటి, కోట సూర్యనారాయణ, అచ్చి చినబాబు, మాగల్లు శివ పాల్గొన్నారు.

జగన్‌ను తక్షణమే అరెస్టు చేయాలని మండల టీడీపీ అధ్యక్షుడు చిరుమామిళ్ల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. విలేకర్లతో మాట్లాడుతూ నంద్యాల ఎన్నికలో ప్రజలు బుద్ధి చెపుతారన్నారు.

ప్రజలు తగిన బుద్ధిచెబుతారు..

కంచికచర్లరూరల్: సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగన్ దిష్టిబొమ్మను కంచికచర్ల జాతీయ రహదారిపై శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు దహనం చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ అధికార దాహంతో జగన్ మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కోగంటి బాబు, ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు నన్నపనేని నరసింహారావు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేమా వెంకట్రావు, సర్పంచ్ సూర్యదేవర శ్రీనివాసరావు, వెలగా తిరుపతిరావు, నరసింహారావు, గోగినేని అమర్‌నాథ్, బత్తుల విజయలక్ష్మి, గుత్తా ఓంకార్, షేక్ జాని పాల్గొన్నారు.

క్షీరాభిషేకం..

చందర్లపాడు: జగన్‌కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు అన్నారు. చందర్లపాడులో శుక్రవారం గాంధీజీ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కోట వీరబాబు మాట్లాడుతూ జగన్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. మండల టీడీపీ అధ్యక్షుడు మేకల సుధాకర్, గుడిమెట్ల స్కీం అధ్యక్షుడు మన్నెం సాంబశివరావు, డీసీ వైస్ చైర్మన్ కట్టా అప్పారావు, వార్డు సభ్యులు మన్నెం శ్రీనివాసరావు, నెలకుర్తి వెంకట్రావు, మాజీ సర్పంచ్ గడుపుడి వీరప్రసాద్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కల్లూరి గోవిందరావు, మైనార్టీ నాయకులు షేక్ సైదా ఎంపీటీసీ బొందల రామకృష్ణ పాల్గొన్నారు.

జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ జగన్ తన వైఖరి మార్చుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి

కంచికచర్ల: జగన్ వ్యాఖ్యలపై కంచికచర్ల ఎంపీపీ వేల్పుల ప్రశాంతి ఆగ్రహం వ్యక్తంచేశారు. హుందాతనం మర్చిపోయి నోటికొచ్చినట్లు మాట్లాడటం తగదన్నారు. జగన్‌పై ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జగన్‌కు అర్హతలేదు..

వీరులపాడు : రాష్ట్రాన్ని నిలువునా దోచుకున్న వైఎస్సార్ తనయుడు జగన్మోహనరెడ్డికి ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించే అర్హత లేదని కడియాల నరసింహారావు, ఏఎంసీ డైరెక్టర్ కొండ్రగుంట శ్రీనివాస్‌కుమార్ అన్నారు. నలమల ఉమామహేశ్వరరావు, ఎంపీపీ జయపాల్, ఏఎంసీ ఉపాధ్యాక్షుడు పసుపులేటి పుల్లారావు, గురజాల అజయ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు నాగవరపు రాజు, మండల తెలుగుయువత అధ్యక్షుడు మల్నిడి మధు పాల్గొన్నారు.



ఆనంద్‌ను సన్మానిస్తున్న మల్లాది దాసు

మార్కెటింగ్ కమిషనర్‌కు సత్కారం

నందిగామ: నూతనంగా బాధ్యతలు చేపట్టిన మార్కెటింగ్ కమిషనర్ శామ్యూల్ ఆనంద్‌ను ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మల్లాది దాస్ కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. గుంటూరులో శుక్రవారం ఆయన కార్యాలయానికి వెళ్లిన సంఘం నాయకులు ఆయన్ను సత్కరించారు. దాస్ మాట్లాడుతూ పదోన్నతులు, సీనియారిటీ లిస్ట్‌తో పాటు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సంఘం నాయకులు కె.శ్రీనివాసరావు, పి.సుధాకర్, మంజుల, వి.భాస్కరరావు, గోవింద్, సుబ్బారావు, ప్రసాద్, సుమన్, కోటయ్య, జాన్సిరాణి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

జగన్మాత నామస్మరణతో మార్మోగిన పట్లగిరిగట్టు

నందిగామరూరల్: పల్లగిరి గట్టు జగన్మాత నామస్మరణతో మార్మోగింది. శ్రావణ మాస మహోత్సవాల్లో భాగంగా రెండో శుక్రవారం పల్లగిరి గట్టుపై వేంచేసియున్న కనకదుర్గ, కనకమహాలక్ష్మి, జ్ఞానసరస్వతి త్రిమాతల ఆలయాలో భక్తులతో కిటకిటలాడింది. అర్చకులు రాజేష్ శర్మ ఆధ్వర్యంలో జగన్మాతలకు విశేష పూజలు, కుంకుమార్చన, మూలమంత్ర హోమాది క్రతవులు పూజలు జరిగాయి. కార్యక్రమంలో భక్తులు పెద్దయెత్తున పాల్గొన్నారు. ఆదివారం శ్రావణ పౌర్ణమి సందర్భంగా జరిగే అమ్మవారి బోనాల కార్యక్రమంలో మహిళలు పెద్దయెత్తున పాల్గొనాలని ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాసరావు, కమిటీ చైర్మన్ అనుమోలు జనార్ధనరావులు కోరారు.

దుస్తుల పంపిణీ

నందిగామ: పట్టణంలోని ఆంధ్రాసూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల రెండవ వార్షికోత్సవం పురస్కరించుకొని పేద మహిళలకు చీరెలు వితరణ చేశారు. శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ కార్యదర్శి డాక్టర్ లక్ష్మీకాంత్‌దంపతులు మహిళలకు చీరెలు పంపిణీ చేశారు.

వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో..

మహిళలకు చీరెలు అందజేశారు. కార్యక్రమంలో లలితా విష్ణు జ్ఞానవాహిని మహిళా మండలి సభ్యులు, వనితా క్లబ్ అధ్యక్షురాలు మారం సత్యావతి, పాల్గొన్నారు.

నందిగామలో సినిమాలు

లక్ష్మీప్రసన్న : నక్షత్రం
విజయ : గౌతమ్‌నంద
మయూరి : ఫిదా

● కంచికచర్ల..

పీవీఆర్ సినీప్లెక్స్ : నక్షత్రం
శ్రీనివాస ఏసీ : ఫిదా

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం.
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	3 వరకు	273234	9666023456
ఇండేన్ గ్యాస్(నందిగామ)	3 వరకు	275238	9848824365

సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



నందిగామలో సింహవాహనంపై అమ్మవారు

నందిగామ: శ్రావణ మాస ఉత్సవాలను మరిడీ మహాలక్ష్మి ఆలయంలో అంగరంగ వైభంగా నిర్వహిస్తున్నారు. వేద పండితులు వై.ఎస్.శర్మ ఆధ్వర్యంలో నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించకుని అమ్మవారిని సింహ వాహనంపై ఊరేగించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

డీవీఆర్ కాలనీలో..

టీటీడీ సమరసత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు జరిగాయి. అర్చకులు సంగమేశ్వరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో హిందూ దర్మ రక్షా సమితి జిల్లా అధ్యక్షుడు వందే మాతరం అశోక్, మండల కన్వీనర్ కోణంగి శ్రీనివాసరావు, సీతారామాంజనేయ కమిటీ చైర్మన్ కరుణాకర్, రాంబాబు, కృష్ణ పాల్గొన్నారు.

దేవీ ఆలయాలో..దేవీ ఆలయాలు

నందిగామ: పట్టణంలోని పలు దేవీ ఆలయాలు శుక్రవారం భక్తులతో కిటకిటలాడాయి. వాసవీ కన్యకా పరమేశ్వరి శ్రీచక్ర మందిరం, రామలింగేశ్వరస్వామి ఆలయాల వద్ద తెల్లవారుజామును నుంచి మహిళలు బారులు తీరి జగన్మాతకు కుంకుమార్చనలు చేశారు.



వరలక్ష్మీదేవిగా శుక శ్యామలాంబ

ఆలయాలలో అమ్మవార్లు వరలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. అర్చకులు వీరభద్రాచార్యులు మూలమంత్ర హోమాలు నిర్వహించారు.

పట్టణాన్ని నందనవనం చేద్దాం

● మున్సిపల్ చైర్‌పర్సన్ పద్మావతి

నందిగామ: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పట్టణాన్ని నందన వనంలా తీర్చిదిద్దాలని మునిసిపల్ చైర్‌పర్సన్ యరగొర్ల పద్మావతి కోరారు. 14వ వార్డులో వనం, మనం కార్యక్రమంలో భాగంగా పెద్దయెత్తున మొక్కలు నాటారు. ఆమె మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు ప్రజలు మొక్కలు నాటాలన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి దాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ప్రతి ఇంటి ముందుకు మొక్కలు నాటి పచ్చదనాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రాటకొండ కోటేశ్వరరావు, కౌన్సిలర్ కొండూరు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న మునిసిపల్ చైర్‌పర్సన్ పద్మావతి

చెవిటికల్లులో మీ ఇంటికి మీభూమి

కంచికచర్లరూరల్: భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మీ ఇంటికి మీభూమిని రైతులు వినియోగించుకోవాలని జడ్‌పీటీసీ సభ్యుడు కోగంటి బాబు అన్నారు. చెవిటికల్లులో శుక్రవారం మాట్లాడుతూ పైసా ఖర్చు లేకుండా రెవెన్యూ రికార్డుల్లో తప్పులను సరిదిద్దుకోవచ్చునన్నారు. రైతుల నుంచి మొత్తం 14 దరఖాస్తులు అందాయి. రైతులకు పట్టాదారుపాసుపుస్తకాలు అందజేశారు. తహసీల్దార్ విజయకుమార్, సర్పంచ్ బి.శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు బుడ్డి సత్యానారాయణ, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ అమీర్, ఆర్ఐ నాగుల్‌మీరా, ఉపసర్పంచ్ మంగిశెట్టి ఏడుకొండలు పాల్గొన్నారు.

వెల్లంకిలో ...

వీరులపాడు : రైతుల కోసం ఏర్పాటు చేసిన మీ ఇంటికి మీ భూమిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రాజకుమారి పేర్కొన్నారు. వెల్లంకిలో శుక్రవారం తహసీల్దార్ మాట్లాడుతూ భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. సొసైటీ మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పక్కాగృహాలు సకాలంలో నిర్మించుకోవాలి

● గ్రామసభలో ఎంపీడీవో వై.పి.రెడ్డి

కంచికచర్లరూరల్: పక్కాగృహాలు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో నిర్మించుకోవాలని ఎంపీడీవో వై.పి.రెడ్డి కోరారు. కీసర గ్రామంలో అర్హులైన లబ్ధిదారుల జాబితా తయారు చేసేందుకు శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న వారి అర్హతలను పరిశీలించారు. సర్పంచ్ పరిటాల దివ్య మాట్లాడుతూ ఇంతకు ముందు బేస్‌మెంట్‌లెవల్ ఆగిపోయిన లబ్ధిదారులకు బిల్లులు చెల్లించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ వీరభద్రరావు, ఏఈ శివాజీ, పంచాయతీ కార్యదర్శి రాజారావు, వీఆర్వో సతీష్, పరిటాల రాము పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో రెడ్డి, హౌసింగు డీఈ వీరభద్రరావు

గూడెంమాధవరంలో..

వీరులపాడు : ప్రతి పేదవానికి కూడు, గూడు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీపీ జయపాల్ అన్నారు. గూడెంమాధవరంలో శుక్రవారం సర్పంచ్ బండి మురళి అధ్యక్షతన గృహ నిర్మాణాలకు సంబంధించి గ్రామసభ నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ ఇళ్లులేని పేదలను గుర్తించడం జరిగిందన్నారు. ఎంపీడీవో కె. రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి షేక్ ఇమామ్‌సాహెబ్, హౌసింగ్ ఏఈ ప్రకాశరావు పాల్గొన్నారు.

రైతు బజార్‌లో బియ్యం దుకాణం

● ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ లక్ష్మీనారాయణ

కంచికచర్లరూరల్: పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరకు బియ్యం అందించాలన్న లక్ష్యంతో బియ్యం స్టాల్‌ను ఏర్పాటు చేసినట్లు ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రైతుబజార్‌లో ఏర్పాటు చేసిన బియ్యం స్టాల్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ బయట మార్కెట్లో బియ్యం ధర చాలా ఎక్కువగా ఉందని, రైతుబజార్‌లో మాత్రం కిలో 30 రూపాయలకు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్డుపై ఐదు కిలోల వరకు ఇస్తారని, కంచికచర్ల, వీరులపాడు మండలాలకు చెందిన తెల్లకార్డుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పౌరసరఫరాల అధికారి రంగారావు, వీఆర్వో సురేష్, రైతుబజార్ ఈవో ఎస్. రవికుమార్ పాల్గొన్నారు.



బియ్యం అందజేస్తున్న ఏఎంసీ చైర్మన్ లక్ష్మీనారాయణ

రైతుబజార్ల ధరలు

	నందిగామ	కంచికచర్ల
టమాటో	33	32
వంగ	30	30
బెండ	18	18
పచ్చిమిర్చి	25	25
బజ్జీ మిర్చి	18	18
కాకర	16	16
బీర	9	8
కాలిఫ్లవర్	16	15
క్యాబేజి	14	15
క్యారెట్	50	50
దొండ	14	15
బంగాళ దుంప	14	14
ఉల్లిపాయలు	19	19
గోరు చిక్కుళ్లు	20	20
దోస	16	17
సొరకాయ	9	10
అరటికాయ	7	8
చామ దుంప	26	26
మునగకాయ	5	4
కంద	26	26
బీట్‌రూట్	24	25
కీరదోస	20	20
బీన్స్	47	48
కాప్సికం	46	46
చిలకడ దుంప	22	22

సీపీఎస్ నుంచి మినహాయించాలి : సురేష్‌బాబు

కంచికచర్లరూరల్: పదోన్నతి పొందిన వీఆర్‌వోలను సీపీఎస్ నుంచి మినహాయించి పాత పద్ధతిలో పింఛన్ సౌకర్యం కల్పించాలంటూ ఈ నెల 6వతేదీన విజయవాడ రాఘవయ్య పార్కు వద్ద ఎంవీ భవన్‌లో జరగనున్న ప్రాంతీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని సబ్ కమిటీ కో కన్వీనర్, కె.సురేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

డీఏ ప్రకటనపై హర్షం

కంచికచర్లరూరల్: ప్రభుత్వం ఉద్యోగులకు డీఏ బకాయిలను ప్రకటించడంపై నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం (కంచికచర్ల, వీరులపాడు) హర్షం వ్యక్తం చేసింది. పెండింగ్‌లో ఉన్న పది నెలల పీఆర్‌సీ బకాయిలు, నాలుగో తరగతి ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయస్సు 60 -62 సంవత్సరాల వరకు పొడిగించి, కాంట్రాక్ట్ ఉద్యోగులు జీతాల సమస్యల పరిష్కరించాలని ఉద్యోగ సంఘం నాయకులు గోవింద్, శ్రీనివాసరావు, ఐ.కనకదుర్గ, వి.వెంకట్రావు, కుమార్ ఒక ప్రకటనలో కోరారు.

టీడీపీ నాయకులపై కేసులు నమోదు చేయాలి : వైసీపీ

నందిగామ: సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమలులో ఉండగా, ప్రతిపక్ష నాయకుడు జగన్ దిష్టిబొమ్మను దహనం చేసిన టీడీపీ నాయకులపై కేసు నమోదు చేయాలని వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ మొండితోక జగన్మోహనరావు కోరారు. ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ నంద్యాల సభలో చంద్రబాబు అవినీతిపై ప్రశ్నించిన జగన్ దిష్టిబొమ్మలు దహనం చేయడం హేయమన్నారు. ఓటమి భయంతోనే టీడీపీ ఆందోళనలు చేస్తుందన్నారు.

గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు

1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హల్లీ సి) హోక్‌బెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా
సి) హివియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హివియా
7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం



8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ల తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం
సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిలాలిస్
సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు
సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ....
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్
సి) జిబ్బరెల్లిన్ డి) ఆబ్‌సైసికామ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం
సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ....
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క
బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క
సి) బీటా కెరోటిన్‌ను కలిగిన జన్యుపరివర్తన మొక్క
డి) పైవన్నీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతి నామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మొతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు
సి) 200 - 300 సంవత్సరాలు
డి) 100 - 150 సంవత్సరాలు
26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 35.9°C
బి) 25°C
సి) 42.9°C డి) 51°C



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 125°F బి) 84 - 92°F
సి) 100 - 102.5°F డి) 110 - 114°F
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 99.5° - 101,5°F బి) 82° - 85°F
సి) 74.3° - 76.5°F డి) 105° - 107°F
29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా.
సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా.
సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా
35. 'గుడ్లగూబ' ఒక ....
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) అకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపొడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం
సి) ఉభయచరం డి) అకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330
సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296
సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువులో రధనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్
సి) డేవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుడాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.
1. ఉల్లి ఎ. కొమ్ము
2. బంగాళదుంప బి. లశునం
3. అల్లం సి. దుంపకాండం
డి. కందం
ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?
మొక్క - క్రోమోజోముల సంఖ్య
1. ఉల్లి - 16
2. వరి - 24
3. యాపిల్ - 34
ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

సమాధానాలు

1) ఎ	9) సి	17) డి	27) సి	37) ఎ	47) సి
2) డి	10) ఎ	18) ఎ	28) ఎ	38) డి	48) డి
3) సి	11) బి	19) సి	29) సి	39) బి	49) డి
4) డి	12) బి	20) సి	30) ఎ	40) ఎ	50) ఎ
5) బి	13) బి	21) బి	31) బి	41) బి	51) డి
6) బి	14) బి	22) ఎ	32) డి	42) ఎ	52) బి
7) ఎ	15) ఎ	23) డి	33) బి	43) సి	53) డి
8) బి	16) సి	24) సి	34) సి	44) ఎ	54) ఎ
		25) సి	35) ఎ	45) ఎ	55) సి
		26) ఎ	36) సి	46) సి	

అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.
ఆఫర్ చేస్తున్న కోర్సులు: ఎంబిఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
ఎంబిఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)
ప్రవేశం: టిఎస్ఐసెట్-2017 ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 11, 2017
రాత పరీక్ష తేదీ: ఆగస్టు 13, 2017
వెబ్‌సైట్: http://www.ouadmissions.com/

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
వయసు: 17-25 సంవత్సరాలు
దరఖాస్తు: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
పిన్: 500028.

బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
సీట్ల సంఖ్య: 30
అర్హత: 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
వయసు: 26 సంవత్సరాలు
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 3, 2017
వెబ్‌సైట్: http://www.barc.gov.in/

జెఎన్‌టియు

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
సీట్ల సంఖ్య: 20
అర్హత: 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1,000
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
వెబ్‌సైట్: http://jntuh.ac.in/admissions
చిరునామా: డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

స్కాలర్‌షిప్

రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్

న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన **'మెరిట్ స్కాలర్‌షిప్స్'**నకు ప్రకటన విడుల చేసింది. ఇందుకు ఎంహెచ్ఆర్‌డి సహకారాన్ని అందిస్తోంది.
శాన్‌స్క్రిట్/ పాళి/ ప్రాకృత్‌లను మెయిన్/ ఆప్షనల్ సబ్జెక్టులుగా శాన్‌స్క్రిట్ పాఠశాల/ శాన్‌స్క్రిట్ మహా విద్యా లయ/ శాన్‌స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నవారు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(మొదటి సంవ త్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బిఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారధి/ పిహెచ్‌డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 30
అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10
వెబ్‌సైట్: www.sanskrit.nic.in, www.scholarship.rsks.in

సినిమాలు

కమల	: నక్షత్రం
నటరాజ్ ఏసీ	: ఫిదా
సాయికృప	: నిన్నుకోరి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 29,385 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,030 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.38,650 (కేజీ)

రామచంద్రునిపేటలో గ్రామసభలు


గ్రామసభ నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ తదితరులు

జగ్గయ్యపేటరూరల్ : భూముల రికార్డులను పదిల పరుచుకోవాలని డీటీ కొండలరావు సూచించారు. మండలంలోని రామచంద్రునిపేటలో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. గ్రామసభ విధి విధానాలను రైతులకు వివరించారు. వారితోపాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి పలు పథకాలు

వత్సవాయి: రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలు ప్రవేశపెట్టిందని తహసీల్దార్ ప్రసాదరావు అన్నారు. శుక్రవారం మండలంలోని చిట్యాల, సింగవరం, మక్కపేట గ్రామాల్లో మీ ఇంటికి మీ భూమి సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు ఉన్న రైతులు తక్షణ పరిష్కారం కోసం ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేరుమార్పులు, భూమి కొలతలు, పట్టాదారు సమస్యల ఉంటే పూర్తి సమాచారంతో అందజేయాలన్నారు. అర్జీలు పరిశీలన అనంతరం సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పైమూడు గ్రామాల నుంచి 125 అర్జీలు అందాయని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బి. బోజరాజు, ఆర్ఐ నాగరాజు, హైసింగ్ ఏఈ అప్పారావు, అజ్మీరు సత్యవతి, కొదమల కుమారి, తదితరులు పాల్గొన్నారు.

'ఎత్తిపోతల'నుంచి నీరు విడుదల


వరినారుమడుల నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

జగ్గయ్యపేటరూరల్: జగ్గయ్యపేట, నందిగామ ప్రాంతాలలోని వరి నారుమడుల పరిరక్షణ కోసం వేదాద్రి, కంచెల ఎత్తిపోతల పథకం నుంచి శుక్రవారం నీటిని విడుదల చేశారు. రైతుల విజ్ఞప్తి మేరకు స్పందించిన ప్రజాప్రతినిధులు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పులిచింతల ప్రాజెక్టు నుంచి ఐదువేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో రైతులు అడుసుమల్లి కృష్ణమూర్తి, నరసింహారావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం: కర్లపాటి

జగ్గయ్యపేట: ఆరోగ్యానికి మించిన మహాభాగ్యం మరొకటి లేదని, సంఘ సభ్యులు ఆర్థికాంశాలతో పాటు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించాలని సామాజిక వేత్త కర్లపాటి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం తన కార్యాలయంలో వాణి ఎడ్యుకేషన్ ఆకాడమి ఆధ్వర్యంలో తల్లి పాల ప్రాముఖ్యత మహిళా సమాఖ్యల్లో ఆరోగ్య ఉప కమిటీ సభ్యులకు, హెల్త్ సీఆర్పీలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. పుట్టిన శిశువులకు అర్ధగంట లోపు తల్లి ముర్రుపాలు పట్టిస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు.



సదస్సులో మాట్లాడుతున్న కర్లపాటి

దేవీ ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతాలు

జగ్గయ్యపేట:పట్టణంలో పలు దేవీ ఆలయాల్లో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. అద్దాలబజార్‌లో వేంచేసియున్న మహాలక్ష్మీ అమ్మవారి వెండి దేవాలయ ప్రాంగణంలో సువాసినీ స్త్రీలచే సామూహిక వరలక్ష్మీ వ్రతాలు జరిగాయి. మహిళలతో అద్దాల బజార్ ప్రాంతం కిక్కిరిసిపోయింది. ధర్మశాస్త అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో వేంచేసియున్న అష్టలక్ష్మీ సహిత శ్రీవైభవలక్ష్మీ అమ్మవారి ఉపాలయంలోను భరద్వాజశర్మ ఆధ్వర్యంలో పీ.మురళీ, చిట్టా ప్రసాద్‌లు మహిళలతో సామూహిక కుంకుమార్చనలు జరిపించారు. విజయవాడ రోడ్డులో గల సంతాన వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో ప్రధాన అర్చకులు శ్రీరంగం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చనలు, వెండి పుష్పాలతో అమ్మ వారికి అష్టోత్తర శతనామార్చనలు నిర్వహించారు. ఆండాళ్ గోష్టి సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. రైల్వేకట్ట అవతల వేంచేసియున్న శ్రీనాగలక్ష్మీ అమ్మవారి దేవస్థానం, దుర్గాపురం శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వారి దేవస్థానం, నకాసిబజార్‌లో శ్రీకనకదుర్గ అమ్మవారి దేవస్థానం, చెరువుబజార్‌లో ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు విశేషంగా అలంకరించిన దేవీ రూపాలను దర్శించుకున్నారు.


శివాలయంలో పార్వతిదేవి అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహిస్తున్న అర్చకులు

పెనుగంచిప్రోలు: వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతమ్మ దేవస్థానంతోపాటు శివాలయం, పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.


పెనుగంచిప్రోలులోని నరసింహస్వామి కోవెలలో ప్రత్యేక అలంకరణలో లక్ష్మీదేవి

శ్రావణమాసానికి విశిష్ట స్థానం

జగ్గయ్యపేటరూరల్: హిందు సాంస్కృతిక సంప్రదాయాలలో శ్రావణమాసానికి విశిష్టమైన స్థానం ఉందని, ఈ మాసంలో దైవాన్ని ప్రార్థిస్తే సకల సుఖాలు చేరుతాయని బలుసుపాడు గురుదామ్ వ్యవస్థాపకుడు, తాత్వీకులు గెంటేల వెంకటరమణ అన్నారు. శుక్రవారం వెంకట రమణ, వసంత లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో గురుదామ్‌లో వరలక్ష్మీ వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులకు అనుగ్రహ భాషణ చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో వరలక్ష్మీ అమ్మవారిని ప్రతిష్ఠించి సుహాసిని మహిళలచే శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.


పూజలు నిర్వహిస్తున్న రమణ దంపతులు

బ్లాక్ బోర్డుపై వరలక్ష్మీ చిత్రం

పట్టణానికి చిత్రకారుడు, ఫోటో గ్రాఫర్ వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఓ ప్రైవేట్ స్కూల్‌లో బ్లాక్ బోర్డుపై చాక్ పీస్‌తో వరలక్ష్మీ చిత్రాన్ని గీశారు. స్కూల్ విద్యార్థులను ఎంతగానో ఆకర్షించింది. - **జగ్గయ్యపేట**



ర్యాగింగ్‌ను ఉపేక్షించేది లేదు

- ఎదిగే సమయంలో తప్పుటడుగులు వేస్తే అంతే
- తాత్కాలిక ఆకర్షణలకు లొంగిపోవద్దు
- ఫ్రెషర్స్‌డేలో విద్యార్థుల ఆటా పాటా
- విశ్వభారతి ఫ్రెషర్స్‌డేలో సీఐ నాయుడు


వేడుకల్లో ప్రసంగిస్తున్న సీఐ నాయుడు


గాల్లో తేలినట్టుందే.. పాటకు గాల్లోకి లేసి స్టెప్పులు వేస్తున్న విద్యార్థులు


చిందులేస్తున్న విద్యార్థినీలు

జగ్గయ్యపేట:జీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగే సమయంలో తప్పుటడుగులు వేస్తే జీవితాంతం బాధపడాల్సి వస్తోందని జగ్గయ్యపేట సీఐ వీవీవీ ఎల్ నాయుడు అన్నారు. విద్యార్థులు మొబైల్స్‌కు దూరంగా ఉండాలని, దినపత్రికలు ప్రతి రోజు చదవాలని కోరారు. స్థానిక జేఆర్సీ నిర్వహణలోని విశ్వభారతి డిగ్రీ కళాశాల విద్యార్థులు వెల్‌కం పార్టీ శుక్రవారం జేఆర్సీ కళాశాల ప్రాంగణంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ నాయుడు మాట్లాడుతూ ఏ రూపంలో ఉన్నా ర్యాగింగ్‌ను సహించేది లేదని చెప్పారు. ఇంట్లో తల్లిదండ్రులకు చెబితే బాధపడతారనో, అనుమానిస్తారోననో భయపడాల్సిన అవసరం లేదని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఫోన్ సమాచారం ఇచ్చిన పేర్లు గోప్యంగా ఉంచి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎదిగే వయస్సులో ప్రేమ పేరుతో ఆకర్షణకు లోనై దగాపడ్డ యువతులు ఎందరో ఉన్నారని, చట్ట ప్రకారం మేజర్‌లని చెప్పి తల్లిదండ్రులను ధిక్కరించిన వారు తర్వాత పశ్చాత్తాప పడిన ప్రయోజనం ఉండదన్నారు. తల్లిదండ్రులను మించిన శ్రేయోభిలాషులు ఉండరని గుర్తెరగాలని విద్యార్థులను కోరారు. కళాశాల ఛైర్మన్ రంగాపురం నరసింహారావు, సెక్రటరీ సీఏ బదరీనారాయణలు మాట్లాడుతూ కళాశాలను చక్కటి సుహృద్భావ వాతావరణంలో నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ జే.వెంకటేశ్వర్లు, జె.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక పోటీలు అలరించాయి. ఉల్లాసంగా, ఉత్సాహంగా సీనియర్లు జూనియర్ డిగ్రీ విద్యార్థులకు శుభస్వాగతం పలికారు.

గ్యాస్ సమాచారం

లక్ష్మిగ్యాస్ ఏజన్సీ: 4వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

వైష్ణవి గ్యాస్ ఏజన్సీ: 4వ తేదీవరకు గ్యాస్ బుక్‌చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

సినిమాలు

ద్వారకా - ఫిదా
తిరుమల -గౌతమ్‌నంద
సత్యనారాయణ - నక్షత్రం
మినీసత్యనారాయణ -దర్శకుడు

శిథిలావస్థలో ఎన్‌ఎస్పీ క్వార్టర్స్

- 30 ఏళ్ల క్రితం నిర్మాణం
- భవనాలు పూర్తిగా ధ్వంసం
- భీతిల్లుతున్న ఉద్యోగులు
- చర్యలు తీసుకోవాలని వినతి

(నూజివీడు టౌన్)

నూజివీడులో నాగార్జునాసాగర్‌ప్రాజెక్టు అధికారులు, సిబ్బంది వసతికోసం దాదాపు 30సంవత్సరాల క్రితం నిర్మాణమైన ఎన్.ఎస్.పి క్వార్టర్స్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని ఎప్పుడుకుప్పకూలుతాయో తెలియని పరిస్థితి నెలకొని ఉంది. నాగార్జునాసాగర్ మూడో జోన్‌పరిధిలోని నూజివీడు, బాపులపాడు, వేంపాడు కాలువలకు సంబంధించి పర్యవేక్షణకు ఉద్దేశించి సిబ్బంది కోసం ఈ క్వార్టర్లను నిర్మించారు. నూజివీడు ఎల్‌ఐసి ఆఫీస్ ప్రక్కనే ఏ,బీ,సీ బ్లాకులుగా, ఇంజినీరింగ్ క్వార్టర్స్‌ను నిర్మించారు. అందులో బీ,సీ క్వార్టర్స్‌పూర్తిగా శిథిలమై భారీవృక్షాలకు నిలయంగా మారింది. ఏబ్లాక్‌మాత్రం కొద్దిగా వినియోగంలో ఉన్నాయి. ఇక ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించిన క్వార్టర్స్‌లో రెండు ఇరిగేషన్, ఎన్‌ఎస్పీ డీఈ కార్యాలయాలుగా మారగా, మరో రెండు వినియోగానికి దూరంగా శిథిలావస్థకు చేరుకున్నాయి. ఫలితంగా శిథిలభవనాలతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొని ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వినియోగానికి పనికిరాని భవనాలను తొలగించడంతో పాటు పనికివచ్చే భవనాలను వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.



శిథిలావస్థకు చేరిన ఎన్‌ఎస్పీ క్వార్టర్స్



ఈసేవాకేంద్రం తాళాలను అందిస్తున్న ఆర్‌ఐ

ఎట్టకేలకు తెరుచుకున్న ఈసేవా కేంద్రం

నూజివీడు టౌన్: నూజివీడు ఈసేవాకేంద్రం ఎట్టకేలకు తెరుచుకుంది. ప్రభుత్వబకాయిల చెల్లింపులో విఫలమైందంటూ గత మూడునెలల కితం నూజివీడు రెవెన్యూఅధికారులు ఈసేవాకేంద్రాన్ని సీజ్‌చేశారు. మూడునెలల పాటు మూతపడిన ఈసేవాకేంద్రం ఎట్టకేలకు జిల్లా జేసీ ఆదేశాలమేరకు శుక్రవారం తెరుచుకుంది. ప్రభుత్వఈసేవాకేంద్రం కాంట్రాక్టర్ రామ్‌ఇన్ఫోలిమిటెడ్ కంపెనీ జిల్లాఇన్‌ఛార్జ్ గోగులంపాటి సాయికి నూజివీడు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కొడపర్తిసాయి ఈసేవాకేంద్రం తాళాలను అందించారు. ఈ సందర్భంగా ఈసేవాకేంద్రం ద్వారా వచ్చిన సొమ్మును ఎప్పటికప్పుడు జాయింట్ కలెక్టర్ ఖాతాకు జమచేయాలని రెవెన్యూ అధికారులు ఆదేశించారు.



శోభనాచల స్వామికి పవిత్రములు సమర్పణ

ఆగిరిపల్లి:స్థానిక శ్రీశోభనాచల వ్యాఘ్రలక్ష్మీనరసింహస్వామి ఆలయపవిత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారంఆలయంలో స్వామివార్లకు పవిత్రములు సమర్పించారు.ఉదయం ఆలయంలో శ్రీవారికి విశేషఅర్చన, చతుర్ధశకలశారాధన, స్నపన, అగ్నిఆరాధనలు శ్రీలక్ష్మీనరసింహసుదర్శనహోమాలను రుత్వికులు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయఅర్చకులు వేదాంతం శేషబాబు నవకుంభారాధన, పారామాత్మికోపనిషత్ పూర్వకమహాశాంతి హోమాలను భక్తుల సమక్షంలో ఘనంగా జరిపించారు.



ప్లాస్టిక్ బుట్టలను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్లాస్టిక్ బుట్టలు అందజేత

ముసునూరు: స్వచ్ఛముసునూరు సాధనకు టీడీపీ నాయకులు దేవినేనివరప్రసాదరావు అందిస్తున్న సహాయసహకారాలు అభినందనీయమని సర్పంచ్ రేగుల గోపాలకృష్ణ, ఎంపీడీవో కె.పార్థసారథి అన్నారు. చెత్తనుంచి సంపద తయారీ కార్య క్రమంలో భాగంగా ముసునూరు గ్రామపంచాయతీలో 200 కుటుంబాలకు 400 ప్లాస్టిక్‌బుట్టలను గ్రామప్రముఖులు దేవినేని వరప్రసాదరావు వితరణగా అందజేశారు. సర్పంచ్, ఎంపీడీవో, ఈవోపీఆర్డీ శంకర్‌రావులు శుక్రవారం గ్రామస్థులకు పంపిణీ చేశారు.

రమణక్కపేటలో డ్రెయినేజీ పూడికతీత పనులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ముసునూరు: 'చెరువును తలపిస్తున్న రహదారులు' అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో గురువారం వచ్చిన కథనానికి పంచాయతీపాలకులు, అధికారులు స్పందించారు. శుక్రవారం సర్పంచ్ జుజ్జునూరి వెంకమ్మ, ఈవోపీఆర్డీ శంకర్‌రావు, కార్యదర్శి యోహాను ఆధ్వర్యంలో రమణక్క పేటలోని 8వ వార్డులోని సీసీరోడ్లకు ఇరువైపులా డ్రెయినేజీ పూడికతీత పనులను చేపట్టడంతో పాటు గ్రామంలో పలుకాలనీల్లో ఈ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డీ శంకర్‌రావు మాట్లాడుతూ రమణక్కపేట గ్రామంలో అంతర్గత రహదారుల అభివృద్ధికి 14వ ఆర్థికసంఘం నుంచి నిధులను వినియోగించి రహదారులను గ్రావెల్‌తో అభివృద్ధి చేయాలని సర్పంచ్, కార్యదర్శులకు సూచించారు. అదేవిధంగా మండలంలో 16 గ్రామపంచాయతీల్లో డ్రెయినేజీ పూడికతీత, అంతర్గత రహదారుల అభివృద్ధి, పారిశుధ్యం మెరుగుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆయాగ్రామాల సర్పంచ్‌లకు, కార్యదర్శులకు ఆదేశాలు జారీచేశారు. ప్రభుత్వం గ్రామాల్లో మౌలి కసదుపాయాల కల్పనకు అందిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించి, గ్రామాల్లోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. విధినిర్వహణలో కార్యదర్శులను నిర్లక్ష్యం చేస్తే వారి పై శాఖాపరమైన చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు.



రమణక్కపేట 8వ వార్డులో డ్రెయినేజీ పూడికతీత పనులు

ఇంటర్వ్యూ

పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక డ్రైవ్

మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌రావు

(నూజివీడు టౌన్)



ప్రశ్న: వర్షాకాలం నేపథ్యంలో పారిశుధ్య మెరుగుదలకు ఏం చర్యలు తీసుకుంటున్నారు?

జ: పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాం. ఇందులో భాగంగా పట్టణంలో ప్రధాన డ్రెయిన్‌లలో పూడికతీత కార్యక్రమం జరుగుతోంది.

ప్రశ్న: పట్టణంలో వివిధ పన్నులను రద్దుచేశారు.

జ: పట్టణంలో దాదాపు కోటిరూపాయలకు పైగా పన్నులు రిఎంట్రీ అయ్యాయి. రిఎంట్రీఅయిన ఆస్తి, తాగునీటి పన్నులను రద్దుచేశాం.

ప్రశ్న: పట్టణంలో పందుల సంచారం ఎక్కువగా ఉంది. పట్టణవాసుల నుంచి కూడా ఫిర్యాదులు ఉన్నాయి?

జ: పట్టణంలో పందులు, పశువుల యజమానులకు నోటీసులు జారీచేశాం. నిర్ణీతకాలంలో వాటిని నియంత్రించకపోతే చర్యలు తీసుకుంటాం.

అభివృద్ధి పనులకు అనుమతులు ఇవ్వాలి

నూజివీడు రూరల్: నూజివీడు నియోజకవర్గంలో పలు గ్రామాల అభివృద్ధి పనులకు అనుమతులు ఇవ్వాలంటూ జిల్లాకలెక్టర్ లక్ష్మికాంతంను నూజివీడు తెలుగుదేశం పార్టీ నాయకుడు నూతక్కి వేణుగోపాలరావు కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో వేణు కలెక్టర్‌ను కలిసి హౌసింగ్ సమస్యలు, పలుగ్రామాల్లో చేపట్టాల్సిన అభివృది పనులను వివరించినట్లు తెలిపారు. ఆగిరిపల్లి మండలం సూరవరం పంచాయతీ కార్యాలయ నూతనభవన నిర్మాణానికి అనుమతులు, నూజివీడు మండలం వెంకటాయపాలెంలో రూ.2,20,000 కుట్టుమిషన్‌లు మంజూరు అయ్యాయని, వీటి పంపిణీకి అనుమతులు మంజూరుచేయాలంటూ కోరినట్లు వేణు తెలిపారు. అదేవిధంగా ఏలూరుపార్లమెంట్‌సభ్యులు మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) సహకారంతో ఎస్టీసబ్‌ప్లాన్ నిధులు, ట్రైబల్‌వెల్ఫేర్‌నుంచి 1.50కోట్లు, వెంకటాయపాలెం గ్రామఅభివృద్ధికి, హనుమంతులగూడెం గ్రామ అభివృద్ధికి రూ.50లక్షలు నిధులు మంజూరు అయ్యాయని తక్షణమే పనులు చేపట్టేందుకు అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ లక్ష్మికాంతం కు విన్నవించినట్లు ఆయన తెలిపారు. సర్పంచ్‌లు బాణావతుగోప్యా, నక్కనబోయిన వేణు, సుబ్బరాజు, ఆగిరిపల్లి ఎంపీటీసీ సభ్యుడు అంజయ్య తదితరులు జిల్లాకలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.



కలెక్టర్ లక్ష్మీకాంతంకు అర్జీని సమర్పిస్తున్న నూతక్కి వేణు

నేడు బీజేపీ సమావేశం

నూజివీడు టౌన్:నూజివీడునియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశం శనివారం మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక చిన్నగాంధీబొమ్మసెంటర్లోని ఇందుపల్లి ఎస్టేట్‌లో నిర్వహించనున్నట్లు బీజేపీ మజ్దూర్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, పట్టణ బీజేపీ అధ్యక్షుడు మధురవి శంకర్‌లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి, రాష్ట్రస్థాయి ముఖ్యనాయకులు పాల్గొంటారని చెప్పారు.

శ్మశాన వాటికల అభివృద్ధికి చర్యలు

నూజివీడు రూరల్: మండలంలోని పలుగ్రామాల్లో శ్మశాన వాటికల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు నూజివీడు ఎంపీడీవో పి.అనురాధ అన్నారు. శుక్రవారం సీతారాంపురం గ్రామంలో జరుగుతున్న హిందూ శ్మశాన వాటిక అభివృద్ధిప నులను ఎంపీడీవో పి.అనురాధ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్‌జీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు ఏడున్నర లక్షలు, ఎన్‌ఆర్‌ఐ నిధులు రెండున్నర లక్షలు, పంచాయతీ నిధు లు రూ.10లక్షలతో శ్మశాన వాటిక చుట్టూ ప్రహరీగోడ, బర్నింగ్ షెడ్డు, ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్మార్ట్‌విలేజ్ పార్ట్‌నర్ లింగమనేని కిషోర్, పంచాయతీ కార్యదర్శి వనిత పాల్గొన్నారు.

రైతుబజార్ ధరలు

వంకాయ్ - రూ.27	పచ్చిమిర్చి - రూ.30
బెండ - రూ.15	బంగాళదుంప - రూ.16
బీర - రూ.10	చామదుంప - రూ.30
కాకర - రూ.19	ఉల్లిపాయలు రూ.18
టమాట - రూ.35	

గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి

ముసునూరు: అర్హులందరికి ఎన్టీఆర్‌గృహనిర్మాణ పథకం ద్వారా గృహాలను మంజూరుచేసేందుకు నిర్వహిస్తున్న గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మల్లిపెద్దివిజయమధుసూదన్‌రావు అన్నారు. శుక్రవారం గోపవరం, కాట్రేనిపాడు గ్రామాల్లో హౌసింగ్‌గ్రామసభలను నిర్వహించారు.

ఆలయాలు కిటకిట

- సామూహిక వరలక్ష్మీ వ్రతాలు
- పెద్దఎత్తున కుంకుమపూజలు
- ఆగిరిపల్లిలో వైభవంగా బాల రావమ్మతల్లి గ్రామోత్సవం



వరలక్ష్మీవ్రతాన్ని నిర్వహిస్తున్న భక్తులు

నూజివీడు: నూజివీడు కోటమహిషాసురమర్దిని అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు భక్తులకు వరలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా రుత్విక్‌లు అమ్మవారికి విశేషాలంకరణ కార్యక్రమం నిర్వహించగా భక్తులువిశేషసంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నూజివీడు కొత్తపేటలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు జె.ఆర్.ఎమ్‌శాస్త్రి సీతాకుమారి దంపతుల ఆధ్వర్యంలో వరలక్ష్మీవ్రతాన్ని వైభవంగా నిర్వహించారు.

నూజివీడు మండలంలో

గొల్లపల్లి, మీర్జాపురం, సీతారాంపురం, పల్లెర్లమూడి, ఎమ్.ఎన్.పాలెం తదితర గ్రామాల్లో సామూహిక వరలక్ష్మీవ్రతాలను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మీర్జాపురం శ్రీసీతారామాంజనేయస్వామి దేవాలయంలో అర్చకులు చక్రవర్తుల వెంకటరమణ ఆధ్వర్యంలో అమ్మవారికి లక్ష్మీదేవి అలంకరణలో ప్రత్యేకపూజలు నిర్వహించడంతో పాటు శుక్రవారంతెల్లవారుజామున 4 గంటల నుంచే అభిషేకాలు, లక్ష్మీఅష్టోత్తరం, సహస్రనామం, కుంకుమపూజలు నిర్వహించారు.

ఆగిరిపల్లిలో: శ్రావణశుక్రవారం వరలక్ష్మీవ్రతం పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాలు అన్నిభక్తులతో కిటకిటలాడాయి. వివిధ దేవాలయాల్లో మహిళలు పెద్దఎత్తున అమ్మవారి కుంకుమపూజలు నిర్వహించారు. స్థానిక దుగ్గిరాలబాల రావమ్మతల్లి ఆలయంలో తోటపల్లి దుగ్గిరాలబాలరావమ్మతల్లి ఆలయంలో మహిళలు పొంగళ్ళు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆగిరిపల్లిలో బాల రావమ్మతల్లి గ్రామోత్సవాన్ని సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

చాట్రాయి మండలంలో

చాట్రాయి మండలంలోని అన్నిగ్రామాల్లో మహిళలు లక్ష్మీదేవికి విశేషపూజలు జరిపారు. ఉదయాన్నే ఇళ్ళను శుభ్రంచేసుకుని మామిడితోరణాలతో అలంకరించి, చిరస్నానాలు ఆచరించి మందిరంలో లక్ష్మీదేవిప్రతిమను ఉంచి వివిధ రకాల పుష్పాలతోపూజలు జరిపారు. అన్నిగృహాల్లో శ్రావణ శుక్రవారం శోభ కనిపించింది.

ముసునూరు మండలంలో

మండలంలో పలుగ్రామాల్లోవున్న శివాలయాలు, వైష్ణవ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చెక్కపల్లి శివాలయంలో ఆలయచైర్మన్ కాజాపూర్ణ బసవయ్య ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే గోపవరం, ముసునూరు, లోపూడి తదితర గ్రామాల్లోవున్న వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో శ్రీవరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు అధికసంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో చేశారు.

విస్సన్నపేటలో: విస్సన్నపేట ద్వారకానగర్‌లో దుర్గాదేవి అమ్మవార్ని వేకువజామునుండి భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. వరలక్ష్మీదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమివ్వడంతో పెద్దఎత్తున భక్తులు ప్రత్యేక పూజలు అమ్మవారికి నిర్వహించారు.

జగన్‌పై రాజద్రోహం కేసు నమోదు చేయాలి



విలేకర్లతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

ఆగిరిపల్లి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడ్ని నడ్డిరోడ్డుమీద కాల్చిచంపినా తప్పులేదంటూ ప్రతిపక్ష నాయకుడు వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనుచితవ్యాఖ్యలు చేసినం దుకు ఆయనపై రాజద్రోహం కేసు నమోదు చేయాలని జిల్లా టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు నూతలపాటి నాగభూషణం డిమాండ్ చేశారు. శుక్రవారం ఆగిరిపల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 12 అవినీతి కేసుల్లో ప్రధాన ముద్దాయిగావున్న జగన్‌మోహన్‌రెడ్డి ధర్మం గురించి, న్యాయం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. జగన్‌విపరీతవ్యాఖ్యలు వారసత్వంగావస్తున్న ఆయన ఫ్యాక్షన్‌సంస్కృతికి అద్దం పడుతున్నాయన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్న చంద్రబాబు పాలనతో రాబోయే ఎన్నికల్లో కూడా ఓటమితప్పదని గ్రహించిన వైసీపీ నేతలు మతిభ్రమించిన మాటలు మాట్లాడుతున్నారన్నారు. ప్రతిపక్ష నేతలు ఊరకుక్కల మాదిరిగా కాబోయేసీఎం అని ఒకరు, సీఎం తల నరకాలని మరొకరు తమహోదామరిచి మాట్లాడటం రాష్ట్రప్రజలు గమనిస్తున్నారు. ఓటమిని జీర్ణించుకోలేక బాల్యంనుంచి నేరచరిత్రవున్న జగన్ నోటికి అడ్డూఅదుపులేకుండా మాట్లాడుతుండగా పక్కన తబలాబ్యాచ్ సంగీతం వాయిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్‌చాన్‌బాషా, సగ్గుర్తి లక్ష్మణరావు, దొండపాటి రామయ్య, బాణం శ్రీనివాసరావు, ఉలాసవెంకట్రావు, వాసా శ్రీరాములు పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నం



ఆత్మహత్యకు పాల్పడిన రమేష్

విస్సన్నపేట: మిట్టగూడెం గ్రామానికి కొక్కెరగడ్డ రమేష్ అనేవ్యక్తి శుక్రవారం కుటుంబ సమస్యల కారణంగా ఇంటివద్ద బ్లేడుతో తీవ్రంగా గాయాలు చేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. . పోలీస్‌సిబ్బంది వచ్చి అతన్ని 108వాహనంలో నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

మీ ఇంటికి మీభూమి గ్రామ సభలు

ఆగిరిపల్లి: ఈదులగూడెం, కలటూరు గ్రామాల్లో మూడోవిడత మీఇంటికి మీభూమి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సిహెచ్ ఉమామహేశ్వరరావు, రెవెన్యూ సమస్యల పై అర్జీలు స్వీకరించి, కౌలురైతులకు రుణఅర్హత పత్రాలు, ఈ పట్టాదార్‌పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు.

గోపవరంలో

ముసునూరు: గోపవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారంసర్పంచ్ నందిగం శ్రీనివాసరావు అధ్యక్షతన మీఇంటికి మీభూమి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులనుండి పలుసమస్యల పై 39అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ కె.బిసీతారామ్ తెలిపారు.

కొర్లమండ గ్రామంలో

విస్సన్న పేట: మీఇంటికి మీభూమి కార్యక్రమం శుక్రవారం కొర్లమండ గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా 46 దరఖాస్తులు వచ్చినట్లుతహసీల్దార్ రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామసర్పంచ్ మోదుగులక్ష్మీతదితరులు పాల్గొన్నారు.

చిత్తపూరు గ్రామంలో



చాట్రాయి: మండలం లోని చిత్తపూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన మీఇంటికి మీభూమి గ్రామసభలో తమ భూమి రికార్డుల్లోని తప్పులు సరిదిద్దాలని, 105మంది రైతులు తహసీల్దార్ షాకీర్‌ఉన్నీసాబేగం కు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ కొత్తపల్లిరామదాసు, ఆర్ఐ కిషోర్‌చంద్ర, వీఆర్వోలు పాల్గొన్నారు.

ప్రచారమే కాని బిల్లులు మంజూరు చేయరా?

అధికారులను నిలదీసిన గోపవరం దళిత మహిళలు



మరుగుదొడ్ల బిల్లుల సమస్యను అధికారులకు, ప్రజాప్రతినిధులకు వివరిస్తున్న మహిళలు

ముసునూరు: 'స్వచ్ఛభారత్, స్వచ్ఛాంధ్రమిషన్ అంటూ ర్యాలీలు నిర్వహించాలంటారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు ఉపయోగించాలని సమావేశాలు పెడతారు. కాని మరుగుదొడ్లు కట్టుకుంటే బిల్లులుమాత్రం సమయానికి మంజూరు చేయరు. ఇదెక్కడి న్యాయం ' అంటూ గోపవరం గ్రామంలోని దళితవాడకు చెందిన మహిళలు శుక్రవారం గ్రామస్థాయి ప్రజాప్రతినిధులను, మండల అధికారులను నిలదీశారు. దీంతో ఏం సమాధానం చెప్పాలో తెలియ క అధికారులు నీళ్ళునమలాల్సి వచ్చింది. శుక్రవారం గోపవరం హరిజనవాడలో మరుగుదొడ్ల నిర్మాణాలు, వాటిఆవశ్యకత పై సర్పంచ్ నందిగం శ్రీనివాసరావు, తహసీల్దార్ కె.బిసీతారామ్, కార్యదర్శి రామ్‌జలతో పాటు ప్రజాప్రతినిధులు స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా దళితవాడ మహిళలు మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి అయ్యి రెండెనెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్కబిల్లు కూడా మంజూరుకాలేదని వారిదృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం చేయూత అందిస్తుందన్న ధైర్యంతో మరుగుదొడ్ల నిర్మాణాలను అప్పుచేసి పూర్తిచేస్తే ఇప్పటి వరకు బిల్లులు రాకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. దీనిపై గ్రామప్రత్యేక అధికారి, తహ సీల్దార్ కె.బిసీతారామ్ మాట్లాడుతూ బిల్లులువెంటనే వచ్చేవిధంగా చర్యలు తీసుకుంటామని మహిళలకు వివరించారు.



రామన్నగూడెంలో గృహనిర్మాణ రుణాల కోసం లబ్ధిదారుల జాబితా పరిశీలిస్తున్న ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ

గృహ లబ్ధిదారుల ఎంపికకు గ్రామ సభలు

నూజివీడు రూరల్: ప్రజాసాధికారసర్వేలో గృహనిర్మాణరుణాల కోసం తయారుచేసిన జాబితాలోని అర్హులను గుర్తించేందుకు నూజివీడు మండలంలోని పలుగ్రామాల్లో ఎంపీడీవో పి.అనురాధ గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్నగూడెంలో 101మందికి 89మంది అర్హులుగా, గుర్తించగా, సీతారాంపురంలో 94మందికి 84మందిని అర్హులుగా, గుర్తించారు. పోలసానపల్లిలో 372మందికి 342మందిని అర్హులుగా, పల్లెర్లమూడి గ్రామంలో 614మందికి 603మందిని ,పోతురెడ్డిపల్లి గ్రామంలో 529మందికి గాను 518మందిని అర్హులుగా గుర్తించినట్లు ఎంపీడీవో పి.అనురాధ తెలిపారు. ఈ గ్రామసభల్లో హౌసింగ్ ఏఈ సత్యనారాయణరాజు, ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



రైతులతో సమావేశం నిర్వహిస్తున్న తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఎస్ఈ మోహన్‌రావు

విద్యుత్ లైన్ ఏర్పాటుపై రైతులతో సమావేశం

విస్సన్నపేట: విద్యుత్‌లైన్ ఏర్పాటువిషయంలో రైతులు అభ్యంతరం వ్యక్తంచేయడంతో రెండోసారి విస్సన్నపేట తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రైతులతో ప్రత్యేక సమావేశం జరిగింది. విస్సన్నపేట, కొండపర్వ, నరసాపురంకు చెందిన రైతులతో తహసీల్దార్ రాజ్యలక్ష్మి, విద్యుత్‌శాఖ ఎస్ఈ పి.మోహన్‌రావు, డిఈఈ రవికుమార్, ఏఈఈ వినయ్‌కుమార్ తదితరులు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎస్ఈ మోహన్‌రావు, రైతులతో మాట్లాడారు రైతులకు ఎటువంటి ఇబ్బందిలేకుండా తగిన విధంగా విద్యుత్‌లైన్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాలి

విస్సన్నపేట: ప్రభుత్వసంక్షేమకార్యక్రమాలను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్ళి వివరం చాలని మండల టీడీపీ అధ్యక్షుడు నెక్కళపు శ్రీనివాసరావు (డాబాశ్రీను)తెలిపారు. శుక్రవారం పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఆకులరాధాకృష్ణ అధ్యక్షతన జరిగినవిస్సన్నపేట పట్టణ పార్టీ సర్వసభ్యసమావేశంలో డాబాశ్రీను మాట్లాడుతూ గ్రామపార్టీలు క్రమంతప్పక ప్రతినెల సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రజలనుంచి వస్తున్న సమస్యలను అడిగితెలుసుకుని వాటిని మండలపార్టీ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు నాదెండ్లనాగమణి, అనసానిలాలయ్య, ఉపసర్పంచ్‌దునకా సత్యనారాయణపాల్గొన్నారు.

కె.ఎల్.రావుకు ఘన నివాళి

విస్సన్నపేట: నాగార్జునసాగర్ డ్యామ్‌నిర్మించి 50 సంవత్సరాలు పూర్తిఅయిన సందర్భంగా అరశతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు జలవనరులశాఖ రాష్ట్ర ఎఫెక్ట్‌కమిటీసభ్యులు ఆళ్ళవెంకటగోపాలకృష్ణ తెలిపారు. శుక్రవారం రామచంద్రాపురం గోపాలకృష్ణ, ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ వై.పుల్లయ్యచౌదరి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ నాదెండ్ల చెన్నకేశవరావు (కేశబాబు), ఎన్.ఎస్.పి ఎగ్జిక్యూటివ్ ఈఈఎన్.అర్జున్‌రావు తదితరులు డాక్టర్ కె.ఎల్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు.

గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?

జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హాల్లీ సి) హాక్‌బెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా
సి) హివియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హివియా
7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం



8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ల తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం
సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిలాలిస్
సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు
సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ....
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్
సి) జిబ్బరెల్లిన్ డి) ఆబ్‌సైసికామ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం
సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ....
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క
బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క
సి) బీటా కెరోటిన్‌ను కలిగిన జన్యుపరివర్తన మొక్క
డి) పైవన్నీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతి నామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మొతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు
సి) 200 - 300 సంవత్సరాలు
డి) 100 - 150 సంవత్సరాలు
26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $35.9^\circ C$
బి) $25^\circ C$
సి) $42.9^\circ C$ డి) $51^\circ C$



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $125^\circ F$ బి) $84 - 92^\circ F$
సి) $100 - 102.5^\circ F$ డి) $110 - 114^\circ F$
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) $99.5^\circ - 101{,}5^\circ F$ బి) $82^\circ - 85^\circ F$
సి) $74.3^\circ - 76.5^\circ F$ డి) $105^\circ - 107^\circ F$
29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా.
సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా.
సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా
35. 'గుడ్లగూబ' ఒక ....
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) అకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపోడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం
సి) ఉభయచరం డి) అకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330
సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296
సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువులో రథనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్
సి) డేవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుడాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.
1. ఉల్లి ఎ. కొమ్ము
2. బంగాళదుంప బి. లశునం
3. అల్లం సి. దుంపకాండం
డి. కందం
ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?
మొక్క - క్రోమోజోముల సంఖ్య
1. ఉల్లి - 16
2. వరి - 24
3. యాపిల్ - 34
ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

సమాధానాలు

1) ఎ	9) సి	17) డి	27) సి	37) ఎ	47) సి
2) డి	10) ఎ	18) ఎ	28) ఎ	38) డి	48) డి
3) సి	11) బి	19) సి	29) సి	39) బి	49) డి
4) డి	12) బి	20) సి	30) ఎ	40) ఎ	50) ఎ
5) బి	13) బి	21) బి	31) బి	41) బి	51) డి
6) బి	14) బి	22) ఎ	32) డి	42) ఎ	52) బి
7) ఎ	15) ఎ	23) డి	33) బి	43) సి	53) డి
8) బి	16) సి	24) సి	34) సి	44) ఎ	54) ఎ
		25) సి	35) ఎ	45) ఎ	55) సి
		26) ఎ	36) సి	46) సి	

అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబిఏ కోర్సుల్లో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.
ఆఫర్ చేస్తున్న కోర్సులు: ఎంబిఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
ఎంబిఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)
ప్రవేశం: టిఎస్‌ఐసెట్-2017 ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 11, 2017
రాత పరీక్ష తేదీ: ఆగస్టు 13, 2017
వెబ్‌సైట్: http://www.ouadmissions.com/

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
వయసు: 17-25 సంవత్సరాలు
దరఖాస్తు: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
పిన్: 500028.

బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
సీట్ల సంఖ్య: 30
అర్హత: 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
వయసు: 26 సంవత్సరాలు
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 3, 2017
వెబ్‌సైట్: http://www.barc.gov.in/

జెఎన్‌టియు

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
సీట్ల సంఖ్య: 20
అర్హత: 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1,000
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
వెబ్‌సైట్: http://jntuh.ac.in/admissions
చిరునామా: డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

స్కాలర్‌షిప్

రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్

న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన **'మెరిట్ స్కాలర్‌షిప్స్'**నకు ప్రకటన విడుల చేసింది. ఇందుకు ఎంహెచ్‌ఆర్‌డి సహకారాన్ని అందిస్తోంది.
శాన్‌స్క్రిట్/ పాళి/ ప్రాకృత్‌లను మెయిన్/ ఆప్షనల్ సబ్జె క్టులుగా శాన్‌స్క్రిట్ పాఠశాల/ శాన్‌స్క్రిట్ మహా విద్యా లయ/ శాన్‌స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నవా రు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(మొదటి సంవ త్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బిఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారధి/ పిహెచ్‌డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 30
అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10
వెబ్‌సైట్: www.sanskrit.nic.in, www.scholarship.rsks.in

ఆంధ్రజ్యోతి
తిరువూరు
17
కృష్ణా, శనివారం 5 ఆగస్టు, 2017
తిరువూరు | విస్సన్నపేట | ఎ.కొండూరు | గంపలగూడెం

ఫ్యాక్షన్ రాజకీయానికి జగన్ నిదర్శనం



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎ.కొండూరు మండల టీడీపీ నాయకులు

■ సీఎంనే కాలుస్తానంటే సామాన్యుల పరిస్థితి ఏమిటి?
■ అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలే తగిన సమాధానం చెబుతారు: స్వామిదాసు

తిరువూరు: వైసీపీ అధ్యక్షుడు ముఖ్యమంత్రినే రోడ్డుపై కాల్చాలని అనటం ఫ్యాక్షన్ రాజకీయాలకు అద్దం పడుతుందని, త్వరలో ప్రజలు ఆయన్నే తరిమేసే పరిస్థితులు వస్తాయని స్థానిక మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏగూటి పక్షులు ఆగూటికే చేర తాయనే నానుడిని నిజం చేస్తు వైఎస్ హయాంలో గృహనిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న శిల్పా మోహన్‌రెడ్డి కోట్ల కుంభకోణం చేశాడని, ఆయన టీడీపీలో చేరితే అక్కడ నిజాయితీగా ఉండాలనే భయంతో నేడు అవి నీతి పార్టీ అయిన వైసీపీలో చేరారని ఎద్దేవాచేశారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామాచేసి అప్పుత్రాన్ని జగన్‌కు ఇచ్చారని శిల్పా చెప్పడం విడ్డూరంగా ఉందని, దమ్ముంటే శాశన మండలి ఛైర్మన్‌కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జగన్ ఫ్యాక్షన్ చరిత్రగల వాడని, ప్రతి వారం కోర్టుకు వెళ్ళి వచ్చే నాయకుడికి నరకటం, కాల్చడం వంటి మాటలు తప్ప ప్రజాసంక్షేమం ఎందుకు గుర్తుంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రినే రోడ్డుపై కాలుస్తా అన్నాడంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని స్వామిదాసు ప్రశ్నించారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తు, సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో సజావుగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రతిపక్ష నాయకుడు అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని, తగురీతిన సమాధానం చెపుతారని ఆయన హెచ్చరించారు.

రాజకీయనేత కాలేడు...ఫ్యాక్షనిస్టుగానే మిగిలిపోతాడు

ఎ.కొండూరు: నిత్యం రాష్ట్ర అభివృద్ధి కోసం తపించే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ప్రతిపక్ష నాయకుడు జగన్ నడిరోడ్డుపై కాల్చి చంపినా తప్పులేదనడం అతని ఫ్యాక్షన్ రాజకీయాలకు పరాకాష్టని ఎ.కొండూరు మండల టీడీపీ అధ్యక్షుడు అలవాల రమేష్‌రెడ్డి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో పార్టీ నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి సీనియర్ నేతని ప్రజలు పట్టం కట్టారని, రోజుకూ 18 గంటలు కష్టపడుతూ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రిపై నంద్యాల బహిరంగ సభలో అనుచిత వ్యాఖ్యలు చేయడం, రోడ్డుపై కాల్చి చంపాలనడం ఒక ఫ్యాక్షనిస్టు మాట్లాడుతున్నట్లుగా ఉందని తెలిపారు. ప్రజలు ఈ వ్యాఖ్యలను గమనిస్తున్నారని, ఎన్ని జన్మలెత్తిన రాజకీయ నాయకుడు కాలేడని, ఫ్యాక్షనిస్టుగానే మిగిలిపోతాడని పేర్కొన్నారు. ఇతరుల సలహాలపైనే నడిచే పార్టీ నాయకుడు ఒక నాయకుడేనా అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలే జగన్‌కు గట్టి బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాసం మునియ్య, టీడీపీ నాయకులు గడ్డి కృష్ణారెడ్డి, చిన్నమనేని శ్రీనివాసరావు, సర్పంచ్ చందునాయక్, విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు తగురీతిలో బుద్ధిచెప్పాలి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు దిరిశాల, తదితరులు

గంపలగూడెం: చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చిచంపినా తప్పులేదని తన ఫ్యాక్షనిస్టు స్వభావాన్ని చూపిస్తున్న వైఎస్ జగన్‌కు ప్రజలు తగురీతిలో బుద్ధిచెప్పాలని జడ్పీటీసీ సభ్యుడు దిరిశాల వెంకటకృష్ణారావు, మండల తెలుగుదేశం అధ్యక్షుడు రేగళ్ళ వీరారెడ్డి, గంపలగూడెం సర్పంచ్ విశ్వేశ్వరరావులు అన్నారు. శుక్రవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని వ్యక్తులే ఇటువంటి దిగజారుడు మాటలు మాట్లాడతారని, ఈవిధంగా మాట్లాడుతున్న జగన్‌కు అధికారం ఇస్తే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటన్నారు. నంద్యాల ఉప ఎన్నికలకు కడప, పులివెందుల రౌడీలను తెచ్చి ఓటర్లను భయానికి గురిచేస్తున్నారన్నారు. తనకున్న నేరపూరిత స్వభావం మూలంగా రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు సత్యంబాబు, రవికుమార్, బుచ్చిరామయ్య, నారాయణ, రజనీకాంత్, జానకీరామయ్య, వెంకటకృష్ణారావు, రామ్‌ప్రసాద్, నరసింహాచారి, రంగారెడ్డి, బాబు పాల్గొన్నారు.

వార్డు రిజర్వేషన్ తెలియనివారు అభివృద్ధి చేశారా?

బహిరంగ చర్చకు ఫ్లోర్ లీడర్ లక్ష్మణరావు సవాల్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ కౌన్సిలర్లు

తిరువూరు: పట్టణంలో 20 వార్డుల్లో ఏసామాజిక వర్గానికి రిజర్వుడు అయ్యాయో తెలియని పాలకవర్గం కోట్లాదిరూపాయాలతో అభివృద్ధి చేశామనటం హాస్యాస్పదం అని వైసీపీ కౌన్సిలర్లు విమర్శించారు. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో వైసీపీ ఫ్లోర్ లీడర్ రామవరపు లక్ష్మణరావు మాట్లాడుతూ పట్టణం అభివృద్ధికి తాము ఆటంకం కాదన్నారు. అవినీతిలేని అభివృద్ధి, అవగాహనతో పని చెయ్యాలని తాము డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. పాలకవర్గం సభ్యులు గౌరవ ఛైర్‌పర్సన్ తాము అభివృద్ధి చేశామని చెప్పుకుంటూ విడుదల చేసిన పత్రంలో పట్టణంలో 20 వార్డులకు ఎస్సీలకు 6, బీసీలకు 5, ఎస్టీలకు1, జనరల్ సీట్లు 8 మంది ఉన్నారని ,తాము రాజకీయాలకు అతీతంగా ఆయా వార్డుల్లో అభివృద్ధిచేస్తున్నామని చెప్పుకున్నారని, ఒక్క సారి ఏవార్డు ఏవర్గం వారికి రిజర్వుడు అయ్యిందో రికార్డు చూసుకోవాలని సూచించారు. వాస్తవంగా ఎస్సీలకు4, బీసీలకు 7 వార్డులు రిజర్వుడు అయ్యాయని జనరల్ వార్డుల్లో ఎస్సీ మహిళలు గెలిచారని అన్నారు. ఆవిషయం తెలియని పాలకవర్గం సభ్యులు ఎస్సీలకు ఆరువార్డులుగా, ఏడు వార్డులు బీసీలకు ఉండగా అయిదువార్డులుగా చెప్పడం పట్టణం అభివృద్ధిపై పాలకులకు ఉన్న చిత్తశుద్ధి బయట పడుతుందన్నారు. రూ.23 కోట్లతో అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న పాలకవర్గం అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. ఈ సమావేశంలో వైసీపీ కౌన్సిలర్లు ఏరువ ప్రకాష్‌రెడ్డి, చిట్టిపోతుల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి మీఇంటికి మీభూమి

తిరువూరు: సాగుభూములకు సంబంధించిన సమస్యలు పరిష్కారించుకునేందుకు రైతులు మీఇంటికి మీభూమి గ్రామ సభల్లో సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ అధ్యక్షుడు కారుమంచి సుబ్బారావు అన్నారు. శుక్రవారం చింతలపాడు సొసైటీ కార్యాలయం వద్ద మీఇంటికి మీభూమి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగుభూములకు సంబంధించి అడంగల్‌లో పేర్లు మార్పులు, భూమి సరిహద్దులు, భూమి ఆన్‌లైన్, పట్టాదారు పాస్ పుస్తకాలు తదితర సమస్యలను ఈ గ్రామ సభల్లో సత్వరం పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా దీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న ఈపాస్ పుస్తకాలను తహసీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి రైతులకు అందజేశారు.

అట్లప్రగడలో 34 అర్జీలు

ఎ.కొండూరు: మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం ద్వారా రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ ఎం. సురేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కంభంపాడు గ్రామ శివారు అట్లప్రగడలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ముఖ్యంగా గ్రామంలో గత 40 సంవత్సరాల నుంచి కొన్ని భూములు అగ్రిమెంట్‌పై ఉన్నాయని, ఇవి రిజిస్ట్రేషన్ అయితేనే హక్కు లభిస్తుందని రైతులకు తహసీల్దార్ తెలిపారు. అనంతరం కొత్తగా మంజూరైన వారికి ఈ పాస్ బుక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాసం మునియ్య, సర్పంచ్ కోట పుల్లారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు వీరారెడ్డిపాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికుల వినూత్న నిరసన

తిరువూరు: స్థానిక మున్సిపాలిటీలో శానిటేషన్ సిబ్బంది నోటికి నల్లరిబ్బన్లు ధరించి శుక్రవారం పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. నగర పంచాయతీలో జీవోనెం.279 అమలుతో ఎంతోకాలంగా కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న సిబ్బంది తమ ఉపాధిని కోల్పోతారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికుల పట్ల అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి శానిటరీ విభాగం కాంట్రాక్టు కార్మికులు నోటికి నల్లరిబ్బన్లు ధరించి బోసుబొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. బోసుబొమ్మ సెంటర్‌లో సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకటేశ్వరరావు, ఆకుల రవి, పంతంగి శ్రీనివాసరావు, శానిటరి కార్మికులు పాల్గొన్నారు.

ధనలక్ష్మీదేవిగా అమ్మవారు

తిరువూరు: శ్రావణమాసం తొలి శుక్రవారం పురస్కరించుకొని పట్టణంలోని పలు ఆలయాలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక శాంతి నగర్‌లోని కనకదుర్గాదేవి ఆలయంలో అమ్మవారిని కరెన్సీనోట్లతో ధనలక్ష్మీదేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో మహిళలు సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు.

ఎ.కొండూరు మండలంలో

మండలంలోని పలు దేవాలయాల్లో శ్రావణశోభ సంతరించుకుంది. శ్రావణమాసం రెండో శుక్రవారం అమ్మవార్ల ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహిళా భక్తులు శుక్రవారం ఆయా గ్రామాల్లోని అమ్మవార్ల విగ్రహాలకు విశేష పూజలు నిర్వహించారు.

విస్సన్నపేటలో

శ్రావణమాసం రెండోశుక్రవారం దుర్గాదేవి అమ్మవారు వరలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. విస్సన్నపేట ద్వారకానగర్‌లోని దుర్గాదేవి అమ్మవారిని వేకువజామునుంచి భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ముఖ్యంగా మహిళలు పెద్దసంఖ్యలో దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయంలో సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. వరలక్ష్మీదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమివ్వడంతో పెద్దఎత్తున భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయకమిటీ తగిన ఏర్పాట్లు చేసింది



సభలో ప్రసంగిస్తున్న ఎమ్మీవో వరప్రసాదు

పక్కాగృహం కోసం దరఖాస్తులు అందించాలి

తిరువూరు: గ్రామంలో అర్హులైన వారు పక్కాగృహం కోసం దరఖాస్తులు అందించాలని ఎమ్డీవో వీరమాచనేని వరప్రసాదు అన్నారు. శుక్రవారం గానుగపాడు, చింతలపాడు గ్రామాల్లో గృహనిర్మాణ పథకం లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గతంలో పక్కాగృహం కోసం దరఖాస్తులు అం దించిన వారి వివరాలు చదివి వినిపించారు. అర్హులైన పేదలు పక్కాగృహం కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ గ్రామ సభల్లో పంచాయతీరాజ్ ఏఈ ఏలూరి రాజేష్, వర్క్‌ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.